# డబల్‌విదేశీ పిల్లలతో బాప్‌దాదా యొక్క ఆత్మిక సంభాషణ .....3-4-83

సర్వుల యొక్క విశేషతలను బేహద్‌కార్యంలో ఉపయోగించేవారు, బేహద్ స్థితిలో స్థితులు చేసే విశ్వపిత మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా విశేషంగా డబల్‌విదేశీ పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. పిల్లలందరు దూరదూరాల నుండి తమ మధురమైన ఇంటికి వచ్చారు. ఇక్కడ సర్వప్రాప్తులను అనుభవం చేసుకునే వరదానం స్వతహాగా లభిస్తుంది. ఇటువంటి వరదాన భూమికి వరదాత బాబాను కలుసుకునేటందుకు వచ్చారు. బాప్‌దాదా కల్పకల్పం అధికారి పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు - భారతదేశంలో సమీపంగా ఉండే ఆత్మలు ఇప్పటివరకు దాహంతో వెతుకుతున్నారు, కానీ సాకారరూపంలో దూరదూరంగా ఉండేటటువంటి డబల్‌విదేశీ పిల్లలు దూరం నుండే తమ తండ్రిని గ్రహించి అధికారిగా అయ్యారు. దూరంగా ఉన్నవారు సమీపంగా అయ్యారు మరియు సమీపంగా ఉండేవారు దూరంగా ఉన్నారు. ఈవిధమైన పిల్లల యొక్క భాగ్యం యొక్క అద్భుతం చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. ఈరోజు వతనంలో కూడా బాప్‌దాదా డబల్‌విదేశీ పిల్లల యొక్క విశేషతల గురించి ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. భారతవాసీ పిల్లలు మరియు విదేశీపిల్లలు ఎవరి విశేషత వారికి ఉంది.

ఈరోజు పిల్లల యొక్క అద్భుతమైన గుణాలను పాడుతున్నారు. త్యాగం ఏమి చేసారు మరియు భాగ్యం ఏమి తీసుకుంటున్నారు! కానీ పిల్లల యొక్క చతురత ఏమిటంటే భాగ్యం లేకుండా త్యాగం కూడా చేయలేదు. వ్యాపారం చేయటంలో కూడా పక్కావ్యాపారులు. మొదట ప్రాప్తి యొక్క అనుభవం చేసుకున్నారు, మంచి ప్రాప్తిని చూసి అప్పుడు వ్యర్థవిషయాలను త్యాగం చేసారు. ఏమి వదిలారు మరియు ఏమి పొందారు! ఆ జాబితా తీస్తే ఫలితం ఏమి వస్తుంది? ఒకటి వదిలారు మరియు కోట్లు పొందారు. ఇది వదలటం అయ్యిందా లేక పొందటం అయ్యిందా? విశ్వంలో శ్రేష్టాత్మలుగా అవుతాము, డైరెక్ట్ బాబా సంబంధంలోకి వచ్చేవారిగా అవుతాము అని ఎప్పుడైనా ఆలోచించారా! క్రిస్టియన్ నుండి కృష్ణపురిలోకి వస్తాము అని ఎప్పుడైనా ఆలోచించారా! ధర్మపితలను అనుసరించే వారిగా ఉండేవారు కాండంలో ఉండవలసిన వారు కొమ్మలకు అతుక్కుపోయారు మరియు ఇప్పుడు ఈ వెరైటీ కల్పవృక్షం యొక్క కాండం అయిన ఆదిసనాతన దేవీదేవతా ధర్మం వారిగా అయ్యారు. పునాదిగా అయ్యారు. ఈవిధమైన ప్రాప్తిని వదిలేస్తారా! అల్పకాలిక నిద్రను జయించారు. నిద్రను వదిలారు మరియు స్వయం బంగారంగా అయ్యారు. బాప్‌దాదా డబల్‌విదేశీయులు ఉదయమే లేచి తయారవ్వటం చూసి నవ్వుకుంటున్నారు. విశ్రాంతిగా నిద్రపోయేవారు ఇప్పుడెలా లేస్తున్నారు అని. నిద్రను కూడా త్యాగం చేసారు. త్యాగం కంటే ముందు భాగ్యం చూసారు. అమృతవేళ యొక్క అలౌకిక అనుభవం ముందు ఈ నిద్ర ఏమనిపిస్తుంది! పెద్ద విషయంగా అనిపిస్తుందా లేక సంతోషంగా ఉంటుందా? మరియు ఇంకొకటి ఏమి వదిలారు? తినటం, త్రాగటం (ఆహారనియమాలు) వదిలారా లేక జబ్బుని వదిలారా? తినటం, త్రాగటం వదలటం అంటే కొన్ని జబ్బుల నుండి విడిపించుకోవటం. ముక్తులైపోయారు కదా! ఇంకా ఎక్కువ ఆరోగ్యము, సంపద లభించాయి. అందువలనే పక్కా వ్యాపారులు అని అన్నాను. విదేశీపిల్లల యొక్క మరొక విశేషత ఏమి చూసారంటే ఎటువైపైనా నడవటం ప్రారంభిస్తే చాలా తీవ్రవేగంతో

Created by Universal Document Converter

నడుస్తారు. తీవ్రవేగంతో నడుస్తున్న కారణంగా ప్రాప్తి కూడా పూర్తిగా కోరుకుంటారు. చాలా తీవ్రంగా నడుస్తున్న కారణంగా అప్పుడప్పుడు నడుస్తూ నడుస్తూ కొద్దిగా మాయా విఘ్నాలు వచ్చినా వాటికి కూడా తొందరగా భయపడిపోతారు. ఇది ఏమిటి! ఇలా కూడా అవుతుందా ఇలా ఆశ్చర్యం యొక్క స్థితిలోకి వెళ్ళిపోతారు. అయినప్పటికీ సంలగ్నత గట్టిగా ఉన్న కారణంగా విఘ్నాలను దాటేస్తారు మరియు ఇంకా గట్టిగా అవుతూ ఉంటారు. గమ్యానికి చేరుకోవటంలో మహావీరులు కదా నాజూకుగా లేరు కదా? భయపడేవారు కాదు కదా? డ్రామా అయితే మంచిగా వేస్తున్నారు, డ్రామాలో మాయని పారద్రోలే సాధనాలను కూడా మంచిగా తయారుచేస్తున్నారు.అలాగే ఈ అనంతమైన డ్రామాలో కూడా ప్రత్యక్షంగా కూడా మహావీర్ పాత్రధారులే కదా? శ్రమ మరియు ప్రేమ ఈ రెండింటిలో శ్రమలో ఉంటున్నారా లేక ప్రేమలో ఉంటున్నారా? సదా బాబా యొక్క స్మృతిలో లీనమై ఉంటున్నారా లేక మాటిమాటికి స్మృతి చేసేవారా లేక స్మృతిస్వరూపులా? సదా వెంట ఉంటున్నారా లేక సదా వెంట ఉండాలి అనే శ్రమలో ఉంటున్నారా? స్మృతిస్వరూపంగా, సర్వగుణస్వరూపంగా, సర్వశక్తిస్వరూపంగా అవ్వాలి. స్వరూపం అంటే మీ రూపమే ఆవిధంగా అవ్వాలి. గుణం లేక శక్తి వేరుగా కాదు కానీ వాటి రూపంలో ఇమిడిపోవాలి. ఎలా అయితే బలహీన సంస్కారాలు లేక ఏదైనా అవగుణం చాలా సమయం నుండి స్వరూపంగా అయిపోతే దానిని ధారణ చేయడానికి ఏమీ కష్టపడటంలేదు అది స్వతహాసంస్కారం అయిపోతుంది దానిని వదలాలనుకుంటున్నారు, ఇది ఉండకూడదు అని అనుభవం చేసుకుంటున్నారు కానీ సమయానికి ఆ సంస్కారం స్వతహాగా తన కార్యం చేసేస్తుంది. ఎందుకంటే అది స్వరూపంగా అయిపోయింది. అదేవిధంగా ప్రతి శక్తి, ప్రతి గుణం నిజస్వరూపంగా అయిపోవాలి. మన సంస్కారం మరియు గుణాలు స్వతహాగా బాబా సమానంగా అయిపోవాలి. ఇలా శక్తిస్వరూపంగా, గుణస్వరూపంగా అవ్వాలి దీనినే బాబా సమానంగా అవ్వటం అంటారు. అందరు మిమ్మల్ని మీరు ఈవిధమైన స్వరూపంగా అనుభవం చేసుకుంటున్నారా? లక్ష్యం అయితే ఇదే కదా! పూర్తిగా పొందాలను కుంటున్నారా లేక కొంచెంలో రాజీ అయిపోతారా? చంద్రవంశీగా అవుతారా? (అవ్వము) చంద్రవంశం యొక్క రాజ్యం కూడా తక్కువ కాదు. ఎంతమంది సూర్యవంశీయులుగా అవుతారు? ఇక్కడ కూర్చున్నవారందరు సూర్యవంశీ అవుతారా? రాముని మహిమ కూడా తక్కువ కాదు. ఉత్సాహ ఉల్లాసాలు శ్రేష్టంగా ఉండటం మంచిదే.

ఇప్పుడు విశ్వంలో ఆత్మలు మీ నుండి ఏమి కోరుకుంటున్నారో తెలుసా? ఇప్పుడు ప్రతి ఒక ఆత్మ తమ పూజ్య ఆత్మలను ప్రత్యక్షరూపంలో పొందేటందుకు పిలుస్తున్నారు. కేవలం బాబా ఒక్కరినే పిలవటం లేదు, బాబాతో పాటు పూజ్యాత్మలైన మిమ్మలందరినీ కూడా పిలుస్తున్నారు. మా సందేశ వాహకులు, దేవాత్మలు వచ్చి మమ్మల్ని తీసుకువెళ్తారు అని ప్రతి ఒక్కరు భావిస్తున్నారు. విశ్వం యొక్క ఈ పిలుపు పూర్తి చేసేవారు ఎవరు?

మా దేవతలు వస్తారు, మమ్మల్ని మేల్కొల్పుతారు మరియు వెంట తీసుకువెళ్తారు అని పూజ్యాత్మలైన మీ కోసం ఎదురు చూస్తున్నారు. వారి కొరకు ఏమి తయారుచేస్తున్నారు? ఈ కాన్ఫరెన్స్ తర్వాత దేవతలు ప్రత్యక్షం అవుతారా? ఇప్పుడు కాన్ఫరెన్స్‌కు ముందే స్వయాన్ని శ్రేష్టాత్మగా ప్రత్యక్షం చేసుకునేటందుకు స్వయం మరియు సంఘటిత రూపంలో ప్రోగ్రామ్ తయారుచేసుకోండి. ఈ కాన్ఫరెన్స్ ద్వారా నిరాశగా ఉన్నవారికి ఆశ అనుభవం అవ్వాలి. ప్రారంభోత్సవానికి అయితే దీపాలు వెలిగిస్తారు, కొబ్బరికాయ కూడా కొడతారు కదా! వెనువెంట సర్వాత్మల పట్ల శుభ ఆశల


Created by Universal Document Converter

యొక్క దీపం కూడా వెలిగించండి. విదేశీయులు మరియు భారతవాసీయులు ఇద్దరు కలిసి మొదటే ఈవిధంగా తయారవ్వాలి. అప్పుడే మహాతీర్థం యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. ప్రత్యక్షత యొక్క కిరణాలు తండ్రి ఇంటి నుండి నలువైపుల వ్యాపించాలి. ఆబూ విశ్వానికి లైట్‌హౌస్ అని చెప్తారు కదా! ఇదే లైట్ అంధకారం మధ్యలో క్రొత్త జాగృతి యొక్క అనుభవం చేయించాలి. దానికోసమే అందరు వచ్చారు కదా! లేక స్వయం రిఫ్రెష్ అయ్యి వెళ్ళిపోతారా?

సర్వబ్రాహ్మణాత్మల యొక్క ఒకే సంకల్పమే కార్యంలో సఫలతకి ఆధారం. అందరి సహయోగం కావాలి. కోట యొక్క ఒక ఇటుక బలహీనంగా ఉన్నా కోట పడిపోతుంది. అందువలన చిన్న, పెద్ద బ్రాహ్మణపరివారం అందరు కోటకి ఇటుకలు కనుక అందరు ఒకే సంకల్పం ద్వారా కార్యాన్ని సఫలం చేయాలి. ఇది నా బాధ్యత అని అందరి నోటి నుండి ఇదే మాట రావాలి. మంచిది. పిల్లలు ఎంతగా బాబాని జ్ఞాపకం చేస్తూ ఉంటారో అంతగా బాబా పిల్లలకు ప్రియస్మృతులు ఇస్తారు. మంచిది.

**ఈవిధంగా దృఢసంకల్పం చేసేవారికి, సఫలత యొక్క జన్మసిద్ధ అధికారాన్ని సాకారంలోకి తీసుకువచ్చేవారికి, సదా తమ యొక్క శ్రేష్ట భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుని సమర్థంగా ఉండేవారికి, స్వయం యొక్క విశేషతను సదా కార్యంలో ఉపయోగించేవారికి, సదా ప్రతి కార్యంలో బాబా కార్యం నా కార్యం అని అనుభవం చేసుకునేవారికి, అన్ని కార్యాలలో బేహద్‌స్థితిలో స్థితులయ్యే విశాలబుద్ధి పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## నిరంతరం సహజయోగిగా అయ్యేటందుకు సహజయుక్తి ..... 6-1-83

స్మృతి మరియు సేవ యొక్క సంలగ్నతలో ఉండేవారు, సదా స్నేహం యొక్క బంధనలో బంధించే తల్లి తండ్రి తమ గారాభమైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు తోటమాలి అయిన శివబాబా రకరకాల సువాసనలని కలిగిన తన యొక్క పూల తోట చూసి హర్షిస్తున్నారు. బాప్‌దాదా రకరకాల ఆత్మిక పూల యొక్క సువాసన మరియు రూపాన్ని చూసి ప్రతి ఒక్కరి విశేషతని పాడుతూ ఉన్నారు. ఎవరిని చూసినా కానీ ఒకరి కంటే ఒకరు ప్రియమైనవారు మరియు శ్రేష్టమైనవారు. నెంబర్‌వారీగా అయినా కానీ అంతిమ నెంబర్ కూడా బాబాకి అతి ప్రియం. ఎందుకంటే శక్తిననుసరించి మాయాజీత్‌గా అవ్వటంలో బలహీనంగా ఉన్నా కానీ బాబాని గుర్తించి మనస్సు ద్వారా ఒక్కసారి అయినా నా బాబా అని అంటే దయాసాగరుడు కనుక అటువంటి పిల్లలను కూడా దానికి ఫలితంగా కోటి రెట్లు ఆత్మిక ప్రేమతో చూస్తారు. నా పిల్లవాడు విశేషాత్మ అని. బాబావారిగా అయ్యారు కదా అనే దృష్టితో చూస్తారు. బాప్‌దాదా అటువంటి పిల్లలను కూడా దయ మరియు స్నేహం యొక్క దృష్టితో ముందుకు తీసుకువెళ్తుంటారు. ఎందుకంటే నావారు అనే భావన ఉంటుంది. ఈ ఆత్మిక నావారు అనే స్మృతి పిల్లలలో సమర్థతని నింపే ఆశీర్వాదంగా అవుతుంది. బాప్‌దాదాకి నోటి ద్వారా ఆశీర్వాదం ఇచ్చే అవసరం ఉండదు. ఎందుకంటే వాణీ ద్వారా లేదా మాటల ద్వారా ఇవ్వటం రెండవ నెంబర్. కానీ స్నేహం యొక్క సంకల్పం శక్తిశాలిగా ఉంటుంది. మరియు మొదటి నెంబర్ ప్రాప్తిని అనుభవం చేయిస్తుంది. బాప్‌దాదా ఈ సూక్ష్మ స్నేహం యొక్క సంకల్పంతో తల్లి, తండ్రి రూపంలో ప్రతి పిల్లవాడిని పాలన


Created by Universal Document Converter

యొక్క దీపం కూడా వెలిగించండి. విదేశీయులు మరియు భారతవాసీయులు ఇద్దరు కలిసి మొదటే ఈవిధంగా తయారవ్వాలి. అప్పుడే మహాతీర్థం యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. ప్రత్యక్షత యొక్క కిరణాలు తండ్రి ఇంటి నుండి నలువైపుల వ్యాపించాలి. ఆబూ విశ్వానికి లైట్‌హౌస్ అని చెప్తారు కదా! ఇదే లైట్ అంధకారం మధ్యలో క్రొత్త జాగృతి యొక్క అనుభవం చేయించాలి. దానికోసమే అందరు వచ్చారు కదా! లేక స్వయం రిఫ్రెష్ అయ్యి వెళ్ళిపోతారా?

సర్వబ్రాహ్మణాత్మల యొక్క ఒకే సంకల్పమే కార్యంలో సఫలతకి ఆధారం. అందరి సహయోగం కావాలి. కోట యొక్క ఒక ఇటుక బలహీనంగా ఉన్నా కోట పడిపోతుంది. అందువలన చిన్న, పెద్ద బ్రాహ్మణపరివారం అందరు కోటకి ఇటుకలు కనుక అందరు ఒకే సంకల్పం ద్వారా కార్యాన్ని సఫలం చేయాలి. ఇది నా బాధ్యత అని అందరి నోటి నుండి ఇదే మాట రావాలి. మంచిది. పిల్లలు ఎంతగా బాబాని జ్ఞాపకం చేస్తూ ఉంటారో అంతగా బాబా పిల్లలకు ప్రియస్మృతులు ఇస్తారు. మంచిది.

**ఈవిధంగా ధృఢసంకల్పం చేసేవారికి, సఫలత యొక్క జన్మసిద్ధ అధికారాన్ని సాకారంలోకి తీసుకువచ్చేవారికి, సదా తమ యొక్క శ్రేష్ఠ భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుని సమర్థంగా ఉండేవారికి, స్వయం యొక్క విశేషతను సదా కార్యంలో ఉపయోగించేవారికి, సదా ప్రతి కార్యంలో బాబా కార్యం నా కార్యం అని అనుభవం చేసుకునేవారికి, అన్ని కార్యాలలో బేహద్‌స్థితిలో స్థితులయ్యే విశాలబుద్ధి పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## నిరంతరం సహజయోగిగా అయ్యేటందుకు సహజయుక్తి ..... 6-1-83

స్మృతి మరియు సేవ యొక్క సంలగ్నతలో ఉండేవారు, సదా స్నేహం యొక్క బంధనలో బంధించే తల్లి తండ్రి తమ గారాభమైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు తోటమాలి అయిన శివబాబా రకరకాల సువాసనలని కలిగిన తన యొక్క పూల తోట చూసి హర్షిస్తున్నారు. బాప్‌దాదా రకరకాల ఆత్మిక పూల యొక్క సువాసన మరియు రూపాన్ని చూసి ప్రతి ఒక్కరి విశేషతని పాడుతూ ఉన్నారు. ఎవరిని చూసినా కానీ ఒకరి కంటే ఒకరు ప్రియమైనవారు మరియు శ్రేష్టమైనవారు. నెంబర్‌వారీగా అయినా కానీ అంతిమ నెంబర్ కూడా బాబాకి అతి ప్రియం. ఎందుకంటే శక్తిననుసరించి మాయాజీత్‌గా అవ్వటంలో బలహీనంగా ఉన్నా కానీ బాబాని గుర్తించి మనస్సు ద్వారా ఒక్కసారి అయినా నా బాబా అని అంటే దయాసాగరుడు కనుక అటువంటి పిల్లలను కూడా దానికి ఫలితంగా కోటి రెట్లు ఆత్మిక ప్రేమతో చూస్తారు. నా పిల్లవాడు విశేషాత్మ అని. బాబావారిగా అయ్యారు కదా అనే దృష్టితో చూస్తారు. బాప్‌దాదా అటువంటి పిల్లలను కూడా దయ మరియు స్నేహం యొక్క దృష్టితో ముందుకు తీసుకువెళ్తుంటారు. ఎందుకంటే నావారు అనే భావన ఉంటుంది. ఈ ఆత్మిక నావారు అనే స్మృతి పిల్లలలో సమర్థతని నింపే ఆశీర్వాదంగా అవుతుంది. బాప్‌దాదాకి నోటి ద్వారా ఆశీర్వాదం ఇచ్చే అవసరం ఉండదు. ఎందుకంటే వాణీ ద్వారా లేదా మాటల ద్వారా ఇవ్వటం రెండవ నెంబర్. కానీ స్నేహం యొక్క సంకల్పం శక్తిశాలిగా ఉంటుంది. మరియు మొదటి నెంబర్ ప్రాప్తిని అనుభవం చేయిస్తుంది. బాప్‌దాదా ఈ సూక్ష్మ స్నేహం యొక్క సంకల్పంతో తల్లి, తండ్రి రూపంలో ప్రతి పిల్లవాడిని పాలన


Created by Universal Document Converter

చేస్తున్నారు. ఎలాగైతే లౌకికంలో గారాభమైన పిల్లలని తల్లి తండ్రి గుప్తరూపంలో చాలా శక్తిశాలి వస్తువులతో పాలన చేస్తారు. దీనిని గారాభం అని అంటారు. అలాగే బాప్‌దాదా వతనంలో కూడా పిల్లలందరి గారాభం చేస్తున్నారు. ఎలాగైతే మధువనంలో రావటం విశేషమైన మర్యాద కదా! బాప్‌దాదా వతనంలో ప్రతి పిల్లవాడిని ఫరిస్తా ఆకారి రూపంలో ఆహ్వానం చేసి ఎదురుగా పిలుస్తున్నారు. మరియు ఆకారి రూపంలో తన సంకల్పం ద్వారా సూక్ష్మంగా సర్వశక్తుల యొక్క విశేషబలం నింపే గారాభం చేస్తున్నారు. 1. స్వయం పురుషార్థం ద్వారా శక్తిని పొందటం. కానీ ఇది తల్లి తండ్రి స్నేహంతో ఇచ్చే విశేషమైన గారాభం. ఎలాగయితే ఇక్కడ విశేషంగా మర్యాద చేస్తారు కదా! నియమపూర్వకంగా రోజు భోజనంలో విశేషమైన పదార్థాన్ని తినిపిస్తారు, ఎక్కువ ఇస్తారు. అలాగే బ్రహ్మ తల్లికి కూడా పిల్లలంటే విశేష స్నేహం. బ్రహ్మ తల్లి కూడా వతనంలో పిల్లల యొక్క మెరుపు లేకుండా ఉండలేరు. ఆత్మిక మమత ఉంటుంది. అందువలన సూక్ష్మ స్నేహం యొక్క ఆహ్వానంతో పిల్లలని విశేషంగా చూస్తారు. సాకారంలో జ్ఞాపకం ఉంది కదా! ప్రతి గ్రూపుకి విశేష స్నేహ స్వరూపంలో తన చేతులతో తినిపించేవారు మరియు సంతోషపెట్టేవారు. ఆ స్నేహ సంస్కారం ఇప్పటికీ ప్రత్యక్షంగా నడుస్తుంది. దీనిలో కేవలం పిల్లలు బాబా సమానంగా ఆకార రూపధారిగా అయ్యి అనుభవం చేసుకోవాలి. అమృతవేళ బ్రహ్మ తల్లి తండ్రి రండి పిల్లలూ! రండి పిల్లలూ! అంటూ విశేష శక్తులు అనే భోజనం పిల్లలకు తినిపిస్తారు. ఎలాగైతే ఇక్కడ నేతిని త్రాగిస్తూ, వ్యాయామం చేయిస్తారు కదా! వతనంలో కూడా నేతిని త్రాగిస్తారు అంటే సూక్ష్మ శక్తుల యొక్క శక్తిశాలి పదార్థాలు పెడతారు. అభ్యాసం అనే వ్యాయామం చేయిస్తారు. బుద్ధిబలం ద్వారా విహారం చేయిస్తారు. ఇప్పుడిప్పుడే పరంధామం. మరలా ఇప్పుడిప్పుడే సూక్ష్మ వతనం, ఇప్పుడిప్పుడే సాకార సృష్టిలో బ్రాహ్మణ జీవితం మూడు లోకాలలో పరుగుపోటీ చేయిస్తారు. దీని ద్వారా విశేష గారాభం జీవితంలో నిండుతుంది. విన్నారా బ్రహ్మ తల్లి ఏం చేస్తారో? డబల్ విదేశీయులకి సెలవు రోజుల్లో దూరానికి వెళ్ళిపోయి విహారం చేసే అలవాటు ఉంటుంది. బాప్‌దాదా కూడా డబల్ విదేశీ పిల్లలకి విశేష ఆహ్వానం ఇస్తున్నారు. ఎప్పుడైనా ఖాళీగా ఉంటే వతనానికి రండి. సాగరం యొక్క ఒడ్డులోని మట్టిలోకి వెళ్ళకండి. జ్ఞాన సాగరం యొక్క ఒడ్డుకు రండి. ఖర్చు లేకుండా ప్రాప్తి కూడా ఉంటుంది. సూర్యుడి నుండి కిరణాల ద్వారా వెలుగును తీసుకోండి. చంద్రుని నుండి వెన్నెల తీసుకోండి. పిక్నిక్ చేసుకోండి. ఆడుతూ పాడుతూ ఉండండి. కానీ ఇవన్నీ బుద్ధిరూపీ విమానం ద్వారా చేయాలి. అందరి యొక్క బుద్ధిరూపీ విమానం ఎవరెడీగా ఉందా? సంకల్పరూపీ స్విచ్‌ని నొక్కగానే చేరుకోవాలి. విమానం అందరి దగ్గర రెడీగా ఉంది కదా! లేదా అప్పుడప్పుడు స్టార్ట్ అవ్వటం లేదా లేక పెట్రోల్ తక్కువ అయ్యిందా? ఆదా చేస్తున్నారా? ఇప్పుడు ఒక్క సెకనులో చేరుకోవాలి. అందువలన డబల్ రిఫైన్ (పూర్తి స్వచ్ఛమైన) పెట్రోల్ కావాలి. డబల్ రిఫైన్ పెట్రోల్ ఏది? అది ఒకే మాట. నిరాకారి నిశ్చయంలో " నేను ఆత్మనై ఉన్నాను". అంతేగాని తండ్రి పిల్లల సంబంధం కాదు. కానీ ప్రవృత్తి మార్గం యొక్క పవిత్ర పరివారం కావాలి. అందువలన తండ్రి ద్వారా సర్వ సంబంధాల యొక్క రసానుభూతి యొక్క నషా సాకార రూపంలో నడుస్తూ తిరుగుతూ అనుభవం చేసుకోవాలి. ఇదే నషా మరియు సంతోషం నిరంతర సహజయోగీలుగా తయారుచేస్తుంది. దీని కారణంగా నిరాకారి మరియు సాకారి ఈ రెండు డబల్ రిఫైన్‌గా అవ్వటానికి సాధనాలుగా మనకు అవసరం. మంచిది.

ఈరోజు పార్టీల యొక్క మిలనం కనుక మరొకసారి సాకారి నిరాకారి నషా కోసం వినిపిస్తాను. డబల్ విదేశీ పిల్లల యొక్క సర్వీస్ ప్రత్యక్ష ఫలానికి, ఆజ్ఞాపాలనకు విశేషంగా శుభాకాంక్షలు


Created by Universal Document Converter

బాప్‌దాదా ఇస్తున్నారు. ప్రతి ఒక్కరు మంచి పెద్ద గ్రూపులను తెచ్చారు. బాప్‌దాదా ముందు మంచి మంచి పుష్పగుచ్ఛాలు కానుకలుగా ఉన్నాయి. వాటి వలన బాప్‌దాదా నమ్మకదారి పిల్లల యొక్క మనస్సు తెలుసుకుని ప్రేమతో వరదానం ఇస్తున్నారు. సదా జీవిస్తూ ఉండండి - దృష్టి పొందుతూ ఉండండి.

**అచ్ఛా! నలువైపులా ఉన్న స్నేహీ పిల్లలకు, నలువైపులా స్మృతి మరియు సేవ యొక్క సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉండేవారికి, బాబాను ప్రత్యక్షం చేయటానికి నిమిత్తంగా ఉన్న ముద్దు బిడ్డల యొక్క సేవకు బదులుగా ప్రీతి మరియు స్మృతి యొక్క బదులుగా అవినాశి స్మృతి. అవినాశి నిశ్చయం ఉన్న వారికి అవినాశి ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## వ్యర్థం వదిలి సమర్థ సంకల్పంలో ఉండండి ...... 9-1-83

సర్వ ఖజానాలను నింపేవారు, పదమాపద భాగ్యశాలిగా తయారు చేసే శివబాబా చెప్తున్నారు

ఈరోజు బాప్‌దాదా తన యొక్క గారాభమైన పిల్లలందరినీ కలుసుకునేటందుకు విశేషంగా వచ్చారు. డబల్ విదేశీ పిల్లలు బాబాని కలుసుకోవడానికి ఎప్పుడూ ఎదురు చూస్తూ ఉంటారు. అందువలన బాప్‌దాదా ఈరోజు డబల్ విదేశీ పిల్లలలో ఒక్కొక్క విశేషతను మననం చేస్తూ వచ్చారు. ఒక్కొక్క స్థానానికి వాటి వాటి విశేషత ఉంటుంది. ఎక్కడైనా సరే సంఖ్య ఎక్కువైనా కానీ తక్కువైనా కానీ అమూల్య రత్నాలే. విశేష రత్నాలను కొద్దిగా ఎన్నుకున్నా సరే వారి యొక్క ఎంతో శ్రేష్ఠ పాత్రను వారు చేస్తారు. అటువంటి పిల్లల యొక్క ఉల్లాస ఉత్సాహాలను సేవను చూసి బాప్‌దాదా హర్షితం అయ్యారు. విదేశాలలో నలువైపులా అన్ని మూలలా తండ్రిని ప్రత్యక్షం చేయటానికి ప్లాన్ వేసి దానిని ఆచరణలో పెట్టి విశేషరూపంలో సఫలత పొందారు. సర్వధర్మాలకు చెందిన ఆత్మలను తండ్రితో మిలనం చేయటానికి బాగా ప్రయత్నిస్తున్నారు. సేవపై సంలగ్నత కూడా ఉంది. భ్రమించే ఆత్మలుగా ఉండే మీకు గమ్యం లభించిన కారణంగా ఇతరాత్మలపట్ల కూడా దయ వస్తుంది. దూరదూరాల నుండి వచ్చిన వారికి ఒకే ఉల్లాసం ఉంది - వెళ్ళాలి మరియు అందరినీ తీసుకురావాలి అని. ఈ దృఢ సంకల్పం పిల్లలందరూ దూరంగా ఉన్నా కానీ సమీపంగా ఉన్నట్లు అనుభవం చేయిస్తుంది. అందువలన సదా మిమ్మల్ని మీరు బాప్‌దాదా యొక్క వారసత్వానికి అధికారి ఆత్మగా భావించి నడుస్తున్నారా?

ఎప్పుడు ఏ వ్యర్థ సంకల్పం ఆధారంగా మీకు మీరు అలజడిలోకి రాకండి. కల్పకల్పానికి పాత్రులు మీరు మంచిది. ఈరోజు పార్టీలతో కలుసుకోవాలి. అమెరికా వారు అందరూ కలిసి సేవలో అందరికంటే మొదటినెంబర్ అద్భుతం చూపిస్తారు కదా! ఇప్పుడు బాప్‌దాదా చూస్తారు. ఈ సమ్మేళనంలో అందరికంటే పెద్ద గొప్ప వ్యక్తిని ఎవరు తీసుకువస్తారో మొదటి నెంబర్ గొప్ప వ్యక్తి (వి.ఐ.పి) ఎక్కడ నుండి వస్తారు? (అమెరికా నుండి) మీరు బాబా పిల్లలు చాలా గొప్ప ఆత్మలు (వి.వి.ఐ.పి) మీ కంటే గొప్పవారు ఎవరూ లేరు. కానీ ప్రపంచంలోని గొప్పవారికి సందేశం ఇవ్వటానికి ఇది అవకాశం. వారి భాగ్యం తయారు చేయటానికి ఈ పురుషార్థం చేయవలసి వస్తుంది. ఎందుకంటే వారు తమని తాము ఈ పాత ప్రపంచంలో గొప్పవారిగా భావిస్తున్నారు. చిన్న చిన్న కార్యక్రమాలకి రావటం, వారు తమ గౌరవంగా భావించరు. అందువలన పెద్ద


Created by Universal Document Converter

బాప్‌దాదా ఇస్తున్నారు. ప్రతి ఒక్కరు మంచి పెద్ద గ్రూపులను తెచ్చారు. బాప్‌దాదా ముందు మంచి మంచి పుష్పగుచ్ఛాలు కానుకలుగా ఉన్నాయి. వాటి వలన బాప్‌దాదా నమ్మకదారి పిల్లల యొక్క మనస్సు తెలుసుకుని ప్రేమతో వరదానం ఇస్తున్నారు. సదా జీవిస్తూ ఉండండి - దృష్టి పొందుతూ ఉండండి.

**అచ్ఛా! నలువైపులా ఉన్న స్నేహీ పిల్లలకు, నలువైపులా స్మృతి మరియు సేవ యొక్క సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉండేవారికి, బాబాను ప్రత్యక్షం చేయటానికి నిమిత్తంగా ఉన్న ముద్దు బిడ్డల యొక్క సేవకు బదులుగా ప్రీతి మరియు స్మృతి యొక్క బదులుగా అవినాశి స్మృతి. అవినాశి నిశ్చయం ఉన్న వారికి అవినాశి ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## వ్యర్థం వదిలి సమర్థ సంకల్పంలో ఉండండి ...... 9-1-83

సర్వ ఖజానాలను నింపేవారు, పదమాపద భాగ్యశాలిగా తయారు చేసే శివబాబా చెప్తున్నారు

ఈరోజు బాప్‌దాదా తన యొక్క గారాభమైన పిల్లలందరినీ కలుసుకునేటందుకు విశేషంగా వచ్చారు. డబల్ విదేశీ పిల్లలు బాబాని కలుసుకోవడానికి ఎప్పుడూ ఎదురు చూస్తూ ఉంటారు. అందువలన బాప్‌దాదా ఈరోజు డబల్ విదేశీ పిల్లలలో ఒక్కొక్క విశేషతను మననం చేస్తూ వచ్చారు. ఒక్కొక్క స్థానానికి వాటి వాటి విశేషత ఉంటుంది. ఎక్కడైనా సరే సంఖ్య ఎక్కువైనా కానీ తక్కువైనా కానీ అమూల్య రత్నాలే. విశేష రత్నాలను కొద్దిగా ఎన్నుకున్నా సరే వారి యొక్క ఎంతో శ్రేష్ఠ పాత్రను వారు చేస్తారు. అటువంటి పిల్లల యొక్క ఉల్లాస ఉత్సాహాలను సేవను చూసి బాప్‌దాదా హర్షితం అయ్యారు. విదేశాలలో నలువైపులా అన్ని మూలలా తండ్రిని ప్రత్యక్షం చేయటానికి ప్లాన్ వేసి దానిని ఆచరణలో పెట్టి విశేషరూపంలో సఫలత పొందారు. సర్వధర్మాలకు చెందిన ఆత్మలను తండ్రితో మిలనం చేయటానికి బాగా ప్రయత్నిస్తున్నారు. సేవపై సంలగ్నత కూడా ఉంది. భ్రమించే ఆత్మలుగా ఉండే మీకు గమ్యం లభించిన కారణంగా ఇతరాత్మలపట్ల కూడా దయ వస్తుంది. దూరదూరాల నుండి వచ్చిన వారికి ఒకే ఉల్లాసం ఉంది - వెళ్ళాలి మరియు అందరినీ తీసుకురావాలి అని. ఈ దృఢ సంకల్పం పిల్లలందరూ దూరంగా ఉన్నా కానీ సమీపంగా ఉన్నట్లు అనుభవం చేయిస్తుంది. అందువలన సదా మిమ్మల్ని మీరు బాప్‌దాదా యొక్క వారసత్వానికి అధికారి ఆత్మగా భావించి నడుస్తున్నారా?

ఎప్పుడు ఏ వ్యర్థ సంకల్పం ఆధారంగా మీకు మీరు అలజడిలోకి రాకండి. కల్పకల్పానికి పాత్రులు మీరు మంచిది. ఈరోజు పార్టీలతో కలుసుకోవాలి. అమెరికా వారు అందరూ కలిసి సేవలో అందరికంటే మొదటినెంబర్ అద్భుతం చూపిస్తారు కదా! ఇప్పుడు బాప్‌దాదా చూస్తారు. ఈ సమ్మేళనంలో అందరికంటే పెద్ద గొప్ప వ్యక్తిని ఎవరు తీసుకువస్తారో మొదటి నెంబర్ గొప్ప వ్యక్తి (వి.ఐ.పి) ఎక్కడ నుండి వస్తారు? (అమెరికా నుండి) మీరు బాబా పిల్లలు చాలా గొప్ప ఆత్మలు (వి.వి.ఐ.పి) మీ కంటే గొప్పవారు ఎవరూ లేరు. కానీ ప్రపంచంలోని గొప్పవారికి సందేశం ఇవ్వటానికి ఇది అవకాశం. వారి భాగ్యం తయారు చేయటానికి ఈ పురుషార్థం చేయవలసి వస్తుంది. ఎందుకంటే వారు తమని తాము ఈ పాత ప్రపంచంలో గొప్పవారిగా భావిస్తున్నారు. చిన్న చిన్న కార్యక్రమాలకి రావటం, వారు తమ గౌరవంగా భావించరు. అందువలన పెద్ద

Created by Universal Document Converter

కార్యక్రమాలలో పెద్దవారిని పిలిచే అవకాశం ఉంది. అలాగే బాప్‌దాదా కూడా పిల్లలతోనే కలుసుకుంటారు మరియు ఆత్మిక సంభాషణ చేస్తారు. వచ్చేది కూడా విశేషంగా పిల్లల కోసమే. వారు సాకులు చెప్పకూడదు మాకు సరైన ఆహ్వానం రాలేదని. దానిని పూర్తి చేయటానికి కార్యక్రమాలు పెట్టవలసి వస్తుంది. బాప్‌దాదా పిల్లలంటే ప్రీతి. పిల్లలకి బాప్‌దాదా అంటే ప్రీతి.

డబల్ విదేశీయులందరూ తనువు ద్వారా మరియు మనస్సు ద్వారా సంతుష్టంగా ఉన్నారా? కొంచెం కూడా ఎవరికీ ఏ సంకల్పం లేదు కదా! తనువు యొక్క, మనస్సు యొక్క సమస్యలు ఏమైనా ఉన్నాయా? శరీరం రోగంగా ఉంటే మనస్సు అలజడి అవ్వకూడదు. సదా సంతోషంతో నాట్యం చేస్తూ ఉంటే శరీరం కూడా బాగుగా ఉంటుంది. మానసిక సంతోషంతో శరీరాన్ని కూడా నడిపించాలి. అప్పుడు రెండు వ్యాయామాలు జరుగుతాయి. సంతోషమనే ఆశీర్వాదాలు మరియు వ్యాయామం అనే మందు. ఆశీర్వాదాలు మరియు మందు రెండూ ఉంటే అన్నీ సహజమైపోతాయి. (ఒకరు అన్నారు రాత్రి నిద్ర పట్టటం లేదు అని) నిద్రపోయే ముందు యోగంలో కూర్చోండి. అప్పుడు నిద్ర వచ్చేస్తుంది. యోగంలో కూర్చున్న సమయంలో బాప్‌దాదా యొక్క గుణగానం చేయండి. ఆ సంతోషంతో బాధను మర్చిపోతారు. సంతోషం లేకుండా కేవలం నేను ఆత్మను అని ప్రయత్నం చేస్తే ఆ శ్రమలో బాధ అనిపిస్తుంది. సంతోషంగా ఉండండి. బాధను కూడా మరిచిపోతారు.

ఏ విషయంలోనైనా ఎవరికైనా ఏదైనా ప్రశ్న ఉంటే లేక చిన్న విషయంలో తొందరగా అలజడి అయిపోతే ఆ చిన్న చిన్న విషయాలను వెంటనే స్పష్టం చేసుకుని ముందుకు వెళ్ళండి. ఎక్కువగా ఆలోచించే అభ్యాసిగా అవ్వకండి. ఏది ఆలోచించినా అది అక్కడే సమాప్తి చేయండి. ఒకటి ఆలోచించిన తర్వాత అనేకం ఆలోచిస్తే దాని ద్వారా స్థితి పైన, శరీరం పైన కూడా ప్రభావం పడుతుంది. అందువలన డబల్ విదేశీ పిల్లలు ఆలోచించే విషయంలో డబల్ ధ్యాస పెట్టుకోవాలి. ఎందుకంటే ఒంటరిగా ఉండి ఆలోచించే సహజ అభ్యాసకులు కదా! ఆ అభ్యాసం ఉంది. అందువల్లనే ఇక్కడ కూడా చిన్న చిన్న విషయాలలో ఎక్కువగా ఆలోచిస్తున్నారు. అలా ఆలోచించటం వలన సమయం వ్యర్థమైపోతుంది. మరలా సంతోషం కూడా మాయమైపోతుంది. దాని ద్వారా శరీరంపై కూడా ప్రభావం పడుతుంది. అందువలన మరలా ఆలోచనలు నడుస్తాయి. అందువలన తనువు మరియు మనస్సు రెండింటిని సదా సంతోషంగా ఉంచుకునేటందుకు తక్కువ ఆలోచించండి. ఆలోచించాలంటే జ్ఞానరత్నాలనే ఆలోచించండి. వ్యర్థ సంకల్పాలకి బదులుగా ప్రతీ విషయంలో సమర్థ సంకల్పాలు చేయండి. మీ స్థితి లేదా యోగం గురించి వ్యర్థ సంకల్పాలు నడవటం అంటే నా పాత్ర ఇంతే ఉంది, యోగం కుదరటం లేదు, అశరీరిగా కాలేకపోతున్నాను. ఇవి వ్యర్థ సంకల్పాలు. వాటికి బదులుగా సమర్థ సంకల్పాలు చేయండి. స్మృతి అనేది నా స్వధర్మం అని భావించండి. పిల్లల యొక్క ధర్మమే తండ్రిని జ్ఞాపకం చేయటం. ఎందుకు అవ్వదు? తప్పక అవుతుంది? నేను యోగిగా కాకపోతే ఎవరు అవుతారు? నేనే కల్ప కల్పంలో సహయోగిని. వ్యర్థ సంకల్పాలకు బదులుగా ఇలా సమర్థ సంకల్పాలు చేయండి. ఈ అంతిమ జన్మలో బాబా తనవారిగా చేసుకున్నారు. అద్భుతం కదా! ఈ అంతిమ శరీరాన్ని బలిహారం చేయాలి. ఈ పాత శరీరం ద్వారానే జన్మజన్మల వారసత్వం తీసుకుంటున్నాము. మనస్సుని బలహీనంగా చేసుకునే సంకల్పాలు చేయకండి. సంతోషం యొక్క సంకల్పాలు చేయండి. ఓహో! నా పాత శరీరం. ఇది బాబాను కలుసుకోవటానికి నిమిత్తం అయ్యిందని ఓహో! ఓహో! అని


Created by Universal Document Converter

అనుకుంటూ ఉండండి. ఎలాగయితే గుర్రాన్ని ప్రేమతో చేతితో నిమిరితే చాలా బాగా నడుస్తుంది. మాటిమాటికీ కొడుతుంటే ఇంకా గొడవ చేస్తుంది. అలాగే ఈ శరీరం కూడా మీరు మాటిమాటికీ ఇది పాతది, పనికిరాని శరీరం అని అనుకుంటూ ఉంటే దానికి కొట్టినట్లుంటుంది. చాలా సంతోషంతో దీని పాటలు పాడుకుంటూ ముందుకు వెళ్ళండి. అప్పుడు ఈ పాత శరీరం ఎప్పుడూ అలజడి చేయదు. చాలా సహయోగం ఇస్తుంది. (ఒకరు అన్నారు - ప్రతిజ్ఞ చేసి వెళ్తున్నాం అయినా కానీ మాయ వస్తుంది). మాయతో ఎందుకు భయపడుతున్నారు? మాయ మీకు పాఠం చదివించటానికి వస్తుంది. భయపడకండి. పాఠం చదువుకోండి. ఒకసారి సహనశీలత పాఠం, ఒకసారి ఫకీరు స్థితిలో స్థితులయ్యే పాఠం చదివిస్తుంది. ఒకసారి శాంతి స్వరూపంగా అయ్యే పాఠం పక్కా చేయటానికి వస్తుంది. అందువలన మాయని ఆ రూపంతో చూడకండి. మాయ వస్తుంది అని భయపడిపోతున్నారు. కానీ మాయ కూడా మన సహయోగిగా అయ్యి బాబా ద్వారా చదువుకున్న పాఠాన్ని పక్కాగా చేయించటానికి వస్తుంది అని భావించండి. మాయని సహయోగిరూపంలో భావించండి. శత్రువుగా కాదు. పాఠం పక్కా చేయించటానికి సహయోగి అవుతుంది. అప్పుడు మీ ధ్యాస మొత్తం ఆ విషయంలో వెళ్ళిపోతుంది. అప్పుడు భయం తక్కువైపోతుంది. ఓడిపోరు. పాఠం పక్కా చేసుకుని అంగదుని సమానంగా అయిపోతారు. అందువలన మాయతో భయపడకండి. చిన్న పిల్లలని భయపెట్టటానికి తల్లి తండ్రి బూచి వస్తుంది అంటారు కదా! అలాగే అందరూ కూడా మాయని బూచిగా తయారుచేసారు. అలాగే మాయ కూడా మీ దగ్గరకు రావటానికి భయపడుతుంది. కానీ మీరు బలహీనం అయిపోయి మాయని ఆహ్వానిస్తున్నారు. లేకపోతే అది రానే రాదు. మాయ వీడ్కోలు కోసం ఆగి ఉంది. అది ఎదురు చూస్తుంది నా అంతిమ తారీఖు ఏదని. ఇప్పుడు మాయకి వీడ్కోలు ఇస్తారా లేక భయపడతారా?

డబల్ విదేశీయులకి ఒక విశేషత ఉంటుంది. ఎగరటం కూడా చాలా వేగంగా ఎగురుతారు. కానీ చిన్న ఈగకి కూడా భయపడిపోతారు. ఒకరోజు చాలా సంతోషంతో నాట్యం చేస్తూ ఉంటారు రెండవరోజు మరలా ముఖం మారిపోతుంది. ఈ సంస్కారాన్ని మార్చుకోండి. దీనికి కారణం ఏమిటి? ఈ కారణాలు అన్నింటికీ పునాది - సహనశక్తి యొక్క లోపం. సహించే సంస్కారం మొదటి నుండీ లేదు. అందువలన తొందరగా భయపడిపోతారు. స్థానం మార్చేస్తారు లేదా గొడవపడిన వారిని మార్చేస్తారు కానీ తమని మార్చుకోరు. ఈ సంస్కారాన్ని మార్చుకోవాలి. నేను మారాలి అనుకోవాలి. స్థానాన్ని లేదా ఇతరులను మార్చుకోవటం కాదు. మిమ్మల్ని మీరు మార్చుకోవాలి. ఇది ఎక్కువగా స్మృతిలో ఉంచుకోండి. అర్థమైందా? ఇప్పుడు విదేశీ నుండి స్వదేశీ సంస్కారాన్ని తయారు చేసుకోండి. సహనశీలతా అవతారంగా అవ్వండి. దీనినే మీరు అంటారు స్వయాన్ని సర్దుకోవాలి (ఎడ్జస్ట్ అవ్వాలి) అని. వేరుగా అయిపోకూడదు. వదిలేయకూడదు.

హంస మరియు కొంగ విషయం వేరు. వాటికి పరస్పరం పడదు. అయినా కానీ ఎంత వరకు వీలైతే అంత వరకు వారి పట్ల శుభ భావనతో ప్రయత్నం చేయటం మీ కర్తవ్యం. కొంతమంది పూర్తిగా వ్యతిరేకంగా ఉంటారు. కానీ శుభభావన వల్ల నిమిత్తమైనవారి కన్నా పురుషార్థంలో ముందుకు వెళ్తున్నారు. అందువలన శుభ భావనతో ఫుల్ ఫోర్సుగా ప్రయత్నం చేయాలి. ఒకవేళ ఆ విధంగా అవ్వలేకపోతే ఎవరి సలహా అయినా తీసుకుని అడుగు వేయండి. ఎందువలన అనగా చాలా సమయాలలో ఈవిధమైన హద్దులో ఉండటం వల్ల అకళ్యాణం అవుతుంది. ఇలా కూడా జరుగుతుంది - బ్రాహ్మణాత్మల లోపం కారణంగా ఇతరాత్మలు కూడా భాగ్యం తీసుకోవటం


Created by Universal Document Converter

నుండి వంచితులవుతారు. అందువలన మొదట స్వయం ప్రయత్నం చేసి చూడండి. ఒకవేళ అది పెద్ద సమస్య అని భావించినట్లయితే నిమిత్త ఆత్మలతో పరిశీలన చేయించుకోండి. ఒకవేళ వారు కూడా వేరు అయిపోవటమే మంచిది అంటే దాని యొక్క బాధ్యత మీకు ఉండదు. మీరు నిశ్చింతగా ఉండవచ్చు. ఆవేశంలో వదిలి పెట్టేశారు కానీ పొరపాటు కారణంగా ఆ ఆత్మ ఆకర్షిస్తూ ఉంటుంది. అటువైపు బుద్ధి వెళ్తూ ఉంటుంది. తనువు ద్వారా వేరయ్యారు. కానీ మనస్సు అటువైపు ఉండటం వల్ల అటువైపే ఆలోచిస్తూ ఉంటారు. అందువలన నిమిత్తమైన ఆత్మలతో పరిశీలన చేయించుకోండి. ఎందువలన అంటే అది కర్మల యొక్క గుహ్యగతి. బలవంతంగా వచ్చేసినా సరే మనస్సు మాటిమాటికీ అటువైపే వెళ్తుంది. కర్మల యొక్క రహస్యాన్ని జ్ఞాన స్వరూపంతో తెలుసుకుని తర్వాత పరిశీలన చేయించుకోండి. తర్వాత కర్మ బంధనను కూడా జ్ఞానయుక్తంగా సమాప్తి చేసుకోండి.

బ్రాహ్మణాత్మలలో కూడా విశేషతల కారణంగా ఈర్ష్య ఉత్పన్నం అవుతుంది. ఈర్ష్య కారణంగా సంస్కారాల ఘర్షణ జరుగుతుంది. దీనిలో విశేష విషయం ఆలోచించాలి. విశేషతలున్నాయి కానీ నిమిత్తం చేసింది ఎవరు? వారిని చూడకండి. ఫలానావారిది ఈ బాధ్యత. ఫలానా టీచర్ నెంబర్ వన్ సేవాధారి అని. కానీ ఇది ఆలోచించండి - ఆ ఆత్మను నిమిత్తంగా చేసినవారు ఎవరు? ఇలా ఎప్పుడైతే మధ్యలో బాబా ఉంటారో అప్పుడు మాయ పారిపోతుంది. ఈర్ష్య పారిపోతుంది. అంటారు కదా - ఉంటే బాబా ఉంటారు లేకపోతే పాపం ఉంటుంది. ఈర్ష్య కూడా పాప కర్మ కదా! బాబా నిమిత్తం చేసారు అని భావిస్తే, బాబా ఏదైతే చేయిస్తారో దానిలో కళ్యాణం నిండి ఉంది. ఒకవేళ వారు మంచి విషయం చేయకపోయినా తప్పు చేస్తున్నా, ఎందుకంటే అందరూ పురుషార్థులే! అందువలన వారు తప్పు చేస్తున్నా కానీ శుభ భావనతో ఉండాలి ఈర్ష్యకు వశం కాకూడదు. కానీ బాబా సేవయే మా సేవ అనే శుభ భావనతో శ్రేష్ఠ బాధ్యతను ఇవ్వాలి. ఇచ్చేసిన తర్వాత స్వయం నిశ్చింత అయిపోండి. మరలా వీరికి ఇచ్చాను ఏమవుతుందో, ఏమి అవ్వదు కదా అని ఆలోచించకండి. అయినా కాకపోయినా అది పెద్దవారి బాధ్యత. మీరు శుభ భావనతో ఇచ్చారు. మీ పని మిమ్మల్ని ఖాళీ చేసుకోవటం. అది పెద్దవారి ధ్యాసలోకి రాలేదు అనుకోండి అప్పుడ రెండవసారి రాయండి. కానీ సేవాభావంతో నిమిత్తంగా అయినవారు ఆ విషయాలను వదిలేయండి. అంటే మీ సంకల్పాలను మరియు సమయాన్ని వ్యర్థం చేసుకోకండి. ఈర్ష్య పడకండి. కానీ ఎవరి పని? మరియు ఎవరు నిమిత్తంగా చేసారో అది జ్ఞాపకం ఉంచుకోండి. ఏ విశేషత కారణంగా వారిని విశేషంగా తయారుచేసారో ఆ విశేషతలు మీలో ధారణ చేయండి. అప్పుడు పరుగు పెడతారు. ఈర్ష్య ఉండదు.

ఎప్పుడూ తలక్రిందులు (అప్‌సెట్) అవ్వకూడదు. ఎవరైనా ఏదైనా అంటే వారిని అడగాలి మీరు ఏ భావనతో అన్నారు అని. ఒకవేళ వారు స్పష్టం చేయకపోతే నిమిత్తమైన వారిని అడగాలి. దీనిలో నా పొరపాటు ఏమిటి అని. మరలా మీరు పరిశీలన చేసుకుని నిశ్చింత అయిపోండి. ఒక విషయం అందరూ అర్థం చేసుకోండి. బ్రాహ్మణాత్మల ద్వారా ఇక్కడే కర్మలఖాతా పూర్తవుతుంది. ధర్మరాజపురి నుండి రక్షించుకునేందుకు అక్కడక్కడా బ్రాహ్మణులు నిమిత్తం అవుతారు. అందువలన బ్రాహ్మణ పరివారంలో ఇలా జరుగుతుంది ఏమిటి? అని భయపడకండి. బ్రాహ్మణుల కర్మలఖాతా బ్రాహ్మణుల ద్వారానే పూర్తి అవుతుంది. అందువలన కర్మలఖాతా పూర్తి అయిపోతుందని సంతోషంలో ఉండండి. అప్పుడే ఉన్నతి జరుగుతుంది. ఇప్పుడు ఒక ప్రతిజ్ఞ చేయండి- "చిన్న చిన్న విషయాలలో అయోమయం అవ్వము. సమస్యగా అవ్వము. కానీ సమస్యను పరిష్కరించేవారిగా అవుతామని" అర్థమైందా?

Created by Universal Document Converter

# సమర్థతకు గుర్తు - సంకల్పం, మాట, కర్మ, స్వభావ, సంస్కారాలలో బాబా సమానంగా ఉండాలి ..... 11-1-83

లండన్ గ్రూప్‌తో బాప్‌దాదా మాట్లాడిన మహావాక్యాలు :-

ఈరోజు ఆత్మికతండ్రి తన పిల్లలతో మనోభిరాముడైన బాబాకి ఇచ్చిన మనస్సు యొక్క సమాచారం తెలుసుకునేటందుకు వచ్చారు. అందరు మనోభిరామునికి మనస్సు ఇచ్చారు కదా! ఎప్పుడైతే మనోభిరాముడైన బాబా ఒక్కరికే మనస్సు ఇచ్చారో ఇక మనస్సులో బాబా తప్ప మరెవ్వరురారు. మనోభిరామునికి మనస్సు ఇవ్వటం అంటే మనస్సులో నింపుకోవటం. దీనినే సహజయోగం అంటారు. ఎక్కడ మనస్సు ఉంటుందో అక్కడికే బుద్ధి కూడా వెళ్ళిపోతుంది. కనుక మనస్సులో కూడా మనోభిరాముడు మరియు బుద్ధిలో కూడా అంటే స్మృతిలో కూడా మనోభిరాముడు ఉండాలి ఏ స్మృతి లేక వ్యక్తి మనోభిరాముని మధ్యలో రాలేరు ఇలా అనుభవం చేసుకుంటున్నారా? మనస్సు మరియు బుద్ధి అంటే స్మృతి, సంకల్పశక్తి అన్నీ బాబాకి ఇచ్చేసారు, ఇంకేమైనా ఉన్నాయా! మనసా, వాచా మరియు కర్మణా ద్వారా బాబా వారిగా అయిపోయారు. నేను బాబా వాడిని అనే సంకల్పం చేసారు మరియు మాట ద్వారా కూడా నేను బాబా వాడిని, బాబా నావాడు అని అంటారు కదా! మరియు కర్మలో కూడా ఏ సేవ చేస్తున్నా బాబా సేవయే నాసేవ అని భావించి చేస్తున్నారు. ఇలా మనసా, వాచా, కర్మణా ద్వారా బాబా వారిగా అయిపోయారు కదా! ఎక్కడి నుండి అయినా సంకల్పంలో అయినా మాయ వచ్చే అవకాశం ఏముంది! ఏదైనా సంకల్పం లేక ఏ రకమైన ఆకర్షణ వచ్చే తలుపు లేక కిటికీ ఏదైనా ఉందా? మాయ వచ్చే మార్గం - మనస్సు, బుద్ధి, మాట మరియు కర్మ. మాయ రావడానికి కొద్దిగా అయినా అవకాశం లేదు కదా అని నలువైపుల పరిశీలన చేసుకోండి. అవకాశం ఉందా? కలలు కూడా వీటి ఆధారంగానే వస్తాయి. బాబా దగ్గర ఒకసారి ఇవన్నీ నీవే అని అన్నారంటే ఇక ఏదైనా ఉందా? దీనినే నిరంతర స్మృతి అంటారు. చెప్పటం మరియు చేయటంలో తేడా చేయటం లేదు కదా? నీది అనే దానిలో నాది అనేది కలపటం లేదు కదా? సూర్యవంశం అంటే బంగారుయుగం. దానిలో కల్తీ ఉండదు కదా! మచ్చలేని వజ్రంగా అవ్వాలి. ఏ మచ్చ లేదు కదా!

ఏదైనా బలహీనత వర్ణన చేసే సమయంలో, సంకల్పంలో, మాటలో, కర్మలో, స్వభావ, సంస్కారాలలో ఏమి మాట్లాడుతున్నారు? నా ఆలోచన ఇలా ఉంది, నా సంస్కారమే ఇంత అంటున్నారు. కానీ బాబా యొక్క సంస్కారం ఏదైతే ఉందో అదే మన సంస్కారం, బాబా యొక్క సంకల్పమే మన సంకల్పం. ఎప్పుడైతే ఇలా సంకల్పాన్ని, సంస్కారాన్ని బాబా సమానంగా చేసుకుంటారో అప్పుడిక ఏమి చేయము, నా స్వభావ సంస్కారమే ఇంత అనే మాట రాదు. ఏం చేయను... ఈ మాటయే బలహీన మాట. సమర్థతకు గుర్తు - సంకల్పం, మాట, కర్మ, స్వభావ, సంస్కారాలలో బాబా సమానంగా ఉండాలి. బాబావి వేరుగా, మనవి వేరుగా ఉండవు. వారి సంకల్పంలో, మాటలో, ప్రతి విషయంలో బాబా, బాబా అనే మాట స్వతహాగా వస్తుంది మరియు కర్మ చేస్తూ చేసిచేయించే బాబా చేయిస్తున్నారు అనే అనుభవం అవుతుంది. ఎప్పుడైతే అన్నింటిలో బాబా అని వస్తుందో బాబా ముందుకి మాయ రాలేదు. ఉంటే బాబా ఉంటారు లేకపోతే మాయ ఉంటుంది. లండన్ నివాసీలు బాబా, బాబా అంటూ బాబాని స్మృతిలో ఉంచుకుంటూ సదాకాలికంగా మాయని జయించేవారిగా అయిపోయారా! సదాకాలిక వారసత్వం తీసుకుంటున్నారు కనుక


Created by Universal Document Converter

స్మృతి కూడా సదాకాలికంగా ఉండాలి కదా! సదాకాలికంగా మాయను కూడా జయించాలి. లండన్ సేవా పునాదిస్థానం. పునాది స్థానంలో ఉండేవారు కూడా పునాదిలా గట్టిగా ఉండాలి. ఏం చేయము, ఎలా చేయము అనే ఫిర్యాదులు ఏమీ లేవు కదా! మాయ గురించి నాటకాలు చాలా వేస్తున్నారు కదా! మాయ లేకుండా నాటకం కూడా చూపించడంలేదు. మాయ యొక్క రకరకాలైన స్వరూపాలు చూపిస్తున్నారు కదా! ప్రతి విషయంలో పరిపక్వంగా ఉండే విషయం యొక్క నాటకం చూపించండి. మాయ యొక్క ముఖ్య స్వరూపం గురించి మంచిగా తెలుసు కదా! కానీ మాయని జయించిన తర్వాత అదే మాయా స్వరూపం ఏవిధంగా మారిపోతుంది అనే నాటకాన్ని చూపించండి. శారీరకదృష్టి అంటే దానినే మీరు కామం అంటారు అది ఆత్మికస్నేహ రూపంలోకి మారిపోతుంది. ఆవిధంగా అన్ని వికారాలు పరివర్తన అయిపోతాయి. ఏవిధంగా పరివర్తన అయ్యాయి అనేది ప్రత్యక్షంలో అనుభవం చేసుకోండి మరియు చూపించండి. లండన్ నివాసీలు విశేషంగా స్వఉన్నతి గురించి మరియు విశ్వ కళ్యాణం గురించి ఏ లక్ష్యం పెట్టుకున్నారు? అందరికీ విశేషంగా మేము ఫరిస్తాలము అనే స్మృతి ఉండాలి. ఫరిస్తా యొక్క స్వరూపం ఏమిటి, మాట ఏమిటి, కర్మ ఏమి ఉంటుందో అలా వారు స్వతహాగానే ఫరిస్తారూపంలో నడుస్తారు. ఫరిస్తాను ఫరిస్తాను ఇదే స్మృతి సదా ఉంచుకోండి. బాబా వారిగా అయ్యారు మరియు నాదంతా నీదే అన్నారు అంటే ఏమయ్యారు! తేలికైన ఫరిస్తా అయ్యారు కదా! ఈ లక్ష్యాన్ని సదా సంపన్నం చేసుకునేటందుకు అంతా బాబాదే నాదంటూ ఏమీ లేదు అనే ఈ మాట సదా స్మృతిలో ఉండాలి. ఎక్కడ నాది అనేది వస్తుందో అక్కడ నీది అనండి. అప్పుడిక ఏ బరువు అనుభవం అవ్వదు. ప్రతి సంవత్సరం అడుగు ముందుకు వేస్తున్నారు మరియు సదా ముందుకు వెళ్తూ ఉంటారు, ఎగిరేకళలోకి వెళ్ళే ఫరిస్తాలు ఇది పక్కాయే కదా! అలజడి అయ్యేవారు కాదు. మంచిది- లండన్ నివాసీయుల యొక్క మహిమ అయితే అందరికీ తెలుసు. మిమ్మల్ని అందరు ఏ దృష్టితో చూస్తారు? సదా మాయాజీత్. ఎందుకంటే శక్తిశాలి డబల్‌పాలన లభిస్తుంది. బాప్‌దాదా పాలన అయితే సదా ఉంటుంది కానీ బాబా ఎవరిని నిమిత్తం చేసారో వారి యొక్క శక్తిశాలి పాలన కూడా లభిస్తుంది. నిరాకారిని, ఆకారిని మరియు సాకారిని ముగ్గురిని అనుసరిస్తే ఏమౌతారు? ఫరిస్తాగా అవుతారు కదా! లండన్ నివాసీలు అంటే నో కంప్లైంట్స్ (ఏ ఫిర్యాదులు లేవు) నో కన్ఫ్యూజ్ (ఏ అయోమయం లేదు). అలౌకికజీవితం కలిగినవారు, అందరు స్వరాజ్యం యొక్క కింగ్ (రాజు) మరియు క్వీన్ (రాణి) మీ నషా ఎంత ఆత్మికమైనది! ఇప్పుడు కూడా రాజులు మరియు భవిష్యత్తులో కూడా రాజులు. డబల్ నషా ఉంది కదా!

## స్వదర్శనచక్రధారియే చక్రవర్తి రాజ్యభాగ్యానికి అధికారి ..... 13-1-83

విశ్వకళ్యాణకారి, వరదాని, మహాదాని, దృష్టి ద్వారా అద్భుతం చేసే బాబా మాట్లాడుతున్నారు.

అందరు మిమ్మల్ని మీరు స్వదర్శనచక్రధారిగా భావిస్తున్నారా? స్వదర్శన చక్రధారులే భవిష్యత్తులో చక్రవర్తి రాజ్యభాగ్యానికి అధికారి అవుతారు. స్వదర్శనచక్రధారి అంటే మొత్తం చక్రంలో తమ యొక్క రకరకాల పాత్రలు తెలుసుకునేవారు. మనందరం ఈ చక్రంలో హీరో పాత్ర అభినయించే విశేషాత్మలం అనే విశేష విషయాన్ని అందరు తెలుసుకున్నారు. ఈ అంతిమ జన్మలో వజ్రసమానమైన జీవితాన్ని తయారుచేసుకోవటం ద్వారా కల్పమంతటిలో హీరో పాత్ర అభినయించేవారిగా అవుతారు. ఆది నుండి అంతిమం వరకు ఏయే జన్మలు తీసుకున్నారో



Created by Universal Document Converter

స్మృతి కూడా సదాకాలికంగా ఉండాలి కదా! సదాకాలికంగా మాయను కూడా జయించాలి. లండన్ సేవా పునాదిస్థానం. పునాది స్థానంలో ఉండేవారు కూడా పునాదిలా గట్టిగా ఉండాలి. ఏం చేయము, ఎలా చేయము అనే ఫిర్యాదులు ఏమీ లేవు కదా! మాయ గురించి నాటకాలు చాలా వేస్తున్నారు కదా! మాయ లేకుండా నాటకం కూడా చూపించడంలేదు. మాయ యొక్క రకరకాలైన స్వరూపాలు చూపిస్తున్నారు కదా! ప్రతి విషయంలో పరిపక్వంగా ఉండే విషయం యొక్క నాటకం చూపించండి. మాయ యొక్క ముఖ్య స్వరూపం గురించి మంచిగా తెలుసు కదా! కానీ మాయని జయించిన తర్వాత అదే మాయా స్వరూపం ఏవిధంగా మారిపోతుంది అనే నాటకాన్ని చూపించండి. శారీరకదృష్టి అంటే దానినే మీరు కామం అంటారు అది ఆత్మికస్నేహ రూపంలోకి మారిపోతుంది. ఆవిధంగా అన్ని వికారాలు పరివర్తన అయిపోతాయి. ఏవిధంగా పరివర్తన అయ్యాయి అనేది ప్రత్యక్షంలో అనుభవం చేసుకోండి మరియు చూపించండి. లండన్ నివాసీలు విశేషంగా స్వఉన్నతి గురించి మరియు విశ్వ కళ్యాణం గురించి ఏ లక్ష్యం పెట్టుకున్నారు? అందరికీ విశేషంగా మేము ఫరిస్తాలము అనే స్మృతి ఉండాలి. ఫరిస్తా యొక్క స్వరూపం ఏమిటి, మాట ఏమిటి, కర్మ ఏమి ఉంటుందో అలా వారు స్వతహాగానే ఫరిస్తారూపంలో నడుస్తారు. ఫరిస్తాను ఫరిస్తాను ఇదే స్మృతి సదా ఉంచుకోండి. బాబా వారిగా అయ్యారు మరియు నాదంతా నీదే అన్నారు అంటే ఏమయ్యారు! తేలికైన ఫరిస్తా అయ్యారు కదా! ఈ లక్ష్యాన్ని సదా సంపన్నం చేసుకునేటందుకు అంతా బాబాదే నాదంటూ ఏమీ లేదు అనే ఈ మాట సదా స్మృతిలో ఉండాలి. ఎక్కడ నాది అనేది వస్తుందో అక్కడ నీది అనండి. అప్పుడిక ఏ బరువు అనుభవం అవ్వదు. ప్రతి సంవత్సరం అడుగు ముందుకు వేస్తున్నారు మరియు సదా ముందుకు వెళ్తూ ఉంటారు, ఎగిరేకళలోకి వెళ్ళే ఫరిస్తాలు ఇది పక్కాయే కదా! అలజడి అయ్యేవారు కాదు. మంచిది- లండన్ నివాసీయుల యొక్క మహిమ అయితే అందరికీ తెలుసు. మిమ్మల్ని అందరు ఏ దృష్టితో చూస్తారు? సదా మాయాజీత్. ఎందుకంటే శక్తిశాలి డబల్‌పాలన లభిస్తుంది. బాప్‌దాదా పాలన అయితే సదా ఉంటుంది కానీ బాబా ఎవరిని నిమిత్తం చేసారో వారి యొక్క శక్తిశాలి పాలన కూడా లభిస్తుంది. నిరాకారిని, ఆకారిని మరియు సాకారిని ముగ్గురిని అనుసరిస్తే ఏమౌతారు? ఫరిస్తాగా అవుతారు కదా! లండన్ నివాసీలు అంటే నో కంప్లైంట్స్ (ఏ ఫిర్యాదులు లేవు) నో కన్‌ఫ్యూజ్ (ఏ అయోమయం లేదు). అలౌకికజీవితం కలిగినవారు, అందరు స్వరాజ్యం యొక్క కింగ్ (రాజు) మరియు క్వీన్ (రాణి) మీ నషా ఎంత ఆత్మికమైనది! ఇప్పుడు కూడా రాజులు మరియు భవిష్యత్తులో కూడా రాజులు. డబల్ నషా ఉంది కదా!

## స్వదర్శనచక్రధారియే చక్రవర్తి రాజ్యభాగ్యానికి అధికారి ..... 13-1-83

విశ్వకళ్యాణకారి, వరదాని, మహాదాని, దృష్టి ద్వారా అద్భుతం చేసే బాబా మాట్లాడుతున్నారు.

అందరు మిమ్మల్ని మీరు స్వదర్శనచక్రధారిగా భావిస్తున్నారా? స్వదర్శన చక్రధారులే భవిష్యత్తులో చక్రవర్తి రాజ్యభాగ్యానికి అధికారి అవుతారు. స్వదర్శనచక్రధారి అంటే మొత్తం చక్రంలో తమ యొక్క రకరకాల పాత్రలు తెలుసుకునేవారు. మనందరం ఈ చక్రంలో హీరో పాత్ర అభినయించే విశేషాత్మలం అనే విశేష విషయాన్ని అందరు తెలుసుకున్నారు. ఈ అంతిమ జన్మలో వజ్రసమానమైన జీవితాన్ని తయారుచేసుకోవటం ద్వారా కల్పమంతటిలో హీరో పాత్ర అభినయించేవారిగా అవుతారు. ఆది నుండి అంతిమం వరకు ఏయే జన్మలు తీసుకున్నారో


Created by Universal Document Converter

జ్ఞాపకం ఉందా? ఎందుకంటే ఈ సమయంలో జ్ఞానసాగరులుగా అవుతున్నారు. ఈ సమయంలోనే మీ యొక్క అన్ని జన్మల గురించి తెలుసుకుంటున్నారు, అయిదు వేల సంవత్సరాల యొక్క జాతకం తెలుసుకున్నారు. జాతకం గురించి చెప్పేవారు కూడా రెండు, నాలుగు జన్మల గురించే చెప్తారు కానీ బాప్‌దాదా మీ అందరికీ అన్ని జన్మల జాతకం చెప్పారు. కనుక మీరందరు మాస్టర్ జ్ఞాన సాగరులుగా అయ్యారు కదా! మొత్తం లెక్క చిత్రాలలో కూడా చూపించారు కదా! మీ జాతకం యొక్క చిత్రం చూసారా? ఆ చిత్రాన్ని చూసి ఇది మా జాతక చిత్రం అని అనుభవం చేసుకుంటున్నారా? లేక జ్ఞానం అర్ధం చేయించే చిత్రం అని భావిస్తున్నారా? విశేషాత్మలైన మేమే సృష్టి యొక్క ఆది నుండి అంతిమం వరకు పాత్ర అభినయించేవారము అనే నషా ఉంది కదా? బ్రహ్మాబాబాతో పాటు అంటే సృష్టి యొక్క ఆదిపిత మరియు ఆదిమాతతో కలిసి కల్పమంతటిలో రకరకాల పాత్రలు అభినయిస్తూ వచ్చారు కదా! బ్రహ్మాబాబాతో కల్పమంతా ప్రీతి యొక్క రీతి నిలుపుకునేవారు కదా! నిర్వాణధామానికి వెళ్ళే కోరికతో ఉన్నవారు కాదు కదా! ఎవరైతే ఆది చూడలేదో వారు ఏమి చేసారు! మీరు సృష్టి ఆది యొక్క సుందర దృశ్యాలు ఎన్నో చూసారు! ఆ సమయం, ఆ రాజ్యం, అక్కడి మీ స్వరూపం, సర్వసంపన్న జీవితం మంచిగా జ్ఞాపకం ఉన్నాయా లేక జ్ఞాపకం తీసుకురావాలా? మీ ఆది జన్మ అంటే మొదటి జన్మ మరియు ఇప్పటి అంతిమజన్మ రెండింటి గొప్పతనం మంచిగా తెలుసుకున్నారు కదా! రెండింటి మహిమ అపరంఅపారం.

ఏవిధంగా అయితే ఆదిదేవ్ బ్రహ్మ మరియు ఆది ఆత్మ శ్రీకృష్ణుడు ఇద్దరికీ తేడా చూపిస్తారు మరియు ఇద్దరినీ వెనువెంట చూపిస్తారు కదా అదేవిధంగా మీరందరు కూడా మీ యొక్క బ్రాహ్మణస్వరూపం మరియు దేవతాస్వరూపం రెండింటినీ ఎదురుగా ఉంచుకుని ఆది నుండి అంతిమం వరకు మనం ఎంత శ్రేష్టాత్మలం అనేది చూసుకోండి. అప్పుడు చాలా నషాగా మరియు సంతోషంగా ఉంటుంది. తయారుచేసేవారికి మరియు తయారయ్యేవారికి ఇద్దరికీ విశేషత ఉంది. పిల్లల యొక్క రెండు స్వరూపాలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. నెంబరువారీగా ఉన్నా కానీ అందరు దేవాత్మగా అయితే అవుతారు కదా! దేవాత్మలను అందరు పూజ్యులుగా, శ్రేష్టంగా, మహాన్‌గా భావిస్తారు. చివరి నెంబర్ దేవాత్మ అయినా పూజ్యాత్మ యొక్క లిస్ట్‌లో ఉంటుంది. అర్ధకల్పం రాజ్యభాగ్యం పొందారు మరియు అర్ధకల్పం పూజ్యనీయ మరియు మహిమాయోగ్యమైన శ్రేష్టాత్మగా అయ్యారు. మీ చిత్రాల యొక్క పూజ మరియు చైతన్యరూపంలో బ్రాహ్మణరూపం నుండి దేవాత్మ యొక్క రూపాన్ని కూడా ఇప్పుడు చూస్తున్నారు. దీనికంటే శ్రేష్టమైనది ఏదైనా ఉంటుందా! సదా ఈ స్మతి స్వరూపంలో స్థితులవ్వండి. అప్పుడు మాటిమాటికీ క్రింది స్థితి నుండి పైకి వెళ్ళడానికి శ్రమ చేయక్కర్లేదు. అందరు ఎక్కడి నుండి వచ్చినా ఈ సమయంలో మధువన నివాసీలే. మధువనం నివాసీలు అందరు సహజ స్మృతిస్వరూపంగా అయ్యారు కదా! మధువన నివాసీలుగా అవ్వటం కూడా భాగ్యవంతులుగా అవ్వటం. ఎందుకంటే మధువనం యొక్క ద్వారం దగ్గరికి రావటం అంటే సదాకాలిక వరదానం పొందటం. స్థానానికి కూడా గొప్పతనం ఉంటుంది. మధువన నివాసీయులందరు వరదాన స్వరూపంలో స్థితులయ్యారు కదా! సంపన్నస్థితిని అనుభవం చేసుకుంటున్నారు కదా! సంపన్నస్వరూపులు సదా సంతోషంలో నాట్యం చేస్తూ, బాబా యొక్క గుణాలు పాడుతూ ఉంటారు. మీరు సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటే మిమ్మల్ని చూసి అందరి మనస్సు కూడా సంతోషంగా నాట్యం చేయాలి. ఎలా అయితే స్థూలంగా నాట్యం చేసేవారిని చూస్తుంటే ఇతరులలో కూడా నాట్యం చేయాలనే ఉత్సాహ ఉల్లాసాలు వస్తాయి కదా! కనుక సదా ఇలా నాట్యం చేస్తూ ఉండండి మరియు పాడుతూ ఉండండి.


Created by Universal Document Converter

డబల్‌విదేశీ పిల్లలకు ఇది కూడా విశేష అవకాశం ఎందుకంటే ఇప్పుడు ప్రియమైనవారు. డబల్‌విదేశీయుల సంఖ్య పెరిగిపోతే ఏం చేస్తారు! భారతవాసీయులు ఎలా అయితే డబల్‌విదేశీయులైన మీకు అవకాశం ఇచ్చారో అదేవిధంగా మీరు కూడా ఇతరులకు అవకాశం ఇస్తారు కదా! ఇతరుల సంతోషంలో మన సంతోషాన్ని అనుభవం చేసుకోవడమే మహాదానిగా అవ్వటం.

## సహజయోగి మరియు ప్రయోగి యొక్క వివరణ ..... 15-1-83

సదా సహజయోగి యొక్క స్థితిలో స్థితులుచేసే, సుఖసాగరుడైన శివబాబా మాట్లాడుతున్నారు

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సహయోగి భుజాలను చూస్తున్నారు. నా యొక్క సహయోగి భుజాలు శ్రేష్ఠకార్యాన్ని ఏవిధంగా సఫలం చేస్తున్నారు అని. ప్రతి భుజం యొక్క దివ్య అలౌకిక కార్యం యొక్క వేగం చూసి బాప్‌దాదా హర్షిస్తూ ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. బాప్‌దాదా చూస్తూ ఉంటారు - కొన్ని కొన్ని భుజాలు సదా అలసిపోనివారిగా మరియు ఒకే శ్రేష్ఠ ఉత్సాహ ఉల్లాసాలతో మరియు తీవ్రవేగంతో సహయోగిగా ఉన్నారు మరియు కొంతమంది కార్యం చేస్తూ ఉంటారు కానీ మధ్యమధ్యలో ఉత్సాహ ఉల్లాసాలలో తేడా వస్తుంది. కానీ సదా అలసిపోని, తీవ్రవేగంతో వెళ్ళే భుజాల యొక్క ఉత్సాహ ఉల్లాసాలు చూసి మరలా వారు కూడా తీవ్రవేగంతో కార్యం చేయటం ప్రారంభిస్తున్నారు. ఒకరికొకరు సహయోగం ద్వారా వేగాన్ని తీవ్రం చేసుకుంటూ వెళ్తున్నారు.

బాప్‌దాదా ఈరోజు మూడు రకాలైన పిల్లలను చూస్తున్నారు. ఒకరు - సహజయోగి, రెండవవారు - ప్రతి విధిని మాటిమాటికి ప్రయోగించే ప్రయోగి. మూడవవారు - సహయోగి. ముగ్గురు యోగులే కానీ రకరకాల స్థితులలో ఉన్నారు. సహజయోగులు సమీప సంబంధము మరియు సర్వప్రాప్తులు ఉన్న కారణంగా సహజయోగాన్ని సదా, స్వతహాగా అనుభవం చేసుకుంటున్నారు. సదా సమర్థస్వరూపంగా ఉన్న కారణంగా నేను బాబా వాడిని ఈ నషాలో సదా అనుభవం చేసుకుంటున్నారు. నేను ఆత్మను, నేను బాబా పిల్లవాడిని అని జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం లేదు. నేనే ఇలా ఈ అనుభవం యొక్క నషాతో స్వతహాగా ప్రాప్తిస్వరూపంగా ఉంటారు. సహజయోగికి సర్వ సిద్ధులు స్వతహాగా అనుభవం అవుతాయి. అందువలనే సహజయోగులు సదా శ్రేష్ఠ ఉత్సాహ ఉల్లాసాల యొక్క సంతోషంలో ఏకీరసంగా ఉంటారు. సహజయోగులు సర్వప్రాప్తుల యొక్క అధికార స్వరూపంలో సదా శక్తిశాలి స్థితిలో స్థితులై ఉంటారు.

ప్రయోగం చేసే ప్రయోగీలు సదా ప్రతి స్వరూపం యొక్క, ప్రతి వాక్యం యొక్క ప్రాప్తి స్వరూపాన్ని ప్రయోగం చేస్తూ ఆ స్థితిని అనుభవం చేసుకుంటారు. కానీ అప్పుడప్పుడు సఫలత అనుభవం చేసుకుంటారు, అప్పుడప్పుడు శ్రమను అనుభవం చేసుకుంటారు కానీ ప్రయోగిగా ఉన్న కారణంగా, బుద్ధి అభ్యాసం యొక్క ప్రయోగశాలలో బిజీగా ఉన్న కారణంగా 75% మాయ నుండి రక్షణగా ఉంటారు. కారణం ఏమిటి? ప్రయోగి ఆత్మకి క్రొత్త క్రొత్త రకరకాలైన అనుభవాలు చేసుకోవాలనే కోరిక ఉంటుంది. ఈ కోరికలో నిమగ్నమై ప్రయోగశాలలో ఉన్న కారణంగా మాయ నుండి రక్షణగా ఉంటుంది. కానీ ఏకీరసంగా ఉండదు. అప్పుడప్పుడు అనుభవం


Created by Universal Document Converter

డబల్‌విదేశీ పిల్లలకు ఇది కూడా విశేష అవకాశం ఎందుకంటే ఇప్పుడు ప్రియమైనవారు. డబల్‌విదేశీయుల సంఖ్య పెరిగిపోతే ఏం చేస్తారు! భారతవాసీయులు ఎలా అయితే డబల్‌విదేశీయులైన మీకు అవకాశం ఇచ్చారో అదేవిధంగా మీరు కూడా ఇతరులకు అవకాశం ఇస్తారు కదా! ఇతరుల సంతోషంలో మన సంతోషాన్ని అనుభవం చేసుకోవడమే మహాదానిగా అవ్వటం.

## సహజయోగి మరియు ప్రయోగి యొక్క వివరణ ..... 15-1-83

సదా సహజయోగి యొక్క స్థితిలో స్థితులుచేసే, సుఖసాగరుడైన శివబాబా మాట్లాడుతున్నారు

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సహయోగి భుజాలను చూస్తున్నారు. నా యొక్క సహయోగి భుజాలు శ్రేష్టకార్యాన్ని ఏవిధంగా సఫలం చేస్తున్నారు అని. ప్రతి భుజం యొక్క దివ్య అలౌకిక కార్యం యొక్క వేగం చూసి బాప్‌దాదా హర్షిస్తూ ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. బాప్‌దాదా చూస్తూ ఉంటారు - కొన్ని కొన్ని భుజాలు సదా అలసిపోనివారిగా మరియు ఒకే శ్రేష్ట ఉత్సాహ ఉల్లాసాలతో మరియు తీవ్రవేగంతో సహయోగిగా ఉన్నారు మరియు కొంతమంది కార్యం చేస్తూ ఉంటారు కానీ మధ్యమధ్యలో ఉత్సాహ ఉల్లాసాలలో తేడా వస్తుంది. కానీ సదా అలసిపోని, తీవ్రవేగంతో వెళ్ళే భుజాల యొక్క ఉత్సాహ ఉల్లాసాలు చూసి మరలా వారు కూడా తీవ్రవేగంతో కార్యం చేయటం ప్రారంభిస్తున్నారు. ఒకరికొకరు సహయోగం ద్వారా వేగాన్ని తీవ్రం చేసుకుంటూ వెళ్తున్నారు.

బాప్‌దాదా ఈరోజు మూడు రకాలైన పిల్లలను చూస్తున్నారు. ఒకరు - సహజయోగి, రెండవవారు - ప్రతి విధిని మాటిమాటికి ప్రయోగించే ప్రయోగి. మూడవవారు - సహయోగి. ముగ్గురు యోగులే కానీ రకరకాల స్థితులలో ఉన్నారు. సహజయోగులు సమీప సంబంధము మరియు సర్వప్రాప్తులు ఉన్న కారణంగా సహజయోగాన్ని సదా, స్వతహాగా అనుభవం చేసుకుంటు న్నారు. సదా సమర్థస్వరూపంగా ఉన్న కారణంగా నేను బాబా వాడిని ఈ నషాలో సదా అనుభవం చేసుకుంటున్నారు. నేను ఆత్మను, నేను బాబా పిల్లవాడిని అని జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం లేదు. నేనే ఇలా ఈ అనుభవం యొక్క నషాతో స్వతహాగా ప్రాప్తిస్వరూపంగా ఉంటారు. సహజయోగికి సర్వ సిద్ధులు స్వతహాగా అనుభవం అవుతాయి. అందువలనే సహజయోగులు సదా శ్రేష్ట ఉత్సాహ ఉల్లాసాల యొక్క సంతోషంలో ఏకీరసంగా ఉంటారు. సహజయోగులు సర్వప్రాప్తుల యొక్క అధికార స్వరూపంలో సదా శక్తిశాలి స్థితిలో స్థితులై ఉంటారు.

ప్రయోగం చేసే ప్రయోగీలు సదా ప్రతి స్వరూపం యొక్క, ప్రతి వాక్యం యొక్క ప్రాప్తి స్వరూపాన్ని ప్రయోగం చేస్తూ ఆ స్థితిని అనుభవం చేసుకుంటారు. కానీ అప్పుడప్పుడు సఫలత అనుభవం చేసుకుంటారు, అప్పుడప్పుడు శ్రమను అనుభవం చేసుకుంటారు కానీ ప్రయోగిగా ఉన్న కారణంగా, బుద్ధి అభ్యాసం యొక్క ప్రయోగశాలలో బిజీగా ఉన్న కారణంగా 75% మాయ నుండి రక్షణగా ఉంటారు. కారణం ఏమిటి? ప్రయోగి ఆత్మకి క్రొత్త క్రొత్త రకరకాలైన అనుభవాలు చేసుకోవాలనే కోరిక ఉంటుంది. ఈ కోరికలో నిమగ్నమై ప్రయోగశాలలో ఉన్న కారణంగా మాయ నుండి రక్షణగా ఉంటుంది. కానీ ఏకీరసంగా ఉండదు. అప్పుడప్పుడు అనుభవం


Created by Universal Document Converter

అయినప్పుడు చాలా ఉత్సాహ ఉల్లాసాలతో ఉంటుంది మరియు అప్పుడప్పుడు విధి ద్వారా సిద్ధి యొక్క ప్రాప్తి తక్కువగా ఉన్న కారణంగా ఉత్సాహ ఉల్లాసాలలో తేడా వస్తుంది. ఉత్సాహ ఉల్లాసాలు తక్కువైన కారణంగా శ్రమగా అనిపిస్తుంది. అందువలనే అప్పుడప్పుడు సహజయోగిగా, అప్పుడప్పుడు శ్రమ చేసే యోగిగా ఉంటారు. నేను ఆత్మను, పిల్లవాడిని, మాష్టర్ సర్వశక్తివంతుడిని – ఈ స్మృతి ద్వారా సిద్ధిని పొందడానికి మాటిమాటికి ప్రయత్నిస్తూ ఉంటారు. అప్పుడప్పుడు ఈ స్థితిలో స్థితులై ఏది ఆలోచిస్తే అది అనుభవం చేసుకుంటారు. అప్పుడప్పుడు మాటిమాటికి ఆలోచించిన తర్వాత ఆ స్వరూపంగా అవుతారు. వీరినే ప్రయోగి ఆత్మ అంటారు. సహజయోగి అంటే అధికారస్వరూపం. మాటిమాటికి అధ్యయనం చేసేవారు ప్రయోగి ఆత్మలు. ఈరోజు బాబా సహజయోగి ఎవరు మరియు ప్రయోగి ఎవరు అనేది చూస్తున్నారు. ప్రయోగి కూడా అప్పుడప్పుడు సహజయోగిగా అయిపోతుంది కానీ సదా కాదు. ఏ సమయంలో ఏ స్థితి ఉండాలో ఆవిధంగా స్థూల ముఖం యొక్క రూపం కూడా మారుస్తూ ఉంటుంది. మనస్సు యొక్క స్థితి ముఖం యొక్క రూపం ద్వారా తెలుస్తుంది. బాప్‌దాదా ప్రతి పిల్లవాని యొక్క స్థితిని కూడా చూస్తున్నారు. మరియు రూపాన్ని కూడా చూస్తున్నారు. రోజంతటిలో ఎన్ని రూపాలు మారుస్తున్నారు! మీ యొక్క రకరకాల రూపాలు గురించి తెలుసా? సాక్షి అయ్యి స్వయాన్ని చూసుకుంటున్నారా? బాప్‌దాదా అయితే ఈ అనంతమైన ఆటను ఎప్పుడు కావాలంటే అప్పుడు చూస్తూ ఉంటారు.

లౌకిక ప్రపంచంలో ఒకరే రకరకాల రూపాలు మార్చి నవ్వు వచ్చే ఆట చూపిస్తారు కదా! విదేశంలో ఈ ఆట ఉంటుందా? ఇక్కడ ప్రత్యక్షంలో ఇటువంటి ఆట ఆడటంలేదు కదా? ఇక్కడ కూడా ఒకోసారి బరువు కారణంగా లావుగా అయిపోతున్నారు మరియు అప్పుడప్పుడు ఆలోచించే సంస్కారం ఉన్న కారణంగా పొడవుగా అయిపోతున్నారు మరియు అప్పుడప్పుడు బలహీనంగా అయిపోయిన కారణంగా తమని తాము చాలా చిన్నగా చూసుకుంటున్నారు. అప్పుడప్పుడు చిన్నగా, అప్పుడప్పుడు పొడవుగా, అప్పుడప్పుడు పెద్దగా అయిపోతున్నారు. ఈ ఆట బావుందనిపిస్తుందా? డబల్‌విదేశీయులందరు సహజయోగులేనా? ఈరోజు సహజయోగం యొక్క చార్ట్ ఉందా? కేవలం ప్రయోగం చేసే ప్రయోగులు కాదు కదా! డబల్‌విదేశీయులు మధువనం నుండి సదాకాలికంగా సహజయోగిగా ఉండే అనుభవం చేసుకుని వెళ్తున్నారా? మంచిది– సహయోగి కూడా యోగియే దాని వివరణ మరోసారి వినిపిస్తాను.


Created by Universal Document Converter

# సంగమయుగంలో బాబా మరియు బ్రాహ్మణులు సదా వెనువెంట ఉంటారు ......21-1-83

అనంతమైన సేవకి నిమిత్తం చేసే బాప్‌దాదా తన స్నేహి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన కుడిభుజాలకు షేక్‌హ్యాండ్ (కరచాలనం) ఇవ్వడానికి వచ్చారు. షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది? అందరు షేక్‌హ్యాండ్ ఇచ్చారా? అందరు ధృఢసంకల్పం చేసుకుని సత్యమైన ప్రియునికి ప్రేయసీలుగా అయితే అయ్యారు. అప్పుడే విశ్వసేవా కార్యం సంభాళించడానికి నిమిత్తంగా అయ్యారు. ప్రతిజ్ఞ పక్కాగా ఉన్న కారణంగానే బాప్‌దాదా కూడా ప్రతిజ్ఞ నిలుపుకోవలసి వచ్చింది. ప్రతిజ్ఞ పూర్తి అయ్యింది కదా! అందరికంటే సమీపంగా ఉండే భగవంతుని స్నేహితులు ఎవరు? మీరందరు భగవంతుని అతి సమీప స్నేహితులేనా! ఎందుకంటే సమాన కర్తవ్యంలో ఉన్నారు. ఎలా అయితే బాబా అనంతమైన సేవాధారియో అదేవిధంగా చిన్నవారైనా, పెద్దవారైనా మీరందరు కూడా అనంతమైన సేవాధారులు. ఈరోజు విశేషంగా చిన్న చిన్న స్నేహితుల కోసం వచ్చాను. ఎందుకంటే చిన్నవారైనా పెద్ద బాధ్యత తీసుకున్నారు కదా! అందువలనే చిన్న స్నేహితులు ఎక్కువగా ఇష్టమనిపిస్తున్నారు. ఇప్పుడిక నిందించడంలేదు కదా! మంచిది. (ఏదైతే ప్రతిజ్ఞ చేసారో అది నిలుపుకోవాలి అని అక్కయ్యలు పాట పాడారు).

బాప్‌దాదా అయితే సదా పిల్లల యొక్క సేవలోనే నిమగ్నమై ఉంటారు. ఇప్పుడు కూడా వెంట ఉన్నారు మరియు సదా వెంట ఉంటారు. కంబైండ్‌గా (కలిసి ఉండటం) ఉంటే కంబైండ్‌ని ఎవరైనా వేరు చేస్తారా? ఈ ఆత్మిక దంపతుల స్వరూపం ఎప్పుడు ఒకరి నుండి ఒకరిని వేరు చేయదు. ఎలాగైతే బ్రహ్మబాబా మరియు దాదా కంబైండ్‌రూపం వారిని ఎవరైనా వేరు చేయగలరా? బాబాని అనుసరించే శ్రేష్ఠబ్రాహ్మణాత్మ మరియు బాబా కంబైండ్‌రూపం. ఈ రావటం మరియు వెళ్ళటం అనేది డ్రామాలో డ్రామా. అనాది డ్రామానుసారం అనాది కంబైండ్‌రూపం అనేది సంగమయుగంలో తయారైపోయి ఉంది. ఎప్పటి వరకు సంగమయుగం ఉంటుందో అప్పటి వరకు బాబా మరియు శ్రేష్ఠాత్మలు సదా వెంటే ఉంటారు. అందువలన ఆటలో ఆట అనుకుంటూ నాట్యం చేయండి, పాటలు పాడండి, నవ్వుకోండి, మనోరంజనంగా ఉండండి కానీ కంబైండ్ రూపాన్ని మర్చిపోకండి. బాప్‌దాదా అయితే మాష్టర్ శిక్షకులను చాలా శ్రేష్ఠ దృష్టితో చూస్తారు. బ్రాహ్మణాత్మలందరు శ్రేష్ఠమైనవారే కానీ ఎవరైతే మాష్టర్ శిక్షకులుగా అయ్యి తమ హృదయంతో, ప్రాణంతో, ప్రేమతో రాత్రి, పగలు సత్యమైన సేవకులు అయ్యి సేవ చేస్తారో వారు విశేషంలో విశేషం మరియు ఆ విశేషంలో కూడా విశేషమైనవారు. మీ యొక్క ఈ స్వమానాన్ని జ్ఞాపకం ఉంచుకుని సంకల్పం, మాట మరియు కర్మలోకి రండి. మేము నయనాల వెలుగు, మస్తకమణులం, విజయీమాలలో మణులం మరియు బాబా యొక్క పెదవులపై చిరునవ్వు మేమే అని సదా ఇదే జ్ఞాపకం ఉంచుకోండి. నలువైపుల నుండి వచ్చిన చిన్న చిన్న మరియు పెద్ద స్నేహితులు మరియు ఎవరైతే వచ్చారో వారందరికీ పేరు పేరున ప్రియస్మృతులు స్వీకరించండి. క్రింద కూర్చున్నా, పైన కూర్చున్నా క్రింద ఉన్నవారు నయనాలలో ఉన్నారు, పైన కూర్చున్నవారు నయనాల ఎదురుగా ఉన్నారు. ఇప్పుడు ప్రతిజ్ఞ నిలుపుకున్నాను. స్నేహితులందరికీ, సహయోగులందరికీ ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# దాత యొక్క పిల్లలుగా అయ్యి అందరికీ సహయోగం ఇవ్వండి ..... 26-1-83

అందరికీ సహయోగం ఇవ్వడానికి నిమిత్తం చేసేటువంటి, సదా దాత శివబాబా తన యొక్క సేవాధారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన సేవాధారి సహయోగులను కలుసుకునేటందుకు వచ్చారు. ఎలా అయితే బాప్‌దాదా ఉన్నతోన్నతస్థితిలో స్థితులై అనంతమైన సేవకి నిమిత్తం అయ్యారో అదేవిధంగా మీరందరు కూడా ఉన్నతోన్నత సాకార స్థానంలో స్థితులై అనంతమైనసేవకి నిమిత్తం అయ్యారా! ఈ స్థానంపై అందరి దృష్టి ఉంది. ఎలా అయితే బాబా యొక్క యదార్ధస్థానం తెలుసుకోలేనప్పటికీ అందరి దృష్టి ఉన్నతంగా అంటే పైకి వెళ్తుంది కదా అదేవిధంగా సాకారంలో సర్వాత్మల యొక్క దృష్టి ఈ మహాన్‌స్థానంపైనే వెళ్తుంది మరియు వెళతాది కూడా! "ఎక్కడ ఉంది" ఇప్పటి వరకు ఇదే పరిశోధనలో ఉన్నారు. ఏదోక శ్రేష్టమైన గమ్యం లభిస్తుంది అనుకుంటున్నారు. కానీ ఆ స్థానం ఇదే, దీనిని గ్రహింపచేయడానికే నలువైపుల పరిచయం ఇచ్చే సేవ అందరు చేస్తున్నారు. ఈ అనంతమైన విశేషకార్యమే ఈ సేవను ప్రసిద్ధం చేస్తుంది - కలుసుకోవాలి, పొందాలంటే ఇక్కడి నుండే అని ప్రసిద్ధం అవుతుంది. ఇదే మన శ్రేష్టగమ్యం, విశ్వంలో ఈ శ్రేష్ట మూల నుండే సదాకాలికమైన ప్రాణదానం లభిస్తుంది. ఇలా ఈ అనంతమైన కార్యం ద్వారా విశాలరూపంతో ఈ కార్యం ప్రత్యక్షం అవ్వాలి. ఎలా అయితే భూమి లోపల దాగి ఉన్న లేక అణిగి ఉన్న వస్తువులు అకస్మాత్తుగా దొరికితే సంతోషంతో అన్ని వైపుల ప్రచారం చేస్తారు కదా అదేవిధంగా ఆధ్యాత్మిక ఖజానాలు లభించే ఈ స్థానం ఇప్పుడు గుప్తంగా ఉంది, దీనిని అనుభవం యొక్క నేత్రం ద్వారా పోగొట్టుకున్న, దాగి ఉన్న గుప్త ఖజానా యొక్క స్థానం లభించింది అని అనుభవం చేసుకుంటారు. నెమ్మది నెమ్మదిగా అందరి నోటి నుండి అక్కడ ఇంత శ్రేష్ట స్థానం ఉంది అనే మాట వస్తుంది. దీనిని ఎక్కువగా ప్రత్యక్షం చేయండి. విచిత్ర బాబా, విచిత్ర లీల మరియు విచిత్ర స్థానాన్ని చూసి సంతోషిస్తారు. అద్భుతమైన కార్యం, అద్భుతమైన విషయం అని అందరి నోటి నుండి వింటారు. ఇలా సదాకాలికంగా అనుభవం చేయించడానికి ఏమేమి తయారుచేసారు!

హాల్ తయారుచేస్తున్నారు, హాల్‌తో పాటు నడవడిక కూడా మంచిగా ఉందా? హాల్‌తో పాటు నడవడిక కూడా చూస్తారు కదా! హాల్ మరియు నడవడిక రెండూ విశాలంగా మరియు అనంతంగా ఉన్నాయి కదా! కూలివారు మరియు పెద్ద పెద్ద ఇంజనీరులు ఇద్దరి సహయోగం మరియు సంఘటన ద్వారా హాల్ యొక్క సుందర రూపం తయారయ్యింది ఒకవేళ కూలిపని చేసేవారు లేకపోతే ఇంజనీరులు మాత్రం ఏం చేస్తారు! వారైతే కాగితంపై ప్లాన్స్ గీస్తారు కానీ కూలివారు లేకుండా అది ప్రత్యక్షంలోకి రాదు. ఎలా అయితే స్థూల సహయోగంలో అందరి వ్రేలుతో హాల్ తయారయ్యిందో అలాగే హాల్‌తో పాటు విశేష నడవడిక చూపించడానికి విశేష స్వరూపాన్ని ప్రత్యక్షంలో చూపించండి. కేవలం బుద్ధిలో సంకల్పం చేయటం కాదు. ఎలా అయితే ఇంజనీరుల బుద్ధి యొక్క సంకల్పం మరియు కూలివారి కర్మ యొక్క సహాయంతో కార్యం సంపన్నం అయ్యిందో అలాగే మనస్సు యొక్క శ్రేష్టసంకల్పంతో పాటు కర్మ ద్వారా కూడా విచిత్ర నడవడిక యొక్క అనుభవం అవ్వాలి. ప్రత్యక్షస్వరూపం కర్మ ద్వారానే కనిపిస్తుంది. ఇలా నడవడాన్ని మరియు చేయడాన్ని సంకల్పం, మాట ద్వారా, చేతుల ద్వారా, పాదాల ద్వారా సంఘటితంగా

Created by Universal Document Converter

విచిత్ర స్వరూపాన్ని చూపించే ధృఢసంకల్పం చేసారా? ఇటువంటి నడవడిక యొక్క పటాన్ని తయారు చేసారా? కేవలం మూడువేల మంది సభగా కాదు, మూడువేల మందిలో సదా త్రిమూర్తి కనిపించాలి. ప్రతి ఒక్కరి ద్వారా వీరు బ్రహ్మ సమానంగా కర్మయోగులు, విష్ణు సమానంగా ప్రేమతో మరియు శక్తితో పాలన చేసేవారు మరియు శంకరుని సమానంగా తపస్వీ వాయుమండలం తయారుచేసేవారు అని అనుభవం అవ్వాలి. ఇలా స్వయంలో సర్వశక్తుల యొక్క స్టాక్ జమ చేసుకున్నారా? ఈ ఖజానా నిండుగా చేసుకున్నారా? ఈ స్టాక్ పరిశీలన చేసుకున్నారా? లేక పరిశీలన చేసుకోవడానికి సమయం లేనంతగా అందరు బిజీ అయిపోయారా?

సేవ యొక్క అవినాశి సఫలత కొరకు స్వయం యొక్క ఏ విషయం యొక్క పరివర్తన యొక్క ఆహుతి చేస్తారు? ఇలా మీకు మీరు ప్లాన్ తయారుచేసుకున్నారా? దాత యొక్క పిల్లలగా అయ్యి అందరికీ సహయోగం ఇవ్వటమే అన్నింటికంటే ఉన్నతమైన కానుక. పాడైపోయిన కార్యాన్ని, పాడైపోయిన సంస్కారాలను, మూడ్ పాడైపోయిన వారిని శుభభావనతో మంచిగా చేయటంలో అందరికీ సహయోగం చేయటమే ఉన్నతమైన దానం. వీరు ఇది చెప్పారు, ఇది చేసారు, ఇలా చూస్తూ, వింటూ, అర్ధం చేసుకుంటూ కూడా మీ సహయోగం యొక్క స్టాక్‌తో పరివర్తన చేయాలి. ఎలా అయితే ఎక్కడైనా స్థానం ఖాళీగా ఉంటే ఆల్‌రౌండ్‌సేవాధారులు సమయానుసారం ఆ స్థానాన్ని నింపేస్తారు అలాగే ఎవరిలో అయినా ఏదైనా లోపం అనుభవం అయితే మీ సహయోగంతో ఆ ఖాళీని నింపండి. దీని ద్వారా ఇతరుల యొక్క లోపం కూడా ఇతరులకెవరికీ అనుభవం అవ్వకూడదు. దీనినే దాత పిల్లలుగా అయ్యి సమయానికి వారికి సహయోగం యొక్క కానుక ఇవ్వటం అంటారు. వీరు ఇది చేసారు, ఇలా చేసారు అని ఆలోచించడం కాదు కానీ ఏది అవ్వాలో అది చేస్తూ ఉండండి. ఎవరి లోపం చూడకూడదు కానీ ముందుకు వెళ్తూ ఉండాలి. చాలా మంచి ఏమిటి అని కేవలం ఆలోచిస్తూ ఉండటం కాదు కానీ చేయాలి. దీనినే విచిత్ర నడవడిక యొక్క ప్రత్యక్షత అంటారు. సదా మంచే జరుగుతుంది మరియు సదా మంచే చేస్తూ ఉండాలి – ఈ సమర్ధ సంకల్పాన్ని వెంట ఉంచుకోండి. కేవలం వర్ణించడం కాదు కానీ నివారణ చేస్తూ నవనిర్మాణ కర్తవ్యం యొక్క సఫలతను ప్రత్యక్షరూపంలో చూస్తూ మరియు చూపిస్తూ ఉండండి. ఇటువంటి తయారీ చేస్తున్నారు కదా, ఎందుకంటే అందరి బాధ్యత అయినప్పటికీ విశేషంగా మదువనం నివాసీయులపై బాధ్యత ఉంటుంది. డబల్ బాధ్యత తీసుకున్నారు కదా! ఎలా అయితే హాల్ యొక్క ప్రారంభోత్సవం చేసారో అలాగే నడవడిక యొక్క ప్రారంభోత్సవం అయ్యిందా? అది కూడా రిహాల్సల్ అయ్యిందా, లేదా! రెండింటి కలయిక జరిగినప్పుడే నలువైపుల సఫలత యొక్క నగాఢా మ్రోగుతుంది. ఎంత ఉన్నతమైనస్థానమో అంతగా నలువైపుల ప్రకాశం వ్యాపిస్తుంది. ఇది అన్నింటికంటే ఉన్నతమైన స్థానం అనే మాట నలువైపులకి వ్యాపించాలి దీని కొరకు లైట్‌హౌస్‌గా మైట్‌హౌస్‌గా అవ్వాలి. మంచిది.

సదా స్వయాన్ని ప్రతి గుణం, ప్రతి శక్తి సంపన్నంగా చేసుకుని అందరికీ సాక్షాత్ బాబా యొక్క స్వరూపాన్ని సాక్షాత్కారం చేయించేవారికి, సదా విచిత్రస్థితిలో స్థితులై సాకార చిత్రం ద్వారా బాబాని ప్రత్యక్షం చేసేవారికి, ఉన్నతోన్నతస్థితి ద్వారా ఉన్నతోన్నత స్థానాన్ని ఉన్నతోన్నత ప్రాప్తుల యొక్క ఖజానాను ప్రత్యక్షం చేసేవారికి, అందరి మనస్సు నుండి లభించింది, పొందాము అనే పాట రావాలి అనే శుభభావన, శుభకామన ఉంచుకునే – ఈవిధమైన సర్వశ్రేష్ట అనంతమైన సేవాధారులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# సదా ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండేటందుకు యుక్తులు ...... 18-2-83

సదా సేవాసంలగ్నతలో నిమగ్నం చేసే బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు పిల్లలందరి మనోభిరాముడైన బాబా పిల్లల మనస్సు యొక్క మాటలకు, మనస్సు యొక్క మధురాతి, మధురమైన విషయాలకు జవాబు ఇచ్చేటందుకు పిల్లల మధ్యకు వచ్చారు. అమృతవేళ నుండి బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క రకరకాలైన రహస్యాలతో నిండి ఉన్న పాటలు వింటూ ఉంటారు. మొత్తం రోజంతటిలో ఎన్ని రకాలైన మరియు ఎంతమంది పిల్లల యొక్క పాటలు వింటూ ఉంటారు. సమయానుసారం ప్రతి పిల్లవాని యొక్క రకరకాల పాటలు వింటున్నారు. అన్నింటికంటే స్వతహాగా వచ్చే ఏ పాట వింటున్నారు? స్వతహా వస్తువు సదా ప్రియంగా అనిపిస్తుంది. పిల్లలందరి రకరకాల పాటలు వింటూ బాప్‌దాదా పిల్లలకు సారంలో ముఖ్య విషయాలు వినిపిస్తున్నారు.

పిల్లలందరు శక్తిననుసరించి మగ్నస్థితిలో స్థితులయ్యేటందుకు మరియు మగ్నస్వరూపం యొక్క అనుభవీమూర్తి అయ్యేటందుకు చాలా మంచి ధ్యాస పెట్టుకుని నడుస్తున్నారు. అందరి మనస్సు యొక్క ఉత్సాహ ఉల్లాసం ఒకటే - నేను బాబా సమానంగా సమీపరత్నంగా అయ్యి సదా సుపుత్రుని యొక్క ప్రత్యక్షత చూపించాలి అని. ఈ ఉత్సాహ ఉల్లాసాలే ఎగిరేకళకు ఆధారం. ఈ ఉత్సాహం రకరకాల విఘ్నాలను సమాప్తి చేసి సంపన్నంగా అవ్వటంలో చాలా సహయోగం చేస్తుంది. ఈ ఉత్సాహం యొక్క శుద్ధమైన మరియు ధృఢసంకల్పం విజయీగా అవ్వటంలో విశేష శక్తిశాలి శస్త్రంగా అవుతుంది. అందువలనే మనస్సులో ఉత్సాహ, ఉల్లాసాలను మరియు ఎగిరేకళ యొక్క సాధనాన్ని స్థిరంగా ఉంచుకోండి. ఉత్సాహఉల్లాసాలను ఎప్పుడూ తక్కువ చేసుకోకూడదు. నేను బాబా సమానంగా సర్వశక్తులతో, సర్వగుణాలతో, జ్ఞానఖజానాతో సంపన్నంగా అవ్వవలసిందే అనే ఉత్సాహం ఉండాలి. ఎందుకంటే నేను కల్పపూర్వం కూడా శ్రేష్ఠాత్మగా అయ్యాను. ఒక కల్పం యొక్క అదృష్టం కాదు, అనేక సార్లు యొక్క అదృష్టరేఖ బాబా ద్వారా గీయబడి ఉంది. ఈ ఉల్లాసం ఆధారంగా ఉత్సాహం స్వతహాగానే ఉత్పన్నం అవుతుంది. ఏమి ఉత్సాహం ఉండాలి? ఓహో నా భాగ్యం! బాప్‌దాదా ఏవైతే రకరకాల బిరుదులు ఇచ్చారో వాటి స్మృతిస్వరూపంగా ఉండటం ద్వారా ఉత్సాహం అంటే సంతోషం స్వతహాగా మరియు సదా ఉంటుంది. అన్నింటికంటే ఉత్సాహ కరమైన విషయమేమిటంటే - అనేక జన్మలు మీరు బాబాని వెతికారు కానీ ఈ సమయంలో బాప్‌దాదా మిమ్మల్ని వెతికారు. రకరకాల పరదాల లోపల దాగి ఉన్నారు. ఆ పరదాల లోపల కూడా వెతికారు కదా? వేరు అయిపోయి ఎంత దూరం వెళ్ళిపోయారు! భారతదేశాన్ని వదిలి ఎక్కడికి వెళ్ళిపోయారు! ధర్మం, కర్మ, దేశం, విధి, విధానాలు ఇలా ఎన్ని పరదాలలోకి వచ్చేసారు! కనుక సదా ఇదే ఉత్సాహం మరియు సంతోషంలో ఉంటున్నారు కదా! బాబా మిమ్మల్ని తన పిల్లలుగా చేసుకున్నారా లేక మీరు బాబాని మీ వారిగా చేసుకున్నారా! మొదటి సందేశం అయితే బాబానే పంపారు కదా! గ్రహించడంలో కొందరు కొంతసమయం, కొందరు కొంత సమయం తీసుకున్నారు. సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే ఆత్మలకు, ఒకే బలం, ఒకే నమ్మకంలో ఉండే పిల్లలకు, ధైర్యం ఉన్న పిల్లలకు బాబా యొక్క సహాయం సదా అనుభవం అవుతూనే ఉంటుంది. "అవ్వవలసిందే" ఇదే ధైర్యం. ఈ ధైర్యం ద్వారానే స్వతహాగా సహాయానికి పాత్రులుగా అవుతారు.

Created by Universal Document Converter

మరియు ఈ ధైర్యం యొక్క సంకల్పం ముందు మాయ ధైర్యహీనంగా అయిపోతుంది. తెలియదు, అవుతుందా లేక అవ్వదా, నేను చేయగలనా, లేదా....ఇటువంటి సంకల్పాలు చేయడమే మాయని ఆహ్వానించడం. ఆహ్వానించినప్పుడు మాయ ఎందుకు రాదు! ఈ సంకల్పం రావటం అంటే మాయకు మార్గం ఇవ్వటం. మీరు మార్గం తెరిచినప్పుడు మాయ ఎందుకు రాదు! అర్ధకల్పం నుండి ప్రేమ ఉంది మార్గం దొరికితే ఎందుకు రాదు! అందువలన సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే ధైర్యవంతఆత్మగా అవ్వండి. విధాత మరియు వరదాత తండ్రి సంబంధంతో పిల్లల నుండి యజమానులుగా అయ్యారు. సర్వ ఖజానాలకు యజమాని, ఆ ఖజానాలో ఏ అప్రాప్తి లేదు. ఇలాంటి యజమానులు ఉత్సాహ ఉల్లాసాలలో ఉండకపోతే ఇంకెవరు ఉంటారు! మేమే అలా ఉండే వారము, మేమే మరియు మేమే ఉంటాము - ఈ సూక్తి మస్తకంలో సదా స్మృతి రూపంలో ఉండాలి. ఈ స్మృతియే ఇంతవరకు తీసుకువచ్చింది ఇది జ్ఞాపకం ఉంది కదా! సదా ఇదే స్మృతిభవ. మంచిది.

ఈరోజు డబల్‌విదేశీయులు అందరికంటే దూరదేశీయులు ఇలా దూరదేశం నుండి వచ్చినవారిని కలుసుకునేటందుకు వచ్చాను. భారతవాసీ పిల్లలు కూడా సదా అధికారులే అయినప్పటికీ అవకాశధారులుగా అయ్యి అవకాశం ఇస్తున్నారు అందువలనే భారతదేశంలో ఇప్పటివరకు మహాదాని అయ్యే విధి, విధానం నడుస్తూ వస్తుంది. అందరు తమ తమ రూపాలతో విశ్వసేవ యొక్క మహాయజ్ఞంలో సహయోగం ఇచ్చారు. అందరు మంచి సంలగ్నతతో మంచి పాత్ర అభినయించారు. అందరి యొక్క ఒకే సంకల్పం ద్వారా అనేకాత్మలకు బాబాకి సమీపంగా వచ్చే సందేశం లభించింది. ఇప్పుడు ఈ సందేశం ద్వారా వెలిగిన జ్యోతి అనేకులను మేల్కొల్పుతూ ఉంటుంది. డబల్‌విదేశీ పిల్లలు తమ ధృఢసంకల్పాన్ని సాకారంలోకి తీసుకువచ్చారు. భారతవాసీయులు కూడా అనేక పేర్లు వ్యాపింపచేసేవారిని, సందేశాన్ని చేర్చే విశేషాత్మలను సమీపంగా తీసుకువచ్చారు. కలంధారి (ప్రెస్‌వారు) పిల్లలను కూడా స్నేహము మరియు సంపర్కంలోకి సమీపంగా తీసుకువచ్చారు. కలం యొక్క శక్తి మరియు నోటి యొక్క శక్తి రెండు కలిసి సందేశం యొక్క జ్యోతిని వెలిగిస్తూ ఉంటారు. దీనికి డబల్‌విదేశీ పిల్లలకు మరియు దేశంలో సమీపంగా ఉండే పిల్లలకు శుభాకాంక్షలు. డబల్‌విదేశీయులు శక్తిశాలి ధ్వని చేరడానికి నిమిత్తమైన విశేషాత్మలను తీసుకువచ్చారు వారికి కూడా విశేష శుభాకాంక్షలు. బాబా అయితే సదా పిల్లల సేవాధారి. మొదట పిల్లలు. బాబా అయితే వెన్నెముక కదా! మైదానంలోకి ఎదురుగా పిల్లలే వస్తారు. శ్రమ పిల్లలది మరియు ప్రేమ బాబాది. మంచిది.

ఈవిధంగా సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఉండేవారికి, సదా బాప్‌దాదా సహయానికి పాత్రులైన ధైర్యవంతులకి, సదా సేవ యొక్క సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉండేవారికి, సదా స్వయానికి లభించిన శక్తుల ద్వారా సర్వాత్మలకు శక్తులను ఇచ్చేవారికి - ఈవిధంగా సదా అధికారి మరియు పిల్లల నుండి యజమానులుగా అయ్యేవారికి బాప్‌దాదా యొక్క విశేష, స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# శాంతిశక్తి ...... 21-2-83

విశ్వపరివర్తనకు మరియు విశ్వకళ్యాణానికి నిమిత్తంగా చేసే కళ్యాణకారి శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా నలువైపుల పిల్లల దగ్గరికి చక్రం తిరిగేటందుకు వెళ్ళారు. చక్రం తిరుగుతూ బాప్‌దాదా ఈరోజు శక్తిసేన మరియు పాండవసేన ఎంతవరకు శక్తిశాలి శస్త్రధారిగా, ఎవరెడీగా అయ్యారు అనేది చూస్తున్నారు. సమయం యొక్క నిరీక్షణలో ఉండేవారా లేక స్వయం సదా సంపన్నంగా ఉండేటువంటి తయారీ చేసుకునేవారా! ఈరోజు బాప్‌దాదా సేనాపతి రూపంలో సేనను చూసేటందుకు వెళ్ళారు. విశేష విషయమేమిటంటే సైన్స్ శక్తిపై శాంతి శక్తి విజయీ అయ్యింది. శాంతిశక్తిని సంఘటిత రూపంలో మరియు వ్యక్తిగతంగా ఎంత వరకు పొందారు అనేది చూస్తున్నారు. శాంతిశక్తి యొక్క ప్రత్యక్షఫలంగా స్వపరివర్తన, వాయుమండల పరివర్తన, వృత్తి పరివర్తన, సంస్కారాల పరివర్తన ఎంత వరకు చేసుకుంటున్నారు మరియు చేసుకున్నారు! ఈరోజు సేనలో ప్రతి సైనికుడి యొక్క శాంతిశక్తి యొక్క ప్రయోగశాలను పరిశీలించారు. ఎంత వరకు ప్రయోగిస్తున్నారు! అని.

స్మృతిలో ఉండటం, వర్ణన చేయటం ఇది కూడా అవసరమే కానీ వర్తమాన సమయానుసారం ఆత్మలందరు ప్రత్యక్షఫలం చూడాలనుకుంటున్నారు. ప్రత్యక్షఫలం అంటే ప్రత్యక్షఉదాహరణ చూడాలనుకుంటున్నారు. తనువుపై శాంతిశక్తి యొక్క ప్రయోగం చేస్తున్నారు అలాగే మనస్సుపై, కర్మపై, సంబంధ, సంప్రదింపుల్లోకి రావటం ద్వారా సంబంధ, సంప్రదింపుల్లో ఏమి ప్రయోగం జరుగుతుంది, ఎంత శాతం ప్రయోగం జరుగుతుంది అనేది విశ్వాత్మలు కూడా చూడాలనుకుంటున్నారు. ప్రతి బ్రాహ్మణాత్మ స్వయంలో ప్రత్యక్షఫల రూపంలో సదా విశేషమైన అనుభవం చేసుకోవాలనుకుంటున్నారు. ఫలితంలో శాంతిశక్తికి ఎంత గొప్పతనం ఉందో అంత విధిపూర్వకంగా ప్రయోగంలోకి తీసుకురావటంలో ఇప్పుడు తక్కువగా ఉన్నారు. కోరిక చాలా ఉంది, జ్ఞానం కూడా ఉంది, ప్రయోగం చేస్తూ ముందుకు వెళ్ళండి. శాంతిశక్తి యొక్క ప్రాప్తి యొక్క లోతుని అనుభవం చేసుకుంటూ స్వయం పట్ల, ఇతరుల పట్ల కార్యంలో ఉపయోగించటంలో ఇప్పుడు విశేషధ్యాస పెట్టుకోండి. ఈ విశేషాత్మ ద్వారా లేక ఈ విశేషాత్మల ద్వారా శాంతి కిరణాలు వస్తున్నాయి అని విశ్వాత్మలకు మరియు సంబంధ, సంప్రదింపుల్లోకి వచ్చిన ఆత్మలకు అనుభవం అవ్వాలి. నడుస్తూ, తిరుగుతూ ప్రతి ఒక్కరు "శాంతి యజ్ఞకుండంగా" అనుభవమవ్వాలి. నలువైపుల అశాంతి ఆత్మలు శాంతి కిరణాల ఆధారంగా శాంతికుండానికి ఆకర్షితం అయ్యి రావాలి. ఎలా అయితే దాహంతో ఉన్నవారు నీటికి ఆకర్షితం అయ్యి స్వతహాగానే వస్తారు అలాగే శాంతిఅవతార ఆత్మలకు ఆకర్షితం అయ్యి రావాలి. ఈ శాంతిశక్తిని ఇప్పుడింకా ఎక్కువగా ప్రయోగించండి. శాంతిశక్తి వైర్‌లెస్ కంటే వేగమైనది ఏ ఆత్మ దగ్గరికైనా చేరుకుంటుంది. సైన్స్‌శక్తి పరివర్తన కూడా చేస్తుంది, వృద్ధి కూడా చేస్తుంది, వినాశనం కూడా చేస్తుంది, రచన కూడా చేస్తుంది, హాహాకారాలను కూడా వ్యాపింపచేస్తుంది మరియు విశ్రాంతి కూడా ఇస్తుంది. కానీ శాంతిశక్తి యొక్క విశేషయంత్రం - "శుభసంకల్పం". ఈ సంకల్పయంత్రం ద్వారా ఏది కావాలంటే అది సిద్ధి స్వరూపంలో చూడగలరు. మొదట స్వయం పట్ల ప్రయోగించి చూడండి. తనువు యొక్క వ్యాధిపై ప్రయోగించి చూడండి, శాంతిశక్తి ద్వారా కర్మబంధన యొక్క రూపం


Created by Universal Document Converter

మధురసంబంధ రూపంలోకి మారిపోతుంది. బంధన అనేది సదా కఠినంగా ఉంటుంది, సంబంధం మధురంగా ఉంటుంది. శాంతిశక్తి ద్వారా కర్మభోగం అనగా కర్మ యొక్క కఠినబంధన నీటిపై రేఖలా అనుభవం అవుతుంది. కర్మభోగాన్ని అనుభవిస్తున్నవారిలా ఉండరు, ఖాతా అనుభవిస్తున్నాను అన్నట్లుగా ఉండరు. కర్మలఖాతా యొక్క దృశ్యాలను సాక్షి దృష్టితో చూస్తూ ఉంటుంది. తనువుతో పాటు మనస్సు యొక్క బలహీనత ఇలా డబల్‌రోగిగా అయిపోతే కఠినభోగం రూపంలో కనిపిస్తుంది. శాంతిశక్తి ఆత్మలు అతీతంగా, బాబాకి ప్రియంగా ఉన్న కారణంగా డబల్‌శక్తి అనుభవం అవ్వటం ద్వారా కర్మభోగం యొక్క శక్తిపై ఈ డబల్‌శక్తి విజయం పొందుతుంది. రోగం ఎంత పెద్దదైనా కానీ దు:ఖం లేదా బాధను అనుభవం చేసుకోరు. దీనినే మీరు వేరే మాటలో శూలం వంటి పరిస్థితి ముల్లులా అవుతుంది అంటారు. అటువంటి సమయంలో ప్రయోగించి చూడండి. కొంతమంది పిల్లలు ప్రయోగిస్తున్నారు. ఈవిధంగా తనువుపై, మనస్సుపై, సంస్కారాలపై అనుభవం చేసుకుంటూ ముందుకు వెళ్ళండి. దీనిని పరిశోధించండి. దీనిలో ఒకరికొకరు చూసుకోకండి. వీరు ఏం చేస్తున్నారు, వీరు ఎక్కడ చేసారు, పాతవారు చేస్తున్నారా లేక చేయటంలేదా, పెద్దవారు చేయటంలేదు, చిన్నవారు చేస్తున్నారు ఇలా చూడకండి. ఈ అనుభవంలో మొదట నేను ముందుకు వెళ్ళాలి అనుకోండి ఎందుకంటే ఇది మన ఆంతరంగిక పురుషార్థం యొక్క విషయం. ఎప్పుడైతే వ్యక్తిగత రూపంలో ఈ ప్రయోగంలో నిమగ్నమౌతారో వృద్ధిని పొందుతారు అప్పుడు ఒక్కొక్కరి శాంతిశక్తి సంఘటిత రూపంగా విశ్వంలో ప్రభావం వడుతుంది. ఇప్పుడు మొదటి అడుగు విశ్వశాంతి యొక్క కాన్ఫ్రెన్స్ యొక్క ఆహ్వానం ఇచ్చారు కానీ ఎప్పుడైతే సంఘటిత రూపంలో శాంతిపుంజం ప్రత్యక్షం అవుతుందో అప్పుడు ఓ శక్తి, శాంతి అవతారాలు ఈ అశాంతి స్థానానికి వచ్చి శాంతి ఇవ్వండి అని మిమ్మల్ని ఆహ్వానిస్తారు. ఇప్పుడు సేవలో కూడా ఎక్కడైనా అశాంతి యొక్క మృత్యువులు వస్తే వచ్చి మాకు శాంతి ఇవ్వండి అని మిమ్మల్ని పిలుస్తున్నారు కదా! మరియు బ్రహ్మాకుమారీలే శాంతినివ్వగలరు అని నెమ్మదినెమ్మదిగా ప్రసిద్ధమవుతుంది. ప్రతి అశాంతి కార్యంలో మీకు ఆహ్వానం వస్తుంది. ఎలా అయితే అనారోగ్య సమయంలో వైద్యుడు తప్ప మరెవ్వరు జ్ఞాపకం రారు అదేవిధంగా అశాంతి విషయాలలో శాంతి అవతారాలైన మీరు తప్ప మరెవ్వరు కనిపించరు. ఇప్పుడు శక్తిసేన, పాండవసేన విశేషంగా శాంతిశక్తిని ప్రయోగం చేయండి. ప్రయోగం చేసి చూపించండి. శాంతిశక్తి కేంద్రాన్ని ప్రత్యక్షం చేయండి. ఏమి చేయాలో అర్థమైందా!

ఈరోజుల్లో డబల్‌విదేశీ పిల్లల నిమిత్తంగా అందరి పిల్లలకు ఖజానా లభిస్తుంది. ఎక్కడ నుండి ఏ పిల్లలు వచ్చినా అందరి సంలగ్నత చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా ఐదు ఖండాల యొక్క రకరకాల దేశాల నుండి వచ్చిన పిల్లలను చూస్తున్నారు. అందరు అద్భుతం చేసారు. అందరు ఏదైతే లక్ష్యం పెట్టుకున్నారో దాని ప్రకారం అందరు ప్రత్యక్ష పురుషార్థం యొక్క రూపం కూడా చూపించారు. విదేశం నుండి మొత్తం ఎంతమంది వి.ఐ.పిలు వచ్చారు? (75 మంది) మరియు భారతదేశం నుండి ఎంతమంది వచ్చారు? (100 మంది) భారతదేశంలో పేపర్ వారి యొక్క విశేషత మంచిగా ఉంది. మరియు విదేశం నుండి కూడా 75 మంది వచ్చారంటే తక్కువ కాదు. చాలా మంది వచ్చారు. ఇంకో సంవత్సరంలో ఇంకా చాలా మంది వస్తారు. ఇప్పుడు వచ్చేటువంటి ద్వారం అయితే తెరుచుకుంది కదా! మొదట విదేశంలో టీచర్స్ వి.ఐ.పిలను తీసుకురావటం చాలా కష్టం అనేవారు. అలా ఎవరు కనిపించడం లేదు అనేవారు.

Created by Universal Document Converter

ఇప్పుడైతే కనిపిస్తున్నారు కదా! విఘ్నాలైతే వస్తాయి, బ్రాహ్మణుల యొక్క కార్యంలో విఘ్నాలు రాకపోతే సంలగ్నత కూడా ఉండదు. విఘ్నాలు లేకపోతే సోమరిగా అయిపోతారు. అందువలనే డ్రామానుసారం సంలగ్నత పెంచడానికే విఘ్నాలు వస్తాయి. ఇప్పుడు ఒక్కొక్కరి ద్వారా మాట విని అనేకులలో ఉత్సాహం వస్తుంది.

పిల్లలు మంచి అద్భుతం చేసారు. సేవలో ఋజువు మంచిగా చూపించారు. సేవ యొక్క అవకాశం ఇవ్వడానికి నిమిత్తంగా అయ్యారు కదా! ఒకరి ద్వారా సహజంగా అనేకుల వరకు ధ్వని చేరుకుంది కదా! అమెరికా వారు చాలా మంచి శ్రమ చేసారు. ధైర్యం మంచిగా పెట్టుకున్నారు. ఎక్కువ ధ్వని వ్యాపింపచేసే నిమిత్త ఆత్మను విదేశీయులే తీసుకువచ్చారు కదా! భారతవాసీ పిల్లలు కూడా చాలా మంచిగా శ్రమ చేసారు. ఆ శ్రమకు ఫలంగా మంచి సంఖ్య వచ్చారు. ఇప్పుడు భారతదేశం యొక్క విశేషాత్మలు కూడా వస్తారు. మంచిది.

విదేశం నుండి వచ్చిన పిల్లలందరికీ మరియు నలువైపుల ఉన్న భారతవాసీ పిల్లలకు, అందరు ఒకే విశేష శుద్ధసంకల్పంలో ఉన్నారు - విశ్వం యొక్క కోనకోనలో బాబా ప్రత్యక్షత యొక్క జెండా ఎగరవేయాలి అని - ఇలా శుభసంకల్పం తీసుకునే ఆత్మలకు, విశ్వపరివర్తకులు, విశ్వకళ్యాణకారులకు, సర్వశ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మనోహరమైన పిల్లలతో మనోభిరాముడైన బాబా యొక్క కలయిక .......24-2-83

సదా పిల్లలందరి యొక్క విశేషతను చూసేటటువంటి, దయ మరియు ప్రేమ సాగరుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశేషంగా సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. రాత్రి, పగలు కలయిక జరుపుకోవాలి అనే సంకల్పమే ఉంటుంది. ఆకారరూపంలో కలయిక జరుపుకుంటున్నప్పటికీ సదా సాకారరూపం ద్వారా కలయిక జరుపుకునే శుభ ఆశ ఉంటుంది. ఈరోజు మమ్మల్ని కలుసుకోవాలి అని రోజులు లెక్కపెట్టుకుంటున్నారు. ప్రతి పిల్లవాని యొక్క ఈ సంకల్పం బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటుంది మరియు బాప్‌దాదా తిరిగి బదులు ఇవ్వడానికి ప్రతి పిల్లవాడిని స్మృతి చేస్తూ ఉంటారు. అందువలనే ఈ రోజు మురళి చెప్పడానికి రాలేదు, కలుసుకోవాలనే సంకల్పం పూర్తి చేయడానికి వచ్చాను. కొంతమంది పిల్లలు మమ్మల్ని మాటల ద్వారా కలుసుకోలేదు అని మనస్సులోనే మధురాతిమధురమైన నిందలు కూడా వేస్తున్నారు. బాప్‌దాదా అయితే ప్రతి పిల్లవాడిని మనస్సు నిండుగా అయ్యే విధంగా కలుసుకుంటున్నారు. కానీ సమయం మరియు మాధ్యమాన్ని కూడా చూడవలసి వస్తుంది. ఆకారి రూపం ద్వారా ఒకే సమయంలో ఎంతమందిని, ఎంత సమయం కావాలంటే అంత సమయం మరియు అంతమందిని కలుసుకోవచ్చు. దీని కొరకు టర్న్ రావలసిన అవసరం లేదు. కానీ ఎప్పుడైతే సాకారసృష్టిలో సాకార తనువు ద్వారా కలయిక జరపుకోవాలో అప్పుడు సాకార ప్రపంచాన్ని మరియు సాకార శరీరం యొక్క లెక్కను చూడవలసి ఉంటుంది. ఫలానా గ్రూప్ ఫలానా రోజు కలుసుకుంటుంది


Created by Universal Document Converter

ఇప్పుడైతే కనిపిస్తున్నారు కదా! విఘ్నాలైతే వస్తాయి, బ్రాహ్మణుల యొక్క కార్యంలో విఘ్నాలు రాకపోతే సంలగ్నత కూడా ఉండదు. విఘ్నాలు లేకపోతే సోమరిగా అయిపోతారు. అందువలనే డ్రామానుసారం సంలగ్నత పెంచడానికే విఘ్నాలు వస్తాయి. ఇప్పుడు ఒక్కొక్కరి ద్వారా మాట విని అనేకులలో ఉత్సాహం వస్తుంది.

పిల్లలు మంచి అద్భుతం చేసారు. సేవలో ఋజువు మంచిగా చూపించారు. సేవ యొక్క అవకాశం ఇవ్వడానికి నిమిత్తంగా అయ్యారు కదా! ఒకరి ద్వారా సహజంగా అనేకుల వరకు ధ్వని చేరుకుంది కదా! అమెరికా వారు చాలా మంచి శ్రమ చేసారు. ధైర్యం మంచిగా పెట్టుకున్నారు. ఎక్కువ ధ్వని వ్యాపింపచేసే నిమిత్త ఆత్మను విదేశీయులే తీసుకువచ్చారు కదా! భారతవాసీ పిల్లలు కూడా చాలా మంచిగా శ్రమ చేసారు. ఆ శ్రమకు ఫలంగా మంచి సంఖ్య వచ్చారు. ఇప్పుడు భారతదేశం యొక్క విశేషాత్మలు కూడా వస్తారు. మంచిది.

విదేశం నుండి వచ్చిన పిల్లలందరికీ మరియు నలువైపుల ఉన్న భారతవాసీ పిల్లలకు, అందరు ఒకే విశేష శుద్ధసంకల్పంలో ఉన్నారు - విశ్వం యొక్క కోనకోనలో బాబా ప్రత్యక్షత యొక్క జెండా ఎగరవేయాలి అని - ఇలా శుభసంకల్పం తీసుకునే ఆత్మలకు, విశ్వపరివర్తకులు, విశ్వకళ్యాణకారులకు, సర్వశ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మనోహరమైన పిల్లలతో మనోభిరాముడైన బాబా యొక్క కలయిక .......24-2-83

సదా పిల్లలందరి యొక్క విశేషతను చూసేటటువంటి, దయ మరియు ప్రేమ సాగరుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశేషంగా సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. రాత్రి, పగలు కలయిక జరుపుకోవాలి అనే సంకల్పమే ఉంటుంది. ఆకారరూపంలో కలయిక జరుపుకుంటున్నప్పటికీ సదా సాకారరూపం ద్వారా కలయిక జరుపుకునే శుభ ఆశ ఉంటుంది. ఈరోజు మమ్మల్ని కలుసుకోవాలి అని రోజులు లెక్కపెట్టుకుంటున్నారు. ప్రతి పిల్లవాని యొక్క ఈ సంకల్పం బాప్‌దాదా దగ్గరికి చేరుకుంటుంది మరియు బాప్‌దాదా తిరిగి బదులు ఇవ్వడానికి ప్రతి పిల్లవాడిని స్మృతి చేస్తూ ఉంటారు. అందువలనే ఈ రోజు మురళి చెప్పడానికి రాలేదు, కలుసుకోవాలనే సంకల్పం పూర్తి చేయడానికి వచ్చాను. కొంతమంది పిల్లలు మమ్మల్ని మాటల ద్వారా కలుసుకోలేదు అని మనస్సులోనే మధురాతిమధురమైన నిందలు కూడా వేస్తున్నారు. బాప్‌దాదా అయితే ప్రతి పిల్లవాడిని మనస్సు నిండుగా అయ్యే విధంగా కలుసుకుంటున్నారు. కానీ సమయం మరియు మాధ్యమాన్ని కూడా చూడవలసి వస్తుంది. ఆకారి రూపం ద్వారా ఒకే సమయంలో ఎంతమందిని, ఎంత సమయం కావాలంటే అంత సమయం మరియు అంతమందిని కలుసుకోవచ్చు. దీని కొరకు టర్న్ రావలసిన అవసరం లేదు. కానీ ఎప్పుడైతే సాకారసృష్టిలో సాకార తనువు ద్వారా కలయిక జరపుకోవాలో అప్పుడు సాకార ప్రపంచాన్ని మరియు సాకార శరీరం యొక్క లెక్కను చూడవలసి ఉంటుంది. ఫలానా గ్రూప్ ఫలానా రోజు కలుసుకుంటుంది


Created by Universal Document Converter

లేక ఒక గంట తర్వాత లేక అరగంట తర్వాత కలుసుకోవడానికి రండి ఇలా ఆకారి వతనంలో ఎప్పుడు రోజు యొక్క నిర్ణయం ఉండదు. ఈ బంధన మీకు మరియు బాబాకి సూక్ష్మవతనంలో, సూక్ష్మశరీరంలో ఉండదు. ఆకారిరూపం ద్వారా కలయిక జరుపుకునే అనుభవీలే కదా! అక్కడైతే ఒక రోజంతా కూర్చున్నా ఎవరు లేపరు. ఇక్కడైతే వెనుకకి వెళ్ళండి, ముందుకు వెళ్ళండి అంటారు. అయినప్పటికీ రెండు కలయికలు మధురమైనవి. డబల్ విదేశీపిల్లలు మరియు దేశంలో ఉండే పిల్లలు ఎవరైతే సాకారరూపంలో డ్రామానుసారం పాలన లేక ప్రత్యక్షస్వరూపం చూడలేదో ఇలా చాలా సమయం వెతికిన తర్వాత ఆకారంగా కలుసుకుంటున్న పిల్లలను బ్రహ్మాబాబా చాలా చాలా జ్ఞాపకం చేస్తున్నారు. ఈవిధమైన ప్రియమైన పిల్లల యొక్క విశేషమైన ఒక గుణాన్ని మహిమ చేస్తున్నారు - భలే వెనుక వచ్చారు కానీ ఆకారరూపం ద్వారా కూడా సాకారరూపం యొక్క అనుభవం చేసుకుంటున్నారు. అలాంటి అనుభవంతో మేము సాకారరూపాన్ని చూడలేదు అని మాకు అనిపించడంలేదు అంటున్నారు. సాకారంలో కూడా పాలన తీసుకున్నాము మరియు ఇప్పుడు కూడా తీసుకుంటున్నాము. ఆకార రూపంలో సాకారాన్ని అనుభవం చేసుకోవడం బుద్ధి యొక్క సంలగ్నతకి, స్నేహానికి ప్రత్యక్షరూపం. ఆకారంలో కూడా సాకారాన్ని చూస్తున్నట్లు అనిపిస్తుంది. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కదా! ఇది పిల్లల బుద్ధి యొక్క చమత్కారానికి ఋజువు మరియు మనోభిరాముడైన బాబాకి సమీపమైన, మరియు మనోభిరాముడైన బాబా యొక్క మనోహరమైన పిల్లల ఋజువు. మనోహరమైన పిల్లలు కదా! మనోహరమైన పిల్లలు ఏ పాట పాడుతున్నారు? ఓహో బాబా, ఓహో నా బాబా. బాప్‌దాదా ప్రతి పిల్లవాడిని జ్ఞాపకం చేస్తున్నారు. వీరిని జ్ఞాపకం చేసారు, నన్ను జ్ఞాపకం చేసారో, లేదో తెలియదు అనుకోకండి. వారిపై ఎక్కువ ప్రేమ ఉంది, నాపై లేదు అనుకోకండి. బాబా నుండి విడిపోయి 5 వేల సంవత్సరాల తర్వాత మరలా కలుసుకుంటే మొత్తం 5 వేల సంవత్సరాల ప్రేమ ప్రతి ఒక పిల్లవానికి లభిస్తుంది కదా! 5 వేల సంవత్సరాల ప్రేమ 5-6 సంవత్సరాలలో లేక 10-12 సంవత్సరాలలో ఇవ్వాలంటే ఎక్కువగా ఇస్తేనే పూర్తి అవుతుంది కదా! కొద్ది సమయంలో ఎంత స్టాక్ ఇవ్వాలి! ఇంతగా ప్రేమ యొక్క స్టాక్ బాబా దగ్గర ఉంది. ప్రేమ తక్కువ అవ్వదు.

రెండవ విషయం - బాప్‌దాదా సదా పిల్లల యొక్క విశేషతను చూస్తారు. కొన్ని కొన్ని సమయాలలో పిల్లలు మాయా ప్రభావం కారణంగా కొద్దిగా అలజడి అయ్యే ఆట కూడా ఆడతారు అయినప్పటికీ బాప్‌దాదా ఆ సమయంలో కూడా ఈ పిల్లవాడు వచ్చిన విఘ్నాలను సంలగ్నతతో దాటి విశేషాత్మగా అయ్యి విశేషకార్యం చేసేవారు అనే దృష్టితో చూస్తారు. విఘ్నంలో కూడా సంలగ్నతా రూపాన్నే చూస్తారు. అప్పుడు ప్రేమ ఎలా తగ్గుతుంది! ప్రతి పిల్లవానిపై ఎక్కువ మరియు సదా ప్రేమ ఉంటుంది మరియు ప్రతి పిల్లవాడు సదా శ్రేష్టమే. అర్థమైందా!


Created by Universal Document Converter

# సంగమయుగంలో అలంకరించబడిన మధుర అలౌకిక మేళా....... 27-2-83

స్నేహం యొక్క గారడీ చేసే పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాబా మరియు పిల్లలు కలయిక యొక్క మేళా జరుపుకుంటున్నారు. మేళాలో చాలా వెరైటీ మరియు సుందరమైన వస్తువులు, చాలా సుందరమైన అలంకరణలు మరియు పరస్పర కలయిక ఉంటుంది. బాప్‌దాదా ఈ మధురమేళాలో ఏమి చూస్తున్నారు, ఇది అలౌకికంగా అలంకరించబడిన మేళా, సంగమయుగీలు తప్ప ఎవరు జరుపుకోలేరు. ప్రతి ఒక్కరు ఒకరి కంటే ఒకరు విశేషంగా అలంకరించబడిన అమూల్యరత్నాలు. మీ అలంకారాలు గురించి తెలుసుకుంటున్నారు కదా! అందరి తలపై ఎంతో సుందరమైన ప్రకాశ కిరీటం మెరుస్తుంది! ఈ ప్రకాశకిరీటం మధ్యలో ఆత్మకి గుర్తుగా మెరిసే మణి కనిపిస్తుంది. మీ కిరీటధారి స్వరూపాన్ని చూసుకుంటు న్నారా! ప్రతి ఒక్కరు దివ్యగుణాల అలంకారంతో ఎంతో సుందరంగా అలంకరించబడిన మూర్తులు! ఎంత సుందరమైన అలంకరణ అంటే దీని ద్వారా విశ్వంలో ఆత్మలు అనుకోనప్పటికీ మీ వైపు స్వతహాగా ఆకర్షితం అవుతారు. ఇలా శ్రేష్ట అవినాశి అలంకారం చేసుకున్నారా? ఈ సమయంలో ఈ అలంకరణకి స్మృతిచిహ్నంగానే భక్తులు మీ జడచిత్రాలను కూడా చాలా సుందరంగా అలంకరిస్తున్నారు. ఇప్పటి అలంకరణ ద్వారా అర్ధకల్పం చైతన్య దేవాత్మ రూపంలో అలంకరించబడతారు మరియు అర్ధకల్పం జడ చిత్రాల రూపంలో అలంకరించబడతారు. ఇటువంటి అవినాశి అలంకరణ బాప్‌దాదా పిల్లలకు ఇప్పుడే చేస్తున్నారు. ఈరోజు బాప్‌దాదా ప్రతి పిల్లవాని యొక్క వర్తమానం మరియు మీ రాజ్యం యొక్క దేవతారూపం మరియు భక్తి మార్గంలో స్మృతిచిహ్నచిత్రం ఈ మూడు స్వరూపాలు చూసి సంతోషిస్తున్నారు. మీరందరు కూడా మీ మూడు రూపాల గురించి తెలుసుకున్నారు కదా! జ్ఞాననేత్రం ద్వారా మీ మూడు రూపాలు చూసారు కదా!

ఈరోజు బాప్‌దాదా కలయిక యొక్క నింద పూర్తి చేయడానికి వచ్చారు. నిర్బంధుడిని కూడా బంధనలో బంధిస్తున్నారు, ఇది పిల్లల యొక్క అద్భుతం. బాప్‌దాదాకి కూడా ఈ లెక్క ప్రకారం కలుసుకో అని లెక్క నేర్పిస్తున్నారు అంటే గారడీవారు ఎవరు! బాబానా లేక మీరా? పిల్లలు ఎలాంటి స్నేహం యొక్క గారడి చేస్తున్నారంటే బాబాకి పిల్లల దృష్టి తప్ప ఇంకేది ఉండటం లేదు. నిరంతరం పిల్లలనే జ్ఞాపకం చేస్తున్నారు. మీరందరు తింటున్నా కూడా ఒకరిని ఆహ్వానిస్తున్నారు. ఎంతమంది పిల్లలతో తినాలి! ఎన్ని సార్లైనా భోజనం దగ్గరే పిలుస్తున్నారు! తింటున్నా, నడుస్తున్నా కూడా చేతిలో చేయి ఇచ్చి నడుస్తున్నారు. నిద్రపోతున్నా వెంటే నిద్రపోతున్నారు. ఇంతమంది పిల్లల వెంట తింటూ, నిద్రపోతూ, నడుస్తూ ఉంటే ఇంకేమి ఖాళీ ఉంటుంది! ఏ కర్మ చేస్తున్నా మేము నిమిత్తం పని నీదే అంటున్నారు. నీదే, చేయించు మేము నిమిత్తంగా చేయి కదుపుతాము అంటున్నారు. అది కూడా చేయాలి కదా! మరలా ఏ సమయంలో అయినా కొద్దిగా తుఫానులు వచ్చినా కూడా నువ్వే చూసుకో అంటున్నారు. తుఫానులను తొలగించే పని కూడా బాబాకి ఇస్తున్నారు. కర్మల యొక్క భారం కూడా బాబాకి ఇచ్చేస్తున్నారు. సదా తోడు కూడా పెట్టుకుంటున్నారు. అంటే గొప్ప గారడీవారు ఎవరు అయ్యారు? భుజాల యొక్క సహయోగం లేకుండా ఏదీ జరుగదు అందువలనే మాల జపిస్తారు కదా! మంచిది.



Created by Universal Document Converter

# విశ్వంలో ప్రతి స్థానానికి ఆధ్యాత్మిక వెలుగుని మరియు జ్ఞాన జలాన్ని అందివ్వండి ....... 1-3-83

సదా ఏకీరస స్థితిలో స్థితులు చేసే అవ్యక్త బాప్‌దాదా అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా వతనంలో ఆత్మిక సంభాషణ చేసుకున్నారు మరియు వెనువెంట పిల్లల యొక్క మెరుపును కూడా చూశారు. వర్తమాన సమయంలో మధువన వరదాన భూమిలో పిల్లల యొక్క మెరుపు ఎంత వరకు వ్యాపించింది అనేది చూసి హర్షిస్తున్నారు. మధువనం అనే శక్తిగృహం నుండి నలువైపులకి ఎన్ని కనెక్షన్స్ వెళ్ళాయి అని బాప్‌దాదా చూస్తున్నారు. స్థూల పవర్‌హౌస్ నుండి అనేక వైపులకి కరెంట్ కనెక్షన్స్ వెళ్తాయి కదా! అదేవిధంగా ఈ శక్తిగృహం నుండి ఎన్ని కనెక్షన్స్ వెళ్ళాయి అని చూస్తున్నారు. విశ్వంలో ఎన్ని మూలలకు కనెక్షన్స్ వెళ్ళాయి మరియు ఎన్ని మూలలకు ఇంకా వెళ్ళలేదు అని చూస్తున్నారు. ఈరోజుల్లో ప్రభుత్వం వారు కూడా తమ రాజ్యంలో అన్ని మూలలకు, అన్ని గ్రామాలకు నలువైపుల కరెంటు మరియు నీరు యొక్క సౌకర్యం తప్పక ఉండాలి అని ప్రయత్నిస్తున్నారు కదా!

మరి అయితే పాండవ ప్రభుత్వం వారు ఏమి చేస్తున్నారు? జ్ఞాన గంగలు నలువైపులకి వెళ్తున్నాయి. పవర్‌హౌస్ నుండి నలువైపులకు కనెక్షన్స్ వెళ్తున్నాయి. ఏ గ్రామాన్ని అయినా లేదా పట్టణాన్ని అయినా పై నుండి చూస్తే ఎక్కడెక్కడ వెలుగు ఉంది, వెలుగు దగ్గర దగ్గరగా ఉందా లేక దూరంగా ఉందా అనే దృశ్యం అంతా స్పష్టంగా కనిపిస్తుంది కదా! అదేవిధంగా బాప్‌దాదా కూడా వతనం నుండి ఎన్ని వైపులు వెలుగు ఉంది మరియు ఎన్ని వైపులకు ఇప్పటి వరకు వెలుగు చేరలేదు అని చూస్తున్నారు. ఫలితం అయితే మీకు కూడా తెలుసు, దేశవిదేశాలలో కనెక్షన్ ఇవ్వాల్సిన స్థానాలు ఇప్పటికీ చాలా ఉన్నాయి. కరెంట్ మరియు నీరు లేని ప్రదేశానికి విలువ ఉండదు అదేవిధంగా ఎక్కడైతే ఆధ్యాత్మిక వెలుగు లేదా జ్ఞానజలం పూర్తిగా లేకపోతే అక్కడ చైతన్య ఆత్మలు ఏ స్థితిలో ఉంటారు? అంధకారంలో దప్పికతో భ్రమిస్తూ ఉంటారు, తపిస్తూ ఉంటారు. ఇటువంటి ఆత్మల యొక్క విలువ ఎలా ఉంటుంది? వజ్రసమానం మరియు గుడ్డిగవ్వసమానం అని మీరు చిత్రం చూపిస్తారు కదా! అంటే వెలుగు మరియు జ్ఞానజలం లభించటం ద్వారా గుడ్డిగవ్వ నుండి వజ్రంగా అయిపోతారు అంటే విలువ పెరిగిపోతుంది కదా! శక్తిగృహం నుండి విశేష శక్తిని తీసుకుని దేశవిదేశాలలోని పిల్లలు తమ తమ స్థానాలకు చేరుకోవటం బాప్‌దాదా చూస్తున్నారు. ఒకవైపు - పిల్లలపై బాప్‌దాదాకి ఉండే స్నేహం కారణంగా మధువనం అనగా బాప్‌దాదా యొక్క ఇంటి నుండి ఇంటికి అలంకరణ అయిన పిల్లలు వెళ్ళిపోతున్నారు అని అనుకుంటున్నారు. పిల్లలు మధువనానికి వచ్చినప్పుడు మధువనం యొక్క కాంతి మరియు మధుర ఇంటి యొక్క మెరుపు ఎంతో ఉంటుంది! వచ్చినందుకు పిల్లలు కూడా సంతోషంగా ఉంటారు మరియు ఇల్లు కూడా అలంకరించబడి ఉంటుంది. మధువనం వారు కూడా మధువనం యొక్క కాంతిని పెంచే మా స్నేహి సహయోగులు వచ్చారు అని భావిస్తారు. మీరు అక్కడ గుర్తు చేసుకుంటూ ఉంటారు కదా! నడుస్తూ, తిరుగుతూ, లేస్తూ, కూర్చుంటూ మధువనం యొక్క స్మృతి తాజాగా ఉంటుంది అదేవిధంగా బాప్‌దాదా మరియు మధువనం వారు కూడా మిమ్మలందరినీ గుర్తు చేసుకుంటారు. కానీ స్నేహంతో పాటు సేవ కూడా విశేష సబ్జెక్టు కదా! అందువలన స్నేహంతో



Created by Universal Document Converter

అయితే పిల్లలందరూ ఇక్కడే ఉండిపోతే బావుండును అని అనుకుంటారు కానీ సేవ కారణంగా నలువైపులకి వెళ్ళవలసే ఉంది కదా! ఇక వెళ్ళాల్సిన అవసరం లేకుండా ఒకే స్థానంలో కూర్చుని నలువైపుల ఉన్న దీపపుపురుగులు స్వతహాగానే దీపం వద్దకు వచ్చే సమయం కూడా రానున్నది. ఆబూ అంతా మాదే అనే దానికి ఒక చిన్న ఉదాహరణ మాత్రమే చూశారు. ఇప్పుడు అయితే ఇళ్ళు అద్దెకు తీసుకున్నారు కదా! అయినా కానీ కొంత కాంతిని చూశారు. నలువైపుల ఫరిస్తాలే కనిపిస్తారు అటువంటి సమయం వస్తుంది. ఇప్పుడు నోటి ద్వారా సేవాపాత్ర నడుస్తుంది మరియు ఇప్పుడు ఇంకా కొంచెం మిగిలి ఉంది అందువలనే దూరదూరాలకు వెళ్ళవలసి వస్తుంది. శ్రేష్ఠ సంకల్పాల ద్వారా శక్తిశాలి సేవ గురించి గతంలో కూడా చెప్పాను, ఆ సేవ ఇప్పుడు జరగాలి మరియు అంతిమంలో అదే సేవాస్వరూపం స్పష్టంగా కనిపిస్తుంది. మమ్మల్ని ఎవరో పిలుస్తున్నారు, ఎవరో దివ్యబుద్ధి ద్వారా, శుభ సంకల్పం యొక్క పిలుపు అందుతుంది అని అనుభవం చేసుకుంటారు. కొందరైతే దివ్యదృష్టి ద్వారా బాబాని మరియు స్థానాన్ని చూస్తారు. రెండురకాలైన అనుభవాల ద్వారా చాలా తీవ్రగతితో తమ శ్రేష్ఠ గమ్యానికి చేరుకుంటారు. ఈ సంవత్సరం ఏమి చేస్తారు?

ప్రయత్నం అయితే మంచిగా చేశారు. ఈ సంవత్సరంలో మిగిలి పోయిన స్థానాలకు వెలుగు అయితే ఇస్తారు సరే. కానీ అన్ని స్థానాల ఫలితం ఎలా ఉండాలంటే ప్రతి సేవాకేంద్రం, విశేషంగా పెద్ద పెద్ద కేంద్రాలలో ఏమి లక్ష్యం పెట్టుకోవాలంటే ఏదైనా ధర్మ సమ్మేళనం చేస్తున్నప్పుడు అన్ని ధర్మాల వారిని కలుపుతారు కదా లేక రాజకీయనాయకులను పిలుస్తారు, విజ్ఞానం వారిని విశేషంగా పిలుస్తారు రకరకాల వారి స్నేహ కలయిక చేస్తారు; అదేవిధంగా ఈ సంవత్సరం ప్రతి స్థానంలో సర్వ రకాల విశేష వృత్తుల వారు, సంబంధంలోకి వచ్చేవారిని తయారుచేయండి. ఇక్కడ నల్లవారు, తెల్లవారు అన్ని రకాలవారు ఉన్నారు అని మహిమ చేస్తారు కదా! ఒకే స్థానంలో అన్ని రంగుల వారు, అన్ని దేశాలవారు, అన్ని ధర్మాల వారు ఉన్నారు అదేవిధంగా ఇక్కడ అన్ని వృత్తుల వారు ఉన్నారు అని అనాలి. విశేషాత్మలందరు ఒకే పుష్పగుచ్ఛంలో వెరైటీ పుష్పాల వలె కనిపించాలి. ప్రతి సేవాకేంద్రంలో ప్రతి వృత్తికి సంబంధించిన విశేషాత్మల సంఘటన ఉండాలి. సర్వ వృత్తుల వారికి ఒకే తండ్రి యొక్క ఒకే సత్య జ్ఞానం ఇది, ఎంతో సరళమైనది మరియు సహజమైనది అనే ధ్వని ప్రపంచంలో వ్యాపించాలి. అంటే ప్రతి సేవాకేంద్రం యొక్క వేదికపై అన్ని వృత్తుల వారు కలిసి కనబడాలి. ఏ వృత్తి వారు మిగిలిపోకూడదు. బీదవారి నుండి ధనవంతుల వరకు, గ్రామాల వారి నుండి పెద్ద పట్టణాలవారి వరకు, శ్రామికుల నుండి పెద్ద ఉద్యోగస్తుల వరకు అన్ని రకాల విశేషాత్మల యొక్క అలౌకిక కాంతి కనిపించాలి. ఈ ఈశ్వరీయ జ్ఞానం కేవలం వీరి కొరకేనా అనే మాట ఎవరి నుండి రాకూడదు. అందరి తండ్రి, అందరి కొరకు అని అనుకోవాలి. పిల్లవాని నుండి ముత్తాత వరకు అందరూ కూడా విశేషంగా మా కొరకే ఈ జ్ఞానం అని అనుభవం చేసుకోవాలి. ఏవిధంగా అయితే బ్రాహ్మణులు అయిన మీ అందరి మనస్సు లేదా హృదయం నుండి నా బాబా అనే ఒకే మాట వస్తుంది కదా అదేవిధంగా విశ్వంలోని మూలమూలల నుండి విశ్వంలోని సర్వ వృత్తుల ఉన్న ఆత్మల హృదయం నుండి మా కోసమే తండ్రి వచ్చారు, మా కోసమే ఈ జ్ఞానం అని అనాలి. జ్ఞానదాత మరియు జ్ఞానం రెండింటి కోసం అన్ని వైపుల నుండి అన్ని రకాల ఆత్మల నుండి ఇదే మాట రావాలి. సర్వ వృత్తుల వారికి సేవ అయితే చేస్తూనే ఉన్నారు కానీ ప్రతి స్థానంలో అన్ని రకాలవారు ఉండాలి. ఇటువంటి వెరైటీ


Created by Universal Document Converter

వృత్తులలో ఉన్న వారి పుష్పగుచ్ఛం బాప్‌దాదా దగ్గరకి తీసుకురండి. అప్పుడు ప్రతి సేవాకేంద్రం విశ్వంలో ఉన్న సర్వాత్మల సంఘటన యొక్క విశేష చైతన్య మ్యూజియం అయిపోతుంది. అర్థమైందా! సంప్రదింపుల్లో ఉన్న వారిని సంబంధంలోకి తీసుకువస్తూ సేవా వేదికపైకి తీసుకురండి. సమయానుసారంగా ఎవరైతే వి.ఐ.పిలు మరియు పత్రికల వారు వచ్చారో వారిని సేవావేదికపైకి తీసుకువస్తూ ఉండండి; అప్పుడు వారు నోటితో మాట్లాడినా కానీ ఆ నోటి మాటలు వారిని ఈశ్వరీయ బంధనలో బంధించే సాధనం అవుతాయి. చాలా మంచిది అని ఒకసారి అన్నారు తిరిగి సంబంధం నుండి దూరం అయిపోయారనుకోండి మర్చిపోతారు. కానీ మాటిమాటికి చాలా మంచిది, చాలా బావుంది అని అనేకుల ముందు అంటుంటే ఆ మాటలు కూడా వారిని మంచిగా తయారవ్వడానికి ఉత్సాహాన్ని పెంచుతాయి. వెనువెంట సూక్ష్మ నియమం ఏమిటంటే వారి నోటి మాట ద్వారా ఎంతమందికి పరిచయం అందుతుందో అంటే వారి పేరుమీద, వారి మాట ద్వారా ఎంతమందిపై ప్రభావం పడుతుందో ఆ ఆత్మల యొక్క భాగం (వాటా) వారికి లభిస్తుంది. అంటే వారి ఖాతాలో పుణ్యం జమ అవుతుంది. ఆ పుణ్యమే అంటే పుణ్యం యొక్క శ్రేష్ఠ కర్మ వారిని కూడా శ్రేష్ఠంగా చేసేటందుకు ఆకర్షిస్తూ ఉంటుంది. అందువలన ఇప్పుడు ప్రత్యక్షంగా తండ్రి యొక్క భూమి నుండి ఎవరు ఎంతోకొంత తీసుకుని వెళ్ళారో అది కొంచెం అయినా లేక ఎక్కువ అయినా కానీ వారితో దానం చేయించండి అంటే సేవ చేయించండి. స్థూలధనం దానం చేసిన దానికి ఫలంగా అల్పకాలిక రాజ్యం ఎలా లభిస్తుందో అదేవిధంగా ఈ జ్ఞానధనం లేదా అనుభవం అనే ధనాన్ని దానం చేయటం ద్వారా ఆ దానం వారిని కొత్తరాజ్యంలోకి వచ్చే పాత్రులుగా చేస్తుంది. చాలా బాగా ప్రభావితం అయ్యారు కానీ అలా ప్రభావితం అయిన ఆత్మల ద్వారా సేవ చేయించి ఆ ఆత్మలను కూడా సేవాబలంతో ముందుకి తీసుకువెళ్ళండి మరియు అనేకులకు నిమిత్తం చేయండి. ఏమి చేయాలో అర్థమైందా! సేవ అయితే వృద్ధిని పొందుతూనే ఉంది కానీ ఇప్పుడు క్లాస్‌కి వచ్చే విద్యార్థులలో అన్ని రకాలైనవారిని తయారుచేయండి. ఇప్పుడు విదేశీయులు సాకార రూపంగా కలుసుకునే సీజన్ పూర్తి అవుతుంది. భారతదేశవాసీయులకి ఆహ్వానం. సాకారవతనం కనుక సమయం యొక్క నియమం తయారుచేసుకోవలసి వస్తుంది కానీ ఆకారి వతనంలో ఈ బంధన నుండి ముక్తులు. మంచిది.

నలువైపుల ఉన్న ఉత్సాహ ఉల్లాసాలలో ఉండే సేవాధారి పిల్లలకు, సదా బాబా యొక్క తోడును అనుభవం చేసుకునే సమీపాత్మలైన పిల్లలకు, సదా ఒకని స్మృతిలో ఏకీరసంగా ఉండే శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# గీతాపాఠశాలలు నడిపించే అన్నయ్యలు అక్కయ్యల సమక్షంలో అవ్యక్త మహావాక్యాలు ....... 21-3-83

ఈరోజు పరమాత్మ తన మహానాత్మలతో కలుసుకునేటందుకు వచ్చారు. బాప్‌దాదా పిల్లలందరినీ మహానాత్మలుగా చూస్తున్నారు. ప్రపంచం వారు ఏ ఆత్మలను అయితే మహానాత్మలు అని అంటారో ఆ మహాత్ములు కూడా మీ ముందు ఎలా కనిపిస్తారు? అన్నింటికంటే గొప్ప మహానత ఏమిటి; దాని ద్వారానే మీరు మహాన్‌గా అయ్యారు; అది ఏమిటో తెలుసా? ఏ ఆత్మలను అయితే, విశేషంగా మాతలను ప్రతి విషయంలో అయోగ్యులుగా చేసేశారు. అటువంటి అయోగ్య ఆత్మలను యోగ్యంగా అంటే బాబాకి కూడా అధికారి ఆత్మలుగా తయారు చేశారు. ఎవరిని అయితే పాదాలకు ధరించే చెప్పులుగా చేసేశారో వారిని బాబా కంటివెలుగుగా తయారుచేశారు. వెలుగు లేకపోతే ప్రపంచమే లేదు అని చెప్తారు కదా! అదేవిధంగా బాప్‌దాదా కూడా భారతమాత శక్తి అవతారాలు లేకపోతే భారతదేశం యొక్క ఉద్ధరణ లేదు అని ప్రపంచానికి చూపిస్తున్నారు. అటువంటి అయోగ్య ఆత్మలను యోగ్య ఆత్మలుగా తయారుచేశారు. మరయితే మహానాత్మలుగా అయిపోయారు కదా? ఎవరైతే బాబాని తెలుసుకున్నారో; తెలుసుకుని తమ వారిగా చేసుకున్నారో వారు మహానాత్మలు. పాండవులు కూడా తెలుసుకున్నారా మరియు మీవారిగా చేసుకున్నారా లేక కేవలం తెలుసుకున్నారు అంతేనా? బాబాని మీవారిగా చేసుకునేవారే కదా! తెలుసుకున్న వారి జాబితాలో అయితే అందరు ఉన్నారు. కానీ తమవారిగా చేసుకోవటంలో నెంబరువారీగా అవుతున్నారు. మీ వారిగా చేసుకోవటం అంటే మీ అధికారం అనుభవం అవ్వాలి. అధికారం అనుభవం అవ్వటం అంటే అన్ని రకాల ఆధీనత సమాప్తి అవ్వటం. ఆధీనత అనేక రకాలుగా ఉంటుంది. 1. స్వయం పట్ల స్వయం ఆధీనం 2. సర్వుల సంబంధంలోకి రావటంలో ఆధీనం. జ్ఞాని ఆత్మలైనా లేక అజ్ఞాని ఆత్మలైనా ఇద్దరి సంబంధసంప్రదింపుల ద్వారా ఆధీనత 3. ప్రకృతి మరియు పరిస్థితుల ద్వారా ఆధీనత. మూడింటిలో ఏ ఆధీనతకు వశం అయినా సర్వాధికారిగా కాలేనట్లే. ఇప్పుడు మిమ్మల్ని మీరు చూస్కోండి - మీవారిగా చేసుకోవటం అంటే అధికారిగా అయ్యే అనుభవం సదా మరియు అన్నింటిలో అవుతుందా? లేక అప్పుడప్పుడు మరియు ఒక విషయంలో అవుతూ మరో విషయంలో అవ్వకుండా ఉంటుందా? బాప్‌దాదా పిల్లల యొక్క శ్రేష్ఠ అదృష్టాన్ని చూసి హర్షిస్తున్నారు ఎందుకంటే ప్రాపంచిక అనేక రకాల అగ్నిల నుండి రక్షింపబడ్డారు. ఈనాటి మానవులు అనేక రకాల అగ్నిల్లో కాలిపోతూ ఉన్నారు. పిల్లలైన మీరు శీతల సాగరపు ఒడ్డున కూర్చున్నారు. అక్కడ సాగరుని శీతల అలలలో, అతీంద్రియ సుఖం, శాంతి యొక్క ప్రాప్తిలో లీనమై ఉన్నారు. ప్రపంచంలో అణుబాంబులు లేదా అనేక రకాల బాంబుల యొక్క అగ్ని జ్వాలలతో ప్రజలు ఎంతగా భయపడుతున్నారంటే కేవలం సెకనులు లేదా నిమిషాల యొక్క విషయం అంతే.

ఈరోజుల్లో అనేక రకాలైన దుఃఖాలు, చింతలు, సమస్యల యొక్క రకరకాల గాయాలు ఆత్మలకు తగులుతున్నాయి ఈ అగ్ని జీవిస్తూనే కాలిపోతున్నట్లు అనుభవం చేయిస్తుంది. జీవించలేరు - చనిపోలేరు, వదలలేరు - తయారు చేసుకోలేరు. అటువంటి జీవితం నుండి తప్పుకుని శ్రేష్ఠ జీవితంలోకి వచ్చారు. అందువలన సదా సర్వులపై దయ వస్తుంది కదా! అందువలనే ఇంటింట్లో


Created by Universal Document Converter

సేవాకేంద్రాన్ని తయారుచేసుకున్నారు. చాలా మంచి సేవాలక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఇప్పుడైతే ప్రతి గ్రామగ్రామంలోను, పట్టణాలలోను ఉన్నాయి కానీ సందుసందులోను జ్ఞానస్థానం ఉండాలి. భక్తిలో దేవస్థానాలు తయారుచేస్తారు కానీ ఇక్కడ ఇంటింట్లో బ్రాహ్మణాత్మ ఉండాలి. ఎలాగైతే ఇంటింట్లోను ఏమీ లేకపోయినా కానీ దేవతాచిత్రాలైతే తప్పక ఉంటాయి అదేవిధంగా ఇంటింట్లో చైతన్య బ్రాహ్మణాత్మ ఉండాలి. సందుసందులోను జ్ఞానస్థానం ఉండాలి అప్పుడు ప్రతి సందులో ప్రత్యక్షత యొక్క జెండా ఎగురుతుంది. ఇప్పుడైతే సేవ చాలా ఉంది. అయినా కానీ పిల్లలు ధైర్యం ఉంచుకుని ఎంత సేవ చేశారో అటువంటి ధైర్యవంతులైన పిల్లలకు బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు సదా సహాయాన్ని తీసుకుంటూ ఇంకా ముందుకు వెళ్ళాలని శుభ ఆశీర్వాదాలు కూడా ఇస్తున్నారు మరియు ఇంటింట్లో దీపాన్ని వెలిగించి దీపావళిని జరుపుకుని వస్తే బహుమతి కూడా ఇస్తారు. మహానాత్మలకు కూడా శపథం చేసే పవిత్ర ప్రవృత్తి యొక్క రుజువును చూపించేవారు, హద్దులోని ఇంటిని బాబా యొక్క సేవాకేంద్రంగా తయారుచేసుకునే సుపుత్రులుగా ప్రత్యక్ష పాత్రను అభినయిస్తున్నారు, ఇది చూసి బాప్‌దాదాకి సంతోషంగా ఉంది. అందువలన బాప్‌దాదా అటువంటి సేవాధారి పిల్లలను చూసి హర్షితంగా ఉంటారు. వీరిలో కూడా ఎక్కువ మంది మాతలు ఉన్నారు. పాండవులు ఏ విషయంలోనైనా ముందుకి వెళ్తుంటే శక్తులకు సదా సంతోషంగా ఉంటుంది, బాప్‌దాదా కూడా పాండవులను ముందుపెడ్తారు. పాండవులు కూడా శక్తులను ముందుపెట్టడం అవసరంగా భావిస్తారు. మొదట ఏమి ప్రయత్నిస్తారు? మురళీ ఎవరు చెప్తారు? దీనిలో కూడా బ్రహ్మాబాబాను అనుసరిస్తారు. శివబాబా బ్రహ్మా తల్లిని ముందు పెట్టారు, బ్రహ్మాతల్లి, సరస్వతి తల్లిని ముందు పెట్టారు. అంటే తల్లితండ్రిని అనుసరించినట్లే కదా! ఇతరులను ముందుకి తీసుకువెళ్ళటంలోనే మనం ముందుకు వెళ్ళటం ఇమిడి ఉంది అనేది సదా స్మృతిలో ఉంచుకోండి. ఎప్పుడైతే బాప్‌దాదా మాతలపై దృష్టి వేశారో అప్పటి నుండే ప్రపంచం వారు కూడా " స్త్రీలు ముందు" అనే సూక్తి పెట్టారు. సూక్తి అయితే పెడుతూనే ఉంటారు కదా! భారతదేశం యొక్క రాజనీతిలో కూడా పురుషులందరు నారీల మహిమ చేస్తారు కదా! అలా అయితే పాండవులు కూడా ఒక లెక్కతో చూస్తే నారీలే. అంటే ఆత్మ నారి మరియు పరమాత్మ పురుషుడు. అంటే ఏమి అయ్యింది? ఆత్మ అంటుంది అని అంటారే కానీ ఆత్మ అన్నాడు అని అనరు కదా! ఏవిధంగానైనా కానీ నారీలే. పరమాత్మ ముందు ఆత్మ నారి, ప్రేయసి కదా? సర్వసంబంధాలు ఒకే బాబాతో నిలుపుకునేవారు, ఇది అయితే ప్రతిజ్ఞ కదా! బాప్‌దాదా పిల్లలతో ఆత్మిక సంభాషణ చేస్తున్నారు – గారాభ పిల్లలందరు సదా ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అనే అనుభవంలో సదా ఉండేవారు, అటువంటి పిల్లలే బాబాసమానంగా శ్రేష్ఠాత్మలుగా అవుతారు. మంచిది.

ఈవిధంగా సదా సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలలో ఉండేవారికి, సదా సర్వాత్మల పట్ల శ్రేష్ట కళ్యాణభావన పెట్టుకునేవారికి, శ్రేష్ఠ ధైర్యం ద్వారా బాప్‌దాదా యొక్క సహాయానికి పాత్రులైన ఆత్మలకు – ఈవిధంగా సేవాస్థానాలకు నిమిత్తమైన మహానాత్మలకు పరమాత్మ యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# కుమారీల బట్టీలో ప్రాణ అవ్యక్తబాప్‌దాదా మాట్లాడిన మహావాక్యాలు ........ 27-3-83

ఈరోజు బాప్‌దాదా పిల్లలను ఎక్కడ కలుసుకుంటున్నారు? ఏ స్థానంలో కూర్చున్నారు? సాగరం మరియు నదుల కలయికా స్థానంలో కలయిక జరుపుకుంటున్నారు. కేవలం సాగరమే కాదు అనేక నదులు సాగరంతో కలిసే స్థానం ఎంత శ్రేష్టంగా ఉంటుంది! సాగరునికి కూడా నదుల యొక్క కలయిక ఎంత ఇష్టమనిపిస్తుంది! ఈ కలయిక యొక్క మేళా మరే యుగంలో అయినా ఉంటుందా? ఈ యుగం యొక్క కలయిక మొత్తం కల్పం రకరకాల రూపాలలో మరియు పద్ధతులలో మహిమ చేయబడుతుంది మరియు జరుపబడుతుంది. ఇటువంటి మేళా జరుపుకోవడానికి వచ్చారు కదా! అక్కడికి, ఇక్కడికి అందుకే పరుగుపెట్టారు కదా! సాగరంలో ఎప్పుడైతే కలుస్తున్నారో అప్పుడు నది నుండి మాస్టర్ సాగరులుగా అవుతున్నారు అంటే బాబా సమానంగా బేహద్‌స్థితిలో స్థితులవుతున్నారు. ఇలా బేహద్‌గా అనుభవం చేసుకుంటున్నారా? బేహద్‌వృత్తి అంటే సర్వాత్మల పట్ల కళ్యాణవృత్తి - అంటే మాస్టర్ విశ్వ కళ్యాణకారులు. కేవలం మీకు లేక మీ హద్దులో నిమిత్తమైన ఆత్మల కళ్యాణార్థం కాదు కానీ సర్వుల పట్ల కళ్యాణవృత్తి ఉండాలి. నేను బ్రహ్మాకుమారీగా అయిపోయాను, పవిత్ర ఆత్మగా అయిపోయాను - ఇలా మీ ఉన్నతిలో, మీ ప్రాప్తిలో, మీ పట్ల సంతుష్టం అయ్యి రాజీ అయ్యి నడుస్తున్నారు కానీ ఇది బాబా సమానంగా బేహద్‌వృత్తి ఉంచుకునే స్థితి కాదు. హద్దు యొక్క వృత్తి అంటే కేవలం స్వయం పట్ల సంతుష్టత యొక్క వృత్తి. కేవలం ఇంత  వరకే ఉండిపోతారా లేక ఇంకా ముందుకు వెళ్ళాలా? కొంతమంది పిల్లలు బేహద్‌సేవా సమయం, బేహద్‌ప్రాప్తి సమయం, బాబా సమానంగా అయ్యే స్వర్ణిమ అవకాశం మరియు స్వర్ణిమ మెడల్ తీసుకోవడానికి బదులు నేను మంచిగా నడుస్తున్నాను, ఏ పొరపాటు చేయటంలేదు, లౌకిక జీవితం మరియు అలౌకిక జీవితం రెండు నిలుపుకుంటున్నాను, ఏ గొడవలు లేవు, సంఘటన యొక్క సంస్కారాల గొడవ లేదు ఇలా వెండి మెడల్‌లోనే సంతోషం అయిపోతున్నారు. బాబా సమానమైన బేహద్‌వృత్తి లేదు కదా? తండ్రి విశ్వకళ్యాణకారి మరియు పిల్లలు స్వకళ్యాణకారులు ఈ జోడీ బావుంటుందా? వినడానికి కూడా బావుండలేదు. ఇంక కలిసి నడిస్తే బావుంటుందా? సర్వఖజానాల యజమానికి పిల్లలు ఖజానాల మహాదానిగా అవ్వకపోతే వారిని ఏమంటారు? ఎవరినైనా బాబా యొక్క సర్వ ఖజానాలకు అధికారులేనా? అని అడిగితే అవును అంటారు కదా! ఖజానా ఎందుకు లభించింది? పంచండి మరియు పెంచుకోండి ఇదే సలహా లభించింది కదా! ఎలా పంచుతారు? గీతాపాఠశాలలు తెరిచారా లేక ఎప్పుడు అవకాశం లభిస్తే అప్పుడు పంచాము అని దీనిలోనే సంతుష్టం అయిపో తున్నారా? బేహద్ బాబా ద్వారా లభించిన బేహద్ ప్రాప్తి మరియు బేహద్ సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలలో ఉండాలి. కుమారీ జీవితం సంగమయుగంలో సర్వశ్రేష్ట వరదాని జీవితం. ఈవిధమైన వరదాని జీవితం డ్రామానుసారం విశేషాత్మలైన మీకు స్వతహాగా లభించింది. ఈ వరదాని జీవితాన్ని సర్వులకు వరదానం, మహాదానం ఇవ్వటంలో ఉపయోగిస్తున్నారా? స్వతహాగా లభించిన వరదానం యొక్క రేఖను శ్రేష్ట కర్మ యొక్క కలం ద్వారా ఎంత పెద్దగా కావాలంటే అంత పెద్దగా గీసుకోవచ్చు. ఇది కూడా ఈ సమయానికి వరదానం. సమయం కూడా వరదాని, కుమారీ జీవితం కూడా వరదాని మరియు బాబా కూడా

Created by Universal Document Converter

వరదాత. కార్యం కూడా వరదానం ఇచ్చే కార్యం దీని పూర్తి లాభాన్ని పొందారా? 21 జన్మల వరకు పెద్ద రేఖను గీసుకునే అవకాశం. 21 కులాలు సదా సంపన్నంగా అయ్యే అవకాశం ఏదైతే లభించిందో అది తీసుకున్నారా? కుమారీ జీవితంలో ఎంత కావాలంటే అంత చేసుకోవచ్చు. ఆత్మకు స్వతంత్రంగా ఉండే భాగ్యం లభించింది. స్వతంత్రంగా ఉన్నానా లేక పరతంత్రంగా ఉన్నానా? అని మిమ్మల్ని మీరు అడగండి. మీ మనస్సు యొక్క వ్యర్థ, బలహీన సంకల్పాల యొక్క జాలమే పరతంత్రం యొక్క బంధన. ఆ రచించుకున్న జాలంలో స్వయాన్ని పరతంత్రంగా చేసుకోవటం లేదు కదా? ప్రశ్నల జాలం. ఏ జాలం అయితే తయారుచేస్తున్నారో దాని చిత్రం తీయండి అది కూడా ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఏమి ప్రశ్నలు వస్తున్నాయి దీనిలో అనుభవీలే కదా! ఏమౌతుంది, ఎలా అవుతుంది, ఇలా అయితే అవ్వదు ఇదే జాలం. మొదటే చెప్పాను సంగమయుగీ బ్రాహ్మణులకు సదా ఒకే సమర్థ సంకల్పం ఉండాలి - ఏది జరుగుతుందో అది కళ్యాణకారి, ఏది జరిగినా శ్రేష్టంగా జరుగుతుంది, మంచిగా అవుతుంది. ఈ సంకల్పమే జాలాన్ని సమాప్తి చేస్తుంది. చెడు రోజులు, అకళ్యాణ రోజులు సమాప్తి అయిపోయాయి. సంగమయుగం యొక్క ప్రతి రోజు గొప్ప రోజు, చెడు రోజు కాదు. ప్రతి రోజు మీకు ఉత్సవం కదా! ప్రతి రోజు పండుగ జరుపుకోవాలి. ఈ సమర్థ సంకల్పంతో వ్యర్థ సంకల్పం యొక్క జాలాన్ని సమాప్తి చేయండి.

కుమారీలు బాప్‌దాదా యొక్క మరియు బ్రాహ్మణకులం యొక్క అలంకారం. కుమారీలకే మొదటి అవకాశం లభిస్తుంది. చిన్న కుమారీలు టీచర్ అయిపోతున్నారు, దాదీ దీదీ అయిపోతున్నారు అని పాండవులు నవ్వుకుంటున్నారు. ఇంత అవకాశం లభిస్తుంది. అయినా అవకాశం తీసుకోకపోతే ఏమంటారు! ఏమంటున్నారో తెలుసా? సహయోగిగా ఉంటాము కానీ సమర్పణ అవ్వము అంటున్నారు. సమర్పణ అవ్వనివారు సమానంగా ఎలా అవుతారు! బాబా ఏమి చేసారు? అన్నీ సమర్పణ చేసారు కదా! లేక కేవలం సహయోగి అయ్యారా? బ్రహ్మాబాబా ఏమి చేసారు? సమర్పణ చేసారా లేక కేవలం సహయోగిగా ఉన్నారా? జగదంబ ఏమి చేసారు? ఆమె కూడా కన్యగానే ఉన్నారు కదా! తల్లిని, తండ్రిని అనుసరిస్తున్నారా లేక ఒకరికొకరు సోదరులను అనుసరిస్తున్నారా! వారి జీవితం చూసి నాకు ఇదే మంచిగా అనిపిస్తుంది అంటున్నారు అంటే సోదరీలను అనుసరించినట్లు కదా! ఇప్పుడేమి చేస్తారు? మీ బలహీనత కారణంగా భయం అనిపిస్తుంది. ఇక దేనితో ఉండటంలేదు. ఇప్పుడేమి తీసుకుంటారు? బంగారు మెడల్ తీసుకుంటారా లేక వెండిదైనా పర్వాలేదా! బలహీనతలను చూడకండి అవి చూస్తే భయపడతారు. స్వయం బలహీనం అవ్వకండి, ఇతరుల బలహీనతలు చూడకండి. ఏమి చేయాలో అర్థమైందా!

బాప్‌దాదాకి అయితే కుమారీలను చూస్తే సంతోషంగా ఉంటుంది. ప్రజలకు అయితే కుమారీ పుడితే దు:ఖిస్తారు. బాప్‌దాదా వద్దకు ఎంతమంది కుమారీలు వస్తే అంత ఎక్కువ సంతోషిస్తారు. ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు - ప్రతి కుమారీ విశ్వకళ్యాణకారి, మహాదాని, వరదాని. కుమారీ జీవితం యొక్క గొప్పతనం అర్థమైందా! ఈరోజు విశేషంగా కుమారీల రోజు కదా! భారతదేశంలో విశేషంగా అష్టమికి కుమారీలనే ఎక్కువగా పిలుస్తారు. కనుక బాప్‌దాదా కూడా అష్టమి జరుపుతున్నారు. ప్రతి కన్య అష్టశక్తి స్వరూపం. మంచిది. ఈవిధంగా సర్వశ్రేష్ట వరదాని జీవితం యొక్క అధికారులకు, బంగారు అవకాశధారులకు, 21 కులాల శ్రేష్ట అదృష్టం

Created by Universal Document Converter

యొక్క రేఖను గీసుకునే వారికి, స్వతంత్ర ఆత్మ యొక్క వరదాని అధికారులకు, శివవంశీ బ్రహ్మాకుమారీలకు, శ్రేష్ట కుమారీలకు మరియు వెనువెంట కలయిక జరుపుకునే పదమాపద భాగ్యవాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## కన్యల గ్రూప్‌లో ప్రాణ అవ్యక్త బాప్‌దాదా మాట్లాడిన మధుర మహావాక్యాలు ........ 30-3-83

ఈరోజు అనంతమైన డ్రామా యొక్క రచయిత అయిన బాబా అనంతమైన డ్రామా యొక్క అద్భుతమైన సంగమయుగం యొక్క దివ్య దృశ్యంలో మధువనం యొక్క విశేషదృశ్యాన్ని చూస్తున్నారు. మధువనం యొక్క వేదికపై ప్రతి ఘడియ ఎంతో మనస్సుకి ఇష్టమైన,ఎంతో రమణీయ పాత్ర నడుస్తుంది! దీనిని బాప్‌దాదా దూరంగా కూర్చుని కూడా సమీపంగా చూస్తూ ఉంటారు. ఈ సమయంలో స్టేజ్‌పై హీరో పాత్రధారులు ఎవరు? లౌకిక జీవితంలో కూడా పవిత్రంగా మరియు ఆత్మ కూడా పవిత్రంగా ఉండే డబల్ పావనాత్మలు, శ్రేష్టాత్మలు. ఇలా డబల్ పావనాత్మల హీరో పాత్ర మధువనం స్టేజ్‌పై జరగటం చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. ఏమేమి ప్లాన్స్ తయారుచేస్తున్నారు, ఏమేమి సంకల్పాలు చేస్తున్నారు, ఏ అలజడిలోకి వస్తున్నారు ఇలా ధైర్యం మరియు అలజడి రెండు ఆటలను చూస్తున్నారు. ధైర్యం మంచిగా పెట్టుకుంటున్నారు, చాలా ఉత్సాహ ఉల్లాసాలు ఉంటున్నాయి కానీ వెనువెంట కొద్దిగా అవును – కాదు అనే సంకల్పాలు కూడా కలుస్తున్నాయి. ఇలా నవ్వు వచ్చే ఆట బాప్‌దాదా చూస్తున్నారు. చూపిస్తాము, చేసి చూపిస్తాము అని కోరికైతే చాలా శ్రేష్టంగా ఉంది. కానీ మనస్సులో ఉత్సాహం యొక్క కోరిక మరియు సంకల్పం, ముఖంలో మెరుపు వలె కనిపించడంలేదు. శుద్ధసంకల్పాల యొక్క మెరుపు ముఖాలలో మెరుస్తూ కనిపిస్తుంది దీనిలో శాతం తేడాగా ఉంది. ఇది ఎందుకు? దీనికి కారణం ఏమిటి? శుభసంకల్పమే కానీ సంకల్పంలో శక్తి కొద్దిగానే ఉంది. సంకల్పమనే బీజం ఉంది కానీ శక్తిశాలి బీజంగా ప్రత్యక్షఫలం అంటే ప్రత్యక్షరూపంలో ఇప్పుడు వెలుగు చూపించాలి.

ముఖంలో ఉత్సాహ ఉల్లాసాల యొక్క మెరుపు రావడానికి సాధనం– ప్రతి గుణం, ప్రతి శక్తి, ప్రతి జ్ఞానం యొక్క వాక్యాలతో సంపన్నంగా ఉండాలి. అనుభవం అనేది ఉన్నతోన్నతమైన అధికారం. అధికారం యొక్క మెరుపు ముఖంలో మరియు నడవడికలో స్వతహాగా వస్తుంది. బాప్‌దాదా వర్తమాన సమయం యొక్క హీరోపాత్రధారులను చూసి నవ్వుకుంటున్నారు. సంతోషంలో నాట్యం చేస్తున్నారు కానీ కొంతమంది నాట్యం చేస్తూ ఉంటే మొత్తం వాయుమండలాన్ని కూడా నాట్యం చేయిస్తారు. వారి పాత్రలో మెరుపు కనిపిస్తుంది. దీనినే మీరు రాస్ (నృత్యం) చేస్తూ చేస్తూ అందరినీ రాస్ చేయించారు అంటారు. ఇలాంటి మెరుపు ఇప్పుడింకా కనిపించాలి. దీనికి ఆధారం కూడా చెప్పాను. వినేవారిగా, వినిపించేవారిగా అయితే అయిపోయారు వెనువెంట అనుభవీమూర్తిగా అయ్యే విశేష పాత్ర అభినయించండి. అనుభవం యొక్క అధికారం ఉన్నవారు ఎప్పుడు, ఏవిధమైన మాయ యొక్క రాయల్‌రూపాలలో మోసపోరు. అనుభవం యొక్క అధికారం ఉన్న ఆత్మ సదా నిండుగా అనుభవం చేసుకుంటుంది. నిర్ణయశక్తి, సహనశక్తి ఇలా ఏ శక్తితో ఖాళీగా ఉండదు. ఎలా బీజం నిండుగా ఉంటుందో అదేవిధంగా జ్ఞానము, గుణాలు, శక్తులతో నిండుగా ఉంటుంది.

Created by Universal Document Converter

మరియు పరిశీలన ఈ డబల్‌లాక్ (రెండు తాళాలు) స్మృతి మరియు సేవ ఈ డబల్‌లాక్ అందరి దగ్గర ఉంది కదా! సదా ఈ డబల్‌లాక్ వేసి ఉంచండి. రెండు వైపుల తాళం వేయాలి. అర్థమైందా! ఒకవైపు వేయటం కాదు. దృష్టి మరియు వృత్తి ఇవి రెండూ ద్వారాలు. రెండింటికి డబల్‌తాళం వేయాలి. గౌరవం అయితే స్థూలంగా, సూక్ష్మంగా చాలా లభించింది. డబల్ గౌరవం లభించింది కదా! దాదీ, దీదీలు మరియు నిమిత్తమైన అక్కయ్యలు ఎలా అయితే మనస్సుతో గౌరవం ఇచ్చారో అదేవిధంగా దానికి ఫలితంగా మేము ఇప్పటినుండి సదా విజయీగా ఉంటాము అని దాదీ, దీదీలందరికీ గౌరవం ఇచ్చి వెళ్ళాలి. కేవలం నోటితో చెప్పటం కాదు, మనస్సుతో అనాలి. ఏం చేస్తున్నారు అని ఒక నెల తర్వాత ఈ ఫోటోలో వారిని చూస్తాను. ఎవరి ముందు దాచినా కానీ బాబా ముందు మాత్రం దాచలేరు. మంచిది.

సదా దృఢసంకల్పం ద్వారా ఆలోచన మరియు కర్మ సమానంగా చేసుకునేవారికి, సదా దివ్యనేత్రం ద్వారా దివ్య ఆత్మికస్వరూపాన్ని చూసేవారికి, ఎక్కడ చూసినా ఆక్కడ ఆత్మే కనిపించాలి ఇలా అర్థస్వరూప పురుషార్థి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరమపూజ్యులుగా అయ్యేటందుకు ఆధారం ...... 30-3-83

పరమపూజ్యులుగా, మహానాత్మలుగా తయారుచేసేవారు, శ్రేష్ట పదవిని ప్రాప్తింపచేసే శివబాబా అన్నారు :-

అందరూ మధువనం అనే మహా తీర్థస్థానానికి కలయిక జరపుకునేటందుకు నలువైపుల నుండి చేరుకున్నారు. ఈ మహాతీర్థస్థానంలో జరిగే ఈ మేళాకు గుర్తుగానే ఇప్పుడు కూడా తీర్థస్థానాలలో మేళాలను జరుపుతుంటారు. ఈ సమయంలో చేసిన శ్రేష్ట కర్మలకు స్మృతిచిహ్నాలను చరిత్ర రూపంలో, చిత్రాల రూపంలో, పాటల రూపంలో ఇప్పుడు కూడా చూస్తున్నారు మరియు వింటున్నారు. చైతన్య శ్రేష్టాత్మలు తమ చిత్రాన్ని మరియు చరిత్రను చూస్తున్నారు మరియు వింటున్నారు. ఈ సమయంలో బుద్ధిలో ఏ శ్రేష్ట సంకల్పం నడుస్తుంది? ఒకప్పుడు మేమే ఆవిధంగా ఉండేవాళ్ళం, ఇప్పుడు కూడా ఆవిధంగా అవుతాం మరియు కల్పకల్పాలు మేమే తిరిగి ఆవిధంగా అవుతాం అని భావిస్తున్నారు కదా! ఈవిధమైన " మరలా మరలా అవుతాం " అనే స్మృతి మరియు జ్ఞానం ఇక ఏ ఆత్మలకు అనగా మహానాత్మలకు, ధర్మాత్మలకు, ధర్మపితలకు అయినా ఉండదు. కానీ బ్రాహ్మణాత్మలైన మీ అందరికీ ఎంత స్పష్టంగా స్మృతి లేదా జ్ఞానం ఉంటుందంటే 5000 సం॥ల విషయం నిన్నటి విషయం వలె ఉంటుంది. నిన్న ఆవిధంగా ఉండేవాళ్ళం, ఇప్పుడు ఉన్నాం మరలా రేపు ఆవిధంగా అవుతాం అంటే ఇంత సహజంగా మరియు స్పష్టంగా అనుభవం చేసుకుంటున్నారు. ఎవరైనా ఉంటారా లేక మేమే ఆవిధంగా ఉండేవాళ్ళం మరియు ఆవిధంగా అవుతాం అంటారా? జడచిత్రాల ద్వారా మీ చైతన్య శ్రేష్ట జీవితం సాక్షాత్కారం అవుతుందా? లేక ఇవి మహారథీల చిత్రాలు అని భావిస్తున్నారా? లేదా మీ అందరివి కూడానా? భారతదేశంలో 33 కోట్లమంది దేవతలకు నమస్కరిస్తారు. అంటే శ్రేష్ట బ్రాహ్మణాత్మల నుండి దేవతలైన మీ వంశం యొక్క వంశం, మరియు వారి వంశం ఇలా అందరికీ పూజ జరగదు కానీ మహిమ అయితే


Created by Universal Document Converter

చేస్తారు. మరయితే వారి పూర్వీకుల పేరు ఎంత శ్రేష్టంగా ఉంటుందో కదా! 9 లక్షలకు కూడా మహిమ ఉంటుంది. 16 వేలమందికి మహిమ ఉంటుంది మరలా 108 మందికి, మరలా 8మందికి కూడా ఉంటుంది. వాటికి ముందు దంపత పూసకు కూడా ఉంటుంది. నెంబరువారీ కదా! మహిమ అయితే అందరికీ జరుగుతుంది ఎందుకంటే భాగ్యవిధాత అయిన తండ్రికి పిల్లలుగా అయ్యారు కనుక ఆ భాగ్యం కారణంగా వారికి మహిమ మరియు పూజ రెండూ జరుగుతాయి. కానీ పూజలో రెండు రకాల పూజ జరుగుతుంది. 1. ప్రేమతో కూడిన విధిపూర్వక పూజ 2. నియమపూర్వక పూజ. రెండింటిలో తేడా ఉంటుంది కదా! కనుక ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి - నేను ఎటువంటి పూజ్య ఆత్మను? ఇంతకు ముందు కూడా చెప్పాను - కొంతమంది భక్తులు ఎవరొక దేవతకు స్నేహంతో విధిపూర్వకంగా మరియు నిరంతరం పూజ చేస్తారు. మరికొంతమంది భక్తులు దేవత కోపగించుకోకూడదు అని పూజ చేస్తారు. కొంతమంది భక్తులు కేవలం చూపించడానికి కూడా పూజిస్తారు. మరి కొంతమంది భక్తి అనే నియమాన్ని లేదా కర్తవ్యాన్ని నిలుపుకోవాలి కదా అనుకుంటారు. మనస్సు ఉన్నా లేకపోయినా కానీ చేయాలి కదా అనుకుంటారు. ఇలా విధిగా భావించి చేస్తారు. ఇలా నాలుగు రకాలైన భక్తులు ఏదొకరకంగా తయారవుతారు. ఇక్కడ కూడా చూడండి - దేవాత్మగా తయారయ్యే వారు, బ్రహ్మాకుమారి, కుమారులుగా పిలవబడేవారు భిన్న - భిన్న రకాలుగా ఉన్నారు కదా!

నెంబర్‌వన్ పూజ్యులు సదా సహజ స్నేహంతో మరియు విధిపూర్వకంగా స్మృతి మరియు సేవ చేస్తారు లేదా యోగి ఆత్మ మరియు దివ్యగుణధారి ఆత్మగా అయ్యి నడుస్తున్నారు. నాలుగు సబ్జక్టులలో విధి మరియు సిద్ధిని పొంది ఉంటారు. రెండవ నెంబరు పూజ్యులు విధిపూర్వకంగా చేయరు కానీ నియమంగా భావించి చేస్తారు. నాలుగు సబ్జక్టులు పూర్తి అవుతాయి కానీ విధి మరియు సిద్ధి యొక్క ప్రాప్తి స్వరూపులుగా ఉండరు. నియమంగా భావించి - నడవాల్సిందే, చేయాల్సిందే అనే లక్ష్యంతో ఎంత నియమమో అంత లాభాన్ని పొందుతూ ముందుకి వెళ్తూ ఉన్నారు. మొదటి నెంబరు వారు మనస్పూర్వక స్నేహంతో స్వతహాగా మరియు సహజంగా తయారు అవుతారు కానీ నియమపూర్వకంగా చేసేవారికి ఒకొక్కసారి సహజంగా మరియు ఒకొక్కసారి కష్టంగా అనిపిస్తుంది. ఒకొక్కసారి శ్రమించవలసి ఉంటుంది మరియు ఒకొక్కసారి ప్రేమ యొక్క అనుభూతి అవుతుంది. మొదటి నెంబరు వారు లవలీనంగా ఉంటారు, రెండవ నెంబరు వారు ప్రేమలో ఉంటారు. మూడవ నెంబరు వారు ఎక్కువ సమయం నాలుగు సబ్జక్టులలో మనస్పూర్వకంగా ఉండరు, కేవలం చూపించడానికి చేస్తారు. యోగంలో కూడా కూర్చుంటారు అది కూడా గొప్పకే కూర్చుంటారు, సేవ కూడా బాగా చేస్తారు కానీ అది కూడా చూపించడానికే. ఎటువంటి సమయమో అటువంటి రూపాన్ని అల్పకాలికంగా ధారణ చేస్తారు. వీరికి బుద్ధి యొక్క తెలివి ఎక్కువగా ఉంటుంది కానీ మనస్సు ఖాళీగా ఉంటుంది. నాల్గవ నెంబరు వారు కేవలం ఎవరూ ఏమీ అనకూడదు అనే భయంతో చేస్తారు. వీరు అవ్వటమే చివరి నెంబరు, వీరు ఇంతకంటే ముందుకి వెళ్ళలేరు కానీ ఎవరూ ఆ దృష్టితో వారిని చూడకూడదు. బ్రాహ్మణులుగా అయితే అయిపోయారు మరియు శూద్ర జీవితాన్ని కూడా వదిలేశారు. కానీ రెండు వైపుల వదల్లేకుండా ఉంటారు. శూద్ర జీవితం ఇష్టం ఉండదు మరియు బ్రాహ్మణ జీవితంలో విధిపూర్వకంగా నడిచే ధైర్యం ఉండదు. అందువలన గత్యంతరంలేక నడుస్తూ ఉంటారు. ఒకొక్కసారి తమ శ్రేష్ట జీవితం యొక్క అనుభవం

Created by Universal Document Converter

కూడా చేసుకుంటారు అందువలన ఈ జీవితాన్ని కూడా వదలలేరు, ఇటువంటి వారిని నాల్గవ నెంబరు పూజ్యాత్మ అని అంటారు. కనుక ఇటువంటి వారికి పూజ కూడా ఒకొక్కసారి మరియు భయంతో గత్యంతరం లేని భక్తులుగా చేయాలి తప్పదు కదా అని చేస్తారు. అదేవిధంగా చూపించడానికి చేసేవారికి కూడా పూజ మనస్ఫూర్వకంగా చేయరు, చూపించడానికే చేస్తారు. ఇలా నాలుగు రకాలైన పూజ్యులను చూశారు కదా! ఇప్పుడు మీరు స్వయం ఏవిధంగా అవుతారో ఆవిధంగానే సత్య, త్రేతాయుగాల ఉన్నత కుటుంబం మరియు ప్రజలు కూడా ఆ నెంబరు ప్రకారంగానే తయారవుతారు మరియు ద్వాపర, కలియుగాలలో భక్తుల మాల కూడా ఆవిధంగానే తయారవుతుంది. నేనెవరు? అని ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి. నాల్గింటిలో ఒకొక్కసారి ఒకదానిలో, మరోసారి మరోదానిలో చక్రం తిరుగుతూ ఉన్నారా? అయినా కానీ భాగ్యవిధాతకు పిల్లలుగా అయ్యారు కనుక పూజ్యులుగా తప్పక అవుతారు. ప్రసిద్ధ అనగా శ్రేష్ఠ పూజ్యులుగా 16 వేలమంది వరకే నెంబరువారీగా అవుతారు. మిగిలిన 9 లక్షల వారు మాత్రం వెనుక అనగా కలియుగం యొక్క అంతిమ సమయం వరకు ఎంతోకొంత పూజ్యులుగా అవుతారు. అర్థమైందా! మహిమ అయితే అందరికీ జరుగుతుంది. మహిమ పొందడానికి ఆధారం - భాగ్యవిధాత బాబా వారిగా అవ్వటం. మరియు పూజకి ఆధారం - నాలుగు సబ్జక్టులలో పవిత్రత, స్వచ్ఛత, సత్యత మరియు శుభ్రత. ఇటువంటి వారిని బాప్‌దాదా కూడా స్నేహ పుష్పాలతో పూజిస్తారు అంటే శ్రేష్టంగా భావిస్తారు. పరివారం కూడా శ్రేష్టంగా భావిస్తారు. మరియు విశ్వమంతా కూడా ఓహో ఓహో అనే నగాధాను వాయిస్తూ మనస్సుతో పూజిస్తారు. భక్తులు తమ ఇష్టదైవంగా మనస్సులో పెట్టుకుంటారు. మరి ఇటువంటి పూజ్యులుగా అయ్యారా? మన తండ్రి పరమపిత, కేవలం పిత కాదు, పరమపిత కనుక తయారుచేసేది కూడా పరమపూజ్యంగా. పూజ్యులుగా అవ్వటం గొప్ప విషయం కాదు, పరమపూజ్యులుగా అవ్వాలి. బాప్‌దాదా కూడా పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ప్రేమ కారణంగా శ్రమ అనుకోకుండా వస్తున్నారు. ఇప్పుడు ఇక విశ్రాంతిధామానికి వచ్చేశారు కదా! ఇక్కడ తనువుకి మరియు మనస్సుకి రెండింటికీ విశ్రాంతి కదా! విశ్రాంతి అనగా నిద్రపోవటం (సోనా) కాదు. స్వర్ణిమంగా (సోనా) అయ్యేటందుకు విశ్రాంతిలోకి వచ్చారు. బంగారం లాంటి ఆత్మల సాంగత్యం మరియు వాయుమండలం కూడా స్వర్ణిమంగా తయారు చేసేది మరియు ఇక రాత్రి పగలు కూడా స్వర్ణిమంగా తయారు చేసే విషయాలే.

ఈవిధమైన సదా పరమపూజ్య ఆత్మలకు, సదా విధి ద్వారా శ్రేష్ఠ సిద్ధిని పొందేవారికి, సదా మహాన్‌గా అయ్యి మహానాత్మలను తయారుచేసేవారికి, స్వయాన్ని సదా సహజ మరియు స్వతహా యోగి, నిరంతర యోగి, స్నేహ సంపన్న యోగిగా అనుభవం చేసుకునేవారికి, ఇటువంటి సర్వ శ్రేష్టాత్మలకు, నలువైపుల ఉన్న ఆకారి రూపధారి సమీప పిల్లలకు, సన్ముఖంలో కూర్చుని ఉన్న సాకారి, ఆకారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

బాబా ఎదురుగా ఉన్నారు. కమలపుష్పసమాన పిల్లలకు, మధువననివాసీయులకు, నలువైపుల ఉన్న దేశవిదేశీ పిల్లలకు, మరియు వర్తమాన సమయంలో స్టేజ్‌పై ఉన్న హీరో పాత్రధారి శ్రేష్టాత్మలకు, అందరికీ 'అనుభవీ భవ' అనే వరదానంతో పాటు వరదాత బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఆది మరియు అంతిమ పురుషార్థం ...... 3-4-83

సదా బేహద్ (అనంతమైన) స్థితిలో స్థితులు చేసే, సదా కర్మాతీతుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బేహద్ బాబా బేహద్ స్థితిలో స్థితులయ్యేటువంటి, బేహద్‌బుద్ధి, బేహద్‌దృష్టి, బేహద్‌వృత్తి, బేహద్ సేవాధారి శ్రేష్టపిల్లలను సాకార స్వరూపంలో సాకార వతనంలో బేహద్‌స్థానంలో కలుసుకునేటందుకు వచ్చారు. జ్ఞానమంతటి సారం మరియు నాలుగు సబ్జక్ట్స్ యొక్క మూల సారం ఇదే - "బేహద్". బేహద్ మాట యొక్క స్వరూపంలో స్థితులవ్వటమే - ఆది మరియు అంతిమ పురుషార్థం. మొదట బాబా వారిగా అవ్వటం అంటే మరజీవగా అవ్వటం. దీనికి కూడా ఆధారం - దేహం యొక్క హద్దు నుండి బేహద్ ఆత్మ స్వరూపంలో స్థితులవ్వాలి. మరియు అంతిమంలో ఫరిస్తా స్వరూపంగా అవ్వాలి. దీని అర్థం కూడా ఇదే - సర్వ బంధనాలకి అతీతంగా ఫరిస్తాగా అవ్వాలి. ఆది మరియు అంతిమ పురుషార్థం మరియు ప్రాప్తి, లక్ష్యం మరియు లక్షణాలు, స్మృతి మరియు సమర్థత, ఈ రెండు స్వరూపాలలో ఏమి ఉంది? "బేహద్". ఆది నుండి అంతిమం వరకు ఏయే రకాలైన హద్దులు దాటారు లేక దాటాలి ఈ జాబితా బాగా తెలుసు కదా! ఎప్పుడైతే అన్ని హద్దులను దాటి బేహద్ స్వరూపంలో, బేహద్ ఇల్లు, బేహద్ సేవాధారి అయ్యి అన్ని హద్దులపై విజయం పొంది విజయీరత్నాలుగా అవుతారో అప్పుడే అంతిమ కర్మాతీత స్వరూపం యొక్క అనుభవీ స్వరూపంగా అవుతారు.

హద్దులు అనేకం, బేహద్ అనేది ఒకటే. అనేక రకాలైన హద్దులు అంటే అనేకరకాలైన నాది అనే భావన. బాబా ఒక్కరే నావారు, ఇక మరెవ్వరు లేరు ఈ బేహద్ నాది అనే భావనలో అనేకమైన నాది అనేవి ఇమిడి ఉంటాయి. విస్తారం సార స్వరూపంగా అవుతుంది. విస్తారం కష్టమనిపిస్తుందా లేక సారం కష్టమనిపిస్తుందా? ఆది మరియు అంతిమ పాఠం ఏది? బేహద్. ఈ అంతిమ గమ్యానికి ఎంత వరకు సమీపంగా వచ్చారో పరిశీలన చేసుకోండి. హద్దు యొక్క జాబితా ఎదురుగా పెట్టుకుని ఎంత వరకు దాటారు అనేది పరిశీలన చేసుకోండి. ఈ జాబితాను వర్ణించవలసిన అవసరం లేదు. చాలాసార్లు విన్న జాబితా, పుస్తకాలలో నోట్ చేసుకున్నారు. అందరి దగ్గర చాలా డైరీలు కూడా ఉన్నాయి. అందరికీ తెలుసు, చాలా బాగా వర్ణన కూడా చేస్తున్నారు. తెలివైనవారు కూడా, ఉపన్యాసకులు కూడా! ఇప్పుడేమి మిగిలింది? బాప్‌దాదా కూడా టీచర్స్ మరియు విద్యార్థులందరి ఉపన్యాసాలు వింటున్నారు. బాప్‌దాదా దగ్గర వీడియో లేదా ఏమిటి? మీ ప్రపంచంలో అయితే ఇప్పుడు వచ్చింది. బాప్‌దాదా అయితే మొదటి నుండి వతనం నుండి చూస్తూనే ఉంటారు. వింటూ ఉంటారు. వర్ణన చేసేటువంటి శ్రేష్ఠరూపం చూసి బాప్‌దాదా శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు ఎందుకంటే బాప్‌దాదా చెప్పిన ఒక వాక్యాన్ని రకరకాల

Created by Universal Document Converter

రూపాలతో వినిపిస్తున్నారు. తండ్రి, తండ్రియే కానీ పిల్లలు బాబా యొక్క శిరోకిరీటాలు అని మహిమ ఉంది కదా! వినిపించడంలో బాబాకి శిరోకిరీటాలు. ఇప్పుడేమి అనుసరించాలి? మూడవస్థితి - (పార్‌కర్త) అన్నింటిని దాటాలి. హద్దు యొక్క గోడలను దాటటంలో కొంతమంది హద్దులలో వ్రేలాడుతున్నారు, కొంతమంది చిక్కుకుపోతున్నారు. కొంతమంది దాటుతూ గమ్యానికి సమీపంగా కనిపిస్తు న్నారు. హద్దుని దాటిన దానికి గుర్తు ఏమి కనిపిస్తుంది? ఏమి అనుభవం అవుతుంది? దాటినదానికి గుర్తు - దాటారు అంటే అతీతంగా అయిపోయారు. అతీతంగా అవ్వటమే హద్దులను దాటిన దానికి గుర్తు. అతీతస్థితి అంటే ఎగిరేకళకు గుర్తు. ఎగిరేపక్షి అయ్యి కల్పవృక్షంలో కర్మ అనే కొమ్మపైకి వస్తారు. ఎగిరేకళ యొక్క బేహద్ సమర్థ స్వరూపంతో కర్మ చేస్తారు మరియు ఎగిరిపోతారు. కర్మ రూపి కొమ్మకు చిక్కుకోరు. కర్మ బంధనలో చిక్కుకోవటం అంటే హద్దు యొక్క పంజరంలో చిక్కుకోవటం. స్వతంత్రం నుండి పరతంత్రంగా అయినట్లు. పంజరంలో ఉన్న పక్షిని ఎగిరేపక్షి అని అనరు కదా! ఇలా కల్పవృక్షం యొక్క రకరకాల కర్మల యొక్క కొమ్మలపై బాబా యొక్క ఎగిరేపక్షులు శ్రేష్టాత్మలు అప్పుడప్పుడు బలహీనతలనే పంజరాలతో కొమ్మల యొక్క బంధనాలలోకి వచ్చేస్తున్నారు. మరలా ఏం చేస్తున్నారు? కథ విన్నారు కదా! దీనినే హద్దుని దాటే శక్తి తక్కువగా ఉంది అని అంటారు. ఈ కల్పవృక్షంలో నాలుగు రకాలైన కొమ్మలు ఉన్నాయి. కానీ అయిదవ కొమ్మ చాలా ఆకర్షించేదిగా ఉంటుంది. బంగారు కొమ్మ, వెండి కొమ్మ, రాగి కొమ్మ, ఇనుప కొమ్మ మరియు సంగమయుగంలో వజ్రాల కొమ్మ. హీరో అవ్వడానికి బదులు వజ్రాల కొమ్మలో వ్రేలాడుతున్నారు. సంగమయుగంలో జరిగే కర్మ సర్వ శ్రేష్టమైనది. ఈ శ్రేష్టకర్మయే వజ్రాల కొమ్మ. సంగయుగంలో ఎటువంటి శ్రేష్టకర్మ అయినా ఆ శ్రేష్టకర్మ యొక్క బంధనలో చిక్కుకోవడాన్నే మీరు బంగారు సంకెళ్ళు అంటారు. శ్రేష్టకర్మలో కూడా హద్దు యొక్క కోరిక అనేది బంగారు సంకెళ్ళు. కొమ్మ వజ్రానిదే, సంకెళ్ళు బంగారానివే కానీ బంధించబడితే బంధనే కదా! బాప్‌దాదా ఎగిరే పక్షులందరికీ స్మృతి ఇప్పిస్తున్నారు - సర్వ బంధనాలు అంటే హద్దులను దాటేవారిగా అవ్వండి.

ఈరోజు విశేషంగా గోపాలుని మాతల యొక్క సంఘటన. ఇంత పెద్ద సంఘటనను చూసి గోపాలుడు కూడా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా కూడా మధురాతి, మధురమైన మాతలకు "వందేమాతరం" చెప్తున్నారు. ఎందుకంటే క్రొత్త సృష్టి యొక్క స్థాపనా కార్యంలో కూడా బ్రహ్మాబాబా కూడా మాతనే గురువుగా భావించి అన్నీ సమర్పణ చేసారు. ఈ ఈశ్వరీయ జ్ఞానం యొక్క విశేషత మరియు నవీనత - శక్తి అవతారాలను ముందు పెట్టడం. మాతల యొక్క సంఖ్యను తయారుచేయడమే నవీనత. అందువలన స్మృతి చిహ్నంలో కూడా గోముఖానికి మహిమ మరియు పూజ చేస్తారు. ఇలా హద్దు యొక్క మాతలు కాదు, బేహద్ మాతలు ఈ సంతోషం ఉంది కదా! జగత్తుకి కళ్యాణం చేసేవారు, జగత్తుకి కళ్యాణకారి అంటే విశ్వకళ్యాణకారులు. కేవలం ఇంటి యొక్క కళ్యాణం చేసేవారు కాదు కదా! ఎప్పుడైనా ఇంటి యొక్క కళ్యాణం గురించి పాడే పాట విన్నారా? విశ్వ కళ్యాణం యొక్క పాటే ఉంది కదా! అది విన్నారు. ఇలా బేహద్ మాతల యొక్క సంఘటన శ్రేష్ట సంఘటన అవుతుంది కదా! మాతలు అనుభవీమూర్తులు కదా! కుమారీలకైతే మోసం నుండి రక్షించుకునే శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది మాతలు అనుభవీలు కనుక హద్దు యొక్క మోసంలోకి రారు కదా! చాలామంది క్రొత్త క్రొత్తవారు ఉన్నారు. క్రొత్త క్రొత్త చిన్న పిల్లలపై

Created by Universal Document Converter

ఎక్కువ స్నేహం ఉంటుంది. బాప్‌దాదా మాతలందరినీ "భలే రండి" అంటూ స్వాగతం చేస్తున్నారు. మంచిది.

ఇలా సదా బేహద్‌స్థితిలో స్థితులై ఉండేవారికి, సదా ఎగిరేపక్షిగా అయ్యి ఎగిరేకళలో ఎగిరేవారికి, సదా అంతిమ ఫరిస్తా స్వరూపాన్ని అనుభవం చేసుకునే వారికి, సదా బాబా సమానంగా కర్మబంధనాల నుండి కర్మాతీతంగా, గమ్యానికి సమీపంగా చేరే శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సర్వ వరదానాలు మీ యొక్క జన్మసిద్ధ అధికారం ...... 5-4-83

సర్వ వరదానాలతో సంపన్నంగా శ్రేష్ఠభాగ్యం తయారుచేసే అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

బాబా మరియు పిల్లల కలయిక యొక్క మేళా చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ద్వాపరయుగం నుండి జరిగే మేళాలు విశేషరూపంలో ఉంటాయి. కొన్ని నది ఒడ్డున జరుగుతాయి, కొన్ని దేవీ దేవతా మూర్తుల ఎదురుగా జరుగుతాయి. శివరాత్రి ఒకటే బాబా యొక్క స్మృతిచిహ్న రూపంలో చేస్తారు. కానీ వారికి పరిచయం లేదు. ద్వాపరయగం యొక్క మేళాలు భక్తులు మరియు దేవీ దేవతలకు జరుగుతాయి. కానీ ఈ మేళా మహానది మరియు సాగరుని ఒడ్డున తండ్రి మరియు పిల్లలకు జరుగుతుంది. ఇటువంటి మేళా మొత్తం కల్పంలో ఎప్పుడు జరుగదు. మధువనంలో డబల్‌మేళా చూస్తున్నారు. సాగరుడైన బాబా మరియు మహానది అయిన దాదా ఇద్దరి మేళా చూస్తున్నారు వెనువెంట బాప్‌దాదా మరియు పిల్లల మేళా చూస్తున్నారు. మేళా అయితే జరుపుకున్నారు కదా! ఈ మేళా వృద్ధిని పొందుతూనే ఉంటుంది. వృద్ధి పొందాలి అని ఒకవైపు సేవ కూడా చేస్తున్నారు. వృద్ధి కూడా పొందవలసిందే మరియు మేళా కూడా జరుపుకోవలసిందే.

బాప్‌దాదాలు పరస్పరం ఆత్మికసంభాషణ చేసుకుంటున్నారు. బ్రహ్మాబాబా అన్నారు - బ్రాహ్మణుల యొక్క వృద్ధి అయితే అంతిమం వరకు అవుతూనే ఉంటుంది కానీ సాకారసృష్టిలో, సాకారరూపం ద్వారా కలయిక జరుపుకునే విధి, వృద్ధితో పాటు పరివర్తన అవుతుంది. అద్దెకు తీసుకున్న వస్తువుకి మరియు సొంత వస్తువుకి తేడా ఉంటుంది కదా! అద్దెకు తీసుకున్న వస్తువుని చాలా జాగ్రత్తగా సంభాళించి కార్యంలో ఉపయోగించవలసి ఉంటుంది. సొంత వస్తువైతే ఎలా కావాలంటే అలా ఉపయోగించవచ్చు. బాబా అద్దెకు తీసుకున్న సాకార శరీరం అంతిమ జన్మ యొక్క శరీరం. అద్దెకు తీసుకున్న పాత శరీరాన్ని నడిపించే విధి కూడా చూడాలి కదా! అప్పుడు శివబాబా నవ్వుతూ అన్నారు - వృద్ధి అయ్యేకొలది మూడు సంబంధాలతో మూడు విధాలుగా విధి మారుతూ ఉంటుంది. అది ఎలా మారుతుంది?

తండ్రి రూపంతో కలయిక యొక్క విశేష అధికారం - విశేషంగా టోలీ ఇవ్వటం (ప్రసాదం ఇవ్వటం) మరియు శిక్షకుని రూపంలో - మురళి చెప్పటం. సద్గురువు రూపంలో - దృష్టి ద్వారా అద్భుతం చేయటం. అంటే అవ్యక్త కలయిక యొక్క ఆత్మిక స్నేహం యొక్క దృష్టి. ఈ విధి

Created by Universal Document Converter

ఎక్కువ స్నేహం ఉంటుంది. బాప్‌దాదా మాతలందరినీ "భలే రండి" అంటూ స్వాగతం చేస్తున్నారు. మంచిది.

ఇలా సదా బేహద్‌స్థితిలో స్థితులై ఉండేవారికి, సదా ఎగిరేపక్షిగా అయ్యి ఎగిరేకళలో ఎగిరేవారికి, సదా అంతిమ ఫరిస్తా స్వరూపాన్ని అనుభవం చేసుకునే వారికి, సదా బాబా సమానంగా కర్మబంధనాల నుండి కర్మాతీతంగా, గమ్యానికి సమీపంగా చేరే శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సర్వ వరదానాలు మీ యొక్క జన్మసిద్ధ అధికారం ...... 5-4-83

సర్వ వరదానాలతో సంపన్నంగా శ్రేష్ఠభాగ్యం తయారుచేసే అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

బాబా మరియు పిల్లల కలయిక యొక్క మేళా చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ద్వాపరయుగం నుండి జరిగే మేళాలు విశేషరూపంలో ఉంటాయి. కొన్ని నది ఒడ్డున జరుగుతాయి, కొన్ని దేవీ దేవతా మూర్తుల ఎదురుగా జరుగుతాయి. శివరాత్రి ఒకటే బాబా యొక్క స్మృతిచిహ్న రూపంలో చేస్తారు. కానీ వారికి పరిచయం లేదు. ద్వాపరయగం యొక్క మేళాలు భక్తులు మరియు దేవీ దేవతలకు జరుగుతాయి. కానీ ఈ మేళా మహానది మరియు సాగరుని ఒడ్డున తండ్రి మరియు పిల్లలకు జరుగుతుంది. ఇటువంటి మేళా మొత్తం కల్పంలో ఎప్పుడు జరుగదు. మధువనంలో డబల్‌మేళా చూస్తున్నారు. సాగరుడైన బాబా మరియు మహానది అయిన దాదా ఇద్దరి మేళా చూస్తున్నారు వెనువెంట బాప్‌దాదా మరియు పిల్లల మేళా చూస్తున్నారు. మేళా అయితే జరుపుకున్నారు కదా! ఈ మేళా వృద్ధిని పొందుతూనే ఉంటుంది. వృద్ధి పొందాలి అని ఒకవైపు సేవ కూడా చేస్తున్నారు. వృద్ధి కూడా పొందవలసిందే మరియు మేళా కూడా జరుపుకోవలసిందే.

బాప్‌దాదాలు పరస్పరం ఆత్మికసంభాషణ చేసుకుంటున్నారు. బ్రహ్మాబాబా అన్నారు - బ్రాహ్మణుల యొక్క వృద్ధి అయితే అంతిమం వరకు అవుతూనే ఉంటుంది కానీ సాకారసృష్టిలో, సాకారరూపం ద్వారా కలయిక జరుపుకునే విధి, వృద్ధితో పాటు పరివర్తన అవుతుంది. అద్దెకు తీసుకున్న వస్తువుకి మరియు సొంత వస్తువుకి తేడా ఉంటుంది కదా! అద్దెకు తీసుకున్న వస్తువుని చాలా జాగ్రత్తగా సంభాళించి కార్యంలో ఉపయోగించవలసి ఉంటుంది. సొంత వస్తువైతే ఎలా కావాలంటే అలా ఉపయోగించవచ్చు. బాబా అద్దెకు తీసుకున్న సాకార శరీరం అంతిమ జన్మ యొక్క శరీరం. అద్దెకు తీసుకున్న పాత శరీరాన్ని నడిపించే విధి కూడా చూడాలి కదా! అప్పుడు శివబాబా నవ్వుతూ అన్నారు - వృద్ధి అయ్యేకొలది మూడు సంబంధాలతో మూడు విధాలుగా విధి మారుతూ ఉంటుంది. అది ఎలా మారుతుంది?

తండ్రి రూపంతో కలయిక యొక్క విశేష అధికారం - విశేషంగా టోలీ ఇవ్వటం (ప్రసాదం ఇవ్వటం) మరియు శిక్షకుని రూపంలో - మురళి చెప్పటం. సద్గురువు రూపంలో - దృష్టి ద్వారా అద్భుతం చేయటం. అంటే అవ్యక్త కలయిక యొక్క ఆత్మిక స్నేహం యొక్క దృష్టి. ఈ విధి

Created by Universal Document Converter

ప్రకారం వృద్ధి అయ్యే పిల్లల్లకు స్వాగతం మరియు కలయిక యొక్క మేళా జరుగుతుంది. మాకు ఏదోక వరదానం లభించాలి అని అందరికీ సంకల్పం ఉంటుంది. బాప్‌దాదా చెప్పారు - ఎప్పుడైతే వరదాతకు పిల్లలుగా అయ్యారో వరదానాలు మీ యొక్క జన్మసిద్ధ అధికారం. ఇప్పుడేమిటి, జన్మతోనే వరదాత వరదానాలు ఇచ్చారు. విధాత భాగ్యం యొక్క అవినాశి రేఖ జాతకంలో నిర్ణయించారు. లౌకికంలో కూడా జాతకం ముందుగానే తయారుచేస్తారు. భాగ్యవిధాత బాబా, వరదాత బాబా, బ్రహ్మాతల్లి జన్మతోనే బ్రహ్మాకుమార్ మరియు బ్రహ్మాకుమారీ అనే నామసంస్కారానికి ముందే సర్వ వరదానాలు ఇచ్చారు మరియు అవినాశి భాగ్యరేఖ గీసారు, జాతకం తయారుచేసారు. కనుక సదా వరదానులు. స్మృతిస్వరూప పిల్లలకు సదా సర్వ వరదానాలు లభిస్తాయి. మీరు ప్రాప్తిస్వరూప పిల్లలు. ఏ ప్రాప్తి అయినా పొందడానికి మీకు అప్రాప్తి ఏది! ఈ రోజు బాప్‌దాదాలకు ఈ ఆత్మికసంభాషణ నడిచింది. ఈ హాల్ ఎందుకు తయారుచేసారు! మూడు వేల మంది, నాలుగువేల మంది బ్రాహ్మణులు రావాలనే తయారుచేసారు కదా! మేళా పెరగాలి అని. వృద్ధిని పొందుతూ ఉండండి. మురళి చెప్పటం మాట్లాడటం కాదా! దృష్టి పడాలి అంటున్నారు, ఈ అన్ని విషయాలు పూర్తవుతాయి.ఇప్పుడైతే ఆబూ వరకు లైన్ రావాలి కదా! ఇంత వృద్ధి అయితే చేయాలి కదా! లేక మేము కొద్దిమంది ఉంటేనే బావుంది అనుకుంటున్నారా! సేవాధారులు సదా స్వయాన్ని త్యాగం చేసి ఇతరుల సేవలో సంతోషిస్తారు. మాతలు సేవ యొక్క అనుభవీలు కదా! మీ నిద్రను కూడా త్యాగం చేసి పిల్లలను ఒడిలో వేసుకుని ఊపుతూ ఉంటారు. మీ ద్వారా ఏదైతే వృద్ధి జరుగుతుందో అది వారికి కూడా భాగం వస్తుంది కదా! మంచిది.

ఈసారి బాప్‌దాదా భారతవాసీ పిల్లలందరి నిందని తొలగించారు. ఎంత వరకు అద్దెకు తీసుకున్న శరీరం నిమిత్తం అవుతుందో అంత వరకు నిందలను పూర్తి చేస్తూనే ఉంటాను. మంచిది.

ఆత్మిక స్నేహాన్ని మరియు ఆత్మిక కలయికను అనుభవం చేసుకునే వారికి, జన్మతోనే సర్వ వరదానాలతో సంపన్నంగా అయ్యే అవినాశి శ్రేష్టభాగ్యవాన్ ఆత్మలకు, ఈవిధంగా సదా మహాత్యాగి, త్యాగం ద్వారా భాగ్యం పొందే పదమాపద భాగ్యవాన్ పిల్లలకు, నలువైపుల ఉన్నటు వంటి స్నేహానికి ఛాత్రకులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మాతలతో అవ్యక్త బాప్‌దాదా చెప్పిన రెండు అమూల్య మాటలు ...... 7-4-83

అలజడులకు అతీతంగా తీసుకువెళ్ళేటటువంటి, నిశ్చయబుద్ధి ఆత్మలతో శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశేషంగా నిమిత్తమైన డబల్‌సేవాధారి, స్నేహి మాతలకు బాప్‌దాదా రెండు మాటలు చెప్తున్నారు. సదా బాబా శిక్షణ యొక్క కానుక వెంట ఉంచుకోండి. ఒకటి - సదా లౌకికంలో అలౌకికస్మృతి, సదా సేవాధారిస్మృతి. సదా నిమిత్తస్థితి. సర్వుల పట్ల ఆత్మిక భావం, శుభ కళ్యాణం యొక్క భావన, శ్రేష్టంగా చేసే శుభ భావన. ఎలా అయితే ఇతరాత్మలను సేవాదృష్టితో


Created by Universal Document Converter

ప్రకారం వృద్ధి అయ్యే పిల్లలకు స్వాగతం మరియు కలయిక యొక్క మేళా జరుగుతుంది. మాకు ఏదోక వరదానం లభించాలి అని అందరికీ సంకల్పం ఉంటుంది. బాప్‌దాదా చెప్పారు - ఎప్పుడైతే వరదాతకు పిల్లలుగా అయ్యారో వరదానాలు మీ యొక్క జన్మసిద్ధ అధికారం. ఇప్పుడేమిటి, జన్మతోనే వరదాత వరదానాలు ఇచ్చారు. విధాత భాగ్యం యొక్క అవినాశి రేఖ జాతకంలో నిర్ణయించారు. లౌకికంలో కూడా జాతకం ముందుగానే తయారుచేస్తారు. భాగ్యవిధాత బాబా, వరదాత బాబా, బ్రహ్మాతల్లి జన్మతోనే బ్రహ్మాకుమార్ మరియు బ్రహ్మాకుమారీ అనే నామసంస్కారానికి ముందే సర్వ వరదానాలు ఇచ్చారు మరియు అవినాశి భాగ్యరేఖ గీసారు, జాతకం తయారుచేసారు. కనుక సదా వరదానులు. స్మృతిస్వరూప పిల్లలకు సదా సర్వ వరదానాలు లభిస్తాయి. మీరు ప్రాప్తిస్వరూప పిల్లలు. ఏ ప్రాప్తి అయినా పొందడానికి మీకు అప్రాప్తి ఏది! ఈ రోజు బాప్‌దాదాలకు ఈ ఆత్మికసంభాషణ నడిచింది. ఈ హాల్ ఎందుకు తయారుచేసారు! మూడు వేల మంది, నాలుగువేల మంది బ్రాహ్మణులు రావాలనే తయారుచేసారు కదా! మేళా పెరగాలి అని. వృద్ధిని పొందుతూ ఉండండి. మురళి చెప్పటం మాట్లాడటం కాదా! దృష్టి పడాలి అంటున్నారు, ఈ అన్ని విషయాలు పూర్తవుతాయి.ఇప్పుడైతే ఆబూ వరకు లైన్ రావాలి కదా! ఇంత వృద్ధి అయితే చేయాలి కదా! లేక మేము కొద్దిమంది ఉంటేనే బావుంది అనుకుంటున్నారా! సేవాధారులు సదా స్వయాన్ని త్యాగం చేసి ఇతరుల సేవలో సంతోషిస్తారు. మాతలు సేవ యొక్క అనుభవీలు కదా! మీ నిద్రను కూడా త్యాగం చేసి పిల్లలను ఒడిలో వేసుకుని ఊపుతూ ఉంటారు. మీ ద్వారా ఏదైతే వృద్ధి జరుగుతుందో అది వారికి కూడా భాగం వస్తుంది కదా! మంచిది.

ఈసారి బాప్‌దాదా భారతవాసీ పిల్లలందరి నిందని తొలగించారు. ఎంత వరకు అద్దెకు తీసుకున్న శరీరం నిమిత్తం అవుతుందో అంత వరకు నిందలను పూర్తి చేస్తూనే ఉంటాను. మంచిది.

ఆత్మిక స్నేహాన్ని మరియు ఆత్మిక కలయికను అనుభవం చేసుకునే వారికి, జన్మతోనే సర్వ వరదానాలతో సంపన్నంగా అయ్యే అవినాశి శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మలకు, ఈవిధంగా సదా మహాత్యాగి, త్యాగం ద్వారా భాగ్యం పొందే పదమాపద భాగ్యవాన్ పిల్లలకు, నలువైపుల ఉన్నటు వంటి స్నేహానికి ఛాత్రకులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మాతలతో అవ్యక్త బాప్‌దాదా చెప్పిన రెండు అమూల్య మాటలు ...... 7-4-83

అలజడులకు అతీతంగా తీసుకువెళ్ళేటటువంటి, నిశ్చయబుద్ధి ఆత్మలతో శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశేషంగా నిమిత్తమైన డబల్‌సేవాధారి, స్నేహి మాతలకు బాప్‌దాదా రెండు మాటలు చెప్తున్నారు. సదా బాబా శిక్షణ యొక్క కానుక వెంట ఉంచుకోండి. ఒకటి - సదా లౌకికంలో అలౌకికస్మృతి, సదా సేవాధారిస్మృతి. సదా నిమిత్తస్థితి. సర్వుల పట్ల ఆత్మిక భావం, శుభ కళ్యాణం యొక్క భావన, శ్రేష్టంగా చేసే శుభ భావన. ఎలా అయితే ఇతరాత్మలను సేవాదృష్టితో


Created by Universal Document Converter

చూస్తున్నారో, మాట్లాడుతున్నారో అలాగే నిమిత్తంగా ఉన్న లౌకికపరివారంలో కూడా ఆవిధంగా నడవండి. హద్దులోకి రాకండి. నా పిల్లవానికి, నా భర్తకు కళ్యాణం జరగాలి అని కాదు, సర్వులకు కళ్యాణం జరగాలనే భావన ఉండాలి. నాది అనే భావన ఉంటే ఆత్మికదృష్టి, కళ్యాణం యొక్క దృష్టి ఇవ్వలేరు. నా పిల్లలు మారిపోవాలి, నా భర్త నాకు సహయోగం ఇవ్వాలి, ఇంటిలో వారు సహయోగిగా అవ్వాలి ఇలా అందరు బాప్‌దాదా ముందు ఇదే కోరిక పెడుతున్నారు. కానీ కేవలం వారినే మీ వారిగా భావించి ఆ ఆశ ఎందుకు పెట్టుకుంటున్నారు ! ఈ హద్దు యొక్క గోడ కారణంగానే శుభభావన, కళ్యాణం యొక్క శుభ కోరిక, ఆ ఆత్మల వరకు చేరుకోవటంలేదు. సంకల్పం మంచిదే కానీ సాధన యదార్ధంగా లేకపోతే ఫలితం ఎలా వస్తుంది! అందువలనే ఈ ఫిర్యాదులు వస్తున్నాయి. సదా బేహద్ ఆత్మికదృష్టి, సోదరుల సంబంధం యొక్క వృత్తితో ఏ ఆత్మ పట్ల అయినా శుబభావన పెట్టుకుంటే దానికి ఫలం తప్పకుండా లభిస్తుంది. అందువలన పురుషార్ధంతో అలసిపోకండి. చాలా శ్రమ చేసాను, వీరయితే ఎప్పటికీ మారరు - ఇలా బలహీనంగా కూడా అవ్వకండి. నిశ్చయబుద్ధి అయ్యి నావారు అనే సంబంధంతో నడవండి. కొంతమందికి ఈశ్వరీయ వారసత్వం తీసుకోవడానికి భక్తి యొక్క లెక్కలఖాతా పూర్తి అవ్వడానికి కొంచెం సమయం పడుతుంది. అందువలన ధైర్యంతో, సాక్షిస్థితిలో స్థితులవ్వండి. నిరాశ అవ్వకండి. ఆత్మలకు శాంతి మరియు శక్తి యొక్క సహయోగం ఇస్తూ ఉండండి. ఇలాంటి స్థితిలో ఉంటూ లౌకికంలో అలౌకిక భావన ఉంచుకునే, డబల్ సేవాధారి నిమిత్త పిల్లలకు చాలా గొప్పతనం ఉంటుంది. మీ గొప్పతనాన్ని తెలుసుకోండి. రెండు మాటలు ఏమి జ్ఞాపకం ఉంచుకుంటారు? ఒకటి - బేహద్ సంబంధం యొక్క స్మృతిస్వరూపంగా, నష్టోమోహగా ఉండాలి. రెండు - నేను బాబా వాడిని, బాబా నాకు సదా సహయోగి. బాబాతో సర్వ సంబంధాలు నిలుపుకోవాలి. ఇది జ్ఞాపకం ఉంటుంది కదా! ఈ రెండు మాటలు జ్ఞాపకం పెట్టుకోవాలి అంతే. శక్తిసేన మరియు పాండవసేన బాప్‌దాదా నాతో వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారు అనుకోండి. బాబా నాకు వ్యక్తిగతంగా చెప్పారా ఏమిటి అని ఆలోచిస్తున్నారు కదా! సభలో ఉన్నా బాప్‌దాదా కుటుంబంలో ఉండేవారితో విశేషంగా వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారు. పబ్లిక్‌లో (అందరిలో) కూడా ప్రైవేట్‌గా (వ్యక్తిగతంగా) మాట్లాడుతున్నారు. అర్ధమైందా! ఒక్కొక్క పిల్లవానికి ఒకరి కంటే ఒకరికి ఎక్కువ ప్రేమ ఇస్తున్నారు. అందువలనే వస్తున్నారు కదా! ప్రేమ లభించింది, కానుక లభించింది. దీని ద్వారానే రిఫ్రెష్ అవుతారు కదా! ప్రేమసాగరుడు ప్రతి స్నేహి ఆత్మకు స్నేహం యొక్క ఖజానా ఇస్తున్నారు. ఇది ఎప్పుడు సమాప్తి అవ్వదు. ఇంకేదైనా ఉండిపోయిందా! కలుసుకోవటం, మాట్లాడటం మరియు తీసుకోవటం ఇదే కోరుకుంటున్నారు కదా! మంచిది.

ఈవిధంగా సదా సర్వ హద్దు యొక్క సంబంధాలకు అతీతంగా, సదా ప్రభు ప్రేమకు పాత్రులకు, నష్టోమోహులకు, విశ్వకళ్యాణం యొక్క స్మృతిస్వరూపులకు, సదా నిశ్చయబుద్ధి విజయీ ఆత్మలకు, అలజడులకు అతీతంగా అచంచలంగా ఉండేవారికి, ఈవిధమైన శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# సహజ పురుషార్థి యొక్క లక్షణాలు...... 11-4-83

సర్వ ఖజానాలతో సంపన్నం చేసేవారు, సహజ పురుషార్థి, సహజయోగి పిల్లలతో బాప్‌దాదా అన్నారు :-

బాప్‌దాదా తన స్నేహి, సహయోగి పిల్లలను చూసి హర్షిస్తున్నారు. స్నేహం మరియు కలుసుకోవాలనే భావన ఈ రెండు శక్తుల ఆధారంగా నిరాకారి మరియు ఆకారి తండ్రిని మీ సమానంగా సాకార రూపంలోకి సాకార సృష్టిలోకి తీసుకురావడానికి నిమిత్తులు అవుతున్నారు. బాబాని కూడా పిల్లలు స్నేహం మరియు భావన యొక్క బంధనలో బంధించేశారు. ఇప్పుడు కూడా ఎక్కువమంది మాతలు ఉన్నారు. భగవంతుడిని కూడా బంధించినట్లుగా మాతల కొరకే చరిత్ర మరియు చిత్రాన్ని చూపించారు. ఏ వృక్షానికి బంధించారు? ఈ బేహద్ కల్పవృక్షానికి స్నేహం మరియు భావన అనే త్రాడుతో కల్పపూర్వం బంధించారు మరియు అదే ఇప్పుడు మరలా పునరావృత్తం అవుతుంది. బాప్‌దాదా అటువంటి పిల్లల స్నేహానికి బదులుగా ఏ త్రాళ్ళతో అయితే బందిస్తున్నారో ఆ స్నేహం మరియు భావన రెండు త్రాళ్ళకి హృదయసింహాసనం అనే పీటను కట్టి ఊయలగా చేసి పిల్లలకు ఇస్తున్నారు. ఈ కల్పవృక్షంలో పాత్రను అభినయించే మీరు సదా ఈ ఊయలలో ఊగుతూ ఉండండి అని. అందరికీ ఊయల లభించింది కదా! ఊయల పీట కదలటం లేదు కదా? స్నేహం మరియు భావన అనే త్రాళ్ళు సదా గట్టిగా ఉన్నాయి కదా! క్రిందకిమీదకి అవ్వటం లేదు కదా! ఊయల ఊపుతుంది, పైకి ఎగిరింపచేస్తుంది కానీ కొంచెం అయినా ఏ మాత్రం తేడా వచ్చినా క్రిందకి పడేస్తుంది కూడా. ఊయల అయితే బాప్‌దాదా అందరికీ ఇచ్చారు. మరయితే సదా ఊగుతూ ఉన్నారా? మాతలకు అయితే ఊగటం మరియు ఊపటం యొక్క అనుభవం ఉంటుంది కదా! ఏ విషయాలలో మీరు అనుభవీలో బాప్‌దాదా కూడా అవే విషయాలను చెప్తున్నారు. అనుభవం చేసుకున్న విషయాలు సహజంగా ఉంటాయా లేక కష్టంగా ఉంటాయా?

ఈనాటి ఈ సభ ఏ సభ? అందరు సహజ యోగులు, సహజ పురుషార్థులు, సహజ ప్రాప్తి స్వరూపులేనా లేక అప్పుడప్పుడు సహజ, అప్పుడప్పుడు కష్టయోగులా? సహజ పురుషార్థి అనగా వచ్చేటటువంటి పరిస్థితి హిమాలయ పర్వతం అంత పెద్దది అయినా కానీ ఎగిరేకళ ఆధారంగా సెకండులో దాటేవారు. దాటటం అంటే ఏదైనా అడ్డుగా ఉంటేనే కదా దాటటం అని అంటారు కదా! ఇలా సహజంగా దాటుతూ ఎగురుతూ వెళ్ళిపోతున్నారా లేక ఒకొక్కసారి పర్వతంపై దిగిపోతున్నారా, ఒకొక్కసారి నదిలో, ఒకొక్కసారి అడవిలో దిగిపోతున్నారు. ఆ తర్వాత ఏమంటున్నారు? విడిపించండి, రక్షించండి అంటున్నారు. ఇలా చేసేవారు కాదు కదా! మాతలు ఇప్పటికీ కూడా ప్రతి విషయానికి అదే పిలుపు పిలవటం లేదు కదా! భక్తి సంస్కారం సమాప్తి అయిపోయింది కదా! ద్రౌపది యొక్క పిలుపు ఇప్పుడు సమాప్తి అయిపోయిందా లేక ఇప్పుడు కూడా పిలుస్తున్నారా? ఇప్పుడైతే అధికారిగా అయిపోయారు కదా! పిలిచే సమయం సమాప్తి అయిపోయింది. సంగమయుగం ప్రాప్తి యొక్క సమయం కానీ పిలిచే సమయం కాదు. సహజ పురుషార్థి అనగా అన్నింటినీ దాటి అన్నింటినీ సహజంగా ప్రాప్తింపచేసుకునేవారు. సహజ పురుషార్థీలు సదా వర్తమానం మరియు భవిష్య ప్రాలబ్దాన్ని పొందే అనుభవీగా ఉంటారు. స్థూల

Created by Universal Document Converter

నేత్రాల ద్వారా స్థూల వస్తువు ఎలా అయితే స్పష్టంగా కనిపిస్తుందో అదేవిధంగా బుద్ధి యొక్క అనుభవం అనే నేత్రం ద్వారా అంటే మూడవ దివ్యనేత్రం ద్వారా ప్రాలబ్దం స్పష్టంగా కనిపిస్తుంది. సహజ పురుషార్ధీలు ప్రతి అడుగులో కోటానుకోట్ల కంటే ఎక్కువ సంపాదనను అనుభవం చేసుకుంటారు. ఈవిధంగా స్వయాన్ని సంగమయుగి సర్వ ఖజానాలతో సంపన్న ఆత్మగా అనుభవం చేసుకుంటారు. ఏ శక్తి ద్వారా, లేదా ఏ గుణ ఖజానాతో లేదా జ్ఞానం యొక్క ఏ పాయింట్ యొక్క ఖజానాతో, సంతోషంతో మరియు నషాతో ఎప్పుడూ ఖాళీగా ఉండరు. ఖాళీగా ఉండటం పడిపోవటానికి సాధనం. గుంటగా అయిపోతే ఆ గుంటలో పడిపోతారు. పడిపోయినప్పుడు కొద్దిగా బెణికినా కానీ అలజడి అయిపోతారు కదా! అదేవిధంగా ఇక్కడ కూడా బుద్ధి బెణుకుతుంది అప్పుడు సంకల్పాలు వంకర అయిపోతున్నాయి. శక్తిశాలిగా, సంపన్నంగా అవ్వడానికి బదులు బలహీనంగా మరియు ఖాళీగా అయిపోతున్నారు అంటే సంకల్పం బెణికింది కదా! ఇలా ఎందుకు చేస్తున్నారు అంటే మార్గమే వంకరగా ఉంది అంటున్నారు. మీరు వంకరగా లేరా? వంకరగా ఉన్న మార్గాన్నే నేరుగా చేశారు కదా! శక్తిఅవతారం దేని కొరకు? వంకరగా ఉన్న దానిని నేరుగా చేసేటందుకు. ఏమి కాంట్రాక్ట్ తీసుకున్నారు? ఈ హాల్‌ని కూడా వంకరగా ఉన్నదాన్ని నేరుగా చేశారు కనుకనే విశ్రాంతిగా కూర్చున్నారు కదా! అయితే ఈ హాల్ కాంట్రాక్టరుని అడగండి. అతను ఇది ఎత్తుపల్లాలుగా ఉందేంటి అని ఆలోచించారా? ఎత్తుపల్లంగా ఉన్నదానిని నేరుగా చేశారా లేక దాని గురించే ఆలోచిస్తూ ఉన్నారా? ఒకచోట రాళ్ళు వేశారు, ఒకచోట రాళ్ళను తీశారు, శ్రమించారు కదా! మరయితే స్వర్గాన్ని తయారుచేసే కాంట్రాక్టు మీ అందరిది కదా! వంకరగా ఉన్న దానిని నేరుగా చేయటమే మీ కాంట్రాక్టు కదా! ఇలా కాంట్రాక్టు తీసుకున్న వారు మార్గం వంకరగా ఉంది అని చెప్పకూడదు కదా! అకస్మాత్తుగా పడిపోవటం కూడా ధ్యాస యొక్క లోపం. సాకార రూపంలో (బ్రహ్మాబాబా) ఎవరైనా పడిపోయినప్పుడు ఏమి చేసేవారు? టోలీ ఇవ్వటం మానేసేవారు, ఎందుకని? ఇక ముందు కొరకు సదా ధ్యాస పెట్టుకుంటారని. టోలీ ఇచ్చేయటం పెద్ద విషయమేమీ కాదు, టోలీ ఉన్నదే పిల్లల కోసం కదా! కానీ ఇది కూడా స్నేహం. టోలీ ఇవ్వటం కూడా స్నేహమే, టోలీ ఇవ్వకపోవటం కూడా స్నేహమే. అయితే ఏమి ఆలోచించారు. అకస్మాత్తుగా పడిపోతారా? మార్గం వంకరగా ఉంది అని చెప్తారా? ఇప్పుడైతే ఈ పురుషార్ధ మార్గంలో ఇంత గుంపు ఎక్కడ తయారయ్యింది? ఇప్పుడైతే 9 లక్షల ప్రజలు కూడా తయారుకాలేదు. ఒక లక్షమందికే సంతోషపడిపోతున్నారు. పురుషార్ధం యొక్క మార్గం బేహద్ మార్గం. సహజ పురుషార్ధి అని ఎవరిని అంటారో అర్ధమైందా! బెణకకుండా ఉన్నవారు మరియు ఇతరుల కొరకు స్వయం పండా అయ్యి మార్గాన్ని సహజంగా దాటించేవారు తీవ్రపురుషార్ధులు. సహజ పురుషార్ధులు కేవలం ప్రేమలోనే ఉండరు, ప్రేమలో లీనమై ఉంటారు. అటువంటి లవలీన ఆత్మ సహజంగానే నలువైపుల తరంగాల నుండి, వాయుమండలం నుండి అతీతంగా ఉంటుంది. ఎందుకంటే లీనమవ్వటం అంటే బాబా సమానంగా శక్తిశాలిగా ఉండటం మరియు అన్ని విషయాల నుండి రక్షణగా ఉండటం. లీనమవ్వటం అంటే ఇమిడిపోవటం. ఇమడిపోవటం అంటే సమానంగా అవ్వటం. కనుక సమానత అనేది ఉన్నతోన్నత రక్షణ. మాయను రానివ్వని రక్షణ సాధనం. సహజ పురుషార్ధం అంటే ఏమిటో అర్ధమైందా! సహజ పురుషార్ధం అంటే సోమరితనం కాదు. కొందరు సోమరితనాన్ని కూడా సహజ పురుషార్ధంగా భావించి నడుస్తారు. వారు సదా సంపన్నంగా


Created by Universal Document Converter

ఉండరు. సోమరి పురుషార్థుల అన్నింటికంటే పెద్ద విశేషత ఏమిటంటే లోపల మనస్సు తినేస్తూ ఉంటుంది కానీ బయటకి పాడుతూ ఉంటారు. ఏమి పాడుతూ ఉంటారు? తమ మహిమ యొక్క పాటలు పాడుతూ ఉంటారు. కానీ సహజ పురుషార్థులు ప్రతి సమయం బాబా యొక్క తోడుని అనుభవం చేసుకుంటారు. అటువంటి సహజ పురుషార్థీలేనా? సహజ పురుషార్థి సదా సహజ యోగి జీవితాన్ని అనుభవం చేసుకుంటారు. మరి ఏది ఇష్టం? సహజ పురుషార్థమా లేక కష్టమా? సహజ పురుషార్థమే ఇష్టం కదా? మనస్సుకి ఇష్టమైనది బాబా ఇస్తుంటే ఎందుకు తీసుకోవటం లేదు? వద్దనుకున్నా కానీ అయిపోతుంది అనే ఈ మాట మాస్టర్ సర్వశక్తివంతులది కాదు. అనుకునేది ఒకటి, కర్మ మరొకటి అయితే అటువంటి వారిని శివశక్తి అని అంటారా?

శివశక్తి అనగా అధికారి, ఆధీనులు కారు. కనుక ఈ మాటలు కూడా బ్రాహ్మణ భాష కాదు కదా! మీ బ్రాహ్మణ భాష మీకు తెలుసు కదా! సంగమయుగం యొక్క అనగా సహజ పురుషార్థం యొక్క సమయం చాలా గడిచిపోయింది ఇప్పుడు కొంచెం సమయం ఇక మిగిలి ఉంది. ఈ సమయంలోనైనా సమయం యొక్క వరదానం, తండ్రి యొక్క వరదానం ప్రాప్తింప చేసుకుని స్వయాన్ని సహజ పురుషార్థిగా తయారు చేసుకోవచ్చు. బ్రాహ్మణుల పరిభాష ఏమిటంటే కష్టాన్ని కూడా సహజంగా చేసుకునేవారు. బ్రాహ్మణుల ధర్మం మరియు కర్మ ఇదే. కనుక జన్మతో మరియు కర్మతో బ్రాహ్మణాత్మలు అంటే సహజ యోగులు, సహజ పురుషార్థులు. ఇప్పుడు ఇక్కడి నుండి ఏవిధంగా తయారై వెళ్తారు?

మధువనాన్ని పరివర్తన భూమి అని అంటారు కదా! కష్టం అనే మాటను ఈ తపోభూమిలో భస్మం చేసి వెళ్ళాలి మరియు సహజ పురుషార్థం యొక్క వరదానాన్ని తీసుకుని వెళ్ళాలి. పరివర్తన యొక్క పాత్రను అంటే ధృడ సంకల్పం యొక్క పాత్రను ధారణ చేసి వెళ్ళాలి అప్పుడే వరదానాన్ని ధారణ చేయగలరు. లేకపోతే వరదానం అయితే బాబా ఇచ్చారు కానీ మధువనంలోనే ఉండి పోయింది అని అంటారు. వరదానం వెంట రాలేదు అని అక్కడికి వెళ్ళి అంటారు. వరదాత యొక్క వరదానాన్ని యోగ్య పాత్రలో ఉండి తీసుకున్నారా? ఒకవేళ తీసుకోలేదు అంటే ఎక్కడ ఉంటుంది? ఎవరైతే ఇచ్చారో వారి దగ్గరే ఉండిపోయింది కదా! కనుక అలా చేయకూడదు. బాగా తెలివైనవారు అయిపోయారు. స్వయం యొక్క పొరపాటుగా భావించరు, బాబా ఇలా ఎందుకు చేశారో తెలియదు అంటారు. తమ బలహీనతలు అన్నింటినీ బాబాపై పెట్టేస్తారు. బాబా చేయాలనుకుంటే చేయగలరు కానీ చేయరు. బాబా దాతయా లేక తీసుకునేవారా? దాత కనుక ఇస్తారు కానీ తీసుకునేవారు తీసుకోవాలి కూడా కదా! లేక ఇచ్చేది కూడా బాబాయే మరియు తీసుకునేది కూడా బాబాయేనా? బాబా తీసుకుంటే మీరు నిండుగా ఎలా అవుతారు? అందువలన తీసుకోవటం నేర్చుకోండి. మంచిది. మిలనం అయితే అయిపోయింది కదా! అందరూ నవ్వుతూ, హాయిగా ఉన్నారు కదా! ఈ సమయంలో అయితే చాలా మంచి హర్షితముఖంతో హర్షితంగా ఉన్నారు. అందరూ సంతోషం అనే ఊయలలో ఊగుతున్నారు. ఇది మిలనమే అయ్యింది కదా! మిలనం అంటే ముఖం చూడటం మరియు చూపించటం. చూశారు కదా! పాత్ర కూడా లభించింది, వరదానం కూడా లభించింది. ఇక ఏమి మిగిలిపోయింది? టోలీ అయితే దాదీ దీదీల నుండి తీసుకుని తిన్నారు. వ్యక్తరూపంలో నిమిత్తం చేసేసిన తర్వాత అవ్యక్తుడిని వ్యక్తంగా ఎందుకు చేస్తున్నారు? దీదీ,దాదీలు కూడా బాబా సమానం కదా! దీదీ దాదీల నుండి టోలీ తీసుకునేటప్పుడు


Created by Universal Document Converter

ఏమని భావిస్తారు? బాప్‌దాదా టోలీ ఇస్తున్నారు అని అనుకుంటారు. ఒకవేళ దాదీ దీదీ ఇస్తున్నారు అనుకుంటుంటే అది కూడా పొరపాటు అవుతుంది. మంచిది. టోలీ గురించి కోరిక ఇప్పుడు కూడా ఉంది. టోలీ తింటే ముందు వస్తాం అనుకుంటారు. అయితే ఈరోజే అందరూ వరుసలో నిల్చుని టోలీ తినండి. మనస్సు అయితే ఎప్పుడూ నిండదు. మనస్సు నిండుతూనే ఉండాలి కానీ నిండిపోకూడదు. ఎంతోకొంత మిగిలి ఉండాలి. అప్పుడే స్మృతి చేస్తూ ఉంటారు మరియు నిండుతూ ఉంటుంది. నిండిపోతే నిండిపోయింది అనుకుంటారు. ఇప్పుడు తినండి, త్రాగండి మరియు మజా చేయండి. మంచిది.

సదా సహజయోగులు మరియు సహజ పురుషార్థులందరికీ, సదా సర్వుల కష్టాలను సహజం చేసేవారికి, బాబా సమానంగా మాస్టర్ సర్వ శక్తివంతులుగా ఉండేవారికి, సదా సంపన్నంగా సర్వ ఖజానాలతో స్వయంతో పాటు విశ్వసేవ చేసేవారికి, అటువంటి శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరచింతన లేదా పరదర్శనం ద్వారా కలిగే నష్టాలు ...13-4-83

ఎగిరేకళలోకి తీసుకువెళ్ళేవారు, సంపూర్ణత అనే రంగులో రంగరించేవారు,సద్గురువు అయిన శివబాబా మాట్లాడుతున్నారు :-

శ్రేష్ఠాత్మలందరు సంగమయుగి వజ్ర సమాన శ్రేష్ఠ మేళాను జరుపుకునేటందుకు వచ్చారు. అంటే వజ్రతుల్య అమూల్య జీవితాన్ని నిరంతరం అనుభవం చేసుకునేటందుకు విశేష సాధనం యొక్క స్మృతి స్వరూపులుగా లేదా సమర్థ స్వరూపులుగా తిరిగి అయ్యేటందుకు తండ్రి నుండి, పరివారం నుండి లేదా వరదాన భూమి నుండి అనుభవాన్ని ప్రాప్తింప చేసుకునేటందుకు వచ్చారు. వజ్రతుల్య జీవితం జన్మతోనే ప్రాప్తించింది. కానీ వజ్రం సదా మెరుస్తూ ఉండాలి; ఏ రకమైన మురికి లేదా మచ్చ పడకూడదు దాని కొరకు మరలా మెరుగు పెట్టుకునేటందుకు వచ్చారు. దాని గురించే వస్తున్నారు కదా? కనుక బాప్‌దాదా తన వజ్రతుల్య పిల్లలను చూసి హర్షిస్తున్నారు కూడా మరియు పరిశీలిస్తున్నారు కూడా - ఇంత వరకు ఏ పిల్లలపై మురికి యొక్క ప్రభావం పడింది అని. సాంగత్యం యొక్క రంగులోకి రావటం వలన కొంతమందికి చిన్నదో, పెద్దదో మచ్చ పడుతుంది. దానికి ముఖ్య కారణం రెండు విషయాలు -

1. పరదర్శనం 2. పరచింతన. పరచింతనలో వ్యర్థ చింతన కూడా వస్తుంది. ఈ రెండు విషయాల సాంగత్యం యొక్క రంగు ద్వారా స్వచ్ఛమైన వజ్రంలో మచ్చ వస్తుంది. ఈ పరదర్శనం మరియు పరచింతనతో కూడిన విషయాలకు గుర్తుగా, కల్పపూర్వపు స్మృతిచిహ్నంగా రామాయణ కథ తయారయింది. గీతాజ్ఞానాన్ని మర్చిపోతారు. గీతాజ్ఞానం అనగా స్వచింతన చేయటం, స్వదర్శనచక్రధారిగా అవ్వటం. నష్టోమోహ స్మృతి స్వరూపంగా అవ్వటం. ఇలా గీతాజ్ఞానాన్ని మర్చిపోయి రామాయణ కథలను ప్రత్యక్షంలోకి తీసుకువస్తున్నారు. ఎవరైతే మర్యాద అనే రేఖ నుండి బయటకి వచ్చిన వారే సీత. సీతకు రెండు రూపాలను చూపించారు - 1. సదా రామునితో పాటు ఉండే సీత 2. శోకవాటికలో ఉండే సీత. సాంగత్యదోషంలోకి వచ్చి శోకవాటికలోని సీతగా

Created by Universal Document Converter

ఏమని భావిస్తారు? బాప్‌దాదా టోలీ ఇస్తున్నారు అని అనుకుంటారు. ఒకవేళ దాదీ దీదీ ఇస్తున్నారు అనుకుంటుంటే అది కూడా పొరపాటు అవుతుంది. మంచిది. టోలీ గురించి కోరిక ఇప్పుడు కూడా ఉంది. టోలీ తింటే ముందు వస్తాం అనుకుంటారు. అయితే ఈరోజే అందరూ వరుసలో నిల్చుని టోలీ తినండి. మనస్సు అయితే ఎప్పుడూ నిండదు. మనస్సు నిండుతూనే ఉండాలి కానీ నిండిపోకూడదు. ఎంతోకొంత మిగిలి ఉండాలి. అప్పుడే స్మృతి చేస్తూ ఉంటారు మరియు నిండుతూ ఉంటుంది. నిండిపోతే నిండిపోయింది అనుకుంటారు. ఇప్పుడు తినండి, త్రాగండి మరియు మజా చేయండి. మంచిది.

సదా సహజయోగులు మరియు సహజ పురుషార్థులందరికీ, సదా సర్వుల కష్టాలను సహజం చేసేవారికి, బాబా సమానంగా మాస్టర్ సర్వ శక్తివంతులుగా ఉండేవారికి, సదా సంపన్నంగా సర్వ ఖజానాలతో స్వయంతో పాటు విశ్వసేవ చేసేవారికి, అటువంటి శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరచింతన లేదా పరదర్శనం ద్వారా కలిగే నష్టాలు ...13-4-83

ఎగిరేకళలోకి తీసుకువెళ్ళేవారు, సంపూర్ణత అనే రంగులో రంగరించేవారు,సద్గురువు అయిన శివబాబా మాట్లాడుతున్నారు :-

శ్రేష్టాత్మలందరు సంగమయుగి వజ్ర సమాన శ్రేష్ట మేళాను జరుపుకునేటందుకు వచ్చారు. అంటే వజ్రతుల్య అమూల్య జీవితాన్ని నిరంతరం అనుభవం చేసుకునేటందుకు విశేష సాధనం యొక్క స్మృతి స్వరూపులుగా లేదా సమర్థ స్వరూపులుగా తిరిగి అయ్యేటందుకు తండ్రి నుండి, పరివారం నుండి లేదా వరదాన భూమి నుండి అనుభవాన్ని ప్రాప్తింప చేసుకునేటందుకు వచ్చారు. వజ్రతుల్య జీవితం జన్మతోనే ప్రాప్తించింది. కానీ వజ్రం సదా మెరుస్తూ ఉండాలి; ఏ రకమైన మురికి లేదా మచ్చ పడకూడదు దాని కొరకు మరలా మెరుగు పెట్టుకునేటందుకు వచ్చారు. దాని గురించే వస్తున్నారు కదా? కనుక బాప్‌దాదా తన వజ్రతుల్య పిల్లలను చూసి హర్షిస్తున్నారు కూడా మరియు పరిశీలిస్తున్నారు కూడా - ఇంత వరకు ఏ పిల్లలపై మురికి యొక్క ప్రభావం పడింది అని. సాంగత్యం యొక్క రంగులోకి రావటం వలన కొంతమందికి చిన్నదో, పెద్దదో మచ్చ పడుతుంది. దానికి ముఖ్య కారణం రెండు విషయాలు -

1. పరదర్శనం 2. పరచింతన. పరచింతనలో వ్యర్థ చింతన కూడా వస్తుంది. ఈ రెండు విషయాల సాంగత్యం యొక్క రంగు ద్వారా స్వచ్ఛమైన వజ్రంలో మచ్చ వస్తుంది. ఈ పరదర్శనం మరియు పరచింతనతో కూడిన విషయాలకు గుర్తుగా, కల్పపూర్వపు స్మృతిచిహ్నంగా రామాయణ కథ తయారయింది. గీతాజ్ఞానాన్ని మర్చిపోతారు. గీతాజ్ఞానం అనగా స్వచింతన చేయటం, స్వదర్శనచక్రధారిగా అవ్వటం. నష్టోమోహ స్మృతి స్వరూపంగా అవ్వటం. ఇలా గీతాజ్ఞానాన్ని మర్చిపోయి రామాయణ కథలను ప్రత్యక్షంలోకి తీసుకువస్తున్నారు. ఎవరైతే మర్యాద అనే రేఖ నుండి బయటకి వచ్చిన వారే సీత. సీతకు రెండు రూపాలను చూపించారు - 1. సదా రామునితో పాటు ఉండే సీత 2. శోకవాటికలో ఉండే సీత. సాంగత్యదోషంలోకి వచ్చి శోకవాటికలోని సీతగా


Created by Universal Document Converter

అయిపోతున్నారు. ఒకటి ఫిర్యాదుల రూపం, మరొకటి స్మృతిరూపం. ఫిర్యాదులు వచ్చాయి అంటే మొదటి స్థితి నుండి రెండవస్థితికి వచ్చేస్తారు. అందువలన సదా మచ్చలేని సత్యమైన వజ్రంగా, మెరిసే అమూల్య వజ్రంగా అవ్వండి. ఈ రెండు విషయాల నుండి సదా దూరంగా ఉండండి; అప్పుడు వజ్రానికి మురికి పట్టదు మరియు మచ్చ పడదు. అనుకోవటం లేదు కానీ చేసేస్తున్నారు, క్రొత్త క్రొత్త రమణీయ విషయాలు చాలా చెప్తారు. ఆ విషయాలు చెప్పుకుంటూ వెళ్తే ఒక పెద్ద శాస్త్రం అవుతుంది. కానీ దానికి కారణం ఏమిటంటే మీ బలహీనత. కానీ మీ బలహీనతకు రంగు పూసి కప్పిపుచ్చుకునేటందుకు ఇతరుల కారణాల యొక్క కథలను పెద్దగా చేస్తారు. దీని ద్వారానే పరదర్శనం, పరచింతన మొదలవుతాయి. అందువలన ఈ విశేష మూలాధారాన్ని, ముఖ్య బీజాన్ని సమాప్తి చేయండి. వీడ్కోలు పలికే సమారోహాన్ని జరుపుకోండి. మేళాలో సమారోహాన్ని జరుపుకుంటారు కదా! అదేవిధంగా ఈ సమారోహాన్ని జరుపుకోవటమే కలుసుకోవటం అనగా బాబా సమానంగా అవ్వటం అని అంటారు. మంచిది మీ మహిమ అయితే చాలా విన్నారు. మహిమలో ఏ లోటు లేదు ఎందుకంటే బాబా మహిమయే పిల్లలైన మీ మహిమ. ప్రతి బిడ్డ బాబా సమానంగా సంపన్నంగా అయిపోవాలి, సమయం కంటే ముందుగా మొదటినెంబర్ వజ్రంగా అయిపోవాలి అని బాప్‌దాదాకి విశేష స్నేహం ఉంటుంది. ఇప్పుడింకా ఫలితం ప్రకటించబడలేదు అందువలన ఎవరు కావాలనుకుంటే వారు, ఏ నెంబరులో రావాలనుకుంటే ఆ నెంబర్‌లోకి వచ్చే అవకాశం ఉంది. అందువలన ఎగిరేకళ యొక్క పురుషార్థం చేయండి. మచ్చలేని మొదటినెంబర్ మెరిసే వజ్రంగా అవ్వండి. ఏమి చేయాలో అర్థమైందా? మధువనానికి వెళ్ళి వచ్చాం, చాలా బాగా జరుపుకున్నాం అని చెప్పటం కాదు; తయారయ్యి వచ్చాం అని చెప్పుకోవాలి. సంఖ్య వృద్ధి అవుతుంది కనుక పురుషార్థం యొక్క విధిలో కూడా వృద్ధి చేయండి. మంచిది.

ఈవిధంగా ఎగిరేకళ యొక్క పురుషార్థీలందరికి, సర్వ వ్యక్త సాంగత్యాల నుండి దూరంగా ఉండేవారికి, సంపూర్ణత అనే ఒకే రంగులో రంగరించబడే ఆత్మలకు, సమయం కంటే ముందుగా స్వయాన్ని సంపన్నంగా తయారు చేసుకునేవారికి, ప్రాప్తిస్వరూప విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంపన్న ఆత్మ సదా స్వయంతో మరియు సేవతో సంతుష్టంగా ఉంటుంది ........14-4-83

అలజడి నుండి అతీతంగా తీసుకువెళ్ళేటువంటి సదా అచంచల, అవ్యక్త బాప్‌దాదా తన యొక్క అచంచలమైన, స్థిరమైన స్థితిలో ఉండే పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు దూరదేశీ పిల్లలను కలుసుకునేటందుకు బాప్‌దాదా సాకార లోకంలో సాకార ఆధారాన్ని తీసుకుని పిల్లలను మరియు ఈ సాకారి పాత ప్రపంచాన్ని కూడా చూస్తున్నారు. పాత ప్రపంచం అంటే అలజడి ప్రపంచం. బాప్‌దాదా అలజడి ప్రపంచం యొక్క వెలుగు చూసి పిల్లల యొక్క అచంచలస్థితిని చూస్తున్నారు. ఈ అలజడి దృశ్యాలన్నీ సాక్షి అయ్యి చూస్తున్నారు. ఆటలో ఈ దృశ్యాలు మీ అచంచల మధురమైన ఇంటిని మరియు మీ మధురమైన నిర్విఘ్న రాజధానిని

Created by Universal Document Converter

అయిపోతున్నారు. ఒకటి ఫిర్యాదుల రూపం, మరొకటి స్మృతిరూపం. ఫిర్యాదులు వచ్చాయి అంటే మొదటి స్థితి నుండి రెండవస్థితికి వచ్చేస్తారు. అందువలన సదా మచ్చలేని సత్యమైన వజ్రంగా, మెరిసే అమూల్య వజ్రంగా అవ్వండి. ఈ రెండు విషయాల నుండి సదా దూరంగా ఉండండి; అప్పుడు వజ్రానికి మురికి పట్టదు మరియు మచ్చ పడదు. అనుకోవటం లేదు కానీ చేసేస్తున్నారు, క్రొత్త క్రొత్త రమణీయ విషయాలు చాలా చెప్తారు. ఆ విషయాలు చెప్పుకుంటూ వెళ్తే ఒక పెద్ద శాస్త్రం అవుతుంది. కానీ దానికి కారణం ఏమిటంటే మీ బలహీనత. కానీ మీ బలహీనతకు రంగు పూసి కప్పిపుచ్చుకునేటందుకు ఇతరుల కారణాల యొక్క కథలను పెద్దగా చేస్తారు. దీని ద్వారానే పరదర్శనం, పరచింతన మొదలవుతాయి. అందువలన ఈ విశేష మూలాధారాన్ని, ముఖ్య బీజాన్ని సమాప్తి చేయండి. వీడ్కోలు పలికే సమారోహాన్ని జరుపుకోండి. మేళాలో సమారోహాన్ని జరుపుకుంటారు కదా! అదేవిధంగా ఈ సమారోహాన్ని జరుపుకోవటమే కలుసుకోవటం అనగా బాబా సమానంగా అవ్వటం అని అంటారు. మంచిది మీ మహిమ అయితే చాలా విన్నారు. మహిమలో ఏ లోటు లేదు ఎందుకంటే బాబా మహిమయే పిల్లలైన మీ మహిమ. ప్రతి బిడ్డ బాబా సమానంగా సంపన్నంగా అయిపోవాలి, సమయం కంటే ముందుగా మొదటినెంబర్ వజ్రంగా అయిపోవాలి అని బాప్‌దాదాకి విశేష స్నేహం ఉంటుంది. ఇప్పుడింకా ఫలితం ప్రకటించబడలేదు అందువలన ఎవరు కావాలనుకుంటే వారు, ఏ నెంబరులో రావాలనుకుంటే ఆ నెంబర్‌లోకి వచ్చే అవకాశం ఉంది. అందువలన ఎగిరేకళ యొక్క పురుషార్థం చేయండి. మచ్చలేని మొదటినెంబర్ మెరిసే వజ్రంగా అవ్వండి. ఏమి చేయాలో అర్థమైందా? మధువనానికి వెళ్ళి వచ్చాం, చాలా బాగా జరుపుకున్నాం అని చెప్పటం కాదు; తయారయ్యి వచ్చాం అని చెప్పుకోవాలి. సంఖ్య వృద్ధి అవుతుంది కనుక పురుషార్థం యొక్క విధిలో కూడా వృద్ధి చేయండి. మంచిది.

ఈవిధంగా ఎగిరేకళ యొక్క పురుషార్థీలందరకి, సర్వ వ్యక్త సాంగత్యాల నుండి దూరంగా ఉండేవారికి, సంపూర్ణత అనే ఒకే రంగులో రంగరించబడే ఆత్మలకు, సమయం కంటే ముందుగా స్వయాన్ని సంపన్నంగా తయారు చేసుకునేవారికి, ప్రాప్తిస్వరూప విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంపన్న ఆత్మ సదా స్వయంతో మరియు సేవతో సంతుష్టంగా ఉంటుంది ........14-4-83

అలజడి నుండి అతీతంగా తీసుకువెళ్ళేటువంటి సదా అచంచల, అవ్యక్త బాప్‌దాదా తన యొక్క అచంచలమైన, స్థిరమైన స్థితిలో ఉండే పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు దూరదేశీ పిల్లలను కలుసుకునేటందుకు బాప్‌దాదా సాకార లోకంలో సాకార ఆధారాన్ని తీసుకుని పిల్లలను మరియు ఈ సాకారి పాత ప్రపంచాన్ని కూడా చూస్తున్నారు. పాత ప్రపంచం అంటే అలజడి ప్రపంచం. బాప్‌దాదా అలజడి ప్రపంచం యొక్క వెలుగు చూసి పిల్లల యొక్క అచంచలస్థితిని చూస్తున్నారు. ఈ అలజడి దృశ్యాలన్నీ సాక్షి అయ్యి చూస్తున్నారు. ఆటలో ఈ దృశ్యాలు మీ అచంచల మధురమైన ఇంటిని మరియు మీ మధురమైన నిర్విఘ్న రాజధానిని

Created by Universal Document Converter

ఇంకా స్మృతిని ఇప్పిస్తాయి. మా ఇల్లు ఏమిటి, మా రాజ్యం ఏమిటి మరియు ఇప్పుడు ఏమి రాజ్యం రానున్నది మరియు ఇంటికి వెళ్ళాలి ఈ స్మృతి వస్తుంది కదా! ఈ రోజు బాబా ఈ దృశ్యం చూసి ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. ఈ అలజడి ప్రపంచంలో ఈ దృశ్యాలు ఎంత వరకు చూడాలి? అని. బ్రహ్మాబాబాకి అయితే పిల్లల ఈ సహనం యొక్క దృశ్యం చూసి ఇప్పుడే పిల్లలందరినీ వతనానికి పిలిచేయాలి అని మనస్సులో అనిపిస్తుంది. ఈ విషయం ఇష్టమేనా? ఎగిరిపోతారా? ఏవిధమైన త్రాళ్ళతో బంధించబడి లేరు కదా? ఏ రకమైన తగుల్పాటుతో రెక్కలు బలహీనంగా లేవు కదా? తగుల్పాటుతో రెక్క ఎక్కడ చిక్కుకుని లేదు కదా! ఇప్పుడు ఇలా తయారయ్యారా? బాప్‌దాదా అయితే సెకనులో ఎగిరిపోతారు మరియు మీరు తయారవుతూ,తయారవుతూ ఉండిపోతే! తయారైపోయారు కదా! మొదట రెండు విషయాలు మిమ్మల్ని మీరు అడగండి -

1.సంపూర్ణ స్వతంత్ర ఆత్మగా అయ్యానా? మీ పురుషార్థం యొక్క వేగంతో మీకు మీరు సంతుష్టం అయ్యారా? మీ సంతుష్టతతో పాటు వెనువెంట స్వయం యొక్క శ్రేష్టస్థితి ద్వారా మీ సంబంధసంప్రదింపుల్లో ఉండే ఆత్మలందరు సంతుష్టం అవుతున్నారా?

2.సేవలో స్వయంతో సంతుష్టంగా ఉన్నారా? యదార్ధ శక్తిశాలి విధికి ఫలంగా సిద్ధి లభిస్తుందా? మీ రాజ్యం యొక్క రకరకాల ఆత్మలను ఉన్నత కుటుంబీకులను, ఉన్నత ప్రజలను, సాధారణ ప్రజలను అన్ని రకాల ఆత్మలను సంఖ్య ప్రకారం తయారుచేసారా? చేసేవారు బాబాయే కానీ చేయడానికి పిల్లలనే నిమిత్తం చేసారు. ఎందుకంటే కర్మకు ఫలంగా ప్రాప్తి లభిస్తుంది. కనుక నిమిత్తంగా కర్మ పిల్లలే చేయాలి. సంబంధంలో బ్రహ్మాబాబాతో పాటు పిల్లలు రావాలి. శివబాబా అయితే అతీతంగా మరియు ప్రియంగానే ఉండి పోతారు. ఇలా పరిశీలన చేసుకుని అప్పుడు చెప్పండి తయారేనా? పని సగంలో వదిలేయకూడదు కదా! ఆత్మ సంపన్నంగా అవ్వకుండా కర్మాతీతమై బాబా వెంట వెళ్ళలేదు. సమానంగా అయినవారే వెంట వెళ్తారు. వెంట వెళ్ళాలా లేక వెనుక వెళ్ళాలా? శివుని పెళ్ళి ఊరేగింపులో అయితే వెళ్ళరు కదా! తయారేనా ఇప్పుడు చెప్పండి? ఇదైతే లభించింది కదా! కష్టం అనిపించిందా లేక మనోరంజనంగా అనిపించిందా? (ఆరోజు చాలా వర్షం వచ్చిన కారణంగా టెంట్‌లన్నీ పడిపోయాయి) టెంట్ కదిలిందా లేక మనస్సు కూడా కదిలిందా? మనస్సు గట్టిగానే ఉంది కదా! ఏమవుతుంది, ఎలా అవుతుంది అనే అలజడి లేదు కదా? క్రొత్త విషయం కూడా చూసారు కదా! ఆబూలోని వర్షాలు మీరు చూడలేదు కదా ఇప్పుడు కొంచెం అనుభవం అయ్యింది. ఈ రమణీయమైన దృశ్యం కూడా చూసారు. తొందరగా వెళ్ళిపోవాలి అనే సంకల్పం అయితే రావటంలేదు కదా! చివరి రోజుల్లో తుఫాను వచ్చింది ఇది కూడా మంచిదే. ఏమేమి చూసారో వెళ్ళి సమాచారం చెప్తారు కదా! వినిపించే సమాచారంలో రమణీయత వస్తుంది కదా! అందరు అచంచలంగా ఉన్నారు కదా! ఇప్పుడింకా జరగవలసినవి ఉన్నాయి. ఇదేమి పెద్దది కాదు. ఇవి కూడా తత్వాల పరివర్తనకు గుర్తులు. ఈ దృశ్యాలను చూస్తుంటే తత్వాల యొక్క వేగం ఎలా అయితే తీవ్రంగా ఉందో అదేవిధంగా స్వపరివర్తన యొక్క వేగం కూడా తీవ్రంగా ఉండాలి.

ఈవిధంగా స్వపరివర్తనలో తీవ్ర వేగంతో నడిచేవారికి, స్వయం యొక్క సంపూర్ణత ద్వారా సేవాకార్యాన్ని సంపన్నం చేసేవారికి, సదా సాక్షిస్థితిలో స్థితులై అలజడి పాత్రను కూడా రమణీయ పాత్రగా అచంచలంగా చూసేవారికి, ఈవిధంగా సదా శక్తిశాలి శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# కర్మాతీతస్థితిని పొందేటందుకు సర్ధుకునేశక్తి మరియు ఇముడ్చుకునే శక్తి అవసరం ......17-4-83

సర్వప్రాప్తులు మరియు సర్వశక్తులతో సంపన్నంగా చేసే సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

మాటలకు అతీతమైన మీ శ్రేష్టస్థితిని అనుభవం చేసుకుంటున్నారా? ఆ శ్రేష్టస్థితి సర్వవ్యక్త ఆకర్షణలకు అతీతంగా శక్తిశాలిగా మరియు ప్రియంగా ఉంటుంది. ఒక సెకను ఈ శ్రేష్టస్థితిలో స్థితులైతే దీని ప్రభావం రోజంతా కర్మ చేస్తూ కూడా స్వయంలో విశేష శాంతిశక్తి యొక్క అనుభవం చేసుకుంటారు. ఈ స్థితినే కర్మాతీతస్థితి, బాబా సమానమైన సంపూర్ణస్థితి అంటారు. ఈ స్థితి ద్వారా ప్రతి కార్యంలో సఫలత యొక్క అనుభవం చేసుకుంటారు. ఈవిధమైన శక్తిశాలిస్థితిని అనుభవం చేసుకున్నారా? బ్రాహ్మణజీవితం యొక్క లక్ష్యమే కర్మాతీతస్థితిని పొందటం. కనుక లక్ష్యానికి చేరే ముందు ఇప్పటినుండి ఈ అభ్యాసంలో ఉన్నప్పుడే లక్ష్యానికి చేరుకోగలరు. ఈ లక్ష్యాన్ని పొందేటందుకు విశేషంగా స్వయంలో సర్ధుకునేశక్తి, ఇముడ్చుకునేశక్తి ఉండాలి. ఎందుకంటే వికారి జీవితంలో మరియు భక్తిజీవితంలో జన్మజన్మాంతరాలుగా బుద్ధి విస్తారంలో భ్రమించే సంస్కారం చాలా పక్కాగా అయిపోయింది. అందువలన అలా విస్తారంలో భ్రమించే బుద్ధిని సారరూపంలో స్థితులు చేయడానికి ఈ రెండు శక్తులు అవసరం. ఆది నుండి చూడండి - మీ దేహాభిమానం యొక్క విస్తారం ఎన్ని రకాలుగా ఉంది! దాని గురించి అయితే తెలుసు కదా! నేను పిల్లవాడిని, నేను యువకుడిని, నేను వృద్ధుడిని, నేను ఫలానా ఫలానా వృత్తిలో ఉన్నవాడిని ఈ రకంగా దేహస్మృతి యొక్క విస్తారం ఎంత ఉంది! తర్వాత సంబంధాలలోకి రండి. ఎవరి పిల్లవాడు, ఎవరి తండ్రి ఇలా ఎంత విస్తారమైన సంబంధాలు ఉన్నాయి! దీనిని వర్ణించవలసిన అవసరం లేదు ఎందుకంటే దీనిగురించి బాగా తెలుసు. అదేవిధంగా దేహపదార్ధాల యొక్క విస్తారం కూడా ఎంత ఉంది! భక్తిలో అనేక రకాలైన దేవతలను సంతుష్టం చేయడానికి ఎంత విస్తారం ఉంది! లక్ష్యం అయితే ఒకరినే పొందాలి అని కానీ భ్రమించే సాధనాలు అనేకం. ఈ అన్ని రకాలైన విస్తారాన్ని సారరూపంలో తీసుకువచ్చేటందుకు సర్ధుకునేశక్తి మరియు ఇముడ్చుకునేశక్తి కావాలి. అన్ని రకాలైన విస్తారాన్ని ఒక మాటలో ఇమడ్చగలరు. అది ఏమిటి? బిందువు. నేను కూడా బిందువు, బాబా కూడా బిందువు. బాబా బిందువు అనే ఒక విషయంలోనే మొత్తం ప్రపంచం ఇమిడి ఉంది. ప్రపంచంలో కావలసినవి 1.సంబంధం 2.సంపద (ధనం) ఈ రెండు విశేషతలు బిందువైన బాబాలో ఇమిడి ఉన్నాయి. సర్వసంబంధాలు ఒకని ద్వారా అనుభవం చేసుకున్నారా? సర్వ సంపత్తిగా లభించిన సుఖం,శాంతి,సంతోషం కూడా అనుభవం చేసుకున్నారా లేక ఇప్పుడు అనుభవం చేసుకోవాలా? అంటే ఏమయ్యింది? విస్తారం సారంలో ఇమిడిపోయింది కదా! మిమ్మల్ని మీరు అడగండి - అనేకరకాలుగా విస్తారంలో భ్రమించే బుద్ధి సర్ధుకునేశక్తి ఆధారంగా ఒకనిపై ఏకాగ్రం అయ్యిందా? లేక ఇప్పుడు కూడా ఎక్కడైనా విస్తారంలో భ్రమిస్తుందా? సర్ధుకునేశక్తి మరియు ఇముడ్చుకునేశక్తిని ప్రయోగించారా? లేక కేవలం వాటి జ్ఞానం ఉంది అంతేనా? ఈ శక్తులను ప్రయోగం చేయటం వస్తే దాని గుర్తు ఏమిటంటే - సెకనులో బుద్ధి ఎక్కడ కావాలంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆ స్థితిలో స్థితులవ్వగలదు. ఎలా అయితే

Created by Universal Document Converter

స్థూలమైన వాహనానికి శక్తిశాలి బ్రేక్ ఉంటుంది కదా దాని ద్వారా ఒక సెకనులో వాహనాన్ని ఎక్కడ కావాలంటే అక్కడ ఆపవచ్చు, ఎటువైపుకి కావాలంటే అటువైపుకి తీసుకువెళ్ళవచ్చు. స్వయంలో ఈ శక్తిని అనుభవం చేసుకుంటున్నారా లేక ఏకాగ్రం అవ్వటంలో సమయం పడుతుందా? లేక వ్యర్థం నుండి సమర్థంలోకి బుద్ధిని స్థిరం చేయడానికి శ్రమ అనిపిస్తుందా? ఒకవేళ సమయం పడుతుంది లేక శ్రమ అనిపిస్తుంది అంటే ఈ రెండు శక్తులు లోపంగా ఉన్నట్లుగా అర్థం చేసుకోండి. సంగమయుగీ బ్రాహ్మణజీవితం యొక్క విశేషతయే - సారరూపంలో స్థితులై సదా సుఖం, శాంతి, సంతోషం, జ్ఞానం, ఆనందం యొక్క ఊయలలో ఊగటం. సర్వప్రాప్తుల యొక్క సంపన్న స్వరూపం యొక్క అవినాశి నషాలో స్థితులవ్వండి. సదా ముఖంలో ప్రాప్తియే ప్రాప్తి, సంపన్నస్థితి యొక్క మెరుపు మరియు నిశ్చయం కనిపించాలి. స్థూలధనంతో సంపన్నంగా ఉండే, వినాశిరాజ్యం చేసే రాజులలో కూడా ద్వాపరయుగం ఆది నుండి ఆ మెరుపు కనిపించేది. ఇదయితే అవినాశి ప్రాప్తి. కనుక ఈ ఆత్మిక మెరుపు మరియు ముఖంలో ఎంతగా కనిపించాలి! ఇలా అనుభవం చేసుకుంటున్నారా? లేక కేవలం అనుభవం విని సంతోషపడుతున్నారా? పాండవసేన విశేషమైనవారు కదా! పాండవసేనను చూసి చాలా సంతోషిస్తున్నారు కానీ పాండవుల యొక్క విశేషత సదా శక్తివంతంగా చూపిస్తారు, బలహీనంగా కాదు. మీ స్మృతిచిహ్న చిత్రం చూసారు కదా! చిత్రంలో కూడా మహావీరులుగా చూపిస్తారు కదా! కనుక బాప్‌దాదా కూడా పాండవులను విశేషరూపంతో, సదా విజయీగా, సదా బాబాకి సహయోగిగా అంటే పాండవపతికి సహయోగిగా, బాబా సమానంగా మాస్టర్‌సర్వశక్తివాన్ స్థితిలో సదా ఉండాలి అని ఇదే విశేష స్మృతి యొక్క వరదానం ఇస్తున్నారు. భలే క్రొత్తవారు కూడా వచ్చారు కానీ కల్పపూర్వం యొక్క అధికారి ఆత్మలు అందువలన సదా మీ యొక్క సంపూర్ణ అధికారాన్ని పొందవలసిందే - ఈ నిశ్చయం మరియు నషాలో సదా ఉండండి. అర్థమైందా!

సదా సెకనులో బుద్ధిని ఏకాగ్రం చేసి సర్వప్రాప్తులను అనుభవం చేసుకుని, సదా సర్వప్రాప్తులను సమయానుసారం ప్రయోగంలోకి తీసుకువస్తూ, సదా ఒకే బాబాలో మొత్తం ప్రపంచాన్ని అనుభవం చేసుకునేవారికి, ఈవిధమైన సంపన్న మరియు సమానమైన శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం యొక్క ప్రభుఫలం తినటం ద్వారా సర్వప్రాప్తులు లభిస్తాయి ....... 19-4-83

కర్మయోగం యొక్క శిక్షణ ఇచ్చేటువంటి, సర్వస్నేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వస్నేహి పిల్లలకు స్నేహం యొక్క బదులు ఇచ్చేటందుకు, కలయిక జరుపుకునేటందుకు, స్నేహానికి ప్రత్యక్షఫలం ఇచ్చేటందుకు, స్నేహం యొక్క శ్రేష్ఠభావనకు ఫలం ఇచ్చేటందుకు పిల్లల సంఘటనలోకి వచ్చారు. భక్తిలో కూడా స్నేహం మరియు భావన భక్తి ఆత్మ రూపంలోనే ఉండేది. భక్తి రూపంలో భక్తి ఉండేది కానీ శక్తి లేదు. స్నేహం ఉండేది కానీ గుర్తింపు మరియు సంబంధం శ్రేష్ఠంగా లేదు. భావన ఉండేది కానీ అల్పకాలిక కోరికతో నిండిన భావన ఉండేది. ఇప్పుడు కూడా స్నేహం మరియు భావన ఉంది కానీ సమీప సంబంధం ఆధారంగా


Created by Universal Document Converter

స్థూలమైన వాహనానికి శక్తిశాలి బ్రేక్ ఉంటుంది కదా దాని ద్వారా ఒక సెకనులో వాహనాన్ని ఎక్కడ కావాలంటే అక్కడ ఆపవచ్చు, ఎటువైపుకి కావాలంటే అటువైపుకి తీసుకువెళ్ళవచ్చు. స్వయంలో ఈ శక్తిని అనుభవం చేసుకుంటున్నారా లేక ఏకాగ్రం అవ్వటంలో సమయం పడుతుందా? లేక వ్యర్థం నుండి సమర్థంలోకి బుద్ధిని స్థిరం చేయడానికి శ్రమ అనిపిస్తుందా? ఒకవేళ సమయం పడుతుంది లేక శ్రమ అనిపిస్తుంది అంటే ఈ రెండు శక్తులు లోపంగా ఉన్నట్లుగా అర్థం చేసుకోండి. సంగమయుగీ బ్రాహ్మణజీవితం యొక్క విశేషతయే - సారరూపంలో స్థితులై సదా సుఖం, శాంతి, సంతోషం, జ్ఞానం, ఆనందం యొక్క ఊయలలో ఊగటం. సర్వప్రాప్తుల యొక్క సంపన్న స్వరూపం యొక్క అవినాశి నషాలో స్థితులవ్వండి. సదా ముఖంలో ప్రాప్తియే ప్రాప్తి, సంపన్నస్థితి యొక్క మెరుపు మరియు నిశ్చయం కనిపించాలి. స్థూలధనంతో సంపన్నంగా ఉండే, వినాశిరాజ్యం చేసే రాజులలో కూడా ద్వాపరయుగం ఆది నుండి ఆ మెరుపు కనిపించేది. ఇదయితే అవినాశి ప్రాప్తి. కనుక ఈ ఆత్మిక మెరుపు మరియు ముఖంలో ఎంతగా కనిపించాలి! ఇలా అనుభవం చేసుకుంటున్నారా? లేక కేవలం అనుభవం విని సంతోషపడుతున్నారా? పాండవసేన విశేషమైనవారు కదా! పాండవసేనను చూసి చాలా సంతోషిస్తున్నారు కానీ పాండవుల యొక్క విశేషత సదా శక్తివంతంగా చూపిస్తారు, బలహీనంగా కాదు. మీ స్మృతిచిహ్న చిత్రం చూసారు కదా! చిత్రంలో కూడా మహావీరులుగా చూపిస్తారు కదా! కనుక బాప్‌దాదా కూడా పాండవులను విశేషరూపంతో, సదా విజయీగా, సదా బాబాకి సహయోగిగా అంటే పాండవపతికి సహయోగిగా, బాబా సమానంగా మాస్టర్‌సర్వశక్తివాన్ స్థితిలో సదా ఉండాలి అని ఇదే విశేష స్మృతి యొక్క వరదానం ఇస్తున్నారు. భలే క్రొత్తవారు కూడా వచ్చారు కానీ కల్పపూర్వం యొక్క అధికారి ఆత్మలు అందువలన సదా మీ యొక్క సంపూర్ణ అధికారాన్ని పొందవలసిందే - ఈ నిశ్చయం మరియు నషాలో సదా ఉండండి. అర్థమైందా!

సదా సెకనులో బుద్ధిని ఏకాగ్రం చేసి సర్వప్రాప్తులను అనుభవం చేసుకుని, సదా సర్వప్రాప్తులను సమయానుసారం ప్రయోగంలోకి తీసుకువస్తూ, సదా ఒకే బాబాలో మొత్తం ప్రపంచాన్ని అనుభవం చేసుకునేవారికి, ఈవిధమైన సంపన్న మరియు సమానమైన శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం యొక్క ప్రత్యక్షఫలం తినటం ద్వారా సర్వప్రాప్తులు లభిస్తాయి ....... 19-4-83

కర్మయోగం యొక్క శిక్షణ ఇచ్చేటువంటి, సర్వస్నేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వస్నేహి పిల్లలకు స్నేహం యొక్క బదులు ఇచ్చేటందుకు, కలయిక జరుపుకునేటందుకు, స్నేహానికి ప్రత్యక్షఫలం ఇచ్చేటందుకు, స్నేహం యొక్క శ్రేష్ఠభావనకు ఫలం ఇచ్చేటందుకు పిల్లల సంఘటనలోకి వచ్చారు. భక్తిలో కూడా స్నేహం మరియు భావన భక్తి ఆత్మ రూపంలోనే ఉండేది. భక్తి రూపంలో భక్తి ఉండేది కానీ శక్తి లేదు. స్నేహం ఉండేది కానీ గుర్తింపు మరియు సంబంధం శ్రేష్ఠంగా లేదు. భావన ఉండేది కానీ అల్పకాలిక కోరికతో నిండిన భావన ఉండేది. ఇప్పుడు కూడా స్నేహం మరియు భావన ఉంది కానీ సమీప సంబంధం ఆధారంగా


Created by Universal Document Converter

స్నేహం ఉంది. అధికారిస్థితి యొక్క శక్తి, అనుభవమనే అధికారం యొక్క శ్రేష్ఠభావన ఉంది. బికారీస్థితి యొక్క భావన మారిపోయి, సంబంధం మారిపోయి అధికారిస్థితి యొక్క నిశ్చయం మరియు నషా వచ్చింది. సేవా భావన కలిగిన శ్రేష్ఠాత్మలకు సదా శ్రేష్ఠ ప్రాప్తి యొక్క ప్రత్యక్షఫలం లభించింది. అందరు ప్రత్యక్షఫలం యొక్క అనుభవీ ఆత్మలేనా? ప్రత్యక్షఫలం రుచి చూసారా? ఇతర ఫలాలైతే సత్యయుగంలో కూడా లభిస్తాయి మరియు ఇప్పుడు కలియుగంలో కూడా చాలా ఫలాలు తిన్నారు కానీ సంగమయుగం యొక్క ప్రభుఫలం ప్రత్యక్షఫలం ఒకవేళ ఈ ఫలాన్ని ఇప్పుడు తినకపోతే మొత్తం కల్పంలో ఎప్పుడు తినలేరు. బాప్‌దాదా పిల్లలందరినీ అడుగుతున్నారు – ప్రభు ఫలం, అవినాశి ఫలం, సర్వశక్తులు, సర్వ సంబంధాల స్నేహం యొక్క రసంతో నిండిన ఫలం తిన్నారా? అందరు తిన్నారా లేక ఎవరైనా ఉండిపోయారా? ఇది ఈశ్వరీయ గారడీ ఫలం. ఈ ఫలం తినటం ద్వారా లోహం నుండి బంగారం కంటే ఎక్కువగా విలువైన వజ్రంగా అయిపోతారు. ఈ ఫలం ద్వారా ఏ సంకల్పం చేస్తే అది ప్రాప్తిస్తుంది. అవినాశి ఫలం మరియు అవినాశి ప్రాప్తి. ఇలాంటి ప్రత్యక్షఫలం తినేవారే మాయా రోగం నుండి ఆరోగ్యంగా ఉంటారు. దు:ఖం, అశాంతి నుండి, సర్వ విఘ్నాల నుండి దూరంగా ఉండే అమరఫలం లభించింది కదా! బాబా వారిగా అయ్యారు మరియు అటువంటి శ్రేష్ఠఫలాన్ని పొందారు.

ఈరోజు బాప్‌దాదా విశేషంగా పాండవసేనను చూసి సంతోషిస్తున్నారు. బ్రహ్మాబాబా యొక్క సహయోగులు. సహయోగులతో పార్టీకి వెళ్తారు, పిక్‌నిక్ జరుపుకుంటారు. ఈరోజు ఈ ప్రభుఫలం యొక్క పిక్‌నిక్ జరుపుతున్నారు. లక్ష్మీ, నారాయణులు కూడా ఈవిధమైన పిక్‌నిక్ చేసుకోరు. బ్రహ్మాబాబా మరియు బ్రాహ్మణుల అలౌకిక పిక్నిక్. బాబా సహయోగులను చూసి సంతోషిస్తున్నారు. ప్రతి అడుగులో తండ్రిని అనుసరించే సమాన సాతీ అంటే సహయోగులు అవ్వాలి. ఈవిధమైన సహయోగులేనా లేక ఏమి చేయము, ఎలా చేయము అని ఆలోచిస్తున్నారా? ఆలోచించేవారా లేక సమానంగా అయ్యేవారా? సెకనులో వ్యాపారం చేసేవారా లేక ఇప్పుడు కూడా ఆలోచించడానికి సమయం కావాలా? వ్యాపారం చేసి వచ్చారా లేక వ్యాపారం చేయడానికి వచ్చారా? పర్మిషన్ ఎవరికి లభించింది, అందరు ఫారం నింపారా? లేక చిన్న చిన్న అక్కయ్యలకు ఏవోక విషయాలు చెప్పేసి వచ్చేసారా? ఇలా చాలా మధురాతి మధురమైన విషయాలు చెప్తున్నారు. బాప్‌దాదా దగ్గరికి అందరి మనస్సు యొక్క స్వచ్ఛత మరియు చతురత రెండింటి విషయాలు చేరుకుంటున్నాయి. నియమప్రకారం వ్యాపారం చేసి రావాలి కానీ మధువనానికి కొంతమంది వ్యాపారం చేసి రావడానికి బదులు ఇక్కడికి వచ్చి వ్యాపారం చేస్తున్నారు. అందువలనే బాప్‌దాదా సంఖ్యలో లక్షణాలు కలిగిన వారిని చూస్తున్నారు. సంఖ్య యొక్క విశేషత వేరు మరియు లక్షణాలు కలిగిన వారి విశేషత వేరు. ఇద్దరు కావాలి. పుష్పగుచ్ఛాన్ని రకరకాలైన రంగు, రూపం కలిగిన పుష్పాలతో అలంకరిస్తారు. ఆకులు లేకుండా పుష్పగుచ్ఛం శోభించదు. కనుక బాప్‌దాదా ఇంటికి అందరు అలంకారమే. అందరి నోటి నుండి "బాబా" అనే మాట అయితే వస్తుంది కదా! పిల్లలు ఇంటికి శృంగారం. ఇప్పుడు కూడా ఈ ఓంశాంతి భవనం యొక్క హాల్ మీరందరు రావటంతోనే అదంగా ఉంది కదా! కనుక ఇంటికి శృంగారం, బాబాకి శృంగారం అయ్యి సదా మెరుస్తూ ఉండండి. సంఖ్య నుండి లక్షణాల కలిగిన వారిని తయారుచేయటంలో పరివర్తన అయిపోండి. అర్థమైందా! ఈరోజు కేవలం కలుసుకునే రోజు అయినప్పటికీ బ్రహ్మాబాబాకు సహయోగులు ఇష్టమనిపించారు


Created by Universal Document Converter

అందువలనే పిక్‌నిక్ చేసుకున్నారు. సదా ప్రభుఫలం తినే అధికారులకు, సదా బ్రహ్మాబాబా సమానంగా సెకనులో వ్యాపారం చేసేవారికి, ప్రతి కర్మలో కర్మయోగి, బ్రహ్మాబాబాను అనుసరించేవారికి, ఈవిధంగా బాబా సమానమైన విశేషాత్మలకు, నలువైపుల ఉన్న సంఖ్యకు మరియు లక్షణాలు కలిగిన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగీ మర్యాదలపై నడవడమే పురుషోత్తములుగా అవ్వటం ...... 21-4-83

సదా ఆత్మిక స్థితిలో స్థితులు చేసేటువంటి, సమర్ధస్థితి యొక్క హంసాసనంపై స్థితులు చేసే త్రికాలదర్శి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా మర్యాదా పురుషోత్తమ పిల్లలందరినీ చూస్తున్నారు. సంగమయుగం యొక్క మర్యాదలే పురుషోత్తములుగా చేస్తాయి. అందువలనే మర్యాదా పురుషోత్తములు అంటారు. ఈ తమోగుణి మనుష్యాత్మల నుండి మరియు తమోగుణి ప్రకృతి యొక్క వాయుమండలం మరియు తరంగాల నుండి రక్షించుకునే సహజసాధనం - ఈ మర్యాదలు. మర్యాదలలో ఉండేవారు సదా శ్రమ నుండి రక్షంచబడతారు. మర్యాదల యొక్క రేఖ నుండి సంకల్పంలో, మాటలో, కర్మలో బయటికి వచ్చినప్పుడే శ్రమ చేయవలసి వస్తుంది. ప్రతి అడుగు కొరకు బాప్‌దాదా నుండి మర్యాదలు లభించాయి. అలా అడుగు వేయటం ద్వారా స్వతహాగానే మర్యాదా పురుషోత్తములుగా అవుతారు. అమృతవేళ నుండి రాత్రి వరకు మర్యాదపూర్వక జీవితం గురించి బాగా తెలుసు. ఆవిధంగా నడుచుకోవడమే పురుషోత్తములుగా అవ్వటం. పురుషోత్తములు అంటే సాధారణ పురుషులు కంటే ఉత్తములు. శ్రేష్టాత్మలైన మీ యొక్క మొదటి విషయం - స్మృతి ఉత్తమంగా ఉందా? అని పరిశీలన చేసుకోండి. స్మృతి ఉత్తమంగా ఉంటే వృత్తి మరియు దృష్టి, స్థితి స్వతహాగానే శ్రేష్టంగా ఉంటాయి. స్మృతిలో మర్యాదరేఖ తెలుసా? నేను కూడా శ్రేష్టాత్మ మరియు అందరు ఒకే శ్రేష్ట బాబా యొక్క శ్రేష్టాత్మలు. రకరకాల ఆత్మలు, రకరకాల పాత్రలు అభినయిస్తున్నారు ఈ మొదటి పాఠం స్వతహాగా స్మృతి స్వరూపంగా ఉండాలి. దేహాన్ని చూస్తూ కూడా ఆత్మను చూడాలి. ఈ సమర్ధ స్మృతి ప్రతి సెకను స్మృతిలోకి వస్తే స్మృతిస్వరూపంగా అయిపోతారు. నేను కూడా ఆత్మ, వీరు కూడా ఆత్మ అని కేవలం స్మరణ చేయటం కాదు కానీ నేను కూడా ఆత్మనే, వీరు కూడా ఆత్మే అని అనుభవం చేసుకోవాలి. ఈ మొదటి స్మృతి యొక్క మర్యాదయే స్వయాన్ని సదా నిర్విఘ్నంగా చేస్తుంది మరియు ఇతరులకు కూడా ఈ శ్రేష్టస్మృతి యొక్క, సమర్ధ స్వరూపం యొక్క తరంగాలు వ్యాపింపచేయడానికి నిమిత్తంగా అవుతుంది దీని ద్వారా ఇతరులు కూడా నిర్విఘ్నంగా అవుతారు.

పాండవులు కలయిక జరుపుకునేటందుకు వచ్చారు కానీ కలయికతో పాటు వెనువెంట మొదటి మర్యాదారేఖకు పునాది అయిన "స్మృతిభవ" యొక్క వరదానాన్ని సదా వెంట తీసుకువెళ్ళాలి. స్మృతిభవయే సమర్ధభవ. ఏదైతే విన్నారో దాని సారం ఏమి తీసుకువెళ్తారు? స్మృతిభవగా అవ్వటమే సారం. ఈ వరదానాన్ని సదా అమృతవేళ రివైజ్ చేసుకోవాలి. ప్రతి కార్యం చేసేముందు ఈ


Created by Universal Document Converter

అందువలనే పిక్‌నిక్ చేసుకున్నారు. సదా ప్రభుఫలం తినే అధికారులకు, సదా బ్రహ్మాబాబా సమానంగా సెకనులో వ్యాపారం చేసేవారికి, ప్రతి కర్మలో కర్మయోగి, బ్రహ్మాబాబాను అనుసరించేవారికి, ఈవిధంగా బాబా సమానమైన విశేషాత్మలకు, నలువైపుల ఉన్న సంఖ్యకు మరియు లక్షణాలు కలిగిన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగీ మర్యాదలపై నడవడమే పురుషోత్తములుగా అవ్వటం ...... 21-4-83

సదా ఆత్మిక స్థితిలో స్థితులు చేసేటువంటి, సమర్ధస్థితి యొక్క హంసాసనంపై స్థితులు చేసే త్రికాలదర్శి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా మర్యాదా పురుషోత్తమ పిల్లలందరినీ చూస్తున్నారు. సంగమయుగం యొక్క మర్యాదలే పురుషోత్తములుగా చేస్తాయి. అందువలనే మర్యాదా పురుషోత్తములు అంటారు. ఈ తమోగుణి మనుష్యాత్మల నుండి మరియు తమోగుణి ప్రకృతి యొక్క వాయుమండలం మరియు తరంగాల నుండి రక్షించుకునే సహజసాధనం - ఈ మర్యాదలు. మర్యాదలలో ఉండేవారు సదా శ్రమ నుండి రక్షంచబడతారు. మర్యాదల యొక్క రేఖ నుండి సంకల్పంలో, మాటలో, కర్మలో బయటికి వచ్చినప్పుడే శ్రమ చేయవలసి వస్తుంది. ప్రతి అడుగు కొరకు బాప్‌దాదా నుండి మర్యాదలు లభించాయి. అలా అడుగు వేయటం ద్వారా స్వతహాగానే మర్యాదా పురుషోత్తములుగా అవుతారు. అమృతవేళ నుండి రాత్రి వరకు మర్యాదపూర్వక జీవితం గురించి బాగా తెలుసు. ఆవిధంగా నడుచుకోవడమే పురుషోత్తములుగా అవ్వటం. పురుషోత్తములు అంటే సాధారణ పురుషులు కంటే ఉత్తములు. శ్రేష్టాత్మలైన మీ యొక్క మొదటి విషయం - స్మృతి ఉత్తమంగా ఉందా? అని పరిశీలన చేసుకోండి. స్మృతి ఉత్తమంగా ఉంటే వృత్తి మరియు దృష్టి, స్థితి స్వతహాగానే శ్రేష్టంగా ఉంటాయి. స్మృతిలో మర్యాదరేఖ తెలుసా? నేను కూడా శ్రేష్టాత్మ మరియు అందరు ఒకే శ్రేష్ట బాబా యొక్క శ్రేష్టాత్మలు. రకరకాల ఆత్మలు, రకరకాల పాత్రలు అభినయిస్తున్నారు ఈ మొదటి పాఠం స్వతహాగా స్మృతి స్వరూపంగా ఉండాలి. దేహాన్ని చూస్తూ కూడా ఆత్మను చూడాలి. ఈ సమర్ధ స్మృతి ప్రతి సెకను స్మృతిలోకి వస్తే స్మృతిస్వరూపంగా అయిపోతారు. నేను కూడా ఆత్మ, వీరు కూడా ఆత్మ అని కేవలం స్మరణ చేయటం కాదు కానీ నేను కూడా ఆత్మనే, వీరు కూడా ఆత్మే అని అనుభవం చేసుకోవాలి. ఈ మొదటి స్మృతి యొక్క మర్యాదయే స్వయాన్ని సదా నిర్విఘ్నంగా చేస్తుంది మరియు ఇతరులకు కూడా ఈ శ్రేష్టస్మృతి యొక్క, సమర్ధ స్వరూపం యొక్క తరంగాలు వ్యాపింపచేయడానికి నిమిత్తంగా అవుతుంది దీని ద్వారా ఇతరులు కూడా నిర్విఘ్నంగా అవుతారు.

పాండవులు కలయిక జరుపుకునేటందుకు వచ్చారు కానీ కలయికతో పాటు వెనువెంట మొదటి మర్యాదారేఖకు పునాది అయిన "స్మృతిభవ" యొక్క వరదానాన్ని సదా వెంట తీసుకువెళ్ళాలి. స్మృతిభవయే సమర్ధభవ. ఏదైతే విన్నారో దాని సారం ఏమి తీసుకువెళ్తారు? స్మృతిభవగా అవ్వటమే సారం. ఈ వరదానాన్ని సదా అమృతవేళ రివైజ్ చేసుకోవాలి. ప్రతి కార్యం చేసేముందు ఈ


Created by Universal Document Converter

వరదానం యొక్క సమర్థస్థితి యొక్క ఆసనంపై కూర్చుని అది వ్యర్థమా లేక సమర్థమా అనేది నిర్ణయించి అప్పుడు కర్మలోకి రావాలి. కర్మ చేసిన తర్వాత ఆది నుండి అంతిమం వరకు కర్మ సమర్థంగా ఉందా? అని పరిశీలన చేసుకోండి. కొంతమంది పిల్లలు కర్మ యొక్క ఆది సమర్థస్వరూపంతో ప్రారంభిస్తున్నారు కానీ మధ్యలో సమర్థంలో వ్యర్థం లేక సాధారణకర్మ ఎలా జరుగుతుంది, సమర్థానికి బదులు వ్యర్థం యొక్క వరసలోకి ఏవిధంగా మరియు ఏ సమయంలో వెళ్ళారో కూడా తెలియటంలేదు. మరలా చివరిలో ఎలా చేయాలో అలా చేయలేదు అని ఆలోచిస్తున్నారు. కానీ ఫలితం ఏమయ్యింది! **కర్మ చేసేసిన తర్వాత ఆలోచించడం త్రికాలదర్శి ఆత్మల లక్షణం కాదు.** అందువలనే మూడు కాలాలలో స్మృతిభవ మరియు సమర్థభవ. ఏమి తీసుకువెళ్ళాలో అర్థమైందా! సమర్థస్థితి యొక్క ఆసనాన్ని ఎప్పుడు వదలకండి. ఈ ఆసనమే హంసాసనం. హంస యొక్క విశేషత - నిర్ణయశక్తి. నిర్ణయశక్తి ద్వారా సదా మర్యాదా పురుషోత్తమ స్థితిలో ముందుకు వెళ్తూ ఉంటుంది. ఈ వరదానం యొక్క "ఆసనం" మరియు ఈ ఈశ్వరీయ బిరుదు "మర్యాదా పురుషోత్తములు" ఈ రెండు వెంట ఉండాలి. మంచిది - ఈ రోజు కేవలం శుభాకాంక్షలు ఇచ్చే రోజు. సేవకి వెళ్తున్నారంటే శుభాకాంక్షల రోజు కదా! లౌకిక ఇంటికి కాదు, సేవాస్థానానికి వెళ్తున్నారు. కొంగల మధ్యకు వెళ్తున్నారు కానీ సేవార్థం వెళ్తున్నారు. కర్మబంధనగా భావించకూడదు, సేవాసంబంధంగా భావించాలి. కర్మబంధన పూర్తి చేసుకోవడానికి కూర్చోలేదు, సేవాసంబంధం నిలుపుకునేటందుకు కూర్చున్నారు. కర్మబంధన కాదు, సేవాసంబంధం. మంచిది.

సదా వ్యర్థాన్ని సమాప్తి చేసుకుని సమర్థస్థితి యొక్క ఆసనంపై స్థితులయ్యే వారికి, ప్రతి కర్మను త్రికాలదర్శి శక్తితో మూడు కాలాలను సమర్థంగా చేసుకునే వారికి, సదా, స్వతహాగా ఆత్మికస్థితిలో స్థితులయ్యేటువంటి మర్యాదా పురుషోత్తమ శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఆత్మిక వ్యక్తిత్వం ..... 24-4-83

కుమారుల బట్టీలో ప్రాణ అవ్యక్త బాప్‌దాదా తెలియచేసిన మధుర మహావాక్యాలు:-

ఈరోజు బాప్‌దాదా విశ్వంలో సర్వాత్మలకు ప్రత్యక్షఋజువు చూపించే పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఈ రోజు శ్రేష్ఠాత్మలైన కుమారుల నుండి బ్రహ్మాకుమారులు, తపస్వీకుమారులు, రాజఋషి కుమారులు, అన్ని త్యాగాల ద్వారా భాగ్యం పొందే కుమారుల సంఘటన. కానీ బ్రహ్మాకుమారులు డబల్ శక్తిశాలి కుమారులు. ఒకటి - శారీరకశక్తి, రెండు - ఆత్మికశక్తి. సాధారణ కుమారులైతే శారీరకశక్తి మరియు వినాశివృత్తి యొక్క శక్తితో ఉంటారు. బ్రహ్మాకుమారులు అవినాశి ఉన్నతోన్నతమైన మాస్టర్ సర్వశక్తివాన్ వృత్తి యొక్క శక్తిశాలి ఆత్మలు. **ఆత్మ పవిత్రతాశక్తితో ఏది కావాలంటే అది చేయగలదు.** బ్రహ్మాకుమారుల సంఘటన విశ్వపరివర్తకుల సంఘటన. ఈవిధంగా అందరు మిమ్మల్ని మీరు శక్తిశాలిగా భావిస్తున్నారా? మిమ్మల్ని మీరు పవిత్రత యొక్క జన్మసిద్ధ అధికారం పొందిన అధికారి ఆత్మగా భావిస్తున్నారా? బ్రహ్మాకుమార్ అంటే అర్థమే పవిత్రకుమార్. బ్రహ్మాబాబా దివ్యజన్మ ఇస్తూనే "పవిత్రభవ, యోగీభవ"

Created by Universal Document Converter

వరదానం యొక్క సమర్థస్థితి యొక్క ఆసనంపై కూర్చుని అది వ్యర్థమా లేక సమర్థమా అనేది నిర్ణయించి అప్పుడు కర్మలోకి రావాలి. కర్మ చేసిన తర్వాత ఆది నుండి అంతిమం వరకు కర్మ సమర్థంగా ఉందా? అని పరిశీలన చేసుకోండి. కొంతమంది పిల్లలు కర్మ యొక్క ఆది సమర్థస్వరూపంతో ప్రారంభిస్తున్నారు కానీ మధ్యలో సమర్థంలో వ్యర్థం లేక సాధారణకర్మ ఎలా జరుగుతుంది, సమర్థానికి బదులు వ్యర్థం యొక్క వరసలోకి ఏవిధంగా మరియు ఏ సమయంలో వెళ్ళారో కూడా తెలియటంలేదు. మరలా చివరిలో ఎలా చేయాలో అలా చేయలేదు అని ఆలోచిస్తున్నారు. కానీ ఫలితం ఏమయ్యింది! **కర్మ చేసేసిన తర్వాత ఆలోచించడం త్రికాలదర్శి ఆత్మల లక్షణం కాదు.** అందువలనే మూడు కాలాలలో స్మృతిభవ మరియు సమర్థభవ. ఏమి తీసుకువెళ్ళాలో అర్థమైందా! సమర్థస్థితి యొక్క ఆసనాన్ని ఎప్పుడు వదలకండి. ఈ ఆసనమే హంసాసనం. హంస యొక్క విశేషత - నిర్ణయశక్తి. నిర్ణయశక్తి ద్వారా సదా మర్యాదా పురుషోత్తమ స్థితిలో ముందుకు వెళ్తూ ఉంటుంది. ఈ వరదానం యొక్క "ఆసనం" మరియు ఈ ఈశ్వరీయ బిరుదు "మర్యాదా పురుషోత్తములు" ఈ రెండు వెంట ఉండాలి. మంచిది - ఈ రోజు కేవలం శుభాకాంక్షలు ఇచ్చే రోజు. సేవకి వెళ్తున్నారంటే శుభాకాంక్షల రోజు కదా! లౌకిక ఇంటికి కాదు, సేవాస్థానానికి వెళ్తున్నారు. కొంగల మధ్యకు వెళ్తున్నారు కానీ సేవార్థం వెళ్తున్నారు. కర్మబంధనగా భావించకూడదు, సేవాసంబంధంగా భావించాలి. కర్మబంధన పూర్తి చేసుకోవడానికి కూర్చోలేదు, సేవాసంబంధం నిలుపుకునేటందుకు కూర్చున్నారు. కర్మబంధన కాదు, సేవాసంబంధం. మంచిది.

సదా వ్యర్థాన్ని సమాప్తి చేసుకుని సమర్థస్థితి యొక్క ఆసనంపై స్థితులయ్యే వారికి, ప్రతి కర్మను త్రికాలదర్శి శక్తితో మూడు కాలాలను సమర్థంగా చేసుకునే వారికి, సదా, స్వతహాగా ఆత్మికస్థితిలో స్థితులయ్యేటువంటి మర్యాదా పురుషోత్తమ శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఆత్మిక వ్యక్తిత్వం .....24-4-83

కుమారుల బట్టీలో ప్రాణ అవ్యక్త బాప్‌దాదా తెలియచేసిన మధుర మహావాక్యాలు:-

ఈరోజు బాప్‌దాదా విశ్వంలో సర్వాత్మలకు ప్రత్యక్షఋజువు చూపించే పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఈ రోజు శ్రేష్ఠాత్మలైన కుమారుల నుండి బ్రహ్మాకుమారులు, తపస్వీకుమారులు, రాజఋషి కుమారులు, అన్ని త్యాగాల ద్వారా భాగ్యం పొందే కుమారుల సంఘటన. కానీ బ్రహ్మాకుమారులు డబల్ శక్తిశాలి కుమారులు. ఒకటి - శారీరకశక్తి, రెండు - ఆత్మికశక్తి. సాధారణ కుమారులైతే శారీరకశక్తి మరియు వినాశివృత్తి యొక్క శక్తితో ఉంటారు. బ్రహ్మాకుమారులు అవినాశి ఉన్నతోన్నతమైన మాస్టర్ సర్వశక్తివాన్ వృత్తి యొక్క శక్తిశాలి ఆత్మలు. **ఆత్మ పవిత్రతాశక్తితో ఏది కావాలంటే అది చేయగలదు.** బ్రహ్మాకుమారుల సంఘటన విశ్వపరివర్తకుల సంఘటన. ఈవిధంగా అందరు మిమ్మల్ని మీరు శక్తిశాలిగా భావిస్తున్నారా? మిమ్మల్ని మీరు పవిత్రత యొక్క జన్మసిద్ధ అధికారం పొందిన అధికారి ఆత్మగా భావిస్తున్నారా? బ్రహ్మాకుమార్ అంటే అర్థమే పవిత్రకుమార్. బ్రహ్మాబాబా దివ్యజన్మ ఇస్తూనే "పవిత్రభవ, యోగీభవ"

Created by Universal Document Converter

అనే వరదానం ఇచ్చారు. బ్రహ్మాబాబా జన్మతోనే తల్లి రూపంలో పవిత్రత యొక్క ప్రేమతో పాలన చేసారు. తల్లి రూపంతో పవిత్రంగా అవ్వండి, యోగిగా అవ్వండి, శ్రేష్టంగా అవ్వండి, బాబా సమానంగా అవ్వండి, విశేషాత్మగా అవ్వండి, సర్వగుణమూర్తిగా అవ్వండి, జ్ఞానమూర్తిగా అవ్వండి, సుఖ,శాంతి స్వరూపంగా అవ్వండి అని ప్రతి రోజు ఇదే జోలపాట పాడుతున్నారు. బాబా స్మృతి యొక్క ఒడిలో పాలింపబడుతున్నారు, సదా సంతోషం యొక్క ఊయలలో ఊపుతున్న ఇలాంటి తల్లి,తండ్రికి శ్రేష్టపిల్లలైన మీరు బ్రహ్మాకుమారీ మరియు బ్రహ్మాకుమారులు. ఇటువంటి స్మృతి యొక్క సమర్ధనషా ఉంటుందా! విశేష జీవితమైన బ్రహ్మాకుమార్ జీవితం యొక్క గొప్పతనం సదా జ్ఞాపకం ఉంచుకుంటున్నారా? కేవలం పేరుకి బ్రహ్మాకుమారులు కాదు కదా? మిమ్మల్ని మీరు శ్రేష్ట జీవనధారి బ్రహ్మాకుమార్‌గా భావిస్తున్నారా? విశ్వమనే విశాల వేదికపై పాత్ర అభినయించే విశేష పాత్రధారులం అని జ్ఞాపకం ఉంటుందా? లేక కేవలం ఇంటిలో లేదా సేవాకేంద్రంలో లేదా ఆఫీసులో పాత్రను అభినయించేవారా? విశ్వంలో ఆత్మలు మిమ్మల్ని ఏ దృష్టితో చూస్తున్నారో అటువంటి విశేషపాత్రధారులుగా, హీరోపాత్రధారులుగా ప్రతి కర్మ చేస్తున్నారా? లేక సాధారణంగా పరస్పరం మాట్లాడుకుంటున్నాము, నడుస్తున్నాము అని అనుకుంటున్నారా!

బ్రహ్మాకుమార్ అంటే సదా పవిత్రత యొక్క వ్యక్తిత్వంలో మరియు రాయల్టీలో ఉండేవారు. ఈ పవిత్రత యొక్క వ్యక్తిత్వం విశ్వాత్మలను పవిత్రత వైపు ఆకర్షితం చేస్తుంది. మరియు ఇదే పవిత్రత యొక్క రాయల్టీ (వ్యక్తిత్వం) ధర్మరాజుపురి యొక్క రాయల్టీ (శిక్షలు) నుండి కూడా విడిపిస్తుంది. రాయల్టీకి రెండు అర్ధాలు ఉంటాయి. ఈ రాయల్టీ ఆధారంగానే భవిష్యత్తులో ఉన్నత కుటుంబంలోకి వస్తారు. కనుక జీవితంలో ఈవిధమైన రాయల్టీ మరియు వ్యక్తిత్వం ఎంత వరకు వచ్చాయి అని పరిశీలన చేసుకోండి. ఎవరు చూసినా ప్రతి ఒక బ్రహ్మాకుమార్ మరియు బ్రహ్మాకుమారీ నుండి ఇదే వ్యక్తిత్వం అనుభవం చేసుకోవాలి. **శారీరక వ్యక్తిత్వం ఆత్మలను దేహాభిమానంలోకి తీసుకువస్తుంది పవిత్రత యొక్క వ్యక్తిత్వం ఆత్మాభిమానిగా చేసి బాబాకి సమీపంగా తీసుకువస్తుంది.** కనుక కుమారుల గ్రూప్ ఇప్పుడు విశేషంగా ఏమి సేవ చేయాలి? మీ జీవిత పరివర్తన ద్వారా ఆత్మలకు సేవ చేయాలి, మీ జీవితం ద్వారా ఆత్మలకు ప్రాణదానం ఇవ్వాలి. స్వపరివర్తన ద్వారా ఇతరులను పరివర్తన చేయాలి. బ్రహ్మాకుమార్ అంటే వృత్తి, దృష్టి, కృతి మరియు మాటలో పరివర్తన అనేది అనుభవం చేయించండి. వెనువెంట పవిత్రత యొక్క వ్యక్తిత్వం మరియు ఆత్మిక రాయల్టీ అనుభవం చేయించండి. మీ దగ్గరికి వస్తూనే, మిమ్మల్ని కలుసుకుంటూనే ఈ వ్యక్తిత్వానికి ఆకర్షితం అవ్వాలి. సదా బాబా యొక్క పరిచయం ఇచ్చేటువంటి, బాబా యొక్క సాక్షాత్కారం చేయించే ఆత్మిక దర్పణంగా అవ్వండి. మీ చిత్రం మరియు చరిత్ర ద్వారా బాబాయే కనిపించాలి. ఎవరు తయారు చేసారు? తయారుచేసిన వారు కనిపించాలి. ఎప్పుడైనా ఏదైనా అద్భుతమైన వస్తువు చూసినప్పుడు లేక అద్భుతమైన పరివర్తన చూసినప్పుడు అందరి మనస్సు నుండి, నోటి నుండి ఇది ఎవరు తయారు చేసారు, వీరు ఇలా ఎలా మారారు అనే మాట వస్తుంది. ఎవరి ద్వారా జరిగింది అని. ఇదైతే తెలుసు కదా! గుడ్డిగవ్వ నుండి వజ్రంగా అయ్యే ఇంత ఉన్నత పరివర్తన చూసినప్పుడు అందరి మనస్సులో తయారు చేసినవారు స్వతహాగానే జ్ఞాపకం వస్తారు. కుమారుల గ్రూప్ బాగా పరుగుపెడతారు. సేవలో కూడా చాలా పరుగుపెడుతున్నారు కదా! కానీ సేవాక్షేత్రంలో పరుగుపెడుతూ సమానత ఉంచుకుంటున్నారా?

Created by Universal Document Converter

స్వసేవ మరియు సర్వుల సేవ రెండింటి సమానత సదా ఉంటుందా! సమానత లేకపోతే సేవ యొక్క పరుగులో మాయ కూడా బుద్ధిని పరుగుపెట్టిస్తుంది.

సమానత ద్వారా అద్భుతం జరుగుతుంది. సమానత ఉంచుకుంటే ఫలంగా సేవలో కూడా అద్భుతం జరుగుతుంది. లేకపోతే బాహర్ముఖతలోకి వస్తున్న కారణంగా అద్భుతానికి బదులు భావ, స్వభావాల గడబిడలోకి వచ్చేస్తున్నారు. సదా సర్వుల సేవతో పాటు వెనువెంట స్వసేవ చాలా అవసరం. ఈ సమానత స్వయంలో మరియు సేవలో ఉన్నతి చేస్తుంది. కుమారులు చాలా అద్భుతం చేస్తారు. ప్రపంచం వారిపై కుమారుల జీవిత ప్రభావం పడినంతగా పెద్దవారిది పడదు. కుమారుల గ్రూప్ తమ పరివర్తన ద్వారా గవర్నమెంట్‌కు కూడా ప్రభు పరిచయం ఇస్తారు. గవర్నమెంట్ వారిని కూడా మేల్కొల్పుతారు. కానీ వారు పరిక్షిస్తారు. మామూలుగా అంగీకరించరు. కుమారులు ఈవిధంగా తయారయ్యారా? ఎంత వరకు వికారాలపై విజయీ అయ్యారు అని గుప్తంగా సి.ఐ.డీలు పరీక్షిస్తారు. మీ అందరి పేరు గవర్నమెంట్‌కి పంపమంటారా? 500 కుమారులు అంటే తక్కువ కాదు. అందరు లెడ్జర్‌లో మీ పేరు మరియు చిరునామా రాశారు కదా! మీ లిస్ట్ పంపమంటారా? ఏ సి.ఐ.డి వస్తారో అని అందరు ఆలోచిస్తున్నారు. అమాయకంగా చేసి కోపం తెప్పిస్తారు. ప్రత్యక్ష పరీక్ష పెడతారు. ప్రత్యక్ష పరీక్షకు తయారేనా? బాప్‌దాదా దగ్గర అందరి అవును మరియు కాదు అనే మాట ఫిల్మ్ రూపంలో నిండిపోతుంది. ఆత్మిక యువకుల గ్రూప్ అయిన మేము విశ్వశాంతి కార్యంలో సహయోగులం అని ప్రతిజ్ఞ చేసే ఆత్మిక శక్తిశాలి యువకుల గ్రూప్ తయారుచేస్తాము అనే లక్ష్యం పెట్టుకోండి. మరియు ఈ సహయోగం ద్వారానే విశ్వపరివర్తన చేసి చూపిస్తాము అని. ఏమి చేయాలో అర్థమైందా? ఇటువంటి పక్కా గ్రూపేనా! ఈ రోజు ప్రతిజ్ఞ చేసి రేపు స్వయమే మారిపోయేవారు కాదు కదా! ఇటువంటి సంఘటన తయారుచేయండి. చాలామంది క్రొత్త క్రొత్త కుమారులు వచ్చారు. కానీ అంతిమంలో వచ్చినా వేగంగా వెళ్ళిపోండి. సమానత యొక్క అద్భుతం ద్వారా విశ్వానికి అద్భుతం చూపించండి. మంచిది.

ఈవిధంగా సదా స్వపరివర్తన ద్వారా విశ్వపరివర్తన చేసేవారికి, మీ జన్మసిద్ధ అధికారం, వరదానమైన 'యోగీభవ, పవిత్రభవ'ను సదా జీవితంలో అనుభవం చేసుకునేవారికి, సదా పవిత్రత యొక్క వ్యక్తిత్వం ద్వారా ఇతరాత్మలను బాబా వైపు ఆకర్షితం చేసేవారికి, అవినాశివృత్తి యొక్క నషాలో ఉండేవారికి, తల్లి, తండ్రి యొక్క శ్రేష్టపాలనకు పరివర్తన ద్వారా బదులు ఇచ్చేవారికి, ఆత్మిక వ్యక్తిత్వంలో ఉండే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## దృష్టి మరియు వృత్తిని పరివర్తన చేసుకునే యుక్తులు .....27-4-83

కుమారుల బట్టీలో ప్రాణ అవ్యక్త బాప్‌దాదా మాట్లాడిన మహావాక్యాలు :-

ఈరోజు బాప్‌దాదా పురుషార్థులందరి సంఘటన చూస్తున్నారు. పురుషార్థం అనే మాటలోనే జ్ఞానమంతా ఇమిడి ఉంది. పురుషార్థి అంటే పురుషుడు అంటే రథికుడు. దేనికి రథికుడు? దేనికి పురుషుడు? ఈ ప్రకృతికి యజమాని అంటే రథానికి రథికుడు. ఈ ఒక్క మాట యొక్క

Created by Universal Document Converter

స్వసేవ మరియు సర్వుల సేవ రెండింటి సమానత సదా ఉంటుందా! సమానత లేకపోతే సేవ యొక్క పరుగులో మాయ కూడా బుద్ధిని పరుగుపెట్టిస్తుంది.

సమానత ద్వారా అద్భుతం జరుగుతుంది. సమానత ఉంచుకుంటే ఫలంగా సేవలో కూడా అద్భుతం జరుగుతుంది. లేకపోతే బాహర్ముఖతలోకి వస్తున్న కారణంగా అద్భుతానికి బదులు భావ, స్వభావాల గడబిడలోకి వచ్చేస్తున్నారు. సదా సర్వుల సేవతో పాటు వెనువెంట స్వసేవ చాలా అవసరం. ఈ సమానత స్వయంలో మరియు సేవలో ఉన్నతి చేస్తుంది. కుమారులు చాలా అద్భుతం చేస్తారు. ప్రపంచం వారిపై కుమారుల జీవిత ప్రభావం పడినంతగా పెద్దవారిది పడదు. కుమారుల గ్రూప్ తమ పరివర్తన ద్వారా గవర్నమెంట్‌కు కూడా ప్రభు పరిచయం ఇస్తారు. గవర్నమెంట్ వారిని కూడా మేల్కొల్పుతారు. కానీ వారు పరిక్షిస్తారు. మామూలుగా అంగీకరించరు. కుమారులు ఈవిధంగా తయారయ్యారా? ఎంత వరకు వికారాలపై విజయీ అయ్యారు అని గుప్తంగా సి.ఐ.డీలు పరీక్షిస్తారు. మీ అందరి పేరు గవర్నమెంట్‌కి పంపమంటారా? 500 కుమారులు అంటే తక్కువ కాదు. అందరు లెడ్జర్‌లో మీ పేరు మరియు చిరునామా రాశారు కదా! మీ లిస్ట్ పంపమంటారా? ఏ సి.ఐ.డి వస్తారో అని అందరు ఆలోచిస్తున్నారు. అమాయకంగా చేసి కోపం తెప్పిస్తారు. ప్రత్యక్ష పరీక్ష పెడతారు. ప్రత్యక్ష పరీక్షకు తయారేనా? బాప్‌దాదా దగ్గర అందరి అవును మరియు కాదు అనే మాట ఫిల్మ్ రూపంలో నిండిపోతుంది. ఆత్మిక యువకుల గ్రూప్ అయిన మేము విశ్వశాంతి కార్యంలో సహయోగులం అని ప్రతిజ్ఞ చేసే ఆత్మిక శక్తిశాలి యువకుల గ్రూప్ తయారుచేస్తాము అనే లక్ష్యం పెట్టుకోండి. మరియు ఈ సహయోగం ద్వారానే విశ్వపరివర్తన చేసి చూపిస్తాము అని. ఏమి చేయాలో అర్థమైందా? ఇటువంటి పక్కా గ్రూపేనా! ఈ రోజు ప్రతిజ్ఞ చేసి రేపు స్వయమే మారిపోయేవారు కాదు కదా! ఇటువంటి సంఘటన తయారుచేయండి. చాలామంది క్రొత్త క్రొత్త కుమారులు వచ్చారు. కానీ అంతిమంలో వచ్చినా వేగంగా వెళ్ళిపోండి. సమానత యొక్క అద్భుతం ద్వారా విశ్వానికి అద్భుతం చూపించండి. మంచిది.

ఈవిధంగా సదా స్వపరివర్తన ద్వారా విశ్వపరివర్తన చేసేవారికి, మీ జన్మసిద్ధ అధికారం, వరదానమైన 'యోగీభవ, పవిత్రభవ'ను సదా జీవితంలో అనుభవం చేసుకునేవారికి, సదా పవిత్రత యొక్క వ్యక్తిత్వం ద్వారా ఇతరాత్మలను బాబా వైపు ఆకర్షితం చేసేవారికి, అవినాశివృత్తి యొక్క నషాలో ఉండేవారికి, తల్లి, తండ్రి యొక్క శ్రేష్ఠపాలనకు పరివర్తన ద్వారా బదులు ఇచ్చేవారికి, ఆత్మిక వ్యక్తిత్వంలో ఉండే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## దృష్టి మరియు వృత్తిని పరివర్తన చేసుకునే యుక్తులు .....27-4-83

కుమారుల బట్టీలో ప్రాణ అవ్యక్త బాప్‌దాదా మాట్లాడిన మహావాక్యాలు :-

ఈరోజు బాప్‌దాదా పురుషార్థులందరి సంఘటన చూస్తున్నారు. పురుషార్థం అనే మాటలోనే జ్ఞానమంతా ఇమిడి ఉంది. పురుషార్థి అంటే పురుషుడు అంటే రథికుడు. దేనికి రథికుడు? దేనికి పురుషుడు? ఈ ప్రకృతికి యజమాని అంటే రథానికి రథికుడు. ఈ ఒక్క మాట యొక్క


Created by Universal Document Converter

అర్ధస్వరూపంలో స్థితులైతే ఏమౌతుంది! సర్వబలహీనతల నుండి సహజంగా దాటేస్తారు. పురుషుడు ప్రకృతికి అధికారి కానీ ఆధీనుడు కాదు. రధికుడు రధాన్ని నడిపించే వాడు కానీ రధానికి ఆధీనం అయ్యి నడిచేవాడు కాదు. అధికారి సదా సర్వశక్తివాన్ బాబా యొక్క సర్వశక్తుల అధికారి అంటే వారసత్వానికి అధికారి మరియు హక్కుదారుడు. సర్వశక్తులు బాబా యొక్క ఆస్తి మరియు ప్రతి పిల్లవాడు బాబా యొక్క ఆస్తికి అధికారులు. ఈ సర్వశక్తుల యొక్క రాజ్యభాగ్యం బాప్‌దాదా పిల్లలందరికీ జన్మసిద్ధ అధికార రూపంలో ఇస్తున్నారు. స్వరాజ్యం యొక్క సర్వశక్తులు, అధికార స్వరూపం యొక్క స్మృతి తిలకం మరియు బాబా స్నేహంలో ఇమిడిపోయే స్వరూపం యొక్క హృదయసింహాసనం అందరికీ బాబా జన్మ తీసుకోగానే ఇచ్చారు. జన్మతోనే విశ్వకళ్యాణం యొక్క సేవాకిరీటం ప్రతి ఒక పిల్లవానికి ఇచ్చారు. జన్మ సిద్ధ అధికారమైన సింహాసనం, తిలకం, కిరీటం మరియు రాజ్యం అందరికీ లభించాయి కదా! ఇలా నాలుగు ప్రాప్తులు లభించిన ప్రాప్తిస్వరూప ఆత్మలు ఎప్పుడైనా బలహీనం అవుతారా? ఈ నాల్గింటినీ సంభాళించలేకపోతున్నారా? అప్పుడప్పుడు తిలకం చెరిగిపోతుంది, అప్పుడప్పుడు సింహాసనం దిగిపోతున్నారు, అప్పుడప్పుడు కిరీటానికి బదులు బరువు ఎత్తుతున్నారు. వ్యర్ధ మురికి యొక్క తట్ట ఎత్తుకుంటున్నారు. పేరు స్వరాజ్యం కానీ స్వయమే రాజుగా ఉండడానికి బదులు ఆధీన ప్రజలుగా అయిపోతున్నారు. ఇలాంటి ఆట ఎందుకు ఆడుతున్నారు? ఒకవేళ ఇలా ఆటలు ఆడుతూ ఉంటే సదా రాజ్యభాగ్యం యొక్క సంస్కారాన్ని అవినాశిగా ఎప్పుడు చేసుకుంటారు? ఒకవేళ ఈ ఆటలోనే నడుస్తూ ఉంటే ప్రాప్తి ఏముంటుంది! ఎవరైతే తమ ఆది, అనాది సంస్కారాలను అవినాశిగా చేసుకోరో వారు ఆదిసమయం యొక్క రాజ్యాధికారిగా ఎలా అవుతారు! చాలా సమయం నుండి యుద్ధసంస్కారమే ఉండిపోతే అంటే యుద్ధం చేస్తూ చేస్తూ సమయం గడిపేస్తూ ఉంటే, ఈరోజు విజయం, రేపు ఓటమి... ఇప్పుడిప్పుడే విజయం, ఇప్పుడిప్పుడే ఓటమి... ఇలా ఉంటూ సదా విజయీస్థితి యొక్క సంస్కారం లేకపోతే అటువంటి వారిని క్షత్రియులు అంటారా లేక బ్రాహ్మణులు అంటారా? బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవుతారు. క్షత్రియులు మరలా అక్కడికి వెళ్ళి క్షత్రియులుగానే అవుతారు. దేవతా గుర్తులకు మరియు క్షత్రియుల గుర్తులకు తేడా ఉంటుంది. స్మృతిచిహ్నంలో కూడా క్షత్రియులకు బాణాలు చూపిస్తారు, దేవతలకు మురళి చూపిస్తారు. మాస్టర్ మురళీధరులుగా అయ్యి వికారాల రూపి సర్పాన్ని విషపూరితంగా చేయడానికి బదులు విషాన్ని సమాప్తి చేసి శయ్యగా చేసుకున్నారు. విషంతో నిండిన సర్పం ఎక్కడ, శయ్య ఎక్కడ! ఇంత పరివర్తన దేనితో చేసారు? మురళితో. ఇలా పరివర్తన చేసేవారినే విజయీ బ్రాహ్మణులు అంటారు. కనుక నేనెవరు? అని మిమ్మల్ని మీరు అడగండి.

అందరు తమ తమ బలహీనతలను సత్యతతో స్పష్టం చేసారు. ఆ సత్యతకు మార్కులు లభిస్తాయి కానీ ఇప్పటి వరకు మీ సంస్కారాలను పరివర్తన చేసుకునే శక్తియే రాకపోతే విశ్వపరివర్తకులుగా ఎప్పుడవుతారు అని బాప్‌దాదా చూస్తున్నారు. ఇప్పుడు వృత్తి, దృష్టి అవినాశిగా ఎప్పుడు పరివర్తన అవుతాయి! దివ్యనేత్రంతో చూస్తున్నారా లేక ఈ శారీరక దృష్టితో చూస్తున్నారా? దివ్యనేత్రంతో సదా దివ్యస్వరూపమే కనిపిస్తుంది. శారీరక నయనాలు శరీరాన్నే చూస్తాయి. శరీరాన్ని చూడటం, శరీరం గురించి ఆలోచించడం ఎవరి పని? బ్రాహ్మణుల పనా? స్వరాజ్యాధికారుల పనా? మరి మీరు బ్రాహ్మణులా లేక ఎవరు? మీ పేరు చెప్పండి?


Created by Universal Document Converter

సదా ప్రతి ఒక స్త్రీ శరీరధారి ఆత్మను శక్తిరూపంగా, జగన్మాత రూపంగా, దేవీరూపంగా చూడటమే దివ్యనేత్రంతో చూడటం. కుమారీ అయినా, మాత అయినా, అక్కయ్య అయినా, సేవాధారి నిమిత్త శిక్షకులైనా కానీ వీరందరు ఎవరు? శక్తిరూపాలు. సోదరీసోదరుల సంబంధంలో కూడా అప్పుడప్పుడు వృత్తి, దృష్టి చంచలం అవుతాయి. అందువలన సదా శక్తిరూపాన్ని చూడాలి. శివశక్తిగా చూడాలి. శక్తుల ముందుకు ఎవరైనా ఆసురీవృత్తితో వస్తే వారి పరిస్థితి ఎలా ఉంటుందో తెలుసు కదా! మా టీచర్ అనే రూపంతో కాదు, శివశక్తిగా చూడండి. ఈశ్వరీయసోదరి అనే రూపంకంటే శివశక్తి స్వరూపం ఉన్నతమైనది. మాతలు మరియు అక్కయ్యలు కూడా సదా శివశక్తి స్వరూపంలో స్థితులై ఉండాలి. నా విశేష సోదరుడు, విశేష విద్యార్థి అనుకోవటం కాదు. అక్కయ్యలు శివశక్తులు మరియు అన్నయ్యలు మహావీరులు. లంక అంటించే ముందు స్వయంలో రావణుని వంశాన్ని అంటించాలి. మహావీరుని యొక్క విశేషత ఏమి చూపిస్తారు? సదా హృదయంలో ఏమి చూపిస్తారు? ఒక రాముడు తప్ప మరెవ్వరు లేరు. చిత్రం చూసారు కదా! ప్రతి అన్నయ్య మహావీరుడే, ప్రతి అక్కయ్య శక్తియే. మహావీరుడు కూడా రామునివాడు మరియు శక్తులు కూడా శివునివారు. ఏ శరీరధారిని చూస్తున్నా మస్తకంలో ఉన్న ఆత్మను చూడండి. ఆత్మతో మాట్లాడాలా లేక శరీరంతో మాట్లాడాలా? కార్యవ్యవహారంలో ఆత్మ కార్యం చేస్తుందా లేక శరీరం చేస్తుందా? సదా ప్రతి సెకను శరీరంలో ఉన్న ఆత్మను చూడండి. దృష్టియే మస్తకమణిపై వెళ్ళాలి. అప్పుడేమౌతుంది? ఆత్మ, ఆత్మను చూస్తూ ఉంటే స్వతహాగానే ఆత్మాభిమానిగా అయిపోతారు. ఇది మొదటి పాఠం కదా! కేవలం ఒక విషయంలో జాగ్రత్తగా ఉండండి. ఏది చేసినా శ్రేష్ఠకర్మ చేయాలి మరియు శ్రేష్ఠంగా అవ్వాలి. కనుక ప్రతి విషయంలో ధృఢసంకల్పం కలిగిన వారిగా అవ్వండి. సహించవలసివచ్చినా, ఎదుర్కోవలసి వచ్చినా కానీ శ్రేష్ఠకర్మ చేయాలి మరియు శ్రేష్ఠంగా పరివర్తన అవ్వాలి. దీనిలో పురుషార్థం అనే మాటను సోమరితనంగా ఉపయోగించకండి. పురుషార్థులం, నడుస్తున్నాము, చేస్తున్నాము, చేయాలి ఇది సోమరితనం యొక్క భాష. ఆ ఘడియలో పురుషార్థం అనే మాట యొక్క అర్థస్వరూపంలో స్థితులవ్వండి. నేను పురుషుడిని, ప్రకృతి మోసం చేయలేదు. ఈ అన్ని బలహీనతలు సోమరితనం యొక్క గుర్తులు. మహావీరులంటే పర్వతాన్ని కూడా సెకనులో చేతిలో పెట్టుకుని ఎగిరిపోయే వారు. అంటే పర్వతాన్ని కూడా నీటి సమానంగా తేలికగా చేసుకునేవారు. చిన్న చిన్న పరిస్థితులు ఏమైనా పెద్ద విషయాలా! ఇటువంటి మహావీరులను చీమకు భయపడేవారు అని అంటారు. ఏంచేయము, అయిపోతుంది ఇవి మహావీరుల మాటలేనా? ఏమి చేయము దొంగలు వచ్చేస్తున్నారు అనేవారిని తెలివైనవారు అని అనరు. తెలివైనవారు మాటిమాటికీ మోసపోరు. సోమరిగా ఉన్నవారు మాటిమాటికీ మోసపోతారు. రక్షణా సాధనాలు ఉన్నా కార్యంలో ఉపయోగించకుండా ఉండేవారిని ఏమంటారు? అవ్వకూడదు అని తెలుసు కానీ అయిపోతుంది అంటే దీనిని ఏ తెలివి అంటారు!

ధృఢసంకల్పం కలిగిన వారిగా అవ్వండి. పరివర్తన అవ్వవలసిందే రేపు కాదు, ఈరోజే. ఈరోజు కూడా కాదు, ఇప్పుడే. వీరినే మహావీరులు అంటారు. రాముని ఆజ్ఞాకారులు అంటారు. ఈరోజు కలయిక యొక్క రోజు అయినప్పటికీ పిల్లలు శ్రమ చేసారు కనుక శ్రమకు బదులు ఇవ్వవలసి వచ్చింది. ఈ బలహీనతలను వెంట తీసుకువెళ్తారా? ఇచ్చేసిన వస్తువుని మరలా తిరిగి తీసుకోకూడదు కదా! దౌర్జన్యంగా వచ్చినా కూడా రానివ్వకూడదు. శత్రువుని రానిస్తారా? ధ్యాస


Created by Universal Document Converter

మరియు పరిశీలన ఈ డబల్‌లాక్ (రెండు తాళాలు) స్మృతి మరియు సేవ ఈ డబల్‌లాక్ అందరి దగ్గర ఉంది కదా! సదా ఈ డబల్‌లాక్ వేసి ఉంచండి. రెండు వైపుల తాళం వేయాలి. అర్థమైందా! ఒకవైపు వేయటం కాదు. దృష్టి మరియు వృత్తి ఇవి రెండూ ద్వారాలు. రెండింటికి డబల్‌తాళం వేయాలి. గౌరవం అయితే స్థూలంగా, సూక్ష్మంగా చాలా లభించింది. డబల్ గౌరవం లభించింది కదా! దాదీ, దీదీలు మరియు నిమిత్తమైన అక్కయ్యలు ఎలా అయితే మనస్సుతో గౌరవం ఇచ్చారో అదేవిధంగా దానికి ఫలితంగా మేము ఇప్పటినుండి సదా విజయీగా ఉంటాము అని దాదీ, దీదీలందరికీ గౌరవం ఇచ్చి వెళ్ళాలి. కేవలం నోటితో చెప్పటం కాదు, మనస్సుతో అనాలి. ఏం చేస్తున్నారు అని ఒక నెల తర్వాత ఈ ఫోటోలో వారిని చూస్తాను. ఎవరి ముందు దాచినా కానీ బాబా ముందు మాత్రం దాచలేరు. మంచిది.

సదా ధృఢసంకల్పం ద్వారా ఆలోచన మరియు కర్మ సమానంగా చేసుకునేవారికి, సదా దివ్యనేత్రం ద్వారా దివ్య ఆత్మికస్వరూపాన్ని చూసేవారికి, ఎక్కడ చూసినా ఆక్కడ ఆత్మే కనిపించాలి ఇలా అర్థస్వరూప పురుషార్థి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పరమపూజ్యులుగా అయ్యేటందుకు ఆధారం ...... 30-3-83

పరమపూజ్యులుగా, మహానాత్మలుగా తయారుచేసేవారు, శ్రేష్ట పదవిని ప్రాప్తింపచేసే శివబాబా అన్నారు :-

అందరూ మధువనం అనే మహా తీర్థస్థానానికి కలయిక జరపుకునేటందుకు నలువైపుల నుండి చేరుకున్నారు. ఈ మహాతీర్థస్థానంలో జరిగే ఈ మేళాకు గుర్తుగానే ఇప్పుడు కూడా తీర్థస్థానాలలో మేళాలను జరుపుతుంటారు. ఈ సమయంలో చేసిన శ్రేష్ట కర్మలకు స్మృతిచిహ్నాలను చరిత్ర రూపంలో, చిత్రాల రూపంలో, పాటల రూపంలో ఇప్పుడు కూడా చూస్తున్నారు మరియు వింటున్నారు. చైతన్య శ్రేష్టాత్మలు తమ చిత్రాన్ని మరియు చరిత్రను చూస్తున్నారు మరియు వింటున్నారు. ఈ సమయంలో బుద్ధిలో ఏ శ్రేష్ట సంకల్పం నడుస్తుంది? ఒకప్పుడు మేమే ఆవిధంగా ఉండేవాళ్ళం, ఇప్పుడు కూడా ఆవిధంగా అవుతాం మరియు కల్పకల్పాలు మేమే తిరిగి ఆవిధంగా అవుతాం అని భావిస్తున్నారు కదా! ఈవిధమైన " మరలా మరలా అవుతాం " అనే స్మృతి మరియు జ్ఞానం ఇక ఏ ఆత్మలకు అనగా మహానాత్మలకు, ధర్మాత్మలకు, ధర్మపితలకు అయినా ఉండదు. కానీ బ్రాహ్మణాత్మలైన మీ అందరికీ ఎంత స్పష్టంగా స్మృతి లేదా జ్ఞానం ఉంటుందంటే 5000 సం॥ల విషయం నిన్నటి విషయం వలె ఉంటుంది. నిన్న ఆవిధంగా ఉండేవాళ్ళం, ఇప్పుడు ఉన్నాం మరలా రేపు ఆవిధంగా అవుతాం అంటే ఇంత సహజంగా మరియు స్పష్టంగా అనుభవం చేసుకుంటున్నారు. ఎవరైనా ఉంటారా లేక మేమే ఆవిధంగా ఉండేవాళ్ళం మరియు ఆవిధంగా అవుతాం అంటారా? జడచిత్రాల ద్వారా మీ చైతన్య శ్రేష్ట జీవితం సాక్షాత్కారం అవుతుందా? లేక ఇవి మహారథీల చిత్రాలు అని భావిస్తున్నారా? లేదా మీ అందరివి కూడానా? భారతదేశంలో 33 కోట్లమంది దేవతలకు నమస్కరిస్తారు. అంటే శ్రేష్ట బ్రాహ్మణాత్మల నుండి దేవతలైన మీ వంశం యొక్క వంశం, మరియు వారి వంశం ఇలా అందరికీ పూజ జరగదు కానీ మహిమ అయితే


Created by Universal Document Converter

# మాయ దోషి కాదు ......2-5-83

జ్ఞానసాగరుడు, సర్వశక్తివాన్ శివబాబా పిల్లల నుండి యజమానులు అయిన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా మొత్తం సంఘటనలో విశేషంగా ఎవరిని చూస్తున్నారంటే ఎవరైతే జ్ఞానం మరియు యోగం యొక్క స్వరూపంగా అయ్యి లేదా మాస్టర్ రచయిత యొక్క స్థితిలో స్థితులై ఉన్నవారిని. జ్ఞాని మరియు యోగి అని అందరూ పిలవబడుతున్నారు కానీ బాబా సమాన జ్ఞానీ ఆత్మ, యోగీ ఆత్మగా అవ్వటంలో నెంబర్‌వారీగా ఉంటున్నారు. బాబా సమానం అంటే మాస్టర్ రచయిత స్థితిలో సదా స్థితులై ఉండాలి. ఈ మాస్టర్ రచయిత యొక్క సహజ ఆసనంపై స్థితులు అయిన శక్తిశాలి ఆత్మ ముందు మొత్తం రచన దాసీరూపంలో సేవలో సహయోగిగా అవుతుంది. మాస్టర్ రచయితలు సెకనులో తమ శుద్ధ సంకల్పం అనే ఆజ్ఞ ద్వారా ఏ వాతావరణం కావాలంటే అది తయారు చేసుకోగలరు. ఎటువంటి తరంగాలు వ్యాపింపచేయాలంటే అటువంటి తరంగాలు వ్యాపింపచేయగలరు. ఏ శక్తిని ఆహ్వానిస్తే ఆ శక్తి సహయోగి అవుతుంది. ఏ ఆత్మకి ఏ అప్రాప్తి ఉందో దానిని తెలుసుకుని సర్వప్రాప్తులకి మాస్టర్ దాతగా అయ్యి ఆ ఆత్మలకు ఇవ్వగలరు. ఇటువంటి శక్తిశాలి మాస్టర్ రచయితలు సదా సహజ ఆసనధారిగా ఎంతవరకూ అయ్యారు అనేది చూస్తున్నారు. ఏమి చూస్తారు? అందరూ అయితే నెంబర్‌వన్‌గా ఉన్నారు. కానీ మాస్టర్ రచయితలుగా పిలువబడేవారు తమ అంటే సంకల్పశక్తి యొక్క వ్యర్థ సంకల్పాలతో భయపడిపోతున్నారు. గాభారా పడిపోతున్నారు. స్మృతి యొక్క ప్రవాహ వేగం తక్కువ అయిపోతుంది. అందువలన ఉత్సాహ ఉల్లాసాలు యొక్క వేగం కూడా తక్కువైపోతుంది. మానసిక బలహీనత అనే చెమట పట్టేస్తుంది. అలా అవుతుంది కదా? ఏమి చేయను? ఎలా చేయను? అంటూ అలజడి అయిపోతున్నారు. పొరపాటు అయితే ఒక్క సెకనే తమ మాస్టర్ రచయిత స్థితి నుండి క్రిందికి వచ్చేస్తున్నారు. ఎక్కడ స్థితి ఉందో లేదా విస్మృతి వచ్చిందో అక్కడ ఆ సెకనులోనే మాయ సేన వ్యతిరేకంగా వచ్చేస్తున్నాయి. మాయను ఎవరు ఆహ్వానిస్తున్నారు? స్వయమే క్రిందికి వచ్చేస్తున్నారు. స్థితి అనే ఆసనం వదిలేస్తున్నారు. ఖాళీ స్థానాన్ని మాయ ఆక్రమిస్తుంది. అందువలన మాయ చెప్తుంది "నేను దోషిని కాదు కానీ మీరు ఆహ్వానిస్తే వస్తాను" అని. అర్థమైందా? మంచిది. ఈరోజు కలుసుకునే రోజు. ఇంకా ఏమేమి చేస్తున్నారో అది తర్వాత చెప్తాను.

మాస్టర్ రచయితలకు, సహజ ఆసనధారులకు, సదా పిల్లల నుండి యజమాని యొక్క స్మృతి స్వరూపులకు సదా బాబా నుండి యజమాని యొక్క స్మృతి స్వరూపులకు సదా బాబా సమానంగా జ్ఞానయుక్తులకు, శ్రేష్ఠ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# సదా ఏకమతం మరియు ఏకమార్గం ద్వారా ఏకీరస స్థితి...4-5-83

సదా శ్రీమత దాత, సదా విశ్వకళ్యాణకారి తన పిల్లలతో అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా వతనంలో పిల్లలందరి గురించి ఆత్మిక సంభాషణ చేసుకుంటూ నవ్వుకుంటున్నారు. ఏ విషయానికి నవ్వుకుంటున్నారు? ముక్తి – జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని సెకనులో పొందవచ్చు అని పిల్లలందరు విశ్వానికి సవాలు (ఛాలెంజ్) చేస్తున్నారు. ఈ సవాలు చేస్తున్నారు కదా! ప్రతి బ్రాహ్మణాత్మకు దివ్యబుద్ధి అనేది జన్మదిన కానుకగా లభించింది. బ్రాహ్మణులు అని నామధేయం పెట్టబడింది వెంటనే దివ్యబుద్ధి అనే ఈశ్వరీయ కానుక బాప్‌దాదా ద్వారా లభించింది. ఆ దివ్యబుద్ధి ఆధారంగా ఆలోచించండి, జ్ఞానం కూడా ఒక్క సెకను యొక్క విషయం. రచయిత మరియు రచన, తండ్రి మరియు వారసత్వం. అదేవిధంగా యోగం కూడా సెకను విషయం – నేను బాబావాడిని, బాబా నావాడు. దివ్యగుణధారిగా అవ్వటం కూడా సెకను విషయమే ఎందుకంటే ఎటువంటి జన్మ మరియు ఎటువంటి కులమో అటువంటి ధారణ స్వతహాగా మరియు సహజంగా ఉంటుంది. మీది ఈశ్వరీయ కులం కనుక గుణాలు అనగా ధారణలు కూడా ఉన్నతంగా ఉంటాయి కదా! కనుక ధారణ కూడా సెకను విషయమే. ఎటువంటి తండ్రియో అటువంటి పిల్లలు. సేవ కూడా ఒక్క సెకను యొక్క విషయమే. అనుభవీయై, ఖజానాలకు అధికారియై తండ్రి యొక్క పరిచయాన్ని ఇవ్వాలి. మీ దగ్గర ఉన్నది ఇతరులకు ఇవ్వటం ఒక్క సెకను విషయం మరియు సహజ విషయం. కనుక ఒక్క సెకను యొక్క విషయానికి ఇంత సమయం గడిచినా కానీ అంటే రెండు నెలల బ్రాహ్మణులు అయినా లేక చాలాకాలంగా బ్రాహ్మణులు అయినా కానీ ఎందుకు చేయలేకపోతున్నారు. బ్రాహ్మణులు అనగా సెకనులో వారసత్వానికి అధికారులు. మరి సెకనులో అధికారులు అయిన వారు మరలా ఎందుకు ఆధీనం అయిపోతున్నారు? మీ అదికారం యొక్క స్థితి అనే సీట్ అవ్వటం రావటం లేదా? విశ్రాంతి ఆసనాన్ని వదిలి అలజడి లేదా అవిశ్రాంతిలోకి ఎందుకు వస్తున్నారు? ఆసనాన్ని వదలటం ఎందుకు, మాటిమాటికి సెట్ అయ్యే శ్రమ ఎందుకు? ఆసనం నుండి దిగారు అంటే సర్వశక్తుల ప్రాప్తి పోయినట్లే. శ్రేష్ఠ ఆసనం అనగా స్థితిలో స్థితులవ్వటం ద్వారా అధికారి అవుతారు. ఆసనాన్నే వదిలేస్తున్నప్పుడు అధికారం ఎక్కడ నుండి వస్తుంది! ఆసనం నుండి దిగిపోయి మీ శక్తులను ఆజ్ఞాపిస్తున్నారు అందువలనే అవి ఆజ్ఞను పాటించటం లేదు. మరలా ఆలోచిస్తున్నారు. నేను మాస్టర్ సర్వశక్తివంతుడిని కానీ శక్తులు ఏమీ పని చేయటం లేదు ఏమిటి అని ఆలోచిస్తున్నారు. దాసీల ఆజ్ఞను దాసీలు పాటిస్తారా లేక యజమాని ఆజ్ఞను దాసీలు పాటిస్తారా? తిరిగి ముఖం ఎలా అయిపోతుంది? బలహీన శరీరం గలవారి ముఖం సన్నగా ఉంటుంది, ఎందుకంటే వారికి రక్తం ఉండక శక్తి ఉండదు. అదేవిధంగా ఇక్కడ బలహీన ఆత్మ ఉదాసీనంగా అయిపోతుంది. జ్ఞానం కూడా వింటారు, సేవ కూడా చేస్తారు కానీ ఉదాసీన రూపంతో. సంతోషం అనే శక్తి, సర్వ ప్రాప్తులు అనే శక్తి సమాప్తం అయిపోతాయి. దాసీలు సదా ఉదాసీనంగానే ఉంటారు. దాసీ ఆత్మకి మరో విషయం నవ్వించేదిగా ఉంటుంది, అది ఏమిటి? చిన్న విషయాలలోనే అయోమయం అయిపోయాం అంటారు. కళ్ళకి దృష్టి తగ్గిపోతే ఒకే వస్తువు రెండుగా లేదా మూడు వస్తువులుగా కనిపిస్తాయి కదా అప్పుడు వారు ఇదా, అదా అని అయోమయం అయిపోతారు. అదేవిధంగా బలహీన ఆత్మలు ఒకే మార్గానికి

Created by Universal Document Converter

బదులు వేరొక మార్గాన్ని కూడా చూస్తారు. ఒకే శ్రీమతంతో పాటు ఇతర మతాలు కూడా కనిపిస్తాయి. అప్పుడు ఇది చేద్దామా! అది చేద్దామా అని ఆలోచిస్తారు. ఇది యదార్థమా, అది యథార్థమా అనుకుంటారు. ఒకే మార్గం లేదా ఒకే మతం అయినప్పుడు ఇది చేద్దామా, అది చేద్దామా, ఏమి చేద్దాం అనే ప్రశ్నలే ఉండవు. స్వయమే రెండింటిని తయారు చేసుకున్నారు కనుక ఎందుకు అయోమయం అవ్వరు, ఎందుకు సందిగ్ధపడరు? ఈ విచిత్ర పరిస్థితిని చూసి బాప్‌దాదా నవ్వుకుంటున్నారు. ఆసనంపై స్థితులై ఉండండి అని బాప్‌దాదా చెప్తున్నారు. కానీ అల్లరి పిల్లల్లా మాటిమాటికీ తిరుగుతూ ఉండే అభ్యాసిగా అయిపోతున్నారు, మరలా మాయ వచ్చింది అని చెప్తున్నారు. అయోమయం అవ్వడానికి ఏ ఆధారం లేనేలేదు. కానీ వ్యర్థ లేదా బలహీన సంకల్పాలను ఆధారం చేసుకుంటున్నారు. వ్యర్థ లేదా బలహీన ఆధారం అయితే ఫలితం ఏమవు తుంది? చిక్కుకుపోతారు లేదా తగుల్కుంటారు లేదా క్రిందకి పడిపోతారు. ఆ తర్వాత మరలా అరుస్తారు - నేను నీవాడిని, నీవు నాకు శక్తినివ్వు అని. ఆసనంపై స్థితులై ఉంటే జ్ఞాన సూర్యుని శక్తి కిరణాలు మీ ఆసనానికి ఛత్రచ్ఛాయగా స్వతహాగా మరియు సహజంగా ఉంటాయి. ఆసనం నుండి క్రిందకి దిగిపోయి వ్యర్థ లేదా బలహీన సంకల్పాల గోడను అడ్డుగా పెడుతున్నారు. వ్యర్థ సంకల్పం అనేది ఒక్కటే రాదు. ఒక్క సెకనులో ఒకటి నుండి అనేకం ఉత్పన్నం అయిపోతాయి. అవన్నీ అనేక ఇటుకలుగా కలిసి గోడగా అయిపోతున్నాయి. అందువలన జ్ఞాన సూర్యుని శక్తి కిరణాలు ప్రసరించటం లేదు. ఆ తర్వాత మరలా సహాయం లభించటం లేదు, శక్తి రావటం లేదు, సంతోషం రావటం లేదు, యోగం కుదరటం లేదు అని అంటున్నారు. అసలు అవి ఎలా రాగలవు? పాతవారు, క్రొత్తవారు ఈ ఆటను ఆడుతుంటే అది చూసి బాప్‌దాదా నవ్వుకుంటున్నారు. ఒక్క సెకను యొక్క విషయాన్ని ఇంత కష్టంగా ఎందుకు చేసుకున్నారు? ఒకే మార్గం, ఒకే మతాన్ని వదిలేసి మన్మతాన్ని లేదా పరమతాన్ని ఎందుకు కలుపుతున్నారు? ఇలా జరుగుతూనే ఉంటుంది, ఇది అవుతూనే ఉంటుంది... ఇదే మీ బలహీనతతో తయారు చేసుకున్న మార్గం. ఈ మార్గాలను తయారు చేసుకున్నది స్వయమే మరియు ఈ మార్గాలలో గిరగిరా తిరిగే ఆట ఆడుకునేది స్వయమే. గమ్యం నుండి దూరం అయిపోతున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారు? మేము చేయటం లేదు, అలా జరిగిపోతుంది అంటారా? జరిగేది కూడా ఎందుకు జరుగుతుంది? రోగం ఎందుకు వస్తుంది? పత్యం సరిగ్గా చేయకపోవటం వలన లేదా బలహీనత వలన. కాదు అదే వచ్చేస్తుంది అంటారా? కనుక బలహీనం అవ్వకండి మరియు మర్యాదలు అనే పత్యం నుండి, రేఖ నుండి బయటకు రాకండి. ఇప్పటి వరకు ఈ ఆటే ఆడుకోవచ్చా? విశ్వకళ్యాణం యొక్క భాద్యతాదారులు మీరు, ఇంత పెద్ద వృత్తి గల మీరు ఇలా చిన్నపిల్లల ఆట ఎంత వరకు ఆడుకుంటారు? శాంతిదూతలు ఇక వచ్చేస్తారు అంటూ విశ్వం మీ గురించి ఎదురుచూస్తుంది. మా దేవీలు మాకు శాంతి ఆశీర్వాదం ఇవ్వడానికి, కృప చూపించడానికి వచ్చేస్తున్నారు అనుకుంటూ గట్టిగా అరుస్తూ గంటలు కొడుతున్నారు. ఒకొక్కసారి నగాధా కూడా వాయిస్తున్నారు. రండి! రారండి! అంటూ పిలుస్తున్నారు. అటువంటి దేవాత్మలు ఇంకా బాల్యపు ఆటల్లోనే ఉంటే వారి పిలుపు వినేదెలా? అందువలన పిలుపు వినండి మరియు ఉపకారం చేయండి. ఏమి చేయాలో అర్థమైందా! మంచిది. బాబా కూడా సమయం యొక్క ధ్యాస ఉంచుకుంటారు, మీరైతే ఉంచుకోరు. ఈవిధమైన సదా శ్రేష్ఠ తెలివైనవారికి, సదా ఒకే మతం మరియు ఒకే మార్గంలో నడిచేవారికి, ఏకీరస స్థితిలో స్థితులయ్యే


Created by Universal Document Converter

వారికి, సదా సెకను యొక్క అధికారాన్ని స్మృతిలో ఉంచుకుని సమర్ధ ఆత్మగా ఉండేవారికి, వ్యర్ధసంకల్పాల ఆటను సమాప్తి చేసి విశ్వ కళ్యాణం చేసే శ్రేష్ఠ సేవాధారులకు, ఇటువంటి మహానాత్మలు నుండి కాబోయే దేవాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణుల ప్రపంచం - నిశ్చింత..... 7-5-83

నిశ్చింతా చక్రవర్తిగా తయారుచేసేవారు సదా సుఖదాత శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు నిశ్చింతా చక్రవర్తి తన యొక్క మాస్టర్ నిశ్చింతాచక్రవర్తులతో కలుసుకోవటానికి వచ్చారు. ఇది సంగమయుగీ నిశ్చింతా చక్రవర్తుల యొక్క సభ చక్రవర్తిత్వంతోనే భవిష్య ప్రాలబ్ధం లభిస్తుంది. బాప్‌దాదా చూస్తున్నారు. పిల్లలందరూ నిశ్చింతా చక్రవర్తులు. సంకల్పంలో కూడా చింత అంటే దు:ఖం యొక్క అల రాకూడదు. అలా అయ్యారా? నిశ్చింతా చక్రవర్తులు సదా సుఖం యొక్క శయ్యపై సుఖమయ సంసారంలో స్వయాన్ని అనుభవం చేసుకుంటు న్నారా? బ్రాహ్మణుల ప్రపంచంలో లేదా బ్రాహ్మణజీవితంలో దు:ఖం యొక్క నామరూపాలు ఉండవు. ఎందుకంటే బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి వస్తువు లేదు. అప్రాప్తి దు:ఖానికి కారణం. ప్రాప్తి సుఖానికి సాధనం. సర్వప్రాప్తి స్వరూపులు అంటే సుఖస్వరూపులు. ఈవిధంగా సదా సుఖస్వరూపులుగా అయ్యారా? సుఖ సాధనాలు, సంబంధం మరియు సంపద ఇవే విశేషమైనవి అని ఆలోచిస్తున్నారా? అవినాశీ సుఖం మరియు సంబంధం లభించింది కదా! సంబంధంలో కూడా ఏదోఒక సంబంధం లోపం ఉంటే దు:ఖం వస్తుంది. బ్రాహ్మణ సంసారంలో సర్వ సంబంధాల తోడు అవినాశి. ఏ ఒక్క సంబంధం అయినా లోపం ఉందా? సర్వ సంబంధాలు అవినాశీగా ఉంటే దు:ఖం యొక్క అల ఎలా వస్తుంది? సంపదలో కూడా సర్వఖజానాలు లేదా సర్వ సంపదలలో శ్రేష్ఠ ఖజానా జ్ఞాన ఖజానా. దీని ద్వారా సర్వధనాలు స్వతహాగానే ప్రాప్తిస్తాయి. సంపద, సంబంధం అన్నీ లభిస్తే ఇక నిశ్చింత సంసారం, సదా సుఖసాగరుని పిల్లల నుండి యజమానులు అంటే చక్రవర్తులు. చక్రవర్తులుగా అయ్యారా లేక ఇప్పుడు అవ్వాలా? బాప్‌దాదా పిల్లల దు:ఖం యొక్క విషయాలు విని మరియు చూసి ఏమి ఆలోచిస్తున్నారు? సుఖసాగరుని పిల్లలు, నిశ్చింత చక్రవర్తులు, మరలా దు:ఖం యొక్క అలజడి ఎక్కడ నుండి వస్తుంది? అంటే తప్పక సుఖసాగరం యొక్క పరిధి నుండి బయటకి వెళ్ళినట్లే. ఏదో ఒక కృత్రిమమైన ఆకర్షణ లేదా నకిలీ రూపానికి ఆకర్షితం అయిపోతున్నారు. కల్పపూర్వపు స్మృతిచిహ్నా కథల రూపంలో చూపిస్తారు కదా? సీత ఆకర్షితం అయిపోతుంది మరియు మర్యాద అనే రేఖ నుండి అంటే సుఖసాగరం యొక్క పరిధి దాటింది. అప్పుడు ఎక్కడకు చేరుకుంది? శోకవాటికలోకి. పరిధిలో ఉంటే అడవిలో ఉన్నా కానీ సుఖంగా ఉండేది. త్యాగంలో కూడా భాగ్యం ఉండేది. గ్రుడ్డిగవ్వ లేకుండా చక్రవర్తిత్వం లభిస్తుంది. బికారీ జీవితంలో కూడా రాజా జీవితం. అలా అనుభవం ఉంది కదా? ప్రపంచానికి అతీతంగా మధువనం వస్తే ఏమి అనుభవం చేసుకుంటారు? చిన్న స్థానంలో కోనలోకి వచ్చారు కానీ వస్తూనే సత్యయుగీ స్వర్గం కంటే శ్రేష్ఠ ప్రపంచంలోకి వచ్చాం అని. అంటే అడవిలో కూడా సుఖాన్ని అనుభవం చేసుకుంటున్నారు కదా? ప్రపంచమే మారిపోయింది. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కదా? అలాగే బ్రాహ్మణ ఆత్మలు ఎక్కడ ఉన్నా కానీ దు:ఖం యొక్క వాయుమండలంలో కూడా కమలపుష్ప


Created by Universal Document Converter

వారికి, సదా సెకను యొక్క అధికారాన్ని స్మృతిలో ఉంచుకుని సమర్ధ ఆత్మగా ఉండేవారికి, వ్యర్ధసంకల్పాల ఆటను సమాప్తి చేసి విశ్వ కళ్యాణం చేసే శ్రేష్ట సేవాధారులకు, ఇటువంటి మహానాత్మలు నుండి కాబోయే దేవాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణుల ప్రపంచం - నిశ్చింత ..... 7-5-83

నిశ్చింతా చక్రవర్తిగా తయారుచేసేవారు సదా సుఖదాత శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు నిశ్చింతా చక్రవర్తి తన యొక్క మాస్టర్ నిశ్చింతాచక్రవర్తులతో కలుసుకోవటానికి వచ్చారు. ఇది సంగమయుగీ నిశ్చింతా చక్రవర్తుల యొక్క సభ చక్రవర్తిత్వంతోనే భవిష్య ప్రాలబ్ధం లభిస్తుంది. బాప్‌దాదా చూస్తున్నారు. పిల్లలందరూ నిశ్చింతా చక్రవర్తులు. సంకల్పంలో కూడా చింత అంటే దు:ఖం యొక్క అల రాకూడదు. అలా అయ్యారా? నిశ్చింతా చక్రవర్తులు సదా సుఖం యొక్క శయ్యపై సుఖమయ సంసారంలో స్వయాన్ని అనుభవం చేసుకుంటు న్నారా? బ్రాహ్మణుల ప్రపంచంలో లేదా బ్రాహ్మణజీవితంలో దు:ఖం యొక్క నామరూపాలు ఉండవు. ఎందుకంటే బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి వస్తువు లేదు. అప్రాప్తి దు:ఖానికి కారణం. ప్రాప్తి సుఖానికి సాధనం. సర్వప్రాప్తి స్వరూపులు అంటే సుఖస్వరూపులు. ఈవిధంగా సదా సుఖస్వరూపులుగా అయ్యారా? సుఖ సాధనాలు, సంబంధం మరియు సంపద ఇవే విశేషమైనవి అని ఆలోచిస్తున్నారా? అవినాశీ సుఖం మరియు సంబంధం లభించింది కదా! సంబంధంలో కూడా ఏదోఒక సంబంధం లోపం ఉంటే దు:ఖం వస్తుంది. బ్రాహ్మణ సంసారంలో సర్వ సంబంధాల తోడు అవినాశి. ఏ ఒక్క సంబంధం అయినా లోపం ఉందా? సర్వ సంబంధాలు అవినాశీగా ఉంటే దు:ఖం యొక్క అల ఎలా వస్తుంది? సంపదలో కూడా సర్వఖజానాలు లేదా సర్వ సంపదలలో శ్రేష్ట ఖజానా జ్ఞాన ఖజానా. దీని ద్వారా సర్వధనాలు స్వతహాగానే ప్రాప్తిస్తాయి. సంపద, సంబంధం అన్నీ లభిస్తే ఇక నిశ్చింత సంసారం, సదా సుఖసాగరుని పిల్లల నుండి యజమానులు అంటే చక్రవర్తులు. చక్రవర్తులుగా అయ్యారా లేక ఇప్పుడు అవ్వాలా? బాప్‌దాదా పిల్లల దు:ఖం యొక్క విషయాలు విని మరియు చూసి ఏమి ఆలోచిస్తున్నారు? సుఖసాగరుని పిల్లలు, నిశ్చింత చక్రవర్తులు, మరలా దు:ఖం యొక్క అలజడి ఎక్కడ నుండి వస్తుంది? అంటే తప్పక సుఖసాగరం యొక్క పరిధి నుండి బయటకి వెళ్ళినట్లే. ఏదో ఒక కృత్రిమమైన ఆకర్షణ లేదా నకిలీ రూపానికి ఆకర్షితం అయిపోతున్నారు. కల్పపూర్వపు స్మృతిచిహ్నా కథల రూపంలో చూపిస్తారు కదా? సీత ఆకర్షితం అయిపోతుంది మరియు మర్యాద అనే రేఖ నుండి అంటే సుఖసాగరం యొక్క పరిధి దాటింది. అప్పుడు ఎక్కడకు చేరుకుంది? శోకవాటికలోకి. పరిధిలో ఉంటే అడవిలో ఉన్నా కానీ సుఖంగా ఉండేది. త్యాగంలో కూడా భాగ్యం ఉండేది. గ్రుడ్డిగవ్వ లేకుండా చక్రవర్తిత్వం లభిస్తుంది. బికారీ జీవితంలో కూడా రాజా జీవితం. అలా అనుభవం ఉంది కదా? ప్రపంచానికి అతీతంగా మధువనం వస్తే ఏమి అనుభవం చేసుకుంటారు? చిన్న స్థానంలో కోనలోకి వచ్చారు కానీ వస్తూనే సత్యయుగీ స్వర్గం కంటే శ్రేష్ట ప్రపంచంలోకి వచ్చాం అని. అంటే అడవిలో కూడా సుఖాన్ని అనుభవం చేసుకుంటున్నారు కదా? ప్రపంచమే మారిపోయింది. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కదా? అలాగే బ్రాహ్మణ ఆత్మలు ఎక్కడ ఉన్నా కానీ దు:ఖం యొక్క వాయుమండలంలో కూడా కమలపుష్ప


Created by Universal Document Converter

సమానంగా ఉండాలి. దు:ఖానికి అతీతంగా నిశ్చింత చక్రవర్తులుగా ఉండాలి. తనువు యొక్క రోగం ద్వారా దు:ఖం లేదా మనస్సులో వ్యర్ధ అలజడి ద్వారా దు:ఖం, వినాశీ ధనం లేదు అనే దు:ఖం, స్వయం యొక్క బలహీన స్వభావ సంస్కారాలు లేదా ఇతరుల స్వభావ సంస్కారాల ద్వారా దు:ఖం యొక్క వాయుమండలం లేదా తరంగాల ద్వారా దు:ఖం, సంబంధ సంప్రదింపుల ఆధారంగా దు:ఖం తమవైపుకి లాగుతాయి. కానీ అతీతమైనవారు కదా! సంసారం మారిపోయింది అంటే సంస్కారం కూడా మారిపోవాలి. స్వభావం మారిపోయింది కాబట్టి సుఖమయ సంసారంలోని వారిగా అయ్యారు. బికారీగా అయిపోయారు అంటే దేహం అనే ఇల్లు కూడా మీది కాదు. బికారీగా అయిపోయారు కదా! కానీ బాబా యొక్క సర్వఖజానాలకు యజమానిగా కూడా అయ్యారు. స్వరాజ్యాధికారిగా కూడా అయ్యారు. ఇటువంటి నషా లేదా సంతోషం ఉంటుందా? వారినే అంటారు నిశ్చింత చక్రవర్తులు అని. అందరూ చక్రవర్తులే కూర్చున్నారు కదా? చక్రవర్తిత్వం బాగా నడుస్తుందా? రాజ్యకార్యకర్తలు అందరూ ఆజ్ఞలో నడుస్తున్నారా? ఏదీ కూడా చక్రవర్తులైన మిమ్మల్ని మోసం చేయటం లేదు కదా? అందరూ అలాగే అలాగే అని అంటున్నారా? మీ రాజ్యసభ పెట్టుకున్నారా? రాజులు సభ పెట్టుకుంటారు కదా అందరూ యధార్ధంగా పని చేస్తున్నారా లేదా అని. ఖజానాలతో భండారా నిండుగా ఉందా? మీ భండారా ఎంత నిండుగా ఉంది? అంటే సదా మహాదానిగా అయ్యి దానం ఇచ్చినా కానీ తరగని భండారా. పరిశీలించుకున్నారా? బ్రహ్మాకుమార్‌గా అయిపోయాము, యోగిగా అయిపోయాము అనే సోమరితనం యొక్క నషాలో పరిశీలన మర్చిపోలేదు కదా? సదా మీ రాజ్యాన్ని పరిశీలించుకోండి. అర్ధమయ్యిందా? పరిశీలించుకోవటం అయితే వస్తుంది కదా! ఎక్కువగా పాతవారు. అనుభవీల సంఘటన కదా! అనుభవీ అంటే శక్తి ఉన్నవారు. ఏ శక్తి? స్వరాజ్యం యొక్క శక్తి. అటువంటి శక్తి కలవారే కదా? ఈ రోజయితే ఇప్పుడొచ్చారు. పరిశీలన చేసుకోవటానికి మేము మంచి చక్రవర్తులనే సర్టిఫికెట్ తీసుకోవటానికి నామధారి రాజులా? లేక కార్యం చేసే రాజులా. ఏ సర్టిఫికెట్ తీసుకుని వెళ్తారు? ఇవన్నీ అద్దాల మహల్‌లో మీరు చూస్తారు. అర్ధమయ్యిందా?

సదా సుఖ సంసారంలో ఉండేవారికి, నిశ్చింత చక్రవర్తులకి, సదా రాజ్యాధికారి సమర్ధ ఆత్మలకి, సదా సర్వ దు:ఖాల నుండి అతీతంగా సుఖదాత బాబాకి ప్రియంగా ఉండేవారికి, అనుభవీ శక్తి ఉన్న శ్రేష్టాత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణజీవితానికి శృంగారం - స్మృతి, వృత్తి మరియు దృష్టి యొక్కస్వచ్ఛత..... 9-5-83

స్వచ్ఛంగా, పవిత్రంగా, శ్రేష్టంగా లేదా పూజ్యులుగా తయారుచేసే పరమ పవిత్రుడైన అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా బ్రాహ్మణ పిల్లలందరి యొక్క శ్రేష్ట కర్మ యొక్క రేఖను చూస్తున్నారు. ఈ కర్మ రేఖ ద్వారానే వర్తమానం మరియు భవిష్య అదృష్టరేఖ గీయబడుతుంది. బ్రాహ్మణులందరి కర్మ రేఖ లేదా కర్మల కథ లేదా కర్మల ఖాతాను చూస్తున్నారు. భాగ్యవిధాత తండ్రి, కర్మలగుహ్యగతి జ్ఞాత అయిన తండ్రికి స్వయంగా వారసత్వానికి అధికారులైన పిల్లలు మరియు స్వయం విధాత

Created by Universal Document Converter

సమానంగా ఉండాలి. దు:ఖానికి అతీతంగా నిశ్చింత చక్రవర్తులుగా ఉండాలి. తనువు యొక్క రోగం ద్వారా దు:ఖం లేదా మనస్సులో వ్యర్ధ అలజడి ద్వారా దు:ఖం, వినాశీ ధనం లేదు అనే దు:ఖం, స్వయం యొక్క బలహీన స్వభావ సంస్కారాలు లేదా ఇతరుల స్వభావ సంస్కారాల ద్వారా దు:ఖం యొక్క వాయుమండలం లేదా తరంగాల ద్వారా దు:ఖం, సంబంధ సంప్రదింపుల ఆధారంగా దు:ఖం తమవైపుకి లాగుతాయి. కానీ అతీతమైనవారు కదా! సంసారం మారిపోయింది అంటే సంస్కారం కూడా మారిపోవాలి. స్వభావం మారిపోయింది కాబట్టి సుఖమయ సంసారంలోని వారిగా అయ్యారు. బికారీగా అయిపోయారు అంటే దేహం అనే ఇల్లు కూడా మీది కాదు. బికారీగా అయిపోయారు కదా! కానీ బాబా యొక్క సర్వఖజానాలకు యజమానిగా కూడా అయ్యారు. స్వరాజ్యాధికారిగా కూడా అయ్యారు. ఇటువంటి నషా లేదా సంతోషం ఉంటుందా? వారినే అంటారు నిశ్చింత చక్రవర్తులు అని. అందరూ చక్రవర్తులే కూర్చున్నారు కదా? చక్రవర్తిత్వం బాగా నడుస్తుందా? రాజ్యకార్యకర్తలు అందరూ ఆజ్ఞలో నడుస్తున్నారా? ఏదీ కూడా చక్రవర్తులైన మిమ్మల్ని మోసం చేయటం లేదు కదా? అందరూ అలాగే అలాగే అని అంటున్నారా? మీ రాజ్యసభ పెట్టుకున్నారా? రాజులు సభ పెట్టుకుంటారు కదా అందరూ యధార్ధంగా పని చేస్తున్నారా లేదా అని. ఖజానాలతో భండారా నిండుగా ఉందా? మీ భండారా ఎంత నిండుగా ఉంది? అంటే సదా మహాదానిగా అయ్యి దానం ఇచ్చినా కానీ తరగని భండారా. పరిశీలించుకున్నారా? బ్రహ్మాకుమార్‌గా అయిపోయాము, యోగిగా అయిపోయాము అనే సోమరితనం యొక్క నషాలో పరిశీలన మర్చిపోలేదు కదా? సదా మీ రాజ్యాన్ని పరిశీలించుకోండి. అర్ధమయ్యిందా? పరిశీలించుకోవటం అయితే వస్తుంది కదా! ఎక్కువగా పాతవారు. అనుభవీల సంఘటన కదా! అనుభవీ అంటే శక్తి ఉన్నవారు. ఏ శక్తి? స్వరాజ్యం యొక్క శక్తి. అటువంటి శక్తి కలవారే కదా? ఈ రోజయితే ఇప్పుడొచ్చారు. పరిశీలన చేసుకోవటానికి మేము మంచి చక్రవర్తులనే సర్టిఫికెట్ తీసుకోవటానికి నామధారి రాజులా? లేక కార్యం చేసే రాజులా. ఏ సర్టిఫికెట్ తీసుకుని వెళ్తారు? ఇవన్నీ అద్దాల మహల్‌లో మీరు చూస్తారు. అర్ధమయ్యిందా?

సదా సుఖ సంసారంలో ఉండేవారికి, నిశ్చింత చక్రవర్తులకి, సదా రాజ్యాధికారి సమర్ధ ఆత్మలకి, సదా సర్వ దు:ఖాల నుండి అతీతంగా సుఖదాత బాబాకి ప్రియంగా ఉండేవారికి, అనుభవీ శక్తి ఉన్న శ్రేష్టాత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణజీవితానికి శృంగారం - స్మృతి, వృత్తి మరియు దృష్టి యొక్కస్వచ్ఛత..... 9-5-83

స్వచ్ఛంగా, పవిత్రంగా, శ్రేష్టంగా లేదా పూజ్యులుగా తయారుచేసే పరమ పవిత్రుడైన అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా బ్రాహ్మణ పిల్లలందరి యొక్క శ్రేష్ట కర్మ యొక్క రేఖను చూస్తున్నారు. ఈ కర్మ రేఖ ద్వారానే వర్తమానం మరియు భవిష్య అదృష్టరేఖ గీయబడుతుంది. బ్రాహ్మణులందరి కర్మ రేఖ లేదా కర్మల కథ లేదా కర్మల ఖాతాను చూస్తున్నారు. భాగ్యవిధాత తండ్రి, కర్మలగుహ్యగతి జ్ఞాత అయిన తండ్రికి స్వయంగా వారసత్వానికి అధికారులైన పిల్లలు మరియు స్వయం విధాత

Created by Universal Document Converter

బాప్‌దాదా పిల్లలందరికీ స్వర్ణిమ అవకాశం ఇచ్చారు. అందువలన ఎవరు ఎంత భాగ్యం తయారు చేసుకోవాలనుకంటే ఎంత సర్వ ప్రాప్తి స్వరూపంగా అవ్వాలంటే అంత తయారు చేసుకునే సంపూర్ణ అధికారం ప్రతి ఒక్కరికీ ఉంది. అధికారం ఇవ్వటంలో నెంబర్ లేదు. స్వతంత్రం ఉంది. మరియు డ్రామానుసారంగా వరదాని సమయం యొక్క సహయోగం కూడా ఉంది. అది కూడా అందరికీ సమానం. ఇంత స్వర్ణిమ అవకాశం లభిస్తున్నా కానీ బేహద్ ప్రాప్తిని కూడా నెంబర్‌వారిగా హద్దులోకి తీసుకువచ్చేస్తున్నారు. బాబా బేహద్, వారసత్వం బేహద్, అధికారం కూడా బేహద్. కానీ తీసుకునేవారు నెంబర్‌వారీగా ఎందుకు అవుతున్నారు? దీనికి సంక్షిప్తంలో రెండు కారణాలున్నాయి. 1. బుద్ధిలో స్వచ్ఛత లేదు. బుద్ధి స్పష్టంగా లేదు. 2. ప్రతి అడుగులో సావధానం లేదు. ఈ రెండు కారణాల వల్ల నెంబర్‌వారీగా అయిపోతున్నారు. ముఖ్య విషయం స్వచ్ఛత. దీనినే పవిత్రత లేదా మొదటి వికారంపై విజయం అని అంటారు. బ్రాహ్మణ జీవితంలోకి వచ్చారు. అంటే బ్రాహ్మణజీవితం ముఖ్య ఆధారం అయినా, నవీనత అయినా, అలౌకికత అయినా, జీవితానికి అలంకరణ అయినా కానీ అది పవిత్రత. బ్రాహ్మణజీవితం యొక్క ప్రతిజ్ఞయే - కామజీత్‌లుగా అవ్వటం. ఈ అసంభవాన్ని సంభవం చేసి చూపించటమే శ్రేష్టజ్ఞానం మరియు శ్రేష్ట జ్ఞానం యొక్క దాతకు గుర్తు. ఎలాగైతే నామధారి బ్రాహ్మణులకి గుర్తుగా జంధ్యం మరియు పిలక చూపిస్తారో అలాగే సత్యమైన బ్రాహ్మణులకు గుర్తు పవిత్రత మరియు మర్యాదలు. జన్మ లేదా జీవిత గుర్తుని సదా జాగ్రత్తగా ఉంచుకోవాలి. పవిత్రతకి మొదటి ఆధార పాయింట్ - స్మృతి యొక్క పవిత్రత. నేను ఆత్మని అని కాదు, నేను శ్రేష్ట పవిత్ర ఆత్మని అని అనుకోవాలి. ఆత్మ అనే మాటయితే అందరూ చెప్తారు. కానీ బ్రాహ్మణాత్మ సదా ఇదే అంటారు - నేను శుద్ధ పవిత్రాత్మను, శ్రేష్టాత్మను, పూజ్యాత్మను, విశేషాత్మను. ఇదే స్మృతి యొక్క పవిత్రతకు ఆధారం. ఈ మొదటి ఆధారం గట్టిగా చేసుకుంటారా? ఈ వృత్తి సదా స్మృతిలో ఉంటుందా? ఎటువంటి వృత్తియో అటువంటి కర్మ స్వతహాగానే జరుగుతుంది. మొదట స్మృతి యొక్క స్వచ్ఛత కావాలి. దాని తర్వాత వృత్తి మరియు దృష్టి, ఎప్పుడైతే స్మృతిలో పవిత్రత వస్తుందో అంటే నేను పూజ్యాత్మను అనుకుంటే వారి విశేష మహిమ ఏమిటి? సంపూర్ణ నిర్వికారి, సర్వగుణసంపన్నులు, పదహారు కళా సంపూర్ణులు. ఇవి పూజ్యాత్మ యొక్క లక్షణాలు. వారు స్వతహాగానే స్వయాన్ని సర్వులను ఏ దృష్టితో చూస్తారు? అలౌకిక పరివారం అయినా లౌకిక పరివారం అయినా, లౌకిక స్మృతిలో ఉండే ఆత్మలయినా అందరి పట్ల పరమపూజ్యాత్మలు లేదా పూజ్యులుగా తయారుచేయాలి అనే దృష్టితో చూడాలి. పూజ్యాత్మల పట్లయినా కానీ ఒకవేళ ఏదైనా అపవిత్ర దృష్టి వస్తుంది అంటే స్మృతి యొక్క పునాది బలహీనంగా ఉన్నట్లు. ఇది మహా మహా పాపం. ఏ పూజ్యాత్మ పట్ల అయినా అపవిత్రత అంటే దైహిక దృష్టి వెళ్తుందంటే ఈ సేవాధారి చాలా మంచివారు, ఈ శిక్షకులు మంచివారు, కానీ ఆ మంచి ఏమిటి? మంచిది ఉన్నత స్మృతి మరియు ఉన్నత దృష్టి ఉండటం. ఆ ఉన్నతం లేకపోతే మంచిది ఏమిటి? ఇది కూడా బంగారు జింక యొక్క రూపం. అది సేవ కాదు. సహయోగం కాదు. కానీ స్వయాన్ని మరియు సర్వులను వియోగిగా చేయటానికి ఆధారం. ఇది మాటిమాటికీ ధ్యాసలో ఉంచుకోండి.

బాబా ద్వారా నిమిత్తమైన శిక్షకులు లేదా సేవా సహయోగిగా అయిన ఆత్మలు అక్కయ్య అయినా లేక అన్నయ్య కానీ సేవాధారి ఆత్మల సేవ యొక్క ముఖ్య లక్షణం త్యాగం మరియు


Created by Universal Document Converter

తపస్సు. ఈ లక్షణం ఆధారంగా త్యాగి మరియు తపస్వి అనే దృష్టి ఉంచుకోండి కానీ దైహిక దృష్టి కాదు. శ్రేష్ఠ పరివారం కనుక శ్రేష్ఠ దృష్టి ఉంచుకోండి. ఎందుకంటే ఈ మహాపాపం ఎప్పుడూ ప్రాప్తి స్వరూపం యొక్క అనుభవం చేసుకోనివ్వదు. అందువలన సదా ఇదే స్మృతిలో ఉంచుకోండి. పూజ్యాత్మలు బదులు పాపాత్మలుగా అవ్వద్దు. ఈ ఒక్క వికారం ద్వారా మిగిలిన వికారాలన్నీ స్వతహాగానే ఉత్పన్నమవుతాయి. మనం అనుకున్న కోరిక పూర్తి కాకపోతే క్రోధం కూడా వచ్చేస్తుంది. అందువలన ఈ విషయాన్ని తేలికగా భావించవద్దు. దీనిలో సోమరిగా అవ్వకండి. బయటకి శుభ సంబంధం, సేవా సంబంధం అనే రాయల్ రూపం యొక్క పాపాన్ని పెంచుకోకండి. ఈ పాపానికి ఎవరు దోషులుగా అయినా కానీ ఇతరులను దోషిగా చేసి స్వయం సోమరితనంగా అవ్వద్దు. నేను దోషిని అని ఎప్పటి వరకూ ఈ జాగ్రత్త ఉంచుకోరో అప్పటి వరకూ ఈ మహాపాపం నుండి ముక్తి అవ్వలేరు. ఏ రకమైన మనసా సంకల్పం లేదా మాట లేదా సంప్రదింపులు అయినా విశేషంగా ఎవరి వైపు అయినా వంగటం అంటే అది తగుల్పాటుకు గుర్తు. ఇంకేమీ చేయటం లేదు. కేవలం మాట్లాడుతున్నారు అంతే ఈ విషయం కూడా తగుల్పాటు యొక్క శాతమే. సేవా సహయోగి వైపు విశేషంగా లోబడి ఉంటే అది కూడా తగుల్పాటు. ఎప్పుడైనా ఏదైనా సైగ లభిస్తే దాన్ని ఆ సైగతోనే సమాప్తి చేసుకోవాలి. ఇంకా మొండిగా దానిని రుజువు చేయటానికి ప్రయత్నిస్తున్నారు అంటే మీ పాపాన్ని మీరే స్పష్టం చేసుకుంటున్నట్లు. ఆ విషయం యొక్క రుజువు కాదు, పాపరేఖను పెంచుకుంటున్నారు. అందువలన విశ్వపరివర్తనా కార్యంలో ఉన్నాం కాబట్టి స్వపరివర్తన చేసుకోవటం తెలివైనవారి పని. ఏమీ చేయలేకపోతే ఏమీ చేయకండి. అంటే స్వపరివర్తన చేసుకుని ఆ విషయం యొక్క నామరూపాలను సమాప్తి చేయండి. ఇది ఎందుకు? అది ఎందుకు? ఇది ఇలా అవుతూనే ఉంటుంది అని అలా అనటం ఉంటే వాయుమండలం అనే అగ్నిలో నూనె వేయటం, విషయాన్ని పెంచటం. అందువలన బిందువు పెట్టేయండి. ఉందా లేదా అనే చర్చలోకి వెళ్ళకండి. కానీ సంకల్పం, మాట మరియు సంప్రదింపుల్లో పరివర్తన తీసుకురండి. ఈ పాపం నుంచి రక్షించుకోవటానికి ఇది విధి. అర్థమయ్యిందా? బ్రాహ్మణ పరివారంలో ఈ సంస్కారం నామమాత్రంగా కూడా ఉండకూడదు. క్రోధం యొక్క మహాభూతం గురించి మరలా చెప్తాను.

ఇవి విశేషంగా ధ్యాస ఉంచుకోవలసిన విషయాలు. ఎవరైతే వచ్చారో వారు విశేషంగా బలం నింపుకోవటానికి వచ్చారు కదా! ఏ బలహీన సంస్కారం అయినా సదాకాలికంగా సమాప్తి చేసుకోవటానికి వచ్చారు. అందువలన బలహీన సంస్కారాల యొక్క సమాప్తి సమారోహం చేసుకుని వెళ్ళాలి. ఈ సమారోహం జరుపుకుంటారు కదా! విశేషంగా పాతవారి గ్రూపు కదా! మీరు ఈ సమారోహం జరుపుకున్నప్పుడు పాతవారు కూడా ఉత్సాహ ఉల్లాసాలలోకి వస్తారు. ప్రతి సంవత్సరం ఈ సమారోహం జరుపుకునే విధంగా ఉండకూడదు. ఒకసారి ఈ సమారోహం మరియు మరలా సంపన్న సమారోహం జరుపుకోవాలి. సదాకాలికంగా సమాప్తి సమారోహం జరుపుకుంటారు కదా! దీనిలో మాతలు కూడా వస్తారు. అధర్ కుమారులు కూడా వస్తారు. కేవలం పాండవులు జరుపుకునేదే కాదు. కుమారీలు, టీచర్స్, అదర్ కుమారులు అందరూ జరుపుకోవాలి. అందరూ కలిసి ఈ సమారోహం జరుపుకోండి. బాగుంది కదా! కుమారీలు శక్తులు కదా! శక్తి రూపం యొక్క సమారోహం జరుపుకోండి. మంచిది.

Created by Universal Document Converter

సదా స్వయం పట్ల శుభచింతకులకి, సదా స్వపరివర్తన కార్యంలో ముందు నేను అనే పాఠంలో నెంబర్‌వన్ వచ్చేవారికి, సదా సంకల్పం, మాట మరియు సంపర్కంలో సర్వుల పట్ల బేహద్ స్మృతి స్వరూపులకి, సదా స్వచ్ఛత మరియు సావధానంలో ఉండేవారికి, పవిత్ర పూజ్య ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## యువకులకు అవ్యక్త బాప్‌దాదా యొక్క సందేశం ...... 11-5-83

సదా దయాహృదయులు, దయాసాగరుడు అయిన అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు

ఈరోజు బాప్‌దాదా హంసాసనాధికారి పవిత్ర హంసల యొక్క సభను చూస్తున్నారు. ప్రతీ ఒక్క శ్రేష్ఠాత్మ పవిత్ర హంస అంటే సదా ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అనే సంలగ్నతతో నిమగ్నమయ్యే ఆత్మలు. ఈ స్థితియే హంసాసనం. ఇటువంటి పవిత్రహంసలను చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ పవిత్రహంస. జ్ఞానీ యోగీ ఆత్మ. విశ్వకళ్యాణకారి. ప్రతీ ఒక్కరి హృదయంలోనూ మనోభిరాముడైన బాబా యొక్క స్మృతి నిండి ఉంది. ప్రతీ ఒక్కరూ తమ వర్తమానం మరియు భవిష్యత్తు తయారు చేసుకోవటంలో సంలగ్నతతో నిమగ్నం అయ్యి ఉన్నారు. ఇటువంటి శ్రేష్ఠ సంఘటనను కల్పమంతటిలో సంగమయుగంలో తప్ప మరెప్పుడూ చూడలేరు. ఒకే పరివారం, ఒకే సంలగ్నత, ఒకే లక్ష్యం ఇలా మరలా ఎప్పుడైనా చూస్తారా? బాప్‌దాదాకి కూడా పిల్లలంటే గారం. ఇంత పెద్ద పరివారం లేదా సంఘటన మరియు ప్రతీ ఒక్కరూ శ్రేష్ఠ తండ్రికి పిల్లలు అందువలన తండ్రి యొక్క వారసత్వానికి అధికారులు. అలా ఇంత మంది అధికారి పిల్లలను చూసి బాబాకి కూడా సంతోషమనిపిస్తుంది. ఈ ఒక్కొక్కరూ కులదీపకులు. విశ్వపరివర్తనకు నిమిత్త ఆత్మలు. ప్రతీ ఒక్కరి మెరిసే సితార విశ్వానికి వెలుగు. ప్రతీ ఒక్కరిలో భాగ్యం యొక్క అవినాశీ రేఖ మస్తకంలో కనిపిస్తుంది. ఇటువంటి శ్రేష్ఠ సంఘటన విశ్వంలో ఒకే మతం, ఒకే రాజ్యం, ఒకే ధర్మం స్థాపన చేసే దృఢ సంకల్పధారులు. బాప్‌దాదా యువకులను చూస్తున్నారు. కుమారులు అయినా, కుమారీలు అయినా కానీ ప్రతి ఒక్కరి మనస్సులో ఇవే ఉత్సాహ ఉల్లాసాలున్నాయి - మేము విశ్వానికి లేదా దేశానికి, సుఖశాంతుల కోసం భ్రమిసున్న ఆత్మలకు అంటే మన అన్నయ్యలకు, అక్కయ్యలకు సుఖం, శాంతి యొక్క అధికారం తప్పక ఇస్తాం అని. మా విశ్వాన్ని తిరిగి సుఖశాంతిమయ సంసారంగా తయారుచేస్తాం అని. ఇదే దృఢ సంకల్పం ఉంది కదా? ఇంత పెద్ద సంఘటన చేయలేరా? శ్రేష్ఠాత్మలు, పవిత్రాత్మలు అంటే పవిత్రతాశక్తి మరియు మాస్టర్ సర్వశక్తివంతులు. అందువలన సర్వ శక్తులూ వెంట ఉన్నాయి. సంఘటనాశక్తి, శాంతిశక్తి, ఒకే మతం యొక్క శక్తి, దృఢ సంకల్పం యొక్క శక్తి ఉన్నాయి మరియు త్రికాలదర్శులు. అందువలన మేము అనేక సార్లు విశ్వ పరివర్తన చేసాం అని తెలుసు. అందువలన కల్పకల్పానికి విజయీలు కనుక ఇప్పుడు కూడా విశ్వపరివర్తనా కార్యంలో విజయం నిశ్చితం అయిపోయి ఉంది. అవుతుందా, అవ్వదా అనే ప్రశ్నయే లేదు. నిశ్చయబుద్ధి విజయీ అని అనుభవం చేసుకుంటున్నారు కదా - సుఖ సంసారం ఇప్పుడు రానున్నదని. విశ్వయజమానులకి విశ్వరాజ్యం నిశ్చింతగా లభిస్తుంది. యువకులు ఏమి చేస్తారు? మీ దేశం యొక్క లేదా విశ్వం యొక్క రాజ్యాధికారులకు


Created by Universal Document Converter

సదా స్వయం పట్ల శుభచింతకులకి, సదా స్వపరివర్తన కార్యంలో ముందు నేను అనే పాఠంలో నెంబర్‌వన్ వచ్చేవారికి, సదా సంకల్పం, మాట మరియు సంపర్కంలో సర్వుల పట్ల బేహద్ స్మృతి స్వరూపులకి, సదా స్వచ్ఛత మరియు సావధానంలో ఉండేవారికి, పవిత్ర పూజ్య ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## యువకులకు అవ్యక్త బాప్‌దాదా యొక్క సందేశం ...... 11-5-83

సదా దయాహృదయులు, దయాసాగరుడు అయిన అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు

ఈరోజు బాప్‌దాదా హంసాసనాధికారి పవిత్ర హంసల యొక్క సభను చూస్తున్నారు. ప్రతీ ఒక్క శ్రేష్టాత్మ పవిత్ర హంస అంటే సదా ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అనే సంలగ్నతతో నిమగ్నమయ్యే ఆత్మలు. ఈ స్థితియే హంసాసనం. ఇటువంటి పవిత్రహంసలను చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ పవిత్రహంస. జ్ఞానీ యోగీ ఆత్మ. విశ్వకళ్యాణకారి. ప్రతీ ఒక్కరి హృదయంలోనూ మనోభిరాముడైన బాబా యొక్క స్మృతి నిండి ఉంది. ప్రతీ ఒక్కరూ తమ వర్తమానం మరియు భవిష్యత్తు తయారు చేసుకోవటంలో సంలగ్నతతో నిమగ్నం అయ్యి ఉన్నారు. ఇటువంటి శ్రేష్ట సంఘటనను కల్పమంతటిలో సంగమయుగంలో తప్ప మరెప్పుడూ చూడలేరు. ఒకే పరివారం, ఒకే సంలగ్నత, ఒకే లక్ష్యం ఇలా మరలా ఎప్పుడైనా చూస్తారా? బాప్‌దాదాకి కూడా పిల్లలంటే గారం. ఇంత పెద్ద పరివారం లేదా సంఘటన మరియు ప్రతీ ఒక్కరూ శ్రేష్ట తండ్రికి పిల్లలు అందువలన తండ్రి యొక్క వారసత్వానికి అధికారులు. అలా ఇంత మంది అధికారి పిల్లలను చూసి బాబాకి కూడా సంతోషమనిపిస్తుంది. ఈ ఒక్కొక్కరూ కులదీపకులు. విశ్వపరివర్తనకు నిమిత్త ఆత్మలు. ప్రతీ ఒక్కరి మెరిసే సితార విశ్వానికి వెలుగు. ప్రతీ ఒక్కరిలో భాగ్యం యొక్క అవినాశీ రేఖ మస్తకంలో కనిపిస్తుంది. ఇటువంటి శ్రేష్ట సంఘటన విశ్వంలో ఒకే మతం, ఒకే రాజ్యం, ఒకే ధర్మం స్థాపన చేసే దృఢ సంకల్పధారులు. బాప్‌దాదా యువకులను చూస్తున్నారు. కుమారులు అయినా, కుమారీలు అయినా కానీ ప్రతి ఒక్కరి మనస్సులో ఇవే ఉత్సాహ ఉల్లాసాలున్నాయి - మేము విశ్వానికి లేదా దేశానికి, సుఖశాంతుల కోసం భ్రమిసున్న ఆత్మలకు అంటే మన అన్నయ్యలకు, అక్కయ్యలకు సుఖం, శాంతి యొక్క అధికారం తప్పక ఇస్తాం అని. మా విశ్వాన్ని తిరిగి సుఖశాంతిమయ సంసారంగా తయారుచేస్తాం అని. ఇదే ధృడ సంకల్పం ఉంది కదా? ఇంత పెద్ద సంఘటన చేయలేరా? శ్రేష్టాత్మలు, పవిత్రాత్మలు అంటే పవిత్రతాశక్తి మరియు మాస్టర్ సర్వశక్తివంతులు. అందువలన సర్వ శక్తులూ వెంట ఉన్నాయి. సంఘటనాశక్తి, శాంతిశక్తి, ఒకే మతం యొక్క శక్తి, ధృడ సంకల్పం యొక్క శక్తి ఉన్నాయి మరియు త్రికాలదర్శులు. అందువలన మేము అనేక సార్లు విశ్వ పరివర్తన చేసాం అని తెలుసు. అందువలన కల్పకల్పానికి విజయీలు కనుక ఇప్పుడు కూడా విశ్వపరివర్తనా కార్యంలో విజయం నిశ్చితం అయిపోయి ఉంది. అవుతుందా, అవ్వదా అనే ప్రశ్నయే లేదు. నిశ్చయబుద్ధి విజయీ అని అనుభవం చేసుకుంటున్నారు కదా - సుఖ సంసారం ఇప్పుడు రానున్నదని. విశ్వయజమానులకి విశ్వరాజ్యం నిశ్చింతగా లభిస్తుంది. యువకులు ఏమి చేస్తారు? మీ దేశం యొక్క లేదా విశ్వం యొక్క రాజ్యాధికారులకు


Created by Universal Document Converter

శుభవార్త వినిపించండి. ఏ విషయం కోసం అయితే మీరు కలలుకంటున్నారో ఇలా అవ్వాలి, అలా అవ్వాలని. ఆ కోరిక మేము పూర్తి చేసి చూపిస్తాం అని. దేశం యొక్క ఒక్క కరువు కాదు కానీ డబల్ కరువులను తొలగించి చూపిస్తాం అని. ఎందుకంటే కరువుకి ఆధారం - చరిత్ర. ఎప్పుడైతే చరిత్ర యొక్క కరువు లేదా చరిత్ర యొక్క దు:ఖ అశాంతుల బీదరికం పోతాయి. అప్పుడే సర్వాత్మలూ, ధనవంతులుగానే కాదు, రాజ్యాధికారిగా అవుతారు. ఈ శుభ ఆశలే విశ్వానికి నిమిత్తం అయిన నివిత్తాత్మలం పూర్తి చేసి చూపిస్తాం అని. మా దేశాన్ని శ్రేష్ఠంగా చేసి చూపిస్తాం, ఎంత సంపన్నంగా చేస్తాం అంటే ఏదీ అప్రాప్తి ఉండదు. అప్రాప్తి కారణంగా వచ్చే ఏ సమస్యలూ ఉండవు. ఇదే దృఢ సంకల్పం అందరికీ వినిపించటం కాదు. కానీ పరివర్తనకు ఉదాహరణ అయ్యి వినిపించండి. ఎందుకంటే అన్ని వైపుల నుండి విశ్వాసం ఇచ్చే మాటలు అందరూ చాలా విన్నారు. ఎంతగా విన్నారంటే అవి అన్నీ విని విశ్వాసమే పోయింది. ఇలా చెప్పేవారిని చాలా చాలా మందిని చూసి చూసి సత్యాన్ని కూడా మోసంగా భావిస్తున్నారు. అందువలన కేవలం నోటితో చెప్పటం కాదు. మీ జీవితం యొక్క శ్రేష్ఠత ద్వారా చెప్పాలి. ఒక్కొక్కరు పవిత్ర హంసలుగా, పవిత్రత యొక్క మెరుపు నడవడిక ద్వారా కనిపించాలి. మీ అందరి శ్రేష్ఠ స్మృతి యొక్క సమర్ధ నిరాశ ఆత్మలలో ఆశ యొక్క సమర్ధత ఉత్పన్నం చేయాలి. అర్ధమైందా యువకులు ఏమి చేయాలో? ఈరోజుల్లో అధికారులు యువకులు యొక్క వినాశకారి పనుల కారణంగా భయపడుతున్నారు. కానీ మీరందరూ విశ్వకళ్యాణకారులు అని వారికి రుజువు చేసి చూపించండి. ఈ దేశం యొక్క యువకుల అయిన మేము భారతదేశాన్ని విశ్వంలో సర్వశ్రేష్ఠ స్వర్గంగా తయారుచేసి విశ్వానికి చూపిస్తాం. భారతదేశమే ప్రాచీనమైనది. అవినాశీ సర్వసంపన్న సర్వశ్రేష్ఠ దేశం అని. భారతదేశం విశ్వానికి ఆధ్యాత్మిక ప్రకాశాన్ని ఇచ్చే లైట్‌హౌస్, ఎందుకంటే ఈ శ్రేష్ఠకర్తవ్యాన్ని చేయించేవారు ఎవరు? వారిని గుర్తించాలి. అప్పుడు ఏ ప్రశ్న వచ్చే విషయం ఉండదు. మీ జీవితంలో కర్తవ్యంతో బాబా యొక్క పరిచయం ఇవ్వండి. అంత ధైర్యం ఉంది కదా? కుమారీలు ఏమని భావిస్తున్నారు? దుర్గకి పూజ జరుగుతుంది కదా! మిమ్మల్ని మీరు అంత భాగ్యవంతులుగా భావిస్తున్నారా? ఇక్కడ ఎంతమంది దుర్గలు ఉన్నారు? ఒక్కొక్క శివశక్తి అద్భుతం చేసి చూపించేవారే కదా! ఆ శక్తులనే ఇంటింట్లో పూజ చేస్తున్నారు. ఎంత ఫలాలు వేశారంటే దానికి ఫలితంగా వారికి భక్తి యొక్క ఫలం ఇవ్వాలి కదా! భక్తులపై దయ రావటం లేదా? పాండవులకు కూడా పూజ జరుగుతుంది. ఈరోజుల్లో మహావీర్ హనుమంతుడికి చాలా పూజ జరుగుతుంది. రెండవది విఘ్న వినాశకుడు అయిన వినాయకుడికి పూజ జరుగుతుంది. అందరూ శక్తి యొక్క కోరికతోనే భక్తి చేస్తున్నారు. ఇటువంటి భక్తి ఆత్మలకు సర్వశక్తుల యొక్క ఫలం ఇవ్వండి. సదాకాలికంగా విఘ్నాలను దాటే సహజమార్గం చెప్పండి. అందరినీ పిలుపుల నుండి విడిపించి ప్రాప్తి స్వరూపులుగా తయారు చేయండి. ఇలాంటి సేవ యువకులు చేసి చూపించాలి అర్ధమైందా? మంచిది. సదా స్వయం యొక్క శ్రేష్ఠ జీవితం ద్వారా అనేకుల జీవితాన్ని తయారుచేసి వారికి సర్వభారతవాసీయుల యొక్క శ్రేష్ఠ జీవితం ద్వారా అనేకుల జీవితాన్ని తయారుచేసేవారికి, సర్వ భారతవాసీయుల యొక్క శ్రేష్ఠ సుఖ సంసారం యొక్క శుభకామన పూర్తి చేసేవారికి, ఇంటింటిలో శ్రేష్ఠ చరిత్ర యొక్క దీపాన్ని వెలిగించేవారికి, సదా అప్రాప్తి ఆత్మలకు ప్రాప్తి చేయించేవారికి, ఈవిధమైన దృఢసంకల్పదారులకు, విజయం నిశ్చితం అయిపోయిన శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

వారికి కలుగచేయటం. పుణ్యాత్మల ఎదురుగా ఎప్పుడైనా విరోధి ఆత్మ వస్తే, ఈ ఆత్మ సహనశక్తితో వంచిత ఆత్మ అనే దృష్టితో వారిని చూస్తారు మరియు తమ పుణ్యాన్ని పెట్టుబడిగా పెట్టి, శుభ భావన ద్వారా, శ్రేష్ఠ సంకల్పం ద్వారా ఆ ఆత్మకు సహనశక్తినిచ్చే సహయోగి ఆత్మగా అవుతారు. వారి కొరకు అదే పుణ్యకార్యం. పుణ్యాత్మలు సదా స్వయాన్ని దాత యొక్క సంతానంగా ఇచ్చేవారిగా భావిస్తారు. ఏ ఆత్మ ద్వారా అయినా కానీ అల్పకాలిక ప్రాప్తి తీసుకోవాలనే కామనకు అతీతంగా ఉంటారు. ఈ ఆత్మ కొంత ఇస్తే నేను ఇస్తాను, వీరు కొంచెం చేస్తే నేను కూడా చేస్తాను... ఇలా హద్దులోని కామన పెట్టుకోరు. దాత పిల్లలై సర్వులకు స్నేహం, సహయోగం, శక్తినిచ్చే పుణ్యాత్మలుగా ఉంటారు. పుణ్యాత్మ ఎప్పుడూ కూడా తన పుణ్యానికి బదులుగా ప్రశంసను పొందాలనే కామన పెట్టుకోరు. ఎందుకంటే పుణ్యాత్మకు తెలుసు - హద్దులోని ఈ ప్రశంసను స్వీకరించటం అంటే సదాకాలిక ప్రాప్తి నుండి వంచితం అవ్వటం అని. అందువలన వారు సదా ఇవ్వటంలో సాగరుని సమానంగా సంపన్నంగా ఉంటారు. పుణ్యాత్మ సదా తన మాట ద్వారా ఇతరులను సంతోషంలో, బాబా యొక్క స్నేహంలో, అతీంద్రియ సుఖంలో ఉండే ఆత్మిక ఆనందమయ జీవితాన్ని అనుభవం చేయిస్తారు. వారి యొక్క ప్రతి మాట సంతోషం యొక్క ఆహారంగా ఉంటుంది. పుణ్యాత్మ యొక్క ప్రతి కర్మ సర్వాత్మల పట్ల సదా సహయోగాన్ని ప్రాప్తింప చేసేవిధంగాఉంటుంది. పుణ్యాత్మలైన వీరి కర్మ చూసి సదా ముందుకి ఎగరాలనే సహయోగం ప్రాప్తిస్తుంది అని ప్రతి ఆత్మ అనుభవం చేసుకుంటుంది. పుణ్యాత్మల యొక్క లక్షణాలు అర్ధమయ్యాయా? కనుక సదా ఇటువంటి పుణ్యాత్మగా అవ్వండి. అంటే శ్రేష్ఠ బ్రాహ్మణ జీవితం యొక్క ప్రత్యక్ష స్వరూపం అవ్వండి. పవిత్ర ప్రవృత్తి గల పుణ్యాత్మలు అవ్వండి. అప్పుడే ఇటువంటి పుణ్యాత్మల యొక్క ప్రభావంతో పాపం యొక్క నామరూపాలు సమాప్తం అయిపోతాయి. మంచిది.

ఈవిధంగా సదా ప్రతి సంకల్పం ద్వారా పుణ్యం చేసేవారికి, పుణ్యాత్మలకు, సదా ఒక మాట యొక్క పరివర్తన ద్వారా ఎగిరేకళలోకి వెళ్ళేవారికి, సదా దాత యొక్క పిల్లలై అందరికీ ఇచ్చేటటువంటి విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం - మజా దృశ్యాల యుగం ....... 17-5-83

రాజులకి రాజుగా తయారుచేసేవారు. నిశ్చింతాచక్రవర్తి, భాగ్యవాన్ పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన చిన్న నిశ్చింత చక్రవర్తుల సభను చూస్తున్నారు. సంగమ యుగంలోనే ఇంత ఉన్నతోన్నతమైన చక్రవర్తుల సభ ఉంటుంది. ఏ యుగంలోను ఇంతమంది చక్రవర్తుల సభ ఉండదు. ఈ సమయంలోనే నిశ్చింతా చక్రవర్తుల సభ ఉంటుంది. ఈ సమయంలోనే నిశ్చింత చక్రవర్తుల సభ లేదా స్వరాజ్యాధికారుల సభను చూస్తున్నారు. చిన్నవారు, పెద్దవారు అందరూ ఇది తెలుసుకుని మరియు అంగీకరించి నడుస్తున్నారు మేము ఈ శరీరానికి యజమానులం, శుద్ధ ఆత్మలం అని. ఆత్మ ఎవరు? యజమాని. స్వరాజ్యాధికారి. చిన్నవారు కూడా మేము చక్రవర్తులం అని అంగీకరిస్తున్నారు కదా! అంటే చక్రవర్తుల సభ స్వరాజ్య సభ


Created by Universal Document Converter

ఎంత పెద్దది. మరియు చక్రవర్తులకు చక్రవర్తిగా, రాజులకు రాజుగా తయారుచేసేవారు. వర్తమాన రాజుల నుండి భవిష్యరాజులుగా తయారయ్యే వారు. ఇటువంటి రాజులైన పిల్లలను చూసి లేదా నిశ్చింత చక్రవర్తులను చూసి ఎంతగా సంతోషిస్తున్నారు. మొత్తం కల్పంలో లక్షలమంది చక్రవర్తి పిల్లలు ఉండే తండ్రి ఎవరైనా ఉంటారా? ఎవరినైనా అడిగితే ఏమి చెప్తారు? చిన్న పిల్లవాడు కూడా చెప్తాడు నేను లక్ష్మీనారాయణులుగా తయారవుతాను అని. పిల్లలందరూ అలా భావిస్తున్నారు కదా! అటువంటి తండ్రికి రాజులైన పిల్లలపై ఎంత గారం ఉంటుంది? మీ అందరికీ ఇదే ఈశ్వరీయ నషా ఉంది కదా మేము రాజ్య కుటుంబంలోని వారం అని. రాజవంశీయులేనా? ఈరోజు బాప్‌దాదా ఒక్కొక్క పిల్లవాడిని చూస్తున్నారు. బాబాకి ఎంతమంది భాగ్యవంతులైన పిల్లలు ఉన్నారు? ప్రతీ ఒక్కరూ భాగ్యవంతులే. దానితో పాటు సమయం యొక్క సహయోగం కూడా ఉంది. ఎందుకంటే ఈ సంగమయుగం ఎంత చిన్న యుగమో అంతంత విశేషతలతో నిండి ఉంది. సంగమయుగంలో లభించే ప్రాప్తులు ఇంకే యుగంలోనూ లభించవు. సంగమయుగం అంటేనే మజా దృశ్యాల యుగం. మజాలే మజాలు. మజాగా ఉందా? తింటున్నా కానీ బాబాతో పాటూ మజాగా తినండి. నడిచినా కానీ భాగ్యవిధాత చేయి పట్టుకుని నడవండి. జ్ఞానామృతం త్రాగితే బాబాతో పాటూ త్రాగండి. కర్మ చేస్తే చేసిచేయించే బాబాను తోడుగా భావించి నిమిత్తంగా అయ్యి చేయండి. నిద్రపోతున్నా కానీ స్మృతి అనే ఒడిలో నిద్రపోండి. లేచిన వెంటనే బాబాతో ఆత్మిక సంభాషణ చేయండి. మొత్తం దినచర్యలో బాబా మరియు మీరు ఉండాలి. బాబా ఉంటే పాపం ఉండదు. అప్పుడు ఏమవుతుంది? మజయే మజాగా ఉంటుంది కదా! బాప్‌దాదా చూస్తున్నారు పిల్లలందరూ మజాలో ఉంటున్నారు. ఈ చిన్న జన్మ తీసుకున్నదే మజాలు జరుపుకోవటానికి. తినండి, త్రాగండి కానీ స్మృతి యొక్క ధర్మం మరియు ధారణ యొక్క మజాలో ఉండండి. జన్మ యొక్క లక్ష్యమే మజాలో ఉండటం. మరియు మొత్తం విశ్వాన్ని మజాల ప్రపంచంగా తయారుచేయండి. అంటే ఉదయం నుండి రాత్రి వరకూ మజా దృశ్యాలలో ఉంటున్నారు కదా? నిశ్చింతాచక్రవర్తుల యొక్క సభను చూసారు. ప్రతీ ఒక్కరూ చక్రవర్తి స్మృతి మజాలో బాబా యొక్క హృదయ సింహాసనాధికారిగా స్మృతి తిలకధారులుగా ఉన్నారు. ఈరోజు కలుసుకునే రోజు. అందువలన చక్రవర్తులతో కలుసుకోవటానికి వచ్చారు.

సదా నిశ్చింతాచక్రవర్తులకు, మజాల జీవితంలో మజాల దృశ్యాలను చూసే వారికి, సదా భాగ్యవంతుడైన బాబాతో పాటూ ఉండేవారికి, స్వరాజ్యాధికారులకు, హృదయ సింహాసనాధికారులకు, పదమాపద భాగ్యవాన్ పిల్లలకు బాప్‌దాదా ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సాక్షిస్థితి యొక్క అనుభవీగా ఏవిధంగా అవ్వాలి ...... 19-5-83

సర్వశక్తివంతుడు, సదా విశ్వ కళ్యాణకారి శివబాబా అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా ఈ పాతప్రపంచం మరియు పాత రాజ్యం యొక్క ప్రపంచం, జడజడీభూతం అయిపోయిన ప్రపంచం యొక్క సమాచారాన్ని వింటున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు - నా పిల్లలు పాత ప్రపంచంలో ఎంత సహించవలసి వస్తుందో అని. ఆత్మకి


Created by Universal Document Converter

ఎంత పెద్దది. మరియు చక్రవర్తులకు చక్రవర్తిగా, రాజులకు రాజుగా తయారుచేసేవారు. వర్తమాన రాజుల నుండి భవిష్యరాజులుగా తయారయ్యే వారు. ఇటువంటి రాజులైన పిల్లలను చూసి లేదా నిశ్చింత చక్రవర్తులను చూసి ఎంతగా సంతోషిస్తున్నారు. మొత్తం కల్పంలో లక్షలమంది చక్రవర్తి పిల్లలు ఉండే తండ్రి ఎవరైనా ఉంటారా? ఎవరినైనా అడిగితే ఏమి చెప్తారు? చిన్న పిల్లవాడు కూడా చెప్తాడు నేను లక్ష్మీనారాయణులుగా తయారవుతాను అని. పిల్లలందరూ అలా భావిస్తున్నారు కదా! అటువంటి తండ్రికి రాజులైన పిల్లలపై ఎంత గారం ఉంటుంది? మీ అందరికీ ఇదే ఈశ్వరీయ నషా ఉంది కదా మేము రాజ్య కుటుంబంలోని వారం అని. రాజవంశీయులేనా? ఈరోజు బాప్‌దాదా ఒక్కొక్క పిల్లవాడిని చూస్తున్నారు. బాబాకి ఎంతమంది భాగ్యవంతులైన పిల్లలు ఉన్నారు? ప్రతీ ఒక్కరూ భాగ్యవంతులే. దానితో పాటు సమయం యొక్క సహయోగం కూడా ఉంది. ఎందుకంటే ఈ సంగమయుగం ఎంత చిన్న యుగమో అంతంత విశేషతలతో నిండి ఉంది. సంగమయుగంలో లభించే ప్రాప్తులు ఇంకే యుగంలోనూ లభించవు. సంగమయుగం అంటేనే మజా దృశ్యాల యుగం. మజాలే మజాలు. మజాగా ఉందా? తింటున్నా కానీ బాబాతో పాటూ మజాగా తినండి. నడిచినా కానీ భాగ్యవిధాత చేయి పట్టుకుని నడవండి. జ్ఞానామృతం త్రాగితే బాబాతో పాటూ త్రాగండి. కర్మ చేస్తే చేసిచేయించే బాబాను తోడుగా భావించి నిమిత్తంగా అయ్యి చేయండి. నిద్రపోతున్నా కానీ స్మృతి అనే ఒడిలో నిద్రపోండి. లేచిన వెంటనే బాబాతో ఆత్మిక సంభాషణ చేయండి. మొత్తం దినచర్యలో బాబా మరియు మీరు ఉండాలి. బాబా ఉంటే పాపం ఉండదు. అప్పుడు ఏమవుతుంది? మజయే మజాగా ఉంటుంది కదా! బాప్‌దాదా చూస్తున్నారు పిల్లలందరూ మజాలో ఉంటున్నారు. ఈ చిన్న జన్మ తీసుకున్నదే మజాలు జరుపుకోవటానికి. తినండి, త్రాగండి కానీ స్మృతి యొక్క ధర్మం మరియు ధారణ యొక్క మజాలో ఉండండి. జన్మ యొక్క లక్ష్యమే మజాలో ఉండటం. మరియు మొత్తం విశ్వాన్ని మజాల ప్రపంచంగా తయారుచేయండి. అంటే ఉదయం నుండి రాత్రి వరకూ మజా దృశ్యాలలో ఉంటున్నారు కదా? నిశ్చింతాచక్రవర్తుల యొక్క సభను చూసారు. ప్రతీ ఒక్కరూ చక్రవర్తి స్మృతి మజాలో బాబా యొక్క హృదయ సింహాసనాధికారిగా స్మృతి తిలకధారులుగా ఉన్నారు. ఈరోజు కలుసుకునే రోజు. అందువలన చక్రవర్తులతో కలుసుకోవటానికి వచ్చారు.

సదా నిశ్చింతాచక్రవర్తులకు, మజాల జీవితంలో మజాల దృశ్యాలను చూసే వారికి, సదా భాగ్యవంతుడైన బాబాతో పాటూ ఉండేవారికి, స్వరాజ్యాధికారులకు, హృదయ సింహాసనాధికారులకు, పదమాపద భాగ్యవాన్ పిల్లలకు బాప్‌దాదా ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సాక్షిస్థితి యొక్క అనుభవీగా ఏ విధంగా అవ్వాలి ...... 19-5-83

సర్వశక్తివంతుడు, సదా విశ్వ కళ్యాణకారి శివబాబా అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా ఈ పాతప్రపంచం మరియు పాత రాజ్యం యొక్క ప్రపంచం, జడజడీభూతం అయిపోయిన ప్రపంచం యొక్క సమాచారాన్ని వింటున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు - నా పిల్లలు పాత ప్రపంచంలో ఎంత సహించవలసి వస్తుందో అని. ఆత్మకి


Created by Universal Document Converter

అయితే మజా సమయమే కానీ శరీరంతో అయితే సహించవలసి వస్తుంది. మీ రాజ్యంలో ప్రకృతి మీకు దాసిగా ఉంటుంది. దాసీలు కూడా ఎక్కువమంది ఉంటారు మరియు ప్రకృతి యొక్క పంచతత్వాలు కూడా సదా ఆజ్ఞాకారిగా, సేవాధారిగా ఉంటాయి. కానీ మీ రాజ్యాన్ని స్థాపన చేయాలంటే పాతదాన్నే కొత్తదిగా చేయాలి. పాత ప్రపంచంలో సేవాధారిగానే అవ్వాల్సి ఉంటుంది. ఇప్పుడు చేసే ఈ సేవ జన్మజన్మాంతరాలు సేవ నుండి ముక్తుల్ని చేస్తుంది. ఈ సమయంలో చేసిన ఈ సేవకి ఫలస్వరూపంగా ప్రకృతి మరియు చైతన్య సేవాధారులు మీ చుట్టూ తిరుగుతారు. అలాగే ప్రభూ! చిత్తం ప్రభూ! అనే మధురాతిమధుర పాటలు వింటూ ఉంటారు. అందువలన ఈ సదాకాలిక సర్వ ప్రాప్తి ముందు ఇక్కడ కొద్దిగా సహించటం కూడా సహించటంగా అనిపించదు. శ్రేష్ఠ సేవ యొక్క నషా మరియు సంతోషంలో సహించటం కూడా ఒక చరిత్ర రూపంలోకి మారిపోతుంది. భాగవతం అనేది మీ అందరి సహనశక్తి యొక్క చరిత్రకు స్మృతిచిహ్నం. అందువలన మీరు సహించటం లేదు, చరిత్ర యొక్క స్మృతిచిహ్నాన్ని తయారు చేసుకుంటున్నారు. భగవంతుని పిల్లలు భగవంతుని కలయిక యొక్క స్నేహంలో ఏమేమి చేశారు అనే దాని యొక్క మహిమను ఇప్పటికీ వింటున్నారు. గోపీవల్లభుని గోపగోపికలు ఏమేమి చేశారు? కనుక ఇది సహించటం కాదు, సహనం అనేది మిమ్మల్ని శక్తిశాలిగా తయారు చేస్తుంది. సహనశక్తి ద్వారా మాస్టర్ సర్వశక్తివంతులు అవుతున్నారు. సహిస్తున్నాం అనిపిస్తుందా లేక ఆట వలె అనిపిస్తుందా? మనస్సు అయితే సదా నాట్యం చేస్తూ ఉంటుంది కదా! అప్పుడు ఆ మనస్సు యొక్క సంతోషం ఈ కొంచెం సహనాన్ని కూడా సంతోషంలోకి మార్చేస్తుంది. తనువు కూడా నీదే, మనస్సు కూడా నీదే. నీది అని ఎవరితో చెప్పారో ఆయనకు తెలుసు, ఇక మీరు అతీతంగా మరియు ప్రియంగా ఉండండి. ఏ సమయంలో తనువు యొక్క కర్మలఖాతాను పూర్తి చేసుకునే పాత్రను అభినయిస్తారో ఆ సమయంలో నిరంతరం ఏ స్మృతిలో ఉండాలంటే బాబా నీకు తెలుసు కదా! ఇది నీ పని, నేను రోగిగా ఉన్నాను లేదా నా శరీరం రోగిగా ఉంది అనకండి ఇది నీ తాకట్టు వస్తువు కనుక నీకే తెలుసు. నేను సాక్షిస్థితి కలిగి ఉండి నీ తాకట్టు వస్తువుకి సేవ చేస్తున్నాను అనుకోవాలి అటువంటి వారినే సాక్షిస్థితి యొక్క అనుభవీలు అని అంటారు. ఇలా నిమిత్తంగా అవ్వాలి. అదేవిధంగా మనస్సు కూడా నీది, నాది కానే కాదు. నా మనస్సు నిలవటం లేదు, నాకు యోగం కుదరటం లేదు, నా బుద్ధి ఏకాగ్రం అవ్వటం లేదు... ఇలా నాది అనే మాట అలజడిని ఉత్పన్నం చేస్తుంది. నాది అనేది ఎక్కడ ఉంది? నాది అనే బావాన్ని తొలగించుకోవటమే సర్వ బంధన్ముక్తులుగా అవ్వటం. నా ధనం, నా పత్ని, నా పతి, నా పిల్లలు జ్ఞానంలో నడవటం లేదు, వారి బుద్ధి తాళాన్ని తెరువు అని కేవలం వారి గురించే ఎందుకు ఆలోచిస్తున్నారు? నా వారు అనే భావంతో ఎందుకు ఆలోచిస్తున్నారు? నా గ్రామం లేదా నా దేశంలోని ఆత్మల తాళం తెరువు అని ఏ ఒక్కరు ఎప్పుడూ అనలేదు. నా పత్ని లేదా నా పిల్లల తాళం తెరువు అంటే ఈ నాది అనే భావం బేహద్ భావాన్ని రానివ్వదు. అందువలన బేహద్‌గా ప్రతి ఆత్మ పట్ల శుభ భావన పెట్టుకుంటూ సర్వులతో పాటు ఆ ఆత్మలను చూడండి. ఏమి అర్థమైంది? నాదంతా నీది అయిపోయింది, నా భాద్యత ఏమీ లేదు. బాప్‌దాదా సేవకి ఎక్కడ నిమిత్తం చేసినా కానీ, తనువు ద్వారా సేవ చేయించినా, మనస్సు ద్వారా మనసా సేవ చేయించినా, ఎక్కడ ఉంచినా, ఏ హాల్‌లో ఉంచినా, పప్పురొట్టె పెట్టినా లేదా 36 రకాల భోజనం తినిపించినా తింటాను, ఉంటాను అనాలి. నాది అంటూ ఏదీ లేదు అంతా నీదే


Created by Universal Document Converter

కనుక నీకే తెలుసు అనుకోవాలి. మీరు ఎందుకు ఆలోచిస్తున్నారు? భగవంతుడు పిల్లలైన మిమ్మల్ని తనవుతో, మనస్సుతో, ధనంతో సహజంగా ఉంచుతారు. ఇది తండ్రి యొక్క గ్యారంటీ. మరలా తిరిగి మీరు భారాన్ని ఎందుకు తీసుకుంటున్నారు? గతంలో ఆ రోజు కూడా చెప్పాను కదా - అంతా నీదే అన్నారు కనుక బాబా ఏది పెడితే అది తినండి, త్రాగండి, మజాగా ఉండండి మరియు స్మృతి చేయండి. కేవలం ఒక పనే మీది, మిగిలిన పనులన్నీ బాబా స్వతహాగానే చూసుకుంటారు. మీది ఒకటే పని అదేమిటంటే నీది నీది అంటూ నీది అనే దానిలో లీనమైపోండి. ఒక పని అయితే చేయగలరు కదా! నాది అంటున్నారు అందువలనే మనస్సు చంచలం అవుతుంది. ఇది చాలా కష్టమైన పని అని అనుకుంటున్నారు కదా! నిజానికి కష్టం కాదు కానీ కష్టంగా చేసుకుంటున్నారు. నాది అనే భావం కష్టంగా చేసేస్తుంది. నీది అనే భావం సహజంగా చేస్తుంది. విశ్వకళ్యాణ భావన పెట్టుకోండి అప్పుడు విశ్వ కళ్యాణ కర్తవ్యం త్వరగా సమాప్తి అయిపోతుంది. ఆ తర్వాత మీ రాజ్యంలోకి వెళ్ళిపోతారు. అక్కడ ఇలా విసనకర్రలతో విసురుకోరు. (వేడిగా ఉన్న కారణంగా అందరి చేతులలో రంగురంగుల విసనకర్రలు ఉన్నాయి) అక్కడ అయితే ప్రకృతియే మీకు విసురుతుంది. అక్కడ ఒకొక్క వజ్రం ఎంత కాంతి ఇస్తుందంటే ఇక్కడి ఈ లైట్లు కంటే అద్భుత కాంతినిస్తాయి. మీ మహల్‌లో సదా నవరంగుల వజ్రాల కాంతి ఉంటుంది. ఆ కాంతి ఎంత గొప్పగా ఉంటుందో ఆలోచించండి. నవరంగులు కలిసిన కాంతి ఎంత గొప్పగా ఉంటుంది! ఇక్కడ అయితే ఒక రంగుని మాత్రమే ఇచ్చే లైట్ అది కూడా టిమ్‌టిమ్ అనే ఆట ఆడుతుంది. అందువలన సేవాకర్తవ్యాన్ని సంపన్నం చేయండి; సంపన్నంగా అవ్వండి అప్పుడిక మీ రాజ్యం, సర్వ సుఖాలతో సంపన్న రాజ్యం ఇక రానేవస్తుంది. అర్ధమైందా!

ఈరోజు అందరు వెళ్ళిపోయే రోజు, బాప్‌దాదా కూడా త్వరత్వరగా చేసేస్తే వెళ్తారు కదా! ఇప్పుడైతే రైళ్ళ రద్దీలో రావలసి వస్తుంది కానీ అక్కడ మీ మహల్స్‌లో ముందు వెనుక అనేక విమానాలు కొలువు తీరి ఉంటాయి. నడిపించేవారి గురించి కూడా వేచి చూడనక్కర్లేదు. చిన్న చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే నడిపేయగలరు. చిన్న పిల్లలు కూడా స్విచ్ నొక్కితే ఎగిరిపోతారు. అక్కడ దుర్ఘటనలు జరగనే జరగవు. విమానాలు అయితే తయారవు తున్నాయి కానీ మీరు తయారవ్వండి. స్వర్గం అయితే తయారయ్యే ఉంది. విశ్వకర్మ ఆజ్ఞాపించగానే మహల్ మరియు విమానం తయారు. స్వర్గం అంటే ఈశ్వరీయ గారడీ యొక్క ప్రాలబ్ద నగరం. (అందరూ విసురుకుంటున్నారు) ఇది కూడా ఫోటో తీసుకోవలసిన మంచి దృశ్యం, రంగురంగుల విసనకర్రలతో విసురుకునే సభ ఏదీ చూడలేదు. మంచిది.

నీది కనుక నీకు తెలుసు అని సదా దృఢసంకల్పంలో ఉండేవారికి, సదా బేహద్‌గా సర్వాత్మల పట్ల శుభ భావన పెట్టుకునేవారికి, సదా ప్రతి కర్మ స్మృతిలో చేసి స్మృతిచిహ్నాన్ని తయారుచేసుకునేవారికి, సదా ఎవరెడీగా ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# వదిలేస్తే వదిలిపోతుంది ..... 23-5-83

విశ్వపరివర్తకుడు, సర్వ ఆత్మలకి పరమప్రియమైన శివబాబా తన ఆదిరత్నాలైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన ఆది స్థాపనాకార్యంలో సహయోగులైన పిల్లలను చూస్తున్నారు. సహయోగి పిల్లల యొక్క భాగ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. స్థాపన యొక్క పదాన్ని చూస్తున్నారు. ఆదికాలం నుండి ఈ శ్రేష్ట బ్రాహ్మణుల సంస్కారం యొక్క హిస్టరీ (చరిత్ర) మరియు జాగ్రఫీ (భూగోళ శాస్త్రం) చూస్తున్నారు. ఏయే శ్రేష్ట ఆత్మలు ఏ సమయంలో ఏ స్థానంలో ఏ విధిపూర్వకంగా సహయోగి అయ్యారు అని. ఏమి చూసారు? మూడు రకాలయిన సహయోగి పిల్లలు చూసారు. 1. బాప్‌దాదా యొక్క అలౌకిక కర్తవ్యం చూసి బాప్‌దాదా యొక్క మోహినీమూర్తిని, ఆత్మిక ముఖాన్ని చూసి ఆలోచించే శ్రమ చేయకుండానే చూసారు మరియు చూసిన వెంటనే కల్పపూర్వం యొక్క సంస్కారం ప్రత్యక్షం అయ్యింది. సెకనులో మనస్సు నుండి వచ్చింది వీరు నా బాబాయే అని. మరియు బాబా కూడా సెకనులో స్వీకరించారు వీరు నా పిల్లలు అని. ఇలా శ్రమ లేకుండా సహజంగా బాబా యొక్క స్నేహంలో లీనం అయిపోయి సహయోగిగా అయ్యారు. ఏడురోజుల కోర్సు యొక్క శ్రమ కూడా లేదు. కానీ ఈశ్వరీయ స్నేహం యొక్క శక్తితో తండ్రి మరియు పిల్లల యొక్క కలయిక జరిగింది. ఒకే మాటతో జీవన సాతీలు అయిపోయారు. పిల్లలు అన్నారు మీరే నావారు అని, తండ్రి కూడా అన్నారు - మీరే నావారు అని. శ్రమ లేదు. ఇలా సెకండులో వ్యాపారం చేసేవారు శ్రమ లేకుండా ప్రేమలో లీనం అయి ఉన్నారు. 2.నిమిత్తంగా అయిన శ్రేష్టాత్మల యొక్క త్యాగం మరియు తపస్సు మరియు సేవ యొక్క ఉదాహరణ చూసి వ్యాపారం చేసేవారు మొదటి నెంబరువారు బాబాని చూసారు. రెండవ నెంబర్‌వారు జ్ఞానగంగల యొక్క ఉదాహరణని చూసారు. బుద్ధి బలం ద్వారా సహజంగా బాబాని తెలుసుకున్నారు మరియు సహయోగిగా అయ్యారు. అయినా కానీ రెండవ నెంబర్‌వారు కూడా పిల్లల ద్వారా తండ్రి యొక్క సాకార సంబంధంలోకి వచ్చారు. నిరాకారుని కూడా సాకారంలో సర్వసంబంధాల ద్వారా పొందారు. అందువలన సాకారి రూపంలో సాకారం ద్వారా అన్ని అనుభవాలు చేసుకున్న కారణంగా సాకారి పాలన యొక్క సహాయం అనే కానుక లభించింది. ఈ భాగ్యం కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమందికి లభించింది. ఇటువంటి సహాయం యొక్క బహుమతి తీసుకునేవారు స్థాపనాకార్యంలో సేవాక్షేత్రంలో నిమిత్తమైన ఆది ఆత్మలు ఆహ్వానం ఇచ్చి పిలిపించారు. ఇలా చూస్తే ఇంకా నిమిత్తమైన పిల్లలున్నారు. కానీ విశేషంగా కొంతమందినే పిలిచారు. ఎందుకోసం పిలిచారో తెలుసా? మధ్యమధ్యలో పునాదిని పరిశీలిస్తారు. పునాది యొక్క ప్రభావం అందరిపై పడుతుంది. సేవాక్షేత్రంలో సేవకి నిమిత్త పునాది మీలాంటి రత్నాలు. మొదటి గ్రూపు యజ్ఞస్థాపనకి పునాదిగా అయ్యారు. సేవకి నిమిత్తంగా అయ్యారు. కానీ సేవ యొక్క ప్రత్యక్షతకి మొదటి ఫలం మీలాంటి గ్రూపు యొక్క సేవ ప్రత్యక్షత రూపంలో షోకేస్‌లో మొదటి అందమైన బొమ్మగా శ్రేష్టాత్మలైన మీరయ్యారు. మహత్యం కలవారిగా మిమ్మల్ని మీరు భావిస్తున్నారా? కొత్త ఆకుల యొక్క మెరుపు, కాంతి, ఉత్సాహ ఉల్లాసాల యొక్క విస్తారంలో ఆది శ్రేష్ట ఆత్మలు దాగలేదు. వెనుక వారిని ముందు పెడుతూ స్వయం ముందు నుండి వెనుక అయిపోలేదు. బాప్‌దాదా కూడా పిల్లలను తనకంటే కూడా


Created by Universal Document Converter

ముందు ఉంచుతున్నారు. ముందుంచి స్వయం వెనుక అయిపోవటం లేదు. కొంతమంది పిల్లలు తెలివిగా జవాబిస్తున్నారు మేము వెనుక వారికి అవకాశం ఇస్తున్నాము అని. అవకాశం అయితే ఇవ్వండి, మీరు కూడా అవకాశం ఉంచుకోండి. అంత బాధ్యత ఉన్నట్లుగా భావిస్తున్నారా? మనం ఎటువంటి పురుషార్థం యొక్క అడుగు వేస్తామో మనల్ని చూసి ఇతరులు కూడా అటువంటి ఉత్సాహ ఉల్లాసం యొక్క అడుగు వేస్తారు. ఈ స్మృతి సదా ఉంటుందా? కొత్త కొత్తవారు ఉన్నారు కానీ పాతవారి విలువ పాతవారిదే. పాత ఆకులతో ఎన్ని మందులు తయారవుతున్నాయో తెలుసు కదా! పాత వస్తువులకి ఎంత విలువ ఉంటుంది? పాత వస్తువులు విశేష స్మృతిచిహ్నంగా తయారవుతాయి. పాత వస్తువుల కోసం ఎన్ని ప్రదర్శినీలు తయారుచేస్తారు. అలాగే పాతవారి విలువ తెలుసుకుని ఆ విలువననుసరించి అడుగు వేస్తున్నారా? మిమ్మల్ని మీరు ఇంత అమూల్య రత్నంగా భావిస్తున్నారా? పునాది అయినవారు ఇంత బాధ్యత ఉన్నట్లు భావిస్తున్నారా? బాబా సమానంగా ఎగిరే పక్షులేనా? బ్రహ్మాబాబా యొక్క పాలనకి ఫలితం ఇస్తున్నారా? సాకార పాలన సాధారణ పాలన కాదు. ఈ అమూల్యపాలనకి ఫలితం అమూల్య రత్నంగా అవ్వాలి మరియు చేయాలి. విశేష పాలనకి ఫలితం జీవితం యొక్క ప్రతీ అడుగులో విశేషత నిండి ఉండాలి. అటువంటి ఫలితం ఇస్తున్నారా? మొత్తం కల్పంలో ఈ పాలన ఒకేసారి లభిస్తుంది మరియు దానికి అధికారులు విశేషాత్మలయిన మీరే. ఇలా మీ అధికారం యొక్క భాగ్యం తెలుసుకున్నారా? ఈరోజు అటువంటి భాగ్యవంతులైన పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు. అర్థమయ్యిందా ఎందుకు పిలిచారో? ఫలితం అయితే చూస్తారు కదా!

ఈ గ్రూపు అంతా బ్రహ్మాబాబాని ప్రతీ అడుగులో అనుసరించేవారే కదా! ఎందుకంటే సాకార కళ్ళ ద్వారా చూసారు. కేవలం దివ్యనేత్రం ద్వారానే చూడలేదు. కళ్ళతో చూసిన విషయం అనుసరించటం సహజం కదా?

ఈవిధమైన సహజ పురుషార్థం యొక్క భాగ్యాధికారి ఆత్మలు ఎవరో అర్థమయ్యిందా? నేను ఎవరు అనేది తెలుసుకున్నారా? నేను ఎవరు అనేది మొదట పక్కా స్మృతి కదా? మరిచిపోవటం లేదు కదా? బాప్‌దాదా వతనంలో ఈ గ్రూపుని చూసి ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. ఏమి ఆత్మిక సంభాషణ జరిగిందో తెలుసా? ఎంత వరకూ ఈ భాగ్యం యొక్క విలువ తెలుసుకున్నారు మరియు ఎంత వరకూ ఈ భాగ్యం యొక్క స్మృతి స్వరూపులుగా అవుతున్నారు అని చూస్తున్నారు. స్మృతి స్వరూపం నుండి సమర్థ స్వరూపంగా అవుతారు. ఎంత వరకూ సమర్థ స్వరూపంగా అవుతున్నారు అని చూస్తున్నారు. స్మృతి మరియు విస్మృతి యొక్క మెట్లు ఎక్కుతూ దిగుతూ ఉన్నారా లేక సదా స్మృతి స్వరూపం ద్వారా ఎగిరే కళలోకి వెళ్తున్నారా? పాతవాళ్ళం కదా! అందువలన పాత విధి పూర్వకంగా నడవకూడదు. ఎగిరే కళకి బదులు ఇప్పటికీ ఎక్కుతూ దిగుతూ ఉన్నారు. పిల్లలందరి యొక్క విధి చూస్తున్నారు. బ్రహ్మాబాబా పిల్లలకి స్నేహంతో చెప్పారు – సదా ప్రతీ అడుగులో సహజంగా మరియు శ్రేష్ఠ ప్రాప్తి పొందడానికి ఆధారం, బాబా సమానంగా సదా జీవితంలో బ్రహ్మాబాబా యొక్క రక్షరేకు రూపంలో ఒక విషయం జ్ఞాపకం ఉంచుకోండి – వదిలేస్తే వదిలిపోతాయి. తనువు యొక్క స్మృతిని మర్చిపోయి ఆత్మాభిమానిగా అవ్వటంలోనైనా, సంబంధీకుల యొక్క తగుల్పాటు నుండి నష్టోమోహులుగా అవ్వటంలో అయినా అనేక అలౌకిక సేవ యొక్క సఫలతాక్షేత్రంలో స్వభావ సంస్కారాల యొక్క సంప్రదింపుల్లో అయినా అన్ని విషయాలలో వదిలేస్తే


Created by Universal Document Converter

వదిలిపోతాయి. ఈ నాది అనే భావన చేతులతో కొమ్మలని పట్టుకునే కొమ్మల పక్షిగా తయారు చేస్తుంది. ఈ నాది అనే చేతులను వదిలేయండి. అప్పుడు ఎలా తయారవుతారు? ఎగిరేపక్షిగా అయిపోతారు. వదలకూడదు. కానీ ఇలా తయారవ్వాలి అని అలా ఉండకూడదు. ఓ ఆధారమూర్తి శ్రేష్ట ఆత్మలు తయారయిపోయాం అనే కార్యక్రమం జరుపుకోండి. ఆలోచిస్తున్నాము ప్లాన్ కూడా తయారు చేస్తున్నాము అని అనకూడదు. ఏ కార్యక్రమం చేసుకోవాలో ఆలోచించారా? ప్రతీ గ్రూపు ఏదో ఒక కార్యక్రమం చేసుకుంటారు కదా! కానీ మీరు ఏ కార్యక్రమం చేసుకుంటారు? కుమారీలు కూడా ధృఢ సంకల్పం యొక్క సమారోహం చేసుకున్నారు కదా? మీరు ఏ సమారోహం చేసుకుంటారు?

మీరు బ్రహ్మాబాబాని అనుసరించేటటువంటి, బ్రహ్మాబాబాకి తోడు అయిన పిల్లలు కదా! ఈశ్వరీయ పరివారం యొక్క వృద్ధి ఆత్మలు కదా? మీ అందరిపై బాప్‌దాదా మరియు పరివారం దృష్టి సదా ఉంటుంది వీరు మా యొక్క ఆది ఉదాహరణ స్వరూపులు అని. మొత్తం పరివారం కోసం బాబా యొక్క సర్వ ఆశల దీపాలు. అయితే ఏమి సమారోహం చేసుకుంటారు? బాబా సమానంగా అయిపోయాం, జీవన్ముక్తి ఆత్మలుగా అయిపోయాం, నష్టోమోహ స్మృతి స్వరూపులు నుండి సమర్థ స్వరూపులుగా అయిపోయాం. సంకల్పం చేయగానే ఆవిధంగా అయిపోతున్నాం. అటువంటి సమర్ధ సమారోహం జరుపుకోండి. తయారే కదా? లేక ఇంకా ఆలోచిస్తున్నారా చేయాలి, చేయాలి అని అనటం కాదు కానీ బాబా యొక్క సర్వ కోరికలు పూర్తి చేసేటటువంటి ఆది ఉదాహరణలం మేము అని నిశ్చయబుద్ధి విజయీరత్నాలుగా అయ్యి విజయం యొక్క సమారోహం (గొప్పఉత్సవం) జరుపుకోండి. అర్థమయ్యిందా? ఎందుకు పిలిచానో స్పష్టమయింది కదా? వీరందరికీ కిరీటం పెట్టాలి. వీరితో బాధ్యత యొక్క పట్టాభిషేకం జరిపించాలి. అందుకోసమే వచ్చారు కదా? మాట్లాడటం లేదు. వృద్ధులుగా అయిపోయారా? బ్రహ్మాబాబాలో ఏమి చూసారు? ఇప్పుడిప్పుడే వృద్ధులుగా ఉండేవారు. మరలా ఇప్పుడిప్పుడే యువకులుగా అయ్యేవారు. చూసారు కదా? ఆవిధంగా తండ్రిని అనుసరించండి. అలాగే అనటంలో చిన్న పిల్లలుగా అవ్వండి. సేవలో వృద్ధులుగా అవ్వండి. చిన్న పిల్లల యొక్క కాంతి చూసారు కదా? ఎంత మజాగా అలాగే అలాగే అంటున్నారు. విశేష ఆహ్వానంపై విశేష ఆత్మలు వచ్చారు. ఇప్పుడు విశేష సేవ యొక్క బాధ్యత తీసుకునే సమారోహం జరుపుకోవాలి. మధ్యమధ్యలో కిరీటం తీసేస్తున్నారా? కిరీటం రాకుండా ఉండే విధంగా బిగువు చేసుకోండి. మంచిది. ఆ సమారోహం యొక్క ఫలితం ఏమిటి అనేది మరలా వినిపిస్తాను.

సదా సర్వాత్మలకి నిమిత్తమైన వారికి ఉత్సాహ ఉల్లాసం ఇచ్చేవారికి, సదా ప్రతీ పురుషార్థం యొక్క అడుగు ద్వారా ఇతరులని తీవ్రపురుషార్థిగా తయారుచేసేవారికి, వ్యర్థాన్ని సెకండులో వదిలేసేవారికి, బ్రహ్మాబాబాను అనుసరించేవారికి, సేవ యొక్క ఆదిరత్నాలకు, భాగ్యవాన్ ఆత్మలకు బాప్‌దాదా ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# పిల్లలపై బ్రహ్మాబాబా యొక్క ఒక ఆశ ..... 25-5-83

సర్వాత్మల శుభచింతకులు, అవినాశి జ్ఞానం, శక్తి మరియు సంతోషం అనే ఖజానాలను ఇచ్చేవారు, విదేహి అయిన శివబాబా అన్నారు :-

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి సేవ యొక్క, స్మృతి యొక్క మరియు బాబా సమానంగా అయ్యే చార్టుని చూస్తున్నారు. నిరాకారి మరియు ఆకారి తండ్రిని సాకారంలోకి పిలిచారు మరియు బాప్‌దాదా కూడా పిల్లలపై ఉన్న స్నేహం కారణంగా పిల్లల ఆహ్వానంపై వచ్చి కలుసుకున్నారు. ఇప్పుడు దాని ఫలస్వరూపంగా పిల్లలు ఎటువంటి ఫలంగా అయ్యారు? - ప్రత్యక్షఫలంగా అయ్యారా? సీజన్ ఫలంగా అయ్యారా? రూపం కలిగిన ఫలంగా అయ్యారా లేక రసం కలిగిన ఫలంగా అయ్యారా? డైరెక్ట్ పాలన పొందిన వారిగా అంటే చెట్టుకే ముగ్గిన ఫలంగా అయ్యారా లేక పచ్చి కాయకి ఒకటి రెండు విశేషతలనే మసాలా ఆధారంగా స్వయాన్ని రంగు రూపంలోకి తెచ్చుకున్నారా? లేక ఇప్పటి వరకూ కూడా పచ్చి ఫలంగానే ఉన్నారా? అని పిల్లల యొక్క ఈ చార్టుని చూస్తున్నారు. సంగమయుగం యొక్క విశేషత అనుసారంగా, ప్రత్యక్షఫలం యొక్క సమయానుసారంగా ప్రతి సబ్జెక్టులో, ప్రతి అడుగులో, కర్మలో ప్రత్యక్షఫలం ఇచ్చేవారిగా, ప్రత్యక్షఫలాన్ని తినేవారిగా, తండ్రి యొక్క పాలనలో పక్వం పొంది, రంగు, రూపం, రసం మూడింటితో సంపన్న అమూల్య ఫలంగా అవ్వాలి. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి - నేనెవరు?

సదా సాంగత్యంలో ఉండే రంగు, సదా బ్రహ్మాబాబా సమానంగా తండ్రిని ప్రత్యక్షం చేసే రూపం, సదా సర్వప్రాప్తులు అనే రసంతో బాబా సమానంగా అయ్యారా? ఈరోజుల్లో బ్రహ్మాబాబా బ్రాహ్మణ పిల్లల యొక్క సమాన సంపన్నతను విశేషంగా చూస్తూ ఉన్నారు. సమయమంతా ప్రతి ఒక్క విశేష బిడ్డ యొక్క చిత్రాన్ని మరియు చరిత్రను ఎదురుగా పెట్టుకుని వీరు ఎంత వరకు సంపన్నంగా అయ్యారు అని చూస్తూ ఉంటున్నారు. మాలలో మణులు ఎవరు మరియు ఎంతమంది తమ నెంబర్‌లో సెట్ అయ్యారు అనే లెక్కతో ఫలితాన్ని చూసి విశేషంగా బ్రహ్మాబాబా అన్నారు - బ్రాహ్మణాత్మ అనగా ప్రతి కర్మలో బాప్‌దాదాని ప్రత్యక్షం చేసేవారు. కర్మ అనే కలంతో ప్రతి ఆత్మ యొక్క హృదయంపై, బుద్ధిపై బాబా యొక్క చిత్రాన్ని లేదా స్వరూపాన్ని గీసే ఆత్మిక చిత్రకారులు. ఈ సీజన్ యొక్క ఫలితం అనుసరించి బ్రహ్మాబాబాకి పిల్లలపై ఒక ఆశ ఉంది. అది ఏ ఆశ అయ్యుంటుంది? బాబాకి సదా ఏమి ఆశ ఉంటుందంటే ప్రతి బిడ్డ తమ కర్మలనే దర్పణం ద్వారా తండ్రి యొక్క సాక్షాత్కారం చేయించాలి అని. అంటే ప్రతి అడుగులో తండ్రిని అనుసరించి బాబా సమానంగా అవ్యక్త ఫరిస్తా అయ్యి కర్మయోగి యొక్క పాత్ర అభినయించాలి అని. ఈ ఆశను పూర్తి చేయటం కష్టమా లేక సహజమా? బ్రహ్మాబాబా అయితే ఆది నుండి సదా తక్షణమే దానం మహాపుణ్యం అనే సంస్కారాన్ని సాకారంలోకి తీసుకువచ్చేవారిగా ఉండేవారు కదా! చేద్దాం, ఆలోచిద్దాం, ప్లాన్ తయారుచేస్తాం అనే ఈ సంస్కారం ఎప్పుడైనా సాకార రూపంలో చూశారా? ఇప్పుడిప్పుడే చేయాలి అనే మహామంత్రం ప్రతి సంకల్పంలో మరియు కర్మలో చూశారు కదా! కనుక అదే సంస్కారం అనుసారంగా పిల్లలపై ఏ ఆశ పెట్టుకుంటారు? సమానంగా అవ్వాలనే ఆశ పెట్టుకుంటారు కదా! అందరి కంటే మధువనం వారిని బాప్‌దాదా ముందు పెడుతున్నారు. ఉన్నది కూడా ముందే కదా! అన్నింటికంటే మంచి ఉదాహరణ అందరూ ఎక్కడ చూస్తారు?


Created by Universal Document Converter

అన్నింటికంటే పెద్ద షోకేస్ – మధువనం. దేశవిదేశాల నుండి అందరూ అనుభవం చేసుకోవడానికి మధువనమే వస్తారు కదా! కనుక మధువనం అన్నింటికంటే పెద్ద షోకేస్. ఇటువంటి షోకేస్‌లో పెట్టే అలంకరణ వస్తువులు ఎంత అమూల్యమైనవి ఉంటాయి? కేవలం బాప్‌దాదాని కలుసుకునేటందుకే రావటం లేదు, పరివారం యొక్క ప్రత్యక్ష రూపాన్ని కూడా చూసేటందుకు వస్తున్నారు. పరివారం యొక్క ప్రత్యక్ష ఉదాహరణ, కర్మయోగి యొక్క ప్రత్యక్ష ఉదాహరణ, అలసిపోని సేవాధారి యొక్క ప్రత్యక్ష ఉదాహరణ, వరదాన భూమి యొక్క వరదాని స్వరూపం యొక్క ప్రత్యక్ష ఉదాహరణ ఎవరు? మధువన నివాసీయులే కదా! భాగవతం యొక్క మహిమ వినేటందుకు చాలా గొప్పతనం ఉంటుంది. భాగవతం అంతటికీ అంత ఉండదు. అదేవిధంగా చరిత్ర భూమికి మధువనం వారే మహిమ. మీ గొప్పతనాన్ని గుర్తు ఉంచుకుంటున్నారు కదా! మధువన నివాసీయులకి స్మృతి స్వరూపంగా అవ్వటం కష్టమా లేక సహజమా? మధువనం అంటేనే ప్రజలు మరియు రాజులు ఇద్దరికీ వరదానాన్ని ఇచ్చేది. ఈరోజుల్లో ప్రజా ఆత్మలు కూడా తమ హక్కుని తీసుకుని వెళ్తున్నారు. మరి ప్రజలు కూడా వరదానం తీసుకుంటుంటే వరదాన భూమిలో ఉండేవారు వరదానాలతో ఇంకెంత సంపన్నంగా ఉంటారు? ఇప్పటి సమయానుసారంగా అన్ని రకాలైన ప్రజలు నలువైపుల నుండి తమ అధికారాన్ని తీసుకునేటందుకు రావటం ప్రారంభం అయ్యింది. నలువైపుల సహయోగులు మరియు సంప్రదింపుల్లో ఉండేవారు వృద్ధి అవుతున్నారు. ప్రజల సీజన్ ప్రారంభమైపోయింది. మరి రాజులు తయారే కదా! లేక రాజకిరీటం అప్పుడప్పుడు అమరుతూ, అప్పుడప్పుడు అమరటం లేదా? సింహాసనాధికారులే కిరీటధారులుగా కాగలరు. సింహాసనాధికారులుగా కాకపోతే కిరీటం కూడా అమరదు. అందువలనే చిన్న చిన్న విషయాలలో అప్‌సెట్ అయిపోతున్నారు. ఇలా అప్‌సెట్ అవ్వటం అంటే సింహాసనాధికారులుగా కాలేదు అంటే సింహాసనంపై సరిగ్గా ఆసీనులు కాలేదు. సింహాసనాధికారి ఆత్మని వ్యక్తులేమిటి ప్రకృతి కూడా అప్‌సెట్ చేయలేదు. మాయ యొక్క నామరూపాలే ఉండవు. మరి అటువంటి సింహాసనాధికారి, కిరీటధారి వరదాని ఆత్మలేనా? మధువన బ్రాహ్మణుల యొక్క గొప్పతనం అర్థమైందా! ఈరోజు మధువననివాసీయుల అవకాశం. మిగిలినవారందరూ గ్యాలరీలో ఉన్నారు. గ్యాలరీ కూడా మంచిగా లభించింది. మంచిది. ఆదిరత్నాలు ఆది స్థితిలోకి వచ్చేశారు కదా! మధ్యలోనిది మర్చిపోయారు కదా! కొమ్మలను వదిలేశారు కదా! ఆదిరత్నాలందరు ఎగిరేపక్షులుగా తయారై వెళ్తున్నారు. బంగారు జింక వెనుక కూడా వెళ్ళకూడదు. ఏ రకమైన ఆకర్షణకి వశం అయ్యి క్రిందకి రాకూడదు. బుద్ధిని కదిలించేటందుకు ఎటువంటి పరిస్థితి వచ్చినా కానీ సదా అచంచలంగా, స్థిరంగా, నష్టోమోహ మరియు నిర్మాణంగా ఉండాలి. అప్పుడే ఎగిరే పక్షి అయ్యి ఎగురుతూ ఉంటారు మరియు ఎగిరింప చేస్తారు. సదా అతీతం మరియు సదా బాబాకి ప్రియం. ఏ వ్యక్తికి లేదా హద్దులోని ఏ ప్రాప్తికి ప్రియంగా కాకూడదు. జ్ఞానీ ఆత్మల ఎదురుగా ఈ హద్దులోని ప్రాప్తులే బంగారుజింక రూపంలో వస్తాయి. అందువలన ఓ ఆదిరత్నాలూ! ఆది పిత సమానంగా సదా నిరాకారి, నిర్వికారి, నిరహంకారిగా ఉండాలి. అర్థమైందా! మంచిది.

ఈవిధంగా ప్రతి కర్మలో తండ్రి యొక్క ప్రత్యక్ష స్వరూపాన్ని చూపించేవారికి, ప్రత్యక్ష ఫల స్వరూపులకు, సదా తక్షణ దానం మహాపుణ్యం చేసేవారికి, పుణ్యాత్మలకు ప్రతి కర్మలో బ్రహ్మాబాబాను అనుసరించేవారికి, చిత్రకారులై విశ్వం ముందు బాబా యొక్క చిత్రాన్ని చూపించే బ్రహ్మాబాబా సమాన శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

## మన్మోహినీ దీదీగారు సాకార శరీరం వదిలేసిన సమయంలో అవ్యక్తబాప్‌దాదా యొక్క మహావాక్యాలు ....... 30-7-83

ఈరోజు అచంచల రాజ్యాధికారులు, అచంచల స్థితిలో ఉండే విజయీ పిల్లలను చూస్తున్నారు. ఇప్పటి నుండి చలించని సంస్కారాల ఆధారంగానే చలించని రాజ్యం యొక్క ప్రాలబ్ధం పొందుతున్నారు. ప్రాలబ్ధం పొందే ముందు పురుషార్థం కల్పకల్పం చలించనివారిగా అయ్యారు. డ్రామాలోని ప్రతి దృశ్యాన్ని, డ్రామా చక్రంలో సంగమయుగీ బిందువుపై స్థితులై దేనిని చూసినా కానీ స్వతహాగానే అచంచలంగా స్థిరంగా ఉండగలరు. బిందువునుండి క్రిందకు వచ్చేస్తున్నారు. అందువలన అలజడి అవుతున్నారు. బ్రాహ్మణ శ్రేష్ఠ ఆత్మలందరూ సదా ఎక్కడ ఉంటున్నారు? మొత్తం చక్రంలో సంగమయుగం ఉన్నతమైన యుగం. చిత్రంలో కూడా సంగమయుగం యొక్క స్థానం ఉన్నతమైనది. మిగిలిన యుగాల్లో చూస్తే చిన్న యుగం ఈ ఉన్నతమైన బిందువుపై ఉన్నత స్థానంలో, ఉన్నతమైన స్థితిలో ఉన్నతమైన జ్ఞానంలో, ఉన్నతోన్నమైన బాబా స్మృతిలో, ఉన్నతోన్నతమైన సేవ యొక్క స్మృతి స్వరూపంగా ఉన్నట్లయితే సదా సమర్థంగా ఉంటారు. ఎక్కడ సమర్థత ఉంటుందో అక్కడ వ్యర్థం సదాకాలికంగా సమాప్తి అయిపోతుంది కదా లేక ఇంకా కొంచెం పాత వ్యర్థఖాతా ఉంది? బ్రాహ్మణ జన్మ తీసుకుంటూనే తనువు, మనస్సు, ధనం అన్నీ నీవే అని ప్రతిజ్ఞ చేసారు అంటే వ్యర్థసంకల్పం సమాప్తి అయిపోయింది. ఎందుకంటే మనస్సు సమర్థ బాబాకి ఇచ్చేసారు.

ఈ రెండు మూడు రోజుల్లో మనస్సు నీది అనే దానికి బదులు నాదిగా చేసుకోలేదు కదా? నిమిత్తమైన వారికి ఆజ్ఞ ఏమిటంటే మనస్సుతో సదా సమర్థంగా ఆలోచించండి. వ్యర్థానికి ఇంకా అవకాశం ఉందా? వ్యర్థం నడిచిందా? అది స్నేహం అని మీరు అంటారు. పరివారం యొక్క స్నేహం అనే త్రాడుతో అందరూ బందీ అయ్యి ఉన్నారు. అది అయితే చాలా మంచిది. స్నేహంతో ముత్యాలు రాలినవి అంటే ఆ ముత్యాలు చాలా అమూల్యమైనవి. కానీ ఎందుకు? ఏమిటి? అనే సంకల్పంతో కన్నీళ్ళు వచ్చాయి. అంటే వ్యర్థఖాతాలోకి జమ అవుతాయి. స్నేహం యొక్క ముత్యాలు మీ స్నేహీ అయిన దీదీ కంఠానికి హారంగా మెరుస్తున్నాయి. అటువంటి సత్యమైన స్నేహం యొక్క మాలలు దీదీ మెడలో చాలా ఉన్నాయి. కానీ ఒక్క శాతం అయినా అలజడి స్థితిలోకి వచ్చి కన్నీళ్ళు వచ్చాయి అంటే అది దీదీ దగ్గరకు చేరలేదు. ఎందుకు దీదీ సదా విజయీగా అచంచలంగా స్థిరమైన ఆత్మగా ఉండేవారు మరియు ఇప్పుడు కూడా ఉన్నారు. అటువంటి అచంచల ఆత్మ దగ్గరకు అలజడితో కూడిన ఆత్మ యొక్క సంకల్పాలు చేరుకోవు. అవి ఇక్కడే ఉండిపోతాయి. ముత్యాలుగా అయ్యి మాలలో మెరవవు. ఎటువంటి స్థితిలో ఉండే ఆత్మ దగ్గరకు అటువంటి స్థితిలో ఉండే ఆత్మ యొక్క స్మృతియే చేరుకుంటుంది. స్నేహం ఉంది. అది చాలా మంచి గుర్తు. స్నేహం ఉంటే స్నేహంతో అర్పణ చేయాలి కదా? ఎక్కడ సత్యమైన శ్రేష్ఠ స్నేహం ఉంటుందో అక్కడ దు:ఖం యొక్క అల కూడా ఉండదు. ఎందుకంటే దు:ఖధామం నుండి దాటేశారు కదా?

అందరి యొక్క మధురాతి మధురమైన నిందలు చేరుకున్నాయి. మా మధురమైన దీదీని ఎందుకు పిలిచారని. అందరూ నిందలు వేసారు. అప్పుడు బాప్‌దాదా అన్నారు. అందరికి మధురం అయిన దీది బాబాకు కూడా మధురమే కదా! మధురత కావాలంటే ఎవరిని పిలుస్తారు? మధురాతి మధురమైన వారిని పిలుస్తారు కదా!


Created by Universal Document Converter

మీరందరూ ఆలోచిస్తున్నారు మరియు మాటిమాటికీ అడుగుతున్నారు ఎడ్వాన్స్ పార్టీలోని విశేషాత్మలు ఇప్పటి వరకూ ఎందుకు గుప్తంగా ఉన్నారని. ప్రత్యక్షం చేయాలి అనుకుంటున్నారు కదా? సమయ ప్రమాణంగా ఎడ్వాన్స్ పార్టీ యొక్క ఆత్మలు శ్రేష్టయోగ బలం యొక్క శ్రేష్ట విధిని ప్రారంభం చేసే శ్రేష్ట ఆత్మలను పిలుస్తున్నారు. ఇటువంటి ఆది పరివర్తన యొక్క విశేష కార్యం కోసం ఆది కాలంలోని ఆదిరత్న ఆత్మలు కావాలి. విశేష యోగి ఆత్మలు కావాలి. యోగబలాన్ని ప్రయోగించేవారు కావాలి. భాగ్యవిధాత బాబా యొక్క భాగస్వామి ఆత్మలు కావాలి. భాగ్యవిధాత అని బ్రహ్మాబాబాని కూడా అంటారు. ఎందుకు పిలిచారో అర్ధమైందా? ఇక్కడేమి అవుతుంది? ఎలా అవుతుంది అని ఆలోచిస్తున్నారు కదా! బ్రహ్మాబాబా అవ్యక్తం అయినప్పుడు ఏమయ్యిందో ఎలా అయిందో చూసారు కదా? దాదీని ఒంటరిగా భావిస్తున్నారా? దాదీ భావించటం లేదు. కానీ మీరు భావిస్తున్నారు. అలా ఉన్నారు కదా! (దాదీ వైపు చూస్తూ) మీ అందరికి దివ్య ఐక్యత లేదా? దివ్య ఐక్యత గల భుజాలు కదా? ఈ గ్రూపు ఎందుకోసం తయారుచేసారు. సదా ఒకరికొకరు సహయోగి అవ్వటానికి ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎవరికి కావాలంటే వారికి అందరి సేవ కోసం హాజరుగా ఉండాలి. దాదీలకు కూడా పరస్పరం చాలా ప్రీతి ఉంది. మీకు తెలియదు. అందువలన ఇప్పుడు ఏమవుతుంది అని అనుకుంటున్నారు? ఒక దీదీ ఋజువు చేసి చూపించారు. ఆది రత్నాలు అయిన మేమందరమూ ఒకటే అని. చూపించారు కదా? బ్రహ్మాబాబా తర్వాత సాకారరూపంలో తొమ్మిది రత్నాలు పూజ్య ఆత్మలు సేవ అనే వేదికపై ప్రత్యక్షం అయ్యారు. ఈ తొమ్మిది రత్నాలు లేదా అష్టరత్నాలు మాలలో సదా ఒకరికొకరు సహయోగిగా ఉంటారు. అష్ట రత్నాల మాల ఎవరు? సేవలో ఎవరు ముందు చేస్తారో వారే అర్జునులు అంటే అష్ట రత్నాల మాల. సేవా వేదికపై అష్టరత్నాలు లేదా నవరత్నాలు తమ పాత్రను అభినయిస్తున్నారు. అష్టరత్నాలు పరస్పరం సదా స్నేహీ మరియు సదా సహయోగిగా ఉంటారు. అందువలన సదా ఆది నుండి సేవ యొక్క సహయోగి ఆత్మలు సదా సహయోగి పాత్రను అభినయిస్తూనే ఉంటారు. అర్ధమైందా? ఇంకా ఏమి ప్రశ్న ఉంది? చెప్తే దీదీతో యోగం చేస్తారు. డ్రామా యొక్క విచిత్ర పాత్ర, విచిత్ర చిత్రం మొదట చెప్పరు. అలజడి యొక్క పేపరు అకస్మాత్తుగా వస్తుంది. మరియు ఇప్పుడు కూడా ఈ విశేషాత్మ యొక్క పాత్ర ఇప్పటి వరకూ వెళ్ళిన ఆత్మల కంటే అతీతమయినది మరియు ప్రియమైనది. ప్రతీ సేవాక్షేత్రంలో ఈ శ్రేష్టాత్మ యొక్క తోడు, సహయోగం యొక్క అనుభూతి చేసుకుంటూ ఉంటారు. బ్రహ్మాబాబా యొక్క పాత్ర వేరు. అటువంటి పాత్ర ఇంకెవరికి ఉండదు. కానీ ఈ ఆత్మ యొక్క విశేషత ఏమిటంటే సేవలో ఉత్సాహ ఉల్లాసం ఇచ్చే యోగిగా, సహయోగిగా మరియు ప్రయోగిగా అవ్వటంలో సదా ఉంటుంది. అందువలన ఆత్మ యొక్క విశేష సంస్కారం ప్రతీ సమయం మీ అందరికీ కూడా సహయోగిగా ఉండే అనుభవం చేయిస్తుంది. ఇది కూడా ప్రతీ ఒక్క ఆత్మది ఎవరిది వారికే విచిత్ర పాత్ర. మంచిది.

మధువనానికి వచ్చి స్నేహ స్వరూపం చూపించారు. ఇది కూడా విశ్వ సేవలో నిమిత్త పాత్ర మీరందరూ రావటం వల్ల విశ్వంలో స్నేహం యొక్క అలలను, సువాసనలను, కిరణాలను వెదజల్లబడ్డాయి. అందువలన అందరికీ స్వాగతం. దీదీ తరపున కూడా బాప్‌దాదా స్నేహం యొక్క సేవా స్వరూపానికి శుభాకాంక్షలు ఇస్తున్నారు. దీదీ కూడా చూస్తున్నారు. టీ.వి.లో ఉన్నారు. మీరు కూడా వతనంలోకి వెళ్ళి చూడండి. ఇది కూడా సేవ యొక్క ముద్ర.


Created by Universal Document Converter

ఈరోజు సంఘటనలో కమల (దీదీ యొక్క లౌకిక వదిన) కూడా స్మృతి వచ్చారు. దీదీ కూడా జ్ఞాపకం చేసుకున్నారు. ఎవరయితే స్నేహీ శ్రేష్ఠ ఆత్మపట్ల తమ సహయోగం ఇచ్చారో అటువంటి అలసిపోని పిల్లలకు ఇక్కడ కూర్చున్నా, కూర్చోకపోయినా కానీ పిల్లలందరికీ శుభ భావన. శుభ కామన మరియు ఒకే సంలగ్నతతో తమ స్నేహం చూపించారు. వారు చాలా శ్రేష్ఠంగా ఉన్నారు. అందువలన బాప్‌దాదాకి విశేషంగా దీదీ చెప్పారు. నా తరుపున ఇటువంటి స్నేహీ సేవాధారి పరివారానికి ప్రియస్మృతులు మరియు కృతజ్ఞతలు ఇవ్వండి అని. అంటే దీదీ యొక్క పని ఈరోజు బాప్‌దాదా చేస్తున్నారు. ఈరోజు బాప్‌దాదా సందేశీ అయ్యి సందేశీ ఇస్తున్నారు. అయితే జరిగిందేదైతే ఉందో అది కూడా చాలా రహస్యాలతో నిండిన డ్రామా జరిగింది. మీ అందరికీ దీదీ అంటే ఇష్టం. దీదీకి సేవ అంటే ఇష్టం. అందువలన సేవ తనవైపు లాక్కుంది. ఏదైతే జరిగిందో అది పరివర్తనా పరదా తెరవటానికి చాలా మంచిగా జరిగింది. డాక్టర్ భగవతి యొక్క దోషం లేదు. భగవంతుడి యొక్క దోషం లేదు. ఎప్పుడూ కూడా డాక్టర్ గురించి కూడా ఆలోచించకూడదు. వీరు ఇలా చేసారు. ఇటువంటి ఆపరేషన్ చేసారు అని. డాక్టర్ యొక్క స్నేహం అంతిమం వరకూ తల్లి స్నేహంగానే ఉంది. అందువలన డాక్టర్ తన వైపు నుండి ఎటువంటి పొరపాటు చేయలేదు. ఇది డ్రామా యొక్క ఆట. అర్ధమైందా? అందువలన ఎటువంటి సంకల్పాలు చేయకూడదు.

ఈరోజు కేవలం ఆజ్ఞాకారి అయ్యి దీదీ తరపున సందేశీగా అయ్యి వచ్చాను. అచంచల స్థితిలో స్థితులయ్యేవారికి, అచంచల రాజ్యాధికారులకి, నిశ్చయబుద్ధి నిశ్చింత ఆత్మలకి, నిశ్చిత విజయం పొందే పిల్లలకు ఈరోజు త్రిమూర్తి ప్రియస్మృతులు ఇస్తున్నారు. బాప్‌దాదాతో పాటూ అందరికీ అతిప్రియమయిన దీదీ కూడా ప్రియస్మృతులు ఇస్తున్నారు. మరియు నమస్కారం చేస్తున్నారు.

## ముఖ్యమైన అన్నయ్యలు అక్కయ్యల మీటింగ్ సమయంలో అవ్యక్త బాప్‌దాదా యొక్క మధుర అమూల్య మహావాక్యాలు ..... 10-11-83

ఈరోజు సర్వశక్తుల సాగరుడు అయిన బాప్‌దాదా తన శక్తిసేనను చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి మస్తకం మధ్యలో త్రిశూలం అంటే త్రిమూర్తి స్మృతి యొక్క స్పష్టమైన గుర్తు కనిపిస్తుంది. శక్తికి గుర్తుగా త్రిశూలాన్ని చూపిస్తారు. అందరూ త్రిశూలధారి శక్తిసేన కదా? బాప్‌దాదా మరియు మీరు ఈ త్రిమూర్తి రూపంలో ఉంటున్నారా లేక అప్పుడప్పుడు ప్రత్యక్షం అయ్యి అప్పుడప్పుడు గుప్తం అయిపోతుందా? బాప్‌దాదాతో పాటు నేను కూడా శ్రేష్ఠశక్తిశాలి ఆత్మను. ఇది జ్ఞాపకం ఉంటుందా? ఈ త్రిమూర్తి స్మృతి ద్వారా శక్తిలో శివుడు కనిపిస్తారు. కొన్ని మందిరాలలో బాప్‌దాదా యొక్క కంబైండ్ రూపానికి స్మృతిచిహ్నం మరియు దానితో పాటూ శక్తిని కూడా చూపిస్తారు. ఈ త్రిమూర్తి స్మృతి స్వరూపస్థితి ద్వారా సహజంగానే సాక్షాత్కారమూర్తిగా అయిపోతారు. ఇప్పుడయితే సేవాధారిమూర్తి, ఉపన్యాసమూర్తి, మాస్టర్ శిక్షకులుగా అయ్యారు. ఇప్పుడు సాక్షాత్కారమూర్తిగా అవ్వాలి. సహజయోగిగా అయ్యారు. కానీ శ్రేష్ఠయోగిగా అవ్వాలి. తపస్వీగా అయ్యారు. కానీ మహాతపస్వీగా అవ్వాలి.


Created by Universal Document Converter

ఈరోజు సంఘటనలో కమల (దీదీ యొక్క లౌకిక వదిన) కూడా స్మృతి వచ్చారు. దీదీ కూడా జ్ఞాపకం చేసుకున్నారు. ఎవరయితే స్నేహీ శ్రేష్ఠ ఆత్మపట్ల తమ సహయోగం ఇచ్చారో అటువంటి అలసిపోని పిల్లలకు ఇక్కడ కూర్చున్నా, కూర్చోకపోయినా కానీ పిల్లలందరికీ శుభ భావన. శుభ కామన మరియు ఒకే సంలగ్నతతో తమ స్నేహం చూపించారు. వారు చాలా శ్రేష్టంగా ఉన్నారు. అందువలన బాప్‌దాదాకి విశేషంగా దీదీ చెప్పారు. నా తరుపున ఇటువంటి స్నేహీ సేవాధారి పరివారానికి ప్రియస్మృతులు మరియు కృతజ్ఞతలు ఇవ్వండి అని. అంటే దీదీ యొక్క పని ఈరోజు బాప్‌దాదా చేస్తున్నారు. ఈరోజు బాప్‌దాదా సందేశీ అయ్యి సందేశీ ఇస్తున్నారు. అయితే జరిగిందేదైతే ఉందో అది కూడా చాలా రహస్యాలతో నిండిన డ్రామా జరిగింది. మీ అందరికీ దీదీ అంటే ఇష్టం. దీదీకి సేవ అంటే ఇష్టం. అందువలన సేవ తనవైపు లాక్కుంది. ఏదైతే జరిగిందో అది పరివర్తనా పరదా తెరవటానికి చాలా మంచిగా జరిగింది. డాక్టర్ భగవతి యొక్క దోషం లేదు. భగవంతుడి యొక్క దోషం లేదు. ఎప్పుడూ కూడా డాక్టర్ గురించి కూడా ఆలోచించకూడదు. వీరు ఇలా చేసారు. ఇటువంటి ఆపరేషన్ చేసారు అని. డాక్టర్ యొక్క స్నేహం అంతిమం వరకూ తల్లి స్నేహంగానే ఉంది. అందువలన డాక్టర్ తన వైపు నుండి ఎటువంటి పొరపాటు చేయలేదు. ఇది డ్రామా యొక్క ఆట. అర్ధమైందా? అందువలన ఎటువంటి సంకల్పాలు చేయకూడదు.

ఈరోజు కేవలం ఆజ్ఞాకారి అయ్యి దీదీ తరపున సందేశీగా అయ్యి వచ్చాను. అచంచల స్థితిలో స్థితులయ్యేవారికి, అచంచల రాజ్యాధికారులకి, నిశ్చయబుద్ధి నిశ్చింత ఆత్మలకి, నిశ్చిత విజయం పొందే పిల్లలకు ఈరోజు త్రిమూర్తి ప్రియస్మృతులు ఇస్తున్నారు. బాప్‌దాదాతో పాటూ అందరికీ అతిప్రియమయిన దీదీ కూడా ప్రియస్మృతులు ఇస్తున్నారు. మరియు నమస్కారం చేస్తున్నారు.

## ముఖ్యమైన అన్నయ్యలు అక్కయ్యల మీటింగ్ సమయంలో అవ్యక్త బాప్‌దాదా యొక్క మధుర అమూల్య మహావాక్యాలు ..... 10-11-83

ఈరోజు సర్వశక్తుల సాగరుడు అయిన బాప్‌దాదా తన శక్తిసేనను చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి మస్తకం మధ్యలో త్రిశూలం అంటే త్రిమూర్తి స్మృతి యొక్క స్పష్టమైన గుర్తు కనిపిస్తుంది. శక్తికి గుర్తుగా త్రిశూలాన్ని చూపిస్తారు. అందరూ త్రిశూలధారి శక్తిసేన కదా? బాప్‌దాదా మరియు మీరు ఈ త్రిమూర్తి రూపంలో ఉంటున్నారా లేక అప్పుడప్పుడు ప్రత్యక్షం అయ్యి అప్పుడప్పుడు గుప్తం అయిపోతుందా? బాప్‌దాదాతో పాటు నేను కూడా శ్రేష్ఠశక్తిశాలి ఆత్మను. ఇది జ్ఞాపకం ఉంటుందా? ఈ త్రిమూర్తి స్మృతి ద్వారా శక్తిలో శివుడు కనిపిస్తారు. కొన్ని మందిరాలలో బాప్‌దాదా యొక్క కంబైండ్ రూపానికి స్మృతిచిహ్నం మరియు దానితో పాటూ శక్తిని కూడా చూపిస్తారు. ఈ త్రిమూర్తి స్మృతి స్వరూపస్థితి ద్వారా సహజంగానే సాక్షాత్కారమూర్తిగా అయిపోతారు. ఇప్పుడయితే సేవాధారిమూర్తి, ఉపన్యాసమూర్తి, మాస్టర్ శిక్షకులుగా అయ్యారు. ఇప్పుడు సాక్షాత్కారమూర్తిగా అవ్వాలి. సహజయోగిగా అయ్యారు. కానీ శ్రేష్ఠయోగిగా అవ్వాలి. తపస్వీగా అయ్యారు. కానీ మహాతపస్వీగా అవ్వాలి.


Created by Universal Document Converter

ఈరోజుల్లో సేవ అయినా, తపస్సు అయినా, చదువు అయినా, పురుషార్థం అయినా, పవిత్రత అయినా, ఏ విధంగా నడుస్తుందో తెలుసా? సహజయోగి యొక్క "సహజం" అనే శబ్దం ద్వారా నడుస్తుంది. కానీ అంతిమ సమయప్రమాణంగా వర్తమాన మనుష్య ఆత్మలకు వాణి ద్వారా కాదు. శ్రేష్ట తరంగాలు, శ్రేష్ట వాయుమండలం ద్వారా సహజంగా సాక్షాత్కారం అవ్వాలి. దాని అవసరం ఉంది. అనుభవం కూడా సాక్షాత్కారంతో సమానంగా వినిపించేవారు చాలామంది ఉన్నారు. ఎవరికి వినిపిస్తున్నారో వారు కూడా వినిపించటంలో తక్కువైన వారు కాదు. కానీ సాక్షాత్కారం చేయించటంలో లోపం ఉంది. అది చేయించలేకపోతున్నారు. ఇదే విశేషత, నవీనత, సిద్ధి శ్రేష్టాత్మలైన మీలో ఉంది. ఈ విశేషతనే వేదిక పైకి తీసుకురండి. ఈ విశేషత ఆధారంగానే అందరూ మేము చూసాం, మేము పొందాం అని వర్ణన చేస్తారు. మేము కేవలం వినటం కాదు, కానీ సాక్షాత్తు బాబా యొక్క మెరుపును అనుభవం చేసుకున్నాం. ఫలానా అక్కయ్య లేదా ఫలానా అన్నయ్య మాట్లాడుతున్నారు అనే అనుభవం కాదు. వీరి ద్వారా అలౌకిక శక్తి మాట్లాడుతుంది అనుకోవాలి. ఎలా అయితే ఆదిలో బ్రహ్మాబాబాకి సాక్షాత్కారం అయ్యింది. ఈ విశేషశక్తిని ఏమి వర్ణన చేసారు? వీరు ఎవరు? ఏమిటి? అని. అలాగే వినేవారికి అనుభవం అవ్వాలి వీరు ఎవరు అని. కేవలం విషయాలు వినిపించటం కాదు, మస్తకం మధ్యలో జ్యోతి స్వరూపం కనిపించాలి. ఈ నవీనత అందరి యొక్క గ్రహింపు అనే నేత్రాన్ని తెరుస్తుంది. ఇప్పుడు గ్రహించే నేత్రం ఇంకా తెరుచుకోలేదు. ఇప్పుడయితే ఇతరుల వరుసలోకి మిమ్మల్ని తీసుకువస్తున్నారు. ఫలానావారు ఉన్నారు కదా! అలాంటివారు వీరు. ఇక్కడ ఫలానావారు చెప్తున్నారు.ఇక్కడ వీరు కూడా అలాగే చెప్తున్నారు. వీరు కూడా అదే చేస్తున్నారు అంటున్నారు. కానీ వీరు వారే. వీరినే మేము ఆహ్వానిస్తున్నాం. వీరి కోసమే మేము ఎదురు చూస్తున్నాం అనే ఈ అనుభవం అవసరం. దీనికి సాధనం కేవలం ఒక విషయాన్ని పరివర్తన చేయండి. సహజం అనే శబ్దాన్ని పవిత్ర ప్రవృత్తిలో ఉపయోగించకండి. ఇది సహజసిద్ధి స్వరూపులుగా అవ్వటంలో ఉపయోగించండి. శ్రేష్టయోగి యొక్క అల, మహా తపస్వీమూర్తి యొక్క అల, ఆత్మీయత యొక్క అల ఇప్పుడు అవసరం. ఇప్పుడు ఈ పరుగు పెట్టండి. సందేశం ఎంతమందికి ఇచ్చాం అని కాదు. ఇదైతే ఏడు రోజుల కోర్సు తీసుకున్నవారి పని. వారు కూడా ఈ సందేశాన్ని ఇవ్వగలరు. కానీ ఇప్పుడు ఈ పోటీ చేయండి. అనుభవం ఎంతమందికి చేయించారని. అనుభవం చేయించాలి. అనుభవీగా తయారుచేయాలి. ఇప్పుడు ఈ అల నాలుగు వైపులా ఉండాలి. అర్థమయ్యిందా?

84వ సం॥రం వస్తుంది. 84 గంటల శక్తి ప్రసిద్ధం కదా? అన్ని దేవీల మహిమ జరుగుతుంది. 84వ సం॥రంలో గంట మ్రోగిస్తారు కదా? అందువల్లనే 84 గంటల మహిమ కూడా ఉంది. ఇప్పుడు ఆదిలోలాగ సాక్షాత్కారాల అల వ్యాపింపచేయండి.

మీరు సాక్షాత్తు బాబా సమానంగా అవ్వండి. అప్పుడు స్వతహాగానే సాక్షాత్కారం జరుగుతుంది. సాక్షాత్తు బాబా సమానంగా అవ్వటమే సాక్షాత్కారాల తాళంచెవి లభించటం. ఇప్పుడు కొద్దికొద్దిగా అనుభవం చేసుకుంటున్నారు. కానీ దీనిని నలువైపులా వ్యాపింపచేయండి. మేళాలలో కూడా అలలు వ్యాపిస్తాయి కదా! చాలా మేళాలు, ఉత్సవాలు కూడా చేసారు. ఇప్పుడు కలయిక యొక్క ఉత్సవం జరుపుకోండి. 84వ సం॥రం యొక్క ప్లాన్ తయారుచేసుకోవటానికి వచ్చారు. అన్నింటికంటే మొదట ప్లాన్ స్వయాన్ని సర్వ బలహీనతలు లేకుండా స్పష్టంగా


Created by Universal Document Converter

తయారుచేసుకోండి. అప్పుడే సాక్షాత్కారం అవుతుంది. ఈ మీటింగ్‌లో ఇదే ప్లాన్ ప్రత్యక్షంలోకి తీసుకువస్తే సేవ మీ చరణాల దగ్గర వంగుతుంది. ఇప్పుడు బాప్‌దాదాకి ఈ ఆశను పూర్తి చేయాలి. ఆశ ఇప్పుడు పూర్తి కాలేదు. మీటింగ్ అయిపోతుంది కానీ బాప్‌దాదా దగ్గర అందరి చార్టు ఉంది. గౌరవం ఉంచుకోవటం కోసం బాప్‌దాదా చెప్పరు. మంచిది. ఈరోజు కలుసుకోవటానికి వచ్చారు. చార్టు చెప్పటానికి రాలేదు. (దాదీని) మీ సఖి (దీదీ) ఎక్కడ ఉన్నారు? గర్భంలోనా? నిమిత్తంగా గర్భంలో, కానీ ఇప్పుడు కూడా సేవ యొక్క పరిక్రమణ చేస్తున్నారు. ఎలాగైతే బ్రహ్మతో పాటూ సాకారంలో జగదాంబ తోడుగా ఉండేవారు. అలాగే ఇప్పుడు అవ్యక్త బ్రహ్మతో పాటూ సేవలో తోడుగా ఉండే పాత్రను అభినయిస్తున్నారు. నిమిత్తంగా కర్మేంద్రియాల యొక్క బంధన ఉంది. కానీ విశేషంగా సేవ యొక్క బంధన ఉంది. ఎలాగైతే యజ్ఞ స్థాపన యొక్క వ్యవహారం మొదట విశేషరూపంలో జగదాంబ సంభాళించారు. జగదాంబ తర్వాత విశేషంగా నిమిత్తరూపంలో ఈ ఆత్మనే (దీదీ) ఉంచారు. ఇంకా ఇతరులు కూడా తోడుగా ఉండేవారు. కానీ విశేష వేదికపై సాకార బ్రహ్మతో పాటూ పాత్రను అభినయించారు. ఇప్పుడు కూడా బ్రహ్మబాబా మరియు దీదీ పరస్పరం ఆత్మిక సంభాషణ మనోరంజనం, సేవ యొక్క రకరకాల పాత్ర నడుస్తూ ఉంది. క్రొత్త సృష్టి యొక్క స్థాపన కూడా విశేషంగా బ్రహ్మతో పాటూ అనన్య ఆత్మల యొక్క పాత్ర వేగంగా నడుస్తుంది. ఎలాగైతే సాకారంలో దీదీ యొక్క విశేష సంస్కారం, సేవ యొక్క ప్లాన్స్‌ని ప్రత్యక్షంలోకి తీసుకు వచ్చేవారు, ఉత్సాహ ఉల్లాసాలు ఇచ్చేవారో అలాగే ఇప్పుడు కూడా అదే సంస్కారం క్రొత్త ప్రపంచం యొక్క స్థాపనా కార్యానికి లేదా కార్యార్థం నిమిత్తమైన గ్రూపుకి తీవ్రగతిని ఇచ్చే పాత్ర నడుస్తుంది. దీదీ యొక్క విశేష వాక్యం జ్ఞాపకం ఉందా? ఉత్సాహ ఉల్లాసాల్లోకి తీసుకురావటానికి విశేషంగా ఏ మాట మాట్లాడేవారు? సదా ఇదే మాట అంటుండేవారు - కొంచెం క్రొత్తదనం చేయండి అని. ఇప్పుడు ఏం జరుగుతుంది? మాటిమాటికీ అడుగుతూ ఉండేవారు ఏమి నవీనత తీసుకువచ్చారని. అలాగే ఇప్పుడు కూడా అవ్యక్త బ్రహ్మతో మాటిమాటికీ ఈ మాటలతో ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. ఎడ్వాన్స్ పార్టీ కూడా ఉత్సాహ ఉల్లాసాలు తీసుకువస్తున్నారు. ఇప్పటి వరకూ ఏమి చేసారు? ఏం జరుగుతుంది అని. అదే సంస్కారాన్ని ఇప్పుడు కూడా ప్రత్యక్షంలోకి తీసుకువస్తున్నారు. ఎవరిని కూర్చోనిచ్చేవారు కాదు కదా? ఎడ్వాన్స్‌పార్టీని కూడా వేదిక పైకి తీసుకువచ్చే బాండు నింపుతున్నారు. కంట్రోలర్ సంస్కారం ఉండేది కదా! ఇప్పుడు ఎడ్వాన్స్ పార్టీకి కంట్రోలర్. సేవా సంస్కారం కూడా ఇప్పుడు ప్రత్యక్షరూపంలో ఉంది. అర్థమైందా ఇప్పుడు దీదీ ఎక్కడ ఉన్నారో? ఇప్పుడు ఈ విశ్వం అంతా చక్రం తిరుగుతున్నారు. సీట్ తీసుకున్న తర్వాత చెప్తాను. ఇప్పుడు ఆమె కూడా మీకు సహయోగం ఇవ్వటానికి చాలా చాలా ప్లాన్స్ తయారు చేస్తున్నారు. ఇప్పుడు ఆలశ్యం అవ్వదు. మంచిది.

సదా శ్రేష్టయోగి, సదా మహా తపస్వీమూర్తి, సాక్షాత్ బాబా సమానంగా అయ్యి బాబా యొక్క సాక్షాత్కారాలు చేయించేవారికి, మేం చూసాం, పొందాం అనే అల ప్రాప్తింపచేసేవారికి, మహా తపస్వీమూర్తులకి, సర్వ స్నేహీలకి, సేవలో నిమగ్నం అయ్యి ఉండేవారికి, పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# తక్షణమే దానం మహాపుణ్యం అనే దాని యొక్క రహస్యం ...... 1-12-83

సర్వ సమర్ధ అవ్యక్త బాప్‌దాదా తన శక్తిశాలి సమర్ధ పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు విధాత, వరదాత బాబా తన నలువైపులా ఉన్న అతి స్నేహి, సేవాధారి పిల్లలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న సమర్ధ పిల్లలు తమ స్నేహం అనే విశేషత ద్వారా దూరంగా ఉన్నా కానీ సమీపమే స్నేహం యొక్క సంబంధం ద్వారా బుద్ధి యొక్క స్పష్టత మరియు స్వచ్ఛత ద్వారా సమీపంగా, సన్ముఖంగా అనుభవం చేసుకుంటున్నారు. మూడవనేత్రం అంటే దివ్యత ద్వారా వారి నయనాలు బుద్ధి రూపీ టి.వీ. దూరదృశ్యాలు స్పష్టంగా అనుభవం అవుతాయి. ఎలాగైతే ఈ వినాశీ ప్రపంచం యొక్క వినాశీ సాధనం అయిన టి.విలో విశేష కార్యక్రమాల సమయంలో అందరూ స్విచ్ వేసుకుని కూర్చుంటారు. అలాగే పిల్లలు కూడా విశేష సమయంలో స్మృతి అనే స్విచ్ వేసుకుని కూర్చున్నారు. అందరూ దూరదర్శన్ ద్వారా దూరదృశ్యాలను కూడా సమీపంగా అనుభవం చేసుకునే పిల్లలను బాప్‌దాదా చూసి హర్షిస్తున్నారు. ఒకే సమయంలో రెండు సభలను చూస్తున్నారు.

ఈరోజు విశేషంగా వతనంలో బ్రహ్మాబాబా పిల్లలని స్మృతి చేస్తున్నారు ఎందుకంటే పిల్లలందరూ ఎప్పటి నుండి అయితే బ్రాహ్మణ జీవితంలో నడుస్తున్నారో ఆ బ్రాహ్మణులు సమయానుసారంగా గమ్యం అంటే సంపూర్ణ స్థితి వరకూ ఏ వేగంతో వెళ్తున్నారు అని ఫలితాన్ని చూస్తున్నారు. నడవటం అయితే అందరూ నడుస్తున్నారు. కానీ వేగం ఏమిటి? ఏమి చూశారు? వేగంలో సదా ఒకే తీవ్రవేగం ఉండాలి దానిలో కూడా కొద్దిమందిని చూశారు. బ్రహ్మాబాబా వేగాన్ని చూసి పిల్లలని ప్రశ్నిస్తున్నారు - జ్ఞానసాగరులు అయ్యి అంటే మూడు కాలాలూ తెలిసినవారిగా అయ్యి పురుషార్ధం మరియు పరిమాణాన్ని తెలుసుకుని, విధి మరియు సిద్ధిని తెలుసుకుని మరలా సదాకాలిక తీవ్రవేగాన్ని ఎందుకు తయారు చేసుకోలేకపోతున్నారు. ఏమి జవాబు ఇచ్చి ఉంటారు? కారణం కూడా తెలుసు నివారణకి విధి కూడా తెలుసు అయినా కానీ కారణాన్ని నివారణలోకి మార్చలేకపోతున్నారు.

బాబా నవ్వుతూ బ్రహ్మాబాబాతో అన్నారు - చాలామంది పిల్లలకి ఒక అలవాటు చాలా పాతగా మరియు గట్టిగా అయిపోయింది అది ఏమిటి? ఏమి చేస్తున్నారు. బాబా ప్రత్యక్షఫలాన్ని అంటే తాజాఫలాన్ని తినటానికి ఇస్తున్నారు కానీ అలవాటు వలన కష్టంతో ఆ తాజా ఫలాన్ని కూడా పాడైపోయే వరకూ ఉంచుకుని తింటున్నారు. చేసేస్తాం, అయిపోతుంది. తప్పక అవ్వాల్సిందే, తయారు అవ్వాల్సింది మొదటి నెంబరే, రావటం అయితే మాలలోనే అని ఇలా ఆలోచిస్తూ, ఆలోచిస్తూ వరుస తయారు చేసుకుంటూ, చేసుకుంటూ ప్రత్యక్షఫలాన్ని భవిష్య ఫలంగా తయారు చేసేస్తున్నారు. చేస్తాం అంటే భవిష్య ఫలం ఆలోచించారు, చేశారు అంటే ప్రత్యక్షఫలం తిన్నారు స్వపట్ల అయినా, సేవపట్ల అయినా ప్రత్యక్ష ఫలం లేదా సేవ యొక్క తాజా ఫలం తక్కువ తింటున్నారు. శక్తి దేనితో వస్తుంది? తాజా ఫలంతోనా? ఎండిపోయినా ఫలంతోనా? కొంతమందికి అలవాటు ఉంటుంది తిందాం అనుకుంటూ తాజాఫలాన్ని ఎండబెట్టుకుంటారు. అలాగే ఇక్కడ కూడా అంటున్నారు ఇది అయిపోతే చేస్తాం అని ఎక్కువగా ఆలోచిస్తున్నారు, ఆలోచించారు. ఆజ్ఞ లభించింది మరియు వెంటనే చేసేయాలి. మరలా ఆలోచిస్తున్నారు ఆజ్ఞ అనుసారంగానే నడిచాం కానీ ఫలితం


Created by Universal Document Converter

అంతగారాలేదని. ఎందుకు? సమయం పడితే వేళను అనుసరించే వినిపిస్తారు మరియు తయారుచేస్తారు. దీని కారణంగా వేళ మారటంతో వాయుమండలం, వృత్తి, తరంగాలు అన్నీ మారిపోతున్నాయి అందువలనే మహిమ ఉంది - వెంటనే దానం చేయటం మహాపుణ్యం. ఆజ్ఞ లభించగానే ఆ వేళలోనే ఆ ఉల్లాసంలోనే చేసేయాలి. ఇలా సేవ యొక్క తాజా ఫలం లభిస్తుంది. దీనిని స్వీకరించటం అంటే పొందటం ద్వారా శక్తిశాలి ఆత్మగా అయ్యి స్వతహాగానే తీవ్రవేగంలో నడుస్తారు. అందరూ తింటున్నారా కానీ ఏ ఫలం తింటున్నారో పరిశీలించుకోవాలి. బ్రహ్మాబాబా పిల్లలందరినీ తాజా ఫలం తిని శక్తిశాలి ఆత్మగా తయారై తీవ్రవేగం నడవాలని సంకల్పం ఇస్తున్నారు. బ్రహ్మాబాబా యొక్క ఈ సంకల్పాన్ని సదా స్మృతిలో ఉంచుకుంటూ ప్రతీ సమయం ప్రతీ కర్మ యొక్క శ్రేష్ఠ లేదా తాజాఫలాన్ని తింటూ ఉండండి. అప్పుడు ఏ రకమైన బలహీనత అనే వ్యాధి రాలేదు. బ్రహ్మాబాబా నవ్వుకుంటున్నారు. వర్తమాన సమయం యొక్క వినాశీ డాక్టర్స్ కూడా ఏమి సలహా ఇస్తున్నారు. అన్నీ తాజా అయినవి తినండి ఎండబెట్టుకుని ముగ్గబెట్టుకుని తినకండి. రూపం మార్చి తినకండి అని చెప్తారు కదా. బ్రహ్మాబాబా కూడా పిల్లలకు చెప్తున్నారు సమయప్రమాణంగా ఏదైతే శ్రీమతం ఏ రూపంతో లభిస్తుందో ఆ సమయంలోనే ఆ రూపంతోనే ప్రత్యక్షంలోకి తీసుకురండి అప్పుడు సదా బ్రహ్మాబాబా సమానంగా తక్షణ దాని మహా పుణ్యాత్మ అయ్యి మొదటినెంబరులోకి వస్తారు. బ్రహ్మాబాబా మరియు జగదాంబ మొదటి రాజ్యాధికారులు ఇద్దరి విశేషత చూశారు. ఆలోచించిన వెంటనే చేసేవారు. ఇవి చేసిన తర్వాత ఇది చేస్తాను అని ఆలోచించలేదు.ఇదే విశేషతలో తల్లిని అనుసరించే వారు మహా పుణ్యాత్మ అయ్యి శ్రేష్ఠఫలాన్ని తింటారు మరియు సదా శక్తిశాలిగా ఉంటారు. స్వప్నంలో కూడా సంకల్పమాత్రంగా అయినా కానీ బలహీనత ఉండదు. ఇలా సదా తీవ్రగతిలో నడుస్తున్నారు కానీ కొద్దిమందిలో కొద్దిమంది.బ్రహ్మాబాబా సాకార సృష్టి రచయిత, సాకార రూపంలో పాలన యొక్క పాత్ర అభినయించారు కాబట్టి సాకార రూపంలో పాత్ర అభినయించే పిల్లలంటే విశేష స్నేహం. ఎవరితో విశేష స్నేహం ఉంటుందో వారి బలహీనతే తమ బలహీనతగా భావిస్తారు. బ్రహ్మాబాకి పిల్లల యొక్క ఈ బలహీనతని చూసి స్నేహం వస్తుంది ఇప్పుడిప్పుడే సదా శక్తిశాలి, సదా తీవ్రపురుషార్థిగా, సదా ఎగిరేకళలో ఉండేవారిగా అయిపోవాలని. మాటిమాటికి చేసే శ్రమ నుండి విడిపోవాలి. విన్నారా బ్రహ్మాబాబా విషయాలు. బ్రహ్మాబాబా యొక్క నయనాలలో పిల్లలే నిండి ఉన్నారు. బ్రహ్మాబాబా ఏ విశేష భాష మాట్లాడతారో తెలుసా? మాటిమాటికి ఇదే అంటారు - నా పిల్లలు. నా పిల్లలు అని. శివబాబా నవ్వుకుంటున్నారు. అయ్యిందే బ్రహ్మాకు పిల్లలుగా అందువలనే మీ ఇంటి పేరు కూడా బ్రహ్మాకుమారీ, కుమారులు అంటారు కదా. శివ కుమారీ, కుమారులు అనరు కదా! వెంట కూడా బ్రహ్మాబాబాయే వస్తారు. రకరకాల పేర్లతో ఎక్కువ సమయం బ్రహ్మాబాబాయే మీ తోడుగా ఉంటారు కదా. బ్రహ్మ ముఖవంశావళి. శివబాబా అయితే తోడుగానే ఉంటారు. అయినా కానీ సాకార రూపంలో బ్రహ్మాబాబాకే పాత్ర ఉంది. మంచిది ఇంకా ఆత్మిక సంభాషణ తర్వాత చెప్తాను. సదా తక్షణమే దానం చేసే మహాపుణ్యాత్మలకు ఆలోచించటం మరియు చేయటంలో సదా తీవ్ర పురుషార్థీలకు, ప్రతీ సంకల్పం, ప్రతీ సెకను సేవాఫలం తినేవారికి. సదా శక్తిశాలిగా అయ్యి తల్లిని తండ్రిని అనుసరించే వారికి, సదా బ్రహ్మాబాబా యొక్క సంకల్పాన్ని సాకారంలోకి తీసుకువచ్చేవారికి, దేశ విదేశాలలో నలువైపులా ఉన్న సమర్థ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

పూజ్య పదవిలో కూడా శాతం ఉంటుంది. పూర్తి పూజ జరుగదు మరియు ప్రాలబ్ధంలో కూడా శాతంలోనే ఉండిపోతారు. మంచిది.

ఈరోజు చాలామంది క్రొత్తవారి నుండి పాతవారు అయిన పిల్లలు వచ్చారు. క్రొత్త పిల్లలు అనండి లేదా కల్పకల్పం యొక్క అధికారి పిల్లలు అనండి. ఏదైనా కానీ తమ అధికారం తీసుకోవటానికి మరలా తమ స్థానానికి చేరుకున్నారు. అందరికంటే ఎక్కువ సంతోషం ఎవరికి ఉంటుంది. నాకే ఉంటుంది అని ప్రతి ఒక్కరూ భావిస్తున్నారా లేక కొంతమందికి ఎక్కువ, కొంతమందికి తక్కువ అని భావిస్తున్నారా? అధికారి పిల్లలకు విశేషంగా కలయిక యొక్క అధికారం ఇవ్వటానికి బాప్‌దాదా కూడా రావలసివస్తుంది.

తండ్రికి పిల్లలంటే స్నేహం ఎక్కువా లేక పిల్లలకి తండ్రి కంటే స్నేహం ఎక్కువా? తెగిపోని స్నేహం ఎవరికి ఉంది? బాప్‌దాదా అయితే పిల్లలని తనకంటే ముందుంచుతారు. మొదట పిల్లలు. పిల్లలకి స్మృతి లేదా స్నేహం ఇవ్వకపోతే బాబా ఎవరికి ఇస్తారు? అందువలన ముందు పిల్లలు తర్వాత తండ్రి. సదా పిల్లలను ముందు నడిపిస్తారు. తర్వాత తండ్రి నడుస్తారు. అందువలన బాప్‌దాదా కూడా అటువంటి పిల్లలను చూసి హర్షిస్తున్నారు. తెగిపోని స్నేహం మరియు ప్రేమలో లీనం అయిపోయే పిల్లలు కూడా ఉన్నారు. అటువంటి పిల్లల యొక్క మాల కూడా ఉంది. దేశంలో ఉన్నా విదేశంలో ఉన్నా. రెండు వైపులా ఇటువంటి పిల్లలు కూడా ఉన్నారు. వారికి బాబా మరియు సేవ తప్ప ఇక ఏ విషయం స్మృతిలో ఉండదు.

ఈవిధమైన సంపూర్ణ అదృష్టవంతులకు, సంపన్న అధికారాన్ని పొందే అధికారులకు, సదా బాబా మరియు నేను అనే కంబైండ్ రూపంలోఉండేవారికి, స్నేహసాగరంలో ఇమిడిపోయే వారికి, లక్కీ మరియు లవ్లీ పిల్లలకు, భాగ్యవిధాత, వరదాత బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగీ బ్రాహ్మణులు తెలివైన వ్యాపారస్తులు, రత్నాగరులు...... 3-12-83

ఈరోజు రత్నాగరుడు అయిన బాబా తన వ్యాపారధారి పిల్లలతో మాట్లాడుతున్నారు. పిల్లలందరూ వ్యాపారం చేసారు. ఎవరితో వ్యాపారం చేసారు మరియు లేక వారే చేసారా? ప్రపంచంవారి లెక్కతో చాలా అమాయక పిల్లలు. కానీ అమాయక పిల్లలే చతురమైన భగవంతుడిని తెలుసుకున్నారు. అంటే అమాయకులయ్యారా లేక చతురమైనవారు అయ్యారా? ప్రపంచంలోని వారు తమని తాము ఏ విషయాలలో అయితే చతురులుగా భావిస్తున్నారు. మిమ్మల్ని అమాయకులుగా భావిస్తున్నారు. కానీ మీరందరూ వారిని అమాయకులు అంటారు. ఎందుకంటే చతురమైన భగవంతుడిని తెలుసుకునే తెలివి, చతురత వారిలో లేదు. మీరు మూలాన్ని తెలుసుకున్నారు. వారు విస్తారంలోకి వెళ్తున్నారు. మీరందరూ ఒకటిలోనే కోట్లు పొందారు. కానీ వారు నూరుకోట్లు, పదివేలకోట్లు అంటూ లెక్కపెట్టుకుంటూనే ఉన్నారు. గ్రహించే నేత్రం లేదా శ్రేష్ఠ జ్ఞాననేత్రం కల్పకల్పం ఎవరికి లభిస్తుంది? అమాయక ఆత్మలు అయిన మీకే. వారు ఏమిటి మరియు ఎందుకు, ఇలా


Created by Universal Document Converter

మరియు ఎలా అనే విస్తారంలో వెతుకుతూనే ఉన్నారు. కానీ మీరందరూ వారే నా తండ్రి, నా బాబా అంటూ రత్నాగరుడితో వ్యాపారం చేసేవారు. జ్ఞానసాగరుడు లేదా రత్నాగరుడు రత్నాలను పళ్ళాలతో నిండా నింపి ఇస్తున్నారు. ఆ రత్నాలతో ఆడుకుంటున్నారా? రత్నాలతో పాలింపబడుతున్నారా? రత్నాలలో ఊగుతున్నారా? రత్నాలే రత్నాలు! లెక్కపెట్టగలరా ఎన్ని రత్నాలు లభించాయో? అమృతవేళ కళ్ళు తెరుస్తూ బాబాతో కలుసుకుని రత్నాలతో ఆడుకుంటున్నారు కదా! రోజంతటిలో ఏమి వ్యాపారం చేస్తున్నారు కదా! బుద్ధిలో జ్ఞానరత్నాల యొక్క పాయింట్స్ లెక్క పెడుతున్నారు కదా! రత్నాల వ్యాపారి రత్నాల ఖజానాకి యజమాని. ఎంతగా కార్యంలో ఉపయోగిస్తే అంతగా పెరుగుతుంది. వ్యాపారం చేయటం అంటే సంపన్నంగా అవ్వటం. వ్యాపారం చేయటం వచ్చిందా? వ్యాపారం చేసేవారు చేసేసారా? లేక ఇప్పుడు చేయాలా? వ్యాపారస్తులు నెంబర్‌వారీయా లేక అందరూ నెంబర్‌వన్‌యేనా? లక్ష్యం అయితే అందరిదీ మొదటి నెంబరే. కానీ మొదటి నెంబరువారు సదా రత్నాలలో ఎంతగా నిమగ్నం అయి ఉంటారంటే ఇక ఏ ఇతర విషయాలు చూసే, వినే మరియు ఆలోచించే ఖాళీయే ఉండదు. ఆ హడావిడి చూసి మాయ కూడా తిరిగి వెళ్ళిపోతుంది. మాయని మాటిమాటికీ పారద్రోలే శ్రమ చేయనక్కరలేదు. అయితే ఈరోజు బాప్‌దాదా ఒక్క వైపు గొప్ప గొప్ప పేరున్న జ్ఞానసాగరులుగా పిలువబడే పిల్లలను చూస్తున్నారు ఏమేమి చేస్తున్నారు అని చూస్తున్నారు. వారికి అనేక విషయాల తెలివి ఉంది. కానీ ఒక్క విషయం యొక్క తెలివి లేదు. మరియు బ్రాహ్మణ పిల్లలను కూడా చూస్తున్నారు. బాప్‌దాదా కూడా ఇద్దరి తేడాను చూసి పాటపాడుతున్నారు. మీరు కూడా పాట పాడుతున్నారా? అది బ్రహ్మాబాబాకి చాలా ప్రియమనిపిస్తుంది. బాప్‌దాదా పిల్లల పాట పాడుతున్నారు. బ్రహ్మాబాబా ఈరోజు చాలా నషాలో పాడుతున్నారు. ఎంత అమాయక, ప్రియమైన, మధురాతిమధురమైన పిల్లలు అని. మీరు బాబా కోసం పాడుతారు కదా! అలాగే బాబా కూడా పిల్లల కోసం ఇదే పాట పాడుతున్నారు. అలాగే ఈ స్మృతి స్వరూపంలో అంటే ఎవరికి ప్రియమైనవారం. ఎవరికి మధురమైన వాళ్ళం. ఎవరు పాట పాడుతున్నారు? ఈ స్మృతి సదా నిర్మాణంగా తయారు చేస్తుంది. స్వాభిమానం యొక్క నషాలో స్థితులు చేస్తుంది. ఈ నషాలో ఏ నష్టం లేదు. అంత నషా ఉంటుందా? అర్థకల్పం మీరు భగవంతుని పాటలు పాడారు. కానీ ఇప్పుడు భగవంతుడు మీ పాటలు పాడుతున్నారు. రెండు వైపులా ఉన్న పిల్లలను చూసి దయ మరియు స్నేహం రెండూ వస్తున్నాయి.

బ్రహ్మాబాబాకి ఈరోజు భారతదేశం యొక్క మరియు విదేశం యొక్క అమాయకపిల్లలు విశేషంగా జ్ఞాపకం వస్తున్నారు. ప్రపంచం వారు వారిని వారు చాలా గొప్పవ్యక్తులు (వి.ఐ.పి) అంటారు. కానీ బాబా ఆ పిల్లలు అమాయక పిల్లలు అనే రూపంలో చూస్తున్నారు. మీరు తెలివైనవారు, వారు తెలివి తక్కువవారు. కాని వారికి ఇప్పుడు సహాయం ఇవ్వండి. సహాయం ఇవ్వటం వస్తుందా? మీ వరుసలో వారి నెంబర్ ముందు ఉందా లేక వెనుక ఉందా? ఏమని భావిస్తున్నారు? (శాంతి యొక్క వ్యాయామం)

ఈవిధంగా విశేషంగా శాంతిశక్తి ఆ ఆత్మలకి ఇవ్వండి. వారికి ఇప్పుడు సంకల్పం వస్తుంది. ఏదైనా తోడు, ఏదైనా క్రొత్త మార్గం లభించాలి అని. ఇప్పుడు ఆ కోరిక ఉత్పన్నం అవుతుంది. ఇప్పుడు మార్గం చూపించటం మీ అందరి పని. ఏకత మరియు దృఢత ఈ రెండూ మార్గం చూపించటానికి సాధనాలు. సంఘటన యొక్క శుభ భావన. ఇటువంటి ఆత్మలకి భావనకి ఫలం

Created by Universal Document Converter

ఇవ్వటానికి నిమిత్తం అవుతుంది. సర్వుల శుభ సంకల్పం ఆ ఆత్మలలో కూడా శుభకార్యం చేసే సంకల్పాన్ని ఉత్పన్నం చేస్తుంది. ఈ విధిని ఇప్పటి నుండి ఉపయోగించండి. అందరి యొక్క శుభ సంకల్పాన్ని ఆహుతి చేసినప్పుడే ఇంత గొప్ప కార్యం సఫలం అవుతుంది. అర్ధమైందా? బాప్‌దాదా వీరందరి కోసం చెప్తున్నారు. ఏ ఒక్కరూ వంచితం అవ్వకూడదు. మీరందరూ అయితే సంపన్నంగా అయిపోయారు కదా! మంచిది.

ఈవిధంగా శ్రేష్ట వ్యాపారం చేసే శ్రేష్ట వ్యాపారస్తులకి, సదా రత్నాలతో పాలింపబడేవారు మరియు ఆడుకునేవారికి, మాస్టర్ రత్నాగరులకి, బాబా యొక్క అతి స్నేహీ, సదా సహయోగి, గారభమైన వారికి, గ్రహించే నేత్రం గలవారికి, సదా సేవాధారులకి, సదా నా బాబా అనే పాట పాడేవారికి, విశేషాత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం తండ్రి మరియు పిల్లలు కలుసుకునే యుగం ......5-12-83

సర్వుల హితకారి శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు అందరూ కలయిక యొక్క మేళా జరుపుకోవటానికి వచ్చారు. ఇదే తండ్రి మరియు పిల్లల యొక్క మధుర కలయిక యొక్క మేళా. ఈ కలయిక యొక్క మేళా కోసం అనేకాత్మలు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తూ కూడా అంతులేనిది, అసంభవం లేదా కష్టం అంటూ ఎదురుచూడటంలోనే ఉన్నారు. ఎప్పుడో అవుతుంది అనే ఆశతో నడుస్తూ వచ్చారు మరియు ఇప్పుడు కూడా నడుస్తున్నారు. అలాగే ఇతరాత్మలు కూడా ఎప్పుడు అవుతుంది. ఎప్పుడో వస్తారు. ఎప్పుడో కలుసుకుంటారు అనే వియోగం యొక్క పాట పాడుతున్నారు. వారు అందరూ ఎప్పుడో అనేవారు మరి వీరందరూ ఇప్పుడే అనేవారు. వారు వియోగులు, మీరు సహజయోగులు. సెకనులో కలయిక యొక్క అనుభవం చేసుకునేవారు. ఇప్పుడు కూడా ఎవరైనా మిమ్మల్ని బాబాతో కలయిక ఎప్పుడు మరియు ఎంత సమయంలో జరుగుతుంది అంటే మీరందరూ ఏమి చెప్తారు? నిశ్చయం మరియు ఉల్లాసంతో చెప్తారు తండ్రితో కలయిక పిల్లలకు ఎప్పుడూ కష్టం కాదు. సహజంగా మరియు సదా కలుసుకోవచ్చు. సంగమయుగం అంటేనే తండ్రి మరియు పిల్లలు కలుసుకునే యుగం. నిరంతరం కలయికలోనే ఉంటున్నారు కదా! ఇదే మేళా. మేళా అంటే కలయిక. మీరు చాలా నషాతో చెప్తారు. మీరు అయితే కలుసుకోవాలి అంటారు. కానీ మేము సదా బాబా తోడుని అంటే బాబాతోనే తింటున్నాం, త్రాగుతున్నాం, నడుస్తున్నాం, ఆడుకుంటున్నాం, పాలింపబడుతున్నాం అని. అంత నషా ఉంటుందా? బయటవారు అడుగుతారు పరమాత్మ తండ్రితో స్నేహం ఎలా చేయాలని. మనస్సు ఎలా లగ్నం చేయాలని. కానీ మీరందరి మనస్సుల నుండి ఇదే మాట వస్తుంది "మనస్సు ఎలా లగ్నం చేయాలో వదిలేయండి, మనసే బాబాదైపోయింది". మనస్సు ఎలా లగ్నం చేయాలి అంటున్నారు? అది ఏమైనా మీ మనసా? మనస్సు బాబాకి ఇచ్చేసారు అంటే ఎవరిది? మీదా లేక బాబాదా? మనసే బాబాదైనప్పుడు మనస్సు ఎలా లగ్నం చేయాలి అనే ప్రశ్న రాదు. ఎలా ప్రేమించాలి అనే ప్రశ్నే రాదు. ఎందుకంటే సదా లవలీనంగా ఉంటారు. ప్రేమ స్వరూపంగా అయిపోయారు. రోజంతా ఏమి అనుభవం


Created by Universal Document Converter

ఇవ్వటానికి నిమిత్తం అవుతుంది. సర్వుల శుభ సంకల్పం ఆ ఆత్మలలో కూడా శుభకార్యం చేసే సంకల్పాన్ని ఉత్పన్నం చేస్తుంది. ఈ విధిని ఇప్పటి నుండి ఉపయోగించండి. అందరి యొక్క శుభ సంకల్పాన్ని ఆహుతి చేసినప్పుడే ఇంత గొప్ప కార్యం సఫలం అవుతుంది. అర్థమైందా? బాప్‌దాదా మీరందరి కోసం చెప్తున్నారు. ఏ ఒక్కరూ వంచితం అవ్వకూడదు. మీరందరూ అయితే సంపన్నంగా అయిపోయారు కదా! మంచిది.

ఈవిధంగా శ్రేష్ఠ వ్యాపారం చేసే శ్రేష్ఠ వ్యాపారస్తులకి, సదా రత్నాలతో పాలింపబడేవారు మరియు ఆడుకునేవారికి, మాస్టర్ రత్నాగరులకి, బాబా యొక్క అతి స్నేహీ, సదా సహయోగి, గారభమైన వారికి, గ్రహించే నేత్రం గలవారికి, సదా సేవాధారులకి, సదా నా బాబా అనే పాట పాడేవారికి, విశేషాత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం తండ్రి మరియు పిల్లలు కలుసుకునే యుగం ...... 5-12-83

సర్వుల హితకారి శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు అందరూ కలయిక యొక్క మేళా జరుపుకోవటానికి వచ్చారు. ఇదే తండ్రి మరియు పిల్లల యొక్క మధుర కలయిక యొక్క మేళా. ఈ కలయిక యొక్క మేళా కోసం అనేకాత్మలు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తూ కూడా అంతులేనిది, అసంభవం లేదా కష్టం అంటూ ఎదురుచూడటంలోనే ఉన్నారు. ఎప్పుడో అవుతుంది అనే ఆశతో నడుస్తూ వచ్చారు మరియు ఇప్పుడు కూడా నడుస్తున్నారు. అలాగే ఇతరాత్మలు కూడా ఎప్పుడు అవుతుంది. ఎప్పుడో వస్తారు. ఎప్పుడో కలుసుకుంటారు అనే వియోగం యొక్క పాట పాడుతున్నారు. వారు అందరూ ఎప్పుడో అనేవారు మరి మీరందరూ ఇప్పుడే అనేవారు. వారు వియోగులు, మీరు సహజయోగులు. సెకనులో కలయిక యొక్క అనుభవం చేసుకునేవారు. ఇప్పుడు కూడా ఎవరైనా మిమ్మల్ని బాబాతో కలయిక ఎప్పుడు మరియు ఎంత సమయంలో జరుగుతుంది అంటే మీరందరూ ఏమి చెప్తారు? నిశ్చయం మరియు ఉల్లాసంతో చెప్తారు తండ్రితో కలయిక పిల్లలకు ఎప్పుడూ కష్టం కాదు. సహజంగా మరియు సదా కలుసుకోవచ్చు. సంగమయుగం అంటేనే తండ్రి మరియు పిల్లలు కలుసుకునే యుగం. నిరంతరం కలయికలోనే ఉంటున్నారు కదా! ఇదే మేళా. మేళా అంటే కలయిక. మీరు చాలా నషాతో చెప్తారు. మీరు అయితే కలుసుకోవాలి అంటారు. కానీ మేము సదా బాబా తోడుని అంటే బాబాతోనే తింటున్నాం, త్రాగుతున్నాం, నడుస్తున్నాం, ఆడుకుంటున్నాం, పాలింపబడుతున్నాం అని. అంత నషా ఉంటుందా? బయటవారు అడుగుతారు పరమాత్మ తండ్రితో స్నేహం ఎలా చేయాలని. మనస్సు ఎలా లగ్నం చేయాలని. కానీ మీరందరి మనస్సుల నుండి ఇదే మాట వస్తుంది "మనస్సు ఎలా లగ్నం చేయాలో వదిలేయండి, మనసే బాబాదైపోయింది". మనస్సు ఎలా లగ్నం చేయాలి అంటున్నారు? అది ఏమైనా మీ మనసా? మనస్సు బాబాకి ఇచ్చేసారు అంటే ఎవరిది? మీదా లేక బాబాదా? మనసే బాబాదైనప్పుడు మనస్సు ఎలా లగ్నం చేయాలి అనే ప్రశ్న రాదు. ఎలా ప్రేమించాలి అనే ప్రశ్నే రాదు. ఎందుకంటే సదా లవలీనంగా ఉంటారు. ప్రేమ స్వరూపంగా అయిపోయారు. రోజంతా ఏమి అనుభవం

Created by Universal Document Converter

చేసుకుంటున్నారు? ప్రేమ యొక్క సుఖం యొక్క, శాంతి యొక్క, శక్తి యొక్క అలలు పొంగుతున్నాయి కదా? ఎంతెంతగా జ్ఞాన సూర్యుని కిరణాలు లేదా ప్రకాశం పెరుగుతాయో అంతంతగానే ఎక్కువ ప్రేమ యొక్క అలలు కూడా పొంగుతాయి. అమృతవేళ జ్ఞాన సూర్యుని జ్ఞాన మురళి ఏమి చేస్తుంది? చాలా అలలు పొంగుతాయి కదా! అందరూ అనుభవీలే కదా! జ్ఞానం యొక్క, ప్రేమ యొక్క, సుఖం యొక్క, శాంతి యొక్క, శక్తి యొక్క అలలు పొంగుతాయి. మరియు ఆ అలల్లో మునిగిపోతారు. ఈ అలౌకిక వారసత్వం పొందారు కదా! ఇదే బ్రాహ్మణ జీవితం. అలల్లో లీనం అయిపోతూ, అయిపోతూ సాగరుని సమానంగా అయిపోతారు. ఇలా మేళా జరుపుకుంటూ ఉన్నారా? లేక ఇప్పుడు జరుపుకోవటానికి వచ్చారా? బ్రాహ్మణులుగా అయ్యి సాగరునిలో లీనం అయిపోయే అనుభవం చేసుకోకపోతే బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత ఏమిటి? ఈ విశేషతనే వారసత్వం పొందటం అంటారు. మొత్తం విశ్వంలోని బ్రాహ్మణులు ఈ అలౌకిక ప్రాప్తి యొక్క అనుభవానికి ఛాత్రకులుగా ఉన్నారు. ఇప్పుడు కూడా ఛాత్రకులు అయిన పిల్లలందరూ బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. బాప్‌దాదా ముందు బేహద్ హాల్ ఉంది. ఈ హాలులోకి అందరూ రాలేరు. పిల్లలందరూ దుర్భిణీ తెచ్చుకుని కూర్చున్నారు. సాకారంలో కూడా దూరదృశ్యాలు దగ్గరగా చూసే అనుభవంలో బాప్‌దాదా కూడా పిల్లల యొక్క సహజ శ్రేష్ఠ సర్వప్రాప్తిని చూసి హర్షిస్తున్నారు. మీరందరూ కూడా అంతగా హర్షితం అవుతున్నారా లేక ఒక్కొక్కసారి హర్షితంగా, ఒక్కొక్కసారి మాయకి ఆకర్షితం అయిపోతున్నారా? మాయ యొక్క చింతలో ఉండటం లేదు కదా? చింత ఊబిలో పడేస్తుంది. ఇప్పుడు అయితే అందరూ ఊబి నుండి బయటకు వచ్చి హృదయసింహాసనాధికారులుగా అయ్యారు కదా? ఆలోచించండి ఎక్కడ ఊబి? ఎక్కడ హృదయసింహాసనం? ఏది ఇష్టం? అరవటమా లేక సింహాసనం ఎక్కి కూర్చోవటమా? సింహాసనం ఇష్టం. మరలా ఎందుకు ఊబి వైపుకి వెళ్ళిపోతున్నారు? ఊబికి సమీపంగా వెళ్ళటంతోనే ఆ ఊబి దూరం నుండే ఆకర్షించు కుంటుంది. క్రొత్తవారిగా భావించి వచ్చారా లేక కల్ప కల్పాల యొక్క అధికారిగా భావించి వచ్చారా? క్రొత్తవారు వచ్చారు కదా. పరిచయానికి క్రొత్తవారు కానీ గ్రహించటంలో క్రొత్తవారు కాదు కదా. క్రొత్తవారిగా అయ్యి గ్రహించడానికి అయితే రాలేదు కదా. గ్రహించేటటువంటి మూడవనేత్రం లభించిందా లేక ఇప్పుడు పొందటానికి వచ్చారా? వచ్చినటువంటి పిల్లలందరికీ బ్రాహ్మణ జన్మ యొక్క బహుమతి జన్మదినమున లభించింది. లేదా ఇక్కడ జన్మదినం జరుపుకోవడానికి వచ్చారా. జన్మదిన కానుకగా బాబా ద్వారా మూడవనేత్రం లభించింది. బాబాని గ్రహించే నేత్రం లభిస్తుంది. జన్మ తీసుకుంటూనే నేత్రం లభిస్తూనే అందరి నోటి నుండి మొదట ఏమి మాట వచ్చింది? బాబాని గ్రహించారు కనుకనే బాబా అన్నారు కదా. అందరికీ జన్మదినకానుక లభించిందా లేక ఎవరైనా మిగిలిపోయారా. అందరికీ లభించింది కదా. కానుకని సదా జాగ్రత్తగా ఉంచుకుంటారు. బాప్‌దాదాకి అయితే పిల్లలందరూ ఒకరికంటే ఒకరు ప్రియం. మంచిది.

ఈవిధంగా సర్వ అధికారి ఆత్మలకు. సదాసాగరం యొక్క రకరకాల అలలలో తేలియాడు తున్నట్లుగా అనుభవీమూర్తులకి సదా హృదయ సింహాసనాధికారి పిల్లలకు సదా కలయిక యొక్క మేళా జరుపుకునేవారికి, శ్రేష్ఠాత్మలకు, మరియు దేశవిదేశాల యొక్క దుర్భిణి తీసుకున్న పిల్లలకు, విశ్వం యొక్క అమాయక పిల్లలకు బాప్‌దాదా ప్రియస్మృతులు ఇస్తున్నారు. సర్వాత్మలకి స్నేహం లేదా స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు వారసులకి నమస్తే.

Created by Universal Document Converter

# శ్రేష్ఠ పదవి పొందడానికి ఆధారం - మురళి .......7-12-83

మురళీధరుడైన బాప్‌దాదా తన మురళీధరులైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు మురళీధరుడైన బాబా మురళీపై స్నేహం ఉన్న పిల్లలను చూస్తున్నారు. ఎంతగా మురళీధరుడైన బాబాతో స్నేహం ఉంది? ఎంతగా మురళీతో స్నేహం ఉంది అని చూస్తున్నారు. మురళీకి ఎంతగా లీనం అయిపోతారు. దేహం యొక్క తెలివి కూడా మర్చిపోయి దేహీగా అయిపోయి విదేహి బాబా ద్వారా వింటున్నారు. కొద్దిగా కూడా దేహధారి స్మృతి యొక్క తెలివి లేదు. ఈ విధితో లీనం అయిపోయి సంతోషంలో నాట్యం చేస్తున్నారు. స్వయాన్ని భాగ్యవిధాత బాబా ఎదురుగా పదమాపద భాగ్యవంతులుగా భావించి ఆత్మిక నషాలో ఉంటున్నారా? ఎలాగైతే ఈ ఆత్మిక నషా, మురళీధరుల యొక్క మురళి నషా ఎక్కితే స్వయం ఈ భూమి మరియు దేహం నుండీ అతీతంగా ఎగురుతున్నట్లు అనుభవం చేసుకుంటున్నారు. మురళీ యొక్క రాగం అంటే మురళీ యొక్క పాట మరియు రహస్యంతో మురళీధరుడైన బాబాతో పాటూ అనేక అనుభవాలు నడుస్తున్నారు. ఒక్కొక్కసారి మూలవతనం, ఒకసారి సూక్ష్మవతనంలోకి వెళ్తున్నారు. ఒక్కొక్కసారి మీ రాజ్యంలోకి వెళ్తున్నారు. ఒక్కొక్కసారి లైట్‌హౌస్ మైట్‌హౌస్‌గా అయ్యి దు:ఖీ అశాంతి ప్రపంచంలోని ఆత్మలకు సుఖశాంతి యొక్క కిరణాలు ఇస్తూ రోజూ మూడులోకాలూ విహరిస్తున్నారు. ఎవరితో? మురళీధరుడైన బాబాతో. మురళీ వింటూ వింటూ అతీంద్రియసుఖం యొక్క ఊయలలో ఊగుతున్నారు. మురళీధరుని మురళీ యొక్క పాటతో అవినాశీ ఆశీర్వాదాలు అనే మందు లభిస్తున్నది. దాని ద్వారా తనువు, మనస్సు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. మత్తులో లీనం అయిపోయి నిశ్చింతా చక్రవర్తిగా అయిపోతున్నారు. స్వరాజ్యాధికారిగా అయిపోతున్నారు. అలాగే విధిపూర్వక మురళీపై స్నేహం ఉన్న పిల్లలను చూస్తున్నారు. ఒకే మురళీ ద్వారా కొంతమంది రాజులుగా అవుతున్నారు. కొంతమంది ప్రజలుగా అవుతున్నారు. ఎందుకంటే విధి ద్వారా సిద్ధి వస్తుంది. ఎంతగా ఎవరు విధి పూర్వకంగా వింటారో అంతగానే సిద్ధి స్వరూపులుగా అవుతారు. ఒకరు విధి పూర్వకంగా వినేవారు అంటే లీనం చేసుకునేవారు రెండవవారు నియమ పూర్వకంగా కొంచెం లీనం చేసుకుంటున్నారు. కొంచెం లీనం చేసుకుంటున్నారు. కొంచెం వర్ణన చేసేవారు. మూడవవాళ్ళ విషయమే లేదు. యదార్ధంగా విధి పూర్వకంగా వినేవారు మరియు లీనం చేసుకునేవారు, స్వరూపంగా అవుతారు. వారి యొక్క ప్రతీ కర్మ మురళీ స్వరూపంగా ఉంటుంది. మిమ్మల్ని మీరు అడగండి - ఏ నెంబర్‌లో ఉన్నాను? మొదటి నెంబరా లేక రెండవ నెంబరా? మురళీధరుడైన బాబాపై గౌరవం అంటే మురళీ యొక్క ఒక్కొక్క మాటపై గౌరవం ఉండాలి. ఒక్కొక్క వాక్యం 2,500 సంవత్సరాల సంపాదనకి ఆధారం. కోట్ల సంపాదనకి ఆధారం ఆ లెక్కతో చూస్తే ఒక్క వాక్యం మిస్ అయ్యాం అంటే కోట్ల సంపాదన మిస్ అయినట్లు. ఒక్కొక్క వాఖ్యం ఖజానాల భండారాని తయారుచేస్తుంది. కర్మలగతి ఎంత గుహ్యమైనదో అలాగే విధి పూర్వకంగా మురళీ వినటం, లీనం చేసుకునే గతి కూడా అతి శ్రేష్ఠమైనది. మురళీయే బ్రాహ్మణజీవితం యొక్క శ్వాస. శ్వాస లేకపోతే జీవితం లేదు. అనుభవీ ఆత్మలే కదా. మిమ్మల్ని మీరు రోజూ పరిశీలించుకోండి. ఈ రోజు ఈ మహత్వ పూర్వకమైన, విధి పూర్వకమైన మురళీ విన్నాను. అమృతవేళ యొక్క ఈ విధి రోజంతా ప్రతీ కర్మలో సిద్ధి స్వరూపులుగా మరియు

Created by Universal Document Converter

సహజంగా తయారుచేస్తుంది. అర్ధమైందా. క్రొత్త క్రొత్త వారు వచ్చారు కదా. అందువలన లాస్ట్ నుండి ఫాస్ట్‌గా వెళ్ళిపోయే విధానం వినిపిస్తున్నాను. దీని ద్వారా వేగంగా వెళ్ళిపోగలరు. సమయం యొక్క దూరం ఈ విధి ద్వారా గేలప్ చేయగలరు. సాధనం అయితే బాప్‌దాదా వినిపిస్తారు. దీనితో ఏ పిల్లవాడి నింద మిగలకూడదు అని. వెనుక ఎందుకు వచ్చాం లేదా ఎందుకు పిలిచారు అని అనుకోకండి కానీ మీరు కూడా ముందుకు వెళ్ళవచ్చు. ముందుకి వెళ్ళండి శ్రేష్ఠ విధి ద్వారా శ్రేష్ఠనెంబర్ తీసుకోండి. నింద ఉండదు కదా. పరిశుద్ధమైన మార్గం చెప్తున్నారు. అన్నీ తయారైన తర్వాత వచ్చారు కదా. వచ్చిన వెన్నను తినే సమయంలో వచ్చారు. శ్రమ నుండి మొదటే ముక్తులు అయిపోయారు. ఇప్పుడు కేవలం తినండి మరియు జీర్ణం చేసుకోండి. సహజమే కదా మంచిది.

ఈవిధంగా సర్వ విధి సంపన్నులకి, సర్వ సిద్ధులను పొందేవారికి, మురళీధరుని యొక్క మురళీలో దేహం యొక్క తెలివి కూడా మర్చిపోయే వారికి, సంతోషం యొక్క ఊయలలో ఊగేవారికి, ఆత్మిక నషాలో మత్తులో యోగిగా ఉండేవారికి, మురళీధరుడు మరియు మురళీపై గౌరవం ఉంచుకునే వారికి, మాస్టర్ మురళీధరులకి, మురళీధరుని మురళీ స్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క సాకారి మరియు ఆకారీ పిల్లలకు స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఏకాగ్రత ద్వారా సర్వశక్తులు లభిస్తాయి ......12-12-83

ఏకాగ్రత యొక్క స్వ అభ్యాసి స్వరాజ్యాధికారి శ్రేష్ఠ ఆత్మలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు అందరూ బాబాని కలుసుకోవాలి అని ఒకే శుద్ధ సంకల్పంలో స్థితులయ్యి ఉన్నారు. ఒకే సమయం ఒకే సంకల్పము అనే ఏకాగ్రత శక్తి అతి శ్రేష్ఠమయినది. సంఘటన యొక్క ఒకే సంకల్పము ఏకాగ్రతాశక్తి ఏది కావాలంటే అది చేయగలదు. ఎక్కడ ఏకాగ్రతా శక్తి ఉంటుందో అక్కడ సర్వశక్తులు వెంటే ఉంటాయి. అందువలన ఏకాగ్రతా శక్తియే సహజ సఫలతకి తాళం చెవి. ఒక శ్రేష్ఠ ఆత్మ యొక్క ఏకాగ్రతా శక్తి కూడా అద్భుతం చేసి చూపించగలరు. కానీ అనేక శ్రేష్ఠ ఆత్మల యొక్క ఏకాగ్రతా శక్తి సంఘటన రూపంలో ఉంటే అద్భుతం చేయలేదా! ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ శ్రేష్ఠత మరియు స్పష్టత స్వతహాగానే ఉంటుంది. ఏదైనా క్రొత్త ఆవిష్కరణ కోసం కూడా ఏకాగ్రత అవసరం. లౌకిక ఆవిష్కరణ అయినా కానీ ఆధ్యాత్మిక ఆవిష్కరణ అయినా కానీ ఏకాగ్రత అంటే ఒకే సంకల్పంలో స్థితులవ్వటం. ఒకే సంలగ్నతలో నిమగ్నమై ఉండాలి. ఏకాగ్రత అనేది అనేకవైపులకి భ్రమించడం నుండి సహజంగానే విడిపిస్తుంది. ఎంత సమయం ఏకాగ్రతా స్థితిలో స్థితులవుతారో అంతగా దేహం మరియు దైహిక ప్రపంచాన్ని సహజంగా మరచిపోగలరు. ఎందుకంటే ఆ సమయంలో దేనిలో లీనం అయిపోతామో అదే ప్రపంచం. ఇలా ఏకాగ్రతా శక్తి యొక్క అనుభవీలేనా! ఏకాగ్రతా శక్తి ద్వారా ఏ ఆత్మ యొక్క సందేశాన్ని ఆ ఆత్మ వరకు చేర్చగలరు. ఏ ఆత్మనైనా ఆకర్షించగలరు. ఏ ఆత్మ యొక్క ధ్వనిని అయినా గ్రహించగలరు. దూరంగా ఉండి ఏ ఆత్మకైనా సహయోగాన్ని ఇవ్వగలరు. ఆ ఏకాగ్రత గురించి తెలుసు కదా. ఒక బాబా తప్ప ఇంకేమి సంకల్పం ఉండకూడదు. ఒకే బాబాలో మొత్తం ప్రపంచం యొక్క సర్వప్రాప్తులు

Created by Universal Document Converter

సహజంగా తయారుచేస్తుంది. అర్థమైందా. క్రొత్త క్రొత్త వారు వచ్చారు కదా. అందువలన లాస్ట్ నుండి ఫాస్ట్‌గా వెళ్ళిపోయే విధానం వినిపిస్తున్నాను. దీని ద్వారా వేగంగా వెళ్ళిపోగలరు. సమయం యొక్క దూరం ఈ విధి ద్వారా గేలప్ చేయగలరు. సాధనం అయితే బాప్‌దాదా వినిపిస్తారు. దీనితో ఏ పిల్లవాడి నింద మిగలకూడదు అని. వెనుక ఎందుకు వచ్చాం లేదా ఎందుకు పిలిచారు అని అనుకోకండి కానీ మీరు కూడా ముందుకు వెళ్ళవచ్చు. ముందుకి వెళ్ళండి శ్రేష్ట విధి ద్వారా శ్రేష్టనెంబర్ తీసుకోండి. నింద ఉండదు కదా. పరిశుద్ధమైన మార్గం చెప్తున్నారు. అన్నీ తయారైన తర్వాత వచ్చారు కదా. వచ్చిన వెన్నను తినే సమయంలో వచ్చారు. శ్రమ నుండి మొదటే ముక్తులు అయిపోయారు. ఇప్పుడు కేవలం తినండి మరియు జీర్ణం చేసుకోండి. సహజమే కదా మంచిది.

ఈవిధంగా సర్వ విధి సంపన్నులకి, సర్వ సిద్ధులను పొందేవారికి, మురళీధరుని యొక్క మురళీలో దేహం యొక్క తెలివి కూడా మర్చిపోయే వారికి, సంతోషం యొక్క ఊయలలో ఊగేవారికి, ఆత్మిక నషాలో మత్తులో యోగిగా ఉండేవారికి, మురళీధరుడు మరియు మురళీపై గౌరవం ఉంచుకునే వారికి, మాస్టర్ మురళీధరులకి, మురళీధరుని మురళీ స్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క సాకారి మరియు ఆకారీ పిల్లలకు స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఏకాగ్రత ద్వారా సర్వశక్తులు లభిస్తాయి......12-12-83

ఏకాగ్రత యొక్క స్వ అభ్యాసి స్వరాజ్యాధికారి శ్రేష్ట ఆత్మలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు అందరూ బాబాని కలుసుకోవాలి అని ఒకే శుద్ధ సంకల్పంలో స్థితులయ్యి ఉన్నారు. ఒకే సమయం ఒకే సంకల్పము అనే ఏకాగ్రత శక్తి అతి శ్రేష్టమయినది. సంఘటన యొక్క ఒకే సంకల్పము ఏకాగ్రతాశక్తి ఏది కావాలంటే అది చేయగలదు. ఎక్కడ ఏకాగ్రతా శక్తి ఉంటుందో అక్కడ సర్వశక్తులు వెంటే ఉంటాయి. అందువలన ఏకాగ్రతా శక్తియే సహజ సఫలతకి తాళం చెవి. ఒక శ్రేష్ట ఆత్మ యొక్క ఏకాగ్రతా శక్తి కూడా అద్భుతం చేసి చూపించగలరు. కానీ అనేక శ్రేష్ట ఆత్మల యొక్క ఏకాగ్రతా శక్తి సంఘటన రూపంలో ఉంటే అద్భుతం చేయలేదా! ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ శ్రేష్టత మరియు స్పష్టత స్వతహాగానే ఉంటుంది. ఏదైనా క్రొత్త ఆవిష్కరణ కోసం కూడా ఏకాగ్రత అవసరం. లౌకిక ఆవిష్కరణ అయినా కానీ ఆధ్యాత్మిక ఆవిష్కరణ అయినా కానీ ఏకాగ్రత అంటే ఒకే సంకల్పంలో స్థితులవ్వటం. ఒకే సంలగ్నతలో నిమగ్నమై ఉండాలి. ఏకాగ్రత అనేది అనేకవైపులకి భ్రమించడం నుండి సహజంగానే విడిపిస్తుంది. ఎంత సమయం ఏకాగ్రతా స్థితిలో స్థితులవుతారో అంతగా దేహం మరియు దైహిక ప్రపంచాన్ని సహజంగా మరచిపోగలరు. ఎందుకంటే ఆ సమయంలో దేనిలో లీనం అయిపోతామో అదే ప్రపంచం. ఇలా ఏకాగ్రతా శక్తి యొక్క అనుభవీలేనా! ఏకాగ్రతా శక్తి ద్వారా ఏ ఆత్మ యొక్క సందేశాన్ని ఆ ఆత్మ వరకు చేర్చగలరు. ఏ ఆత్మనైనా ఆకర్షించగలరు. ఏ ఆత్మ యొక్క ధ్వనిని అయినా గ్రహించగలరు. దూరంగా ఉండి ఏ ఆత్మకైనా సహయోగాన్ని ఇవ్వగలరు. ఆ ఏకాగ్రత గురించి తెలుసు కదా. ఒక బాబా తప్ప ఇంకేమి సంకల్పం ఉండకూడదు. ఒకే బాబాలో మొత్తం ప్రపంచం యొక్క సర్వప్రాప్తులు

Created by Universal Document Converter

అనుభవం చేసుకోవాలి. ఒకరే ఒకరు ఉండాలి. పురుషార్థం ద్వారా ఏకాగ్రంగా అవ్వటం వేరు. కానీ ఏకాగ్రతా స్థితిలో స్థితులవ్వటం ఇంత శక్తిశాలిగా ఉంటుంది. అటువంటి శ్రేష్టస్థితి యొక్క ఒక్క సంకల్పం అయినా కానీ బాబా సమానంగా చాలా అనుభవం చేయిస్తుంది. ఇప్పుడు ఈ ఆత్మిక శక్తి యొక్క ప్రయోగం చేసి చూడండి. దీనిలో ఏకాగ్రత యొక్క సాదన చాలా అవసరం. ఇటువంటి అభ్యాసం అయిపోతే అంతిమ సమయంలో నలువైపులా అలజడి ఉన్నా కానీ మీరు ఒకరిలోనే లీనం అయిపోయి ఆ అలజడుల మధ్యలో ఉంటూ కూడా ఏకాంతంగా అనుభవం చేసుకుంటారు. కానీ ఈ అభ్యాసం చాలా సమయం నుండి కావాలి. అప్పుడే నలువైపులా అనేక రకాల అలజడులు ఉన్నా కానీ స్వయాన్ని ఏకాంతవాసిగా అనుభవం చేసుకుంటారు. వర్తమాన సమయంలో ఇలా గుప్త శక్తుల ద్వారా అనుభవీమూర్తులుగా అవ్వటం చాలా అవసరం.

మీరందరూ ఇప్పుడు కూడా స్వయాన్ని చాలా బిజీగా భావిస్తున్నారు. అయినా కానీ చాలా తీరికగా ఉన్నారు. ఇక ముందు ముందు చాలా బిజీ అయిపోతారు అందువలన ఇలా రకరకాల స్వ అభ్యాసం స్వ సాధన ఇప్పుడు చేయగల్గుతున్నారు. నడుస్తూ తిరుగుతూ ఎంత సమయం లభిస్తే అంత సమయం ఈ అభ్యాసంలో సఫలం చేసుకోండి. రోజురోజుకి వాతావరణ ప్రమాణంగా ఎమర్జన్సీ కేసులు చాలా వస్తాయి. ఇప్పుడు విశ్రాంతిగా వైద్యం చేస్తున్నారు. కానీ ఎమర్జన్సీ కేసులలో సమయాన్ని మరియు శక్తులను ఉపయోగించి కొంచెం సమయంలో ఎక్కువ కేసులు చేయవలసి వస్తుంది. ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా! అవినాశి నిరోగిగా అవ్వడానికి, ప్రపంచం మొత్తానికి ఒకే హాస్పిటల్ ఉంటే నలువైపుల ఉన్న రోగులు ఎక్కడికి వెళ్తారు. ఎమర్జెన్సీ కేసులు వరసగా ఉంటాయి. ఆ సమయంలో ఏమి చేస్తారు. అమరభవ అనే వరదానాన్ని ఇస్తారు కదా. స్వ అభ్యాసం అనే ఆక్సిజన్ ద్వారా ధైర్యం అనే శ్వాస ఇవ్వవలసి ఉంటుంది. నిరాశ కేసులు (హోప్‌లెస్) కూడా చాలా వస్తాయి. అటువంటి నిరాశ ఆత్మలకి ధైర్యం ఇవ్వటమే శ్వాస నింపటం. వెంటనే ఆక్సిజన్ ఇవ్వవలసి వస్తుంది. స్వ అభ్యాసం ఆధారంగా అటువంటి ఆత్మలను శక్తిశాలిగా చేయగలరా! అందువలన ఖాళీ లేదు అని చెప్పకండి. తీరిక ఇప్పుడే ఉంటుంది. మున్ముందు అస్సలు ఉండదు. బయటి వారికి చెప్తారు కదా ఖాళీ లేదు అని అనకండి కానీ ఖాళీ చేసుకోండి అని. సమయం లేదు అని అనకండి. కానీ సమయం తీయాలి అని చెప్తారు కదా! అలాగే స్వ అభ్యాసం కూడా సమయం లభిస్తే చేస్తాము అని అనకూడదు. సమయం తీయవలసిందే. స్థాపన యొక్క ఆది నుండి ఒక విశేషమైన విధి నడుస్తూ వచ్చింది. అది ఏమిటి? ఒక్కొక్క బిందువు ద్వారా చెరువు అవుతుంది. అలాగే సమయానికి కూడా ఇదే విధి సమయం లభించినప్పుడు అభ్యాసం చేస్తూ ఉంటే అన్ని అభ్యాసి స్వరూపాలు సాగరంగా అయిపోతాయి. ఒక్క సెకను లభించినా కానీ అభ్యాసం చేస్తూ జమ చేసుకుంటూ వెళ్ళండి. సెకను సెకను చేస్తే అలా ఎంత సమయం అవుతుంది. అయిదు నిమిషాలు కూడా తీయలేకపోతున్నారా! కానీ సెకను సెకను కలిపితే అరగంట కూడా అయిపోతుంది. నడుస్తూ తిరుగుతూ కూడా అభ్యాసిగా అవ్వండి. ఎలాగయితే చాత్రక పక్షి ఒక బిందువు కోసం దప్పికతో ఉంటుందో అలాగే స్వ అభ్యాసి ఛాత్రకులు ఒక్కొక్క సెకను అభ్యాసంలో ఉపయోగిస్తే అభ్యాసి స్వరూపంగా అయిపోతారు.

స్వ అభ్యాసంలో సోమరితనంగా అవ్వద్దు. ఎందుకంటే అంతిమంలో విశేష శక్తుల యొక్క అభ్యాసం కావాలి. ఆ ప్రాక్టికల్ పేపర్స్ ద్వారానే నెంబర్ లభిస్తుంది. అందువలన మొదటి తరగతి

Created by Universal Document Converter

పొందటానికి స్వ అభ్యాసాన్ని తీవ్రం చేయండి. దానిలో కూడా ఏకాగ్రతా శక్తి యొక్క విశేష అభ్యాసం చేస్తూ ఉండండి. బయట అలజడులు ఉన్నా మీరు ఏకాగ్రంగా ఉండండి. శాంతి స్థానంలో మరియు పరిస్థితులలో ఏకాగ్రం అవ్వటం సాధారణ విషయం కానీ నలువైపులా అలజడులు మధ్యలో ఉంటూ ఒకరిలోనే లీనం అవ్వండి. అంటే ఏకాంతవాసిగా అవ్వండి. ఏకాంతవాసిగా అయ్యి ఏకాగ్రస్థితిలో స్థితులవ్వండి. ఇదే మహారథులు యొక్క మహాన్ (గొప్ప) పురుషార్థం. కొత్త కొత్త పిల్లలకి చాలా సహజ సాధనం. ఒకే విషయం జ్ఞాపకం ఉంచుకోవాలి మరియు ఒకే విషయం అందరికీ చెప్పాలి. ఒకే విషయం జ్ఞాపకం చేయటం లేదా చెప్పటం కష్టం కాదు కదా! చాలా విషయాలు అయితే మరచిపోతారు కానీ ఒక విషయం అయితే మరచిపోరు కదా! ఒక విషయంలో మన నావ తీరం చేరిపోతుంది. ఒకరి స్మృతిలోనే ఉండండి, ఒకరి మహిమే చేస్తూ ఉండండి. ఒకరి పాటలే పాడుతూ ఉండండి, మరియు ఒకరి పరిచయమే ఇస్తూ ఉండండి. ఇది సహజమే కదా! లేక ఇది కూడా కష్టమేనా! ఎక్కడ ఒకరే ఉంటారో అక్కడ ఏకీరసస్థితి స్వతహాగానే తయారవుతుంది. ఇక కావలసింది ఏమిటి? ఏకీరస స్థితియే కావాలి కదా. అందువలన ఒకే విషయం జ్ఞాపకం ఉంచుకోండి. ఒకరి పాటే పాడాలి. ఒకరినే జ్ఞాపకం చేయాలి. ఎంత సహజం! కొత్త కొత్త వాళ్ళకోసం చాలా సహజమైన అడ్డదారి చెబుతున్నాను. దీని ద్వారా త్వరగా చేరుకోగలరు. అదే కావాలనుకుంటున్నారు కదా. రావటం వెనుక కానీ వెళ్ళేది ముందు ఇదే అడ్డదారి. దీనిలో నడిస్తే ముందుకి చేరుకోగలరు. మాతలకి అయితే అన్ని విషయాలలో సహజం కావాలి కదా. ఎందుకంటే జన్మజన్మలుగా చాలా అలసిపోయి ఉన్నారు. సహజమైనది కావాలి కదా. ఎంతగా భ్రమించారు. 63 జన్మలలో ఎంతగా భ్రమించారు అందువలనే భ్రమించే ఆత్మలకి సహజ మార్గం కావాలి కదా. సహజ మార్గంలో వెళితే గమ్యానికి చేరుకోగలరు. అర్థమైందా మంచిది.

కొత్తవాళ్ళు కూడా కూర్చున్నారు. మహారథులు కూడా కూర్చున్నారు. ఇద్దరూ ఎదురుగా ఉన్నారు. అందరికంటే ఎక్కువ సమీపం గుజరాత్ కదా! సమీపంతో పాటు సహయోగిగా గుజరాత్ వాళ్ళు ఉన్నారు. సహయోగంలో గుజరాత్ యొక్క నెంబర్ రాజస్థాన్ కంటే ముందు ఉంది. ఆబూ రాజస్థాన్ లోనిది కదా! రాజస్థాన్ దగ్గర కదా! రాజస్థాన్ రాజులు కూడా మేల్కోవాలి. రాజస్థాన్ రాజులు మేల్కొన్నప్పుడు అద్భుతం చేస్తారు. ఇప్పుడు గుప్తంగా ఉన్నారు. తరువాత ప్రత్యక్షం అవుతారు. గుజరాత్ ఎలా జన్మించిందో తెలుసా! గుజరాత్ ముందు సహయోగం ఇవ్వటం జరిగింది. సహయోగం అనే నీటిలో బీజం పడింది. అందువలన సహయోగం యొక్క ఫలమే వస్తుంది. గుజరాత్‌కి స్వయంగా బాప్‌దాదా యొక్క సంకల్పం అనే సహయోగం యొక్క నీరు లభించింది. అందువలన సహయోగం యొక్క ఫలం లభిస్తుంది. అర్థమైందా! గుజరాత్ వాళ్ళు ఎంత భాగ్యవంతులో! గుజరాత్‌లో బాప్‌దాదా సెంటర్ తెరిచారు. గుజరాత్ తెరవలేదు. అందువలన అనుకోకపోయినా సహజంగానే సహయోగం యొక్క ఫలం వస్తుంది. మీరు శ్రమ చేయవలసిన అవసరం లేదు. ఏ కార్యంలోనైనా మీరు శ్రమ చేయనక్కరలేదు. ఆ భూమి సహయోగం యొక్క ఫలాన్ని ఇస్తుంది.

మంచిది స్వ అభ్యాసం యొక్క ఛాత్రకులకి, సదా ఏకాంత వాసులకి, ఏకాగ్రత యొక్క శక్తిశాలి ఆత్మలకి సదా స్వ అభ్యాసం యొక్క శక్తుల ద్వారా సర్వులని మానసిక బలహీనతల


Created by Universal Document Converter

నుండి ముక్తి చేసి మనస్సుని సంతోషంగా చేసేవారికి, సదా సర్వ శక్తులని ప్రత్యక్షంగా ఉపయోగించే వారికి, శ్రేష్ట స్వ అభ్యాసిలకు, స్వరాజ్యాధికారి శ్రేష్ట ఆత్మలకు, మహావీరులకు, క్రొత్త క్రొత్త పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ప్రభువు యొక్క పరివారం సర్వ శ్రేష్ట పరివారం ...... 14-12-83

ప్రభువు యొక్క రత్నాలతో భోళానాధుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన శ్రేష్ట బ్రాహ్మణ పరివారాన్ని చూస్తున్నారు. బ్రాహ్మణ పరివారం ఉన్నతోన్నత పరివారం. అది అందరికీ బాగా తెలుసు కదా. బాప్‌దాదా అన్నింటికంటే ముందు పరివారం యొక్క ప్రేమ సంబంధంలోకి తీసుకువచ్చారు. కేవలం శ్రేష్ట ఆత్మలు అనే జ్ఞానం ఇవ్వలేదు. కానీ శ్రేష్ట ఆత్మలు నా సంతానం అన్నారు. అంటే తండ్రి మరియు పిల్లల యొక్క సంబంధంలోకి తీసుకువచ్చారు. ఈ సంబంధంలోకి రావటం ద్వారా పరస్పరంలో కూడా సోదరీసోదరుల సంబంధం జోడించారు. అంటే ఏమి అయ్యింది? ప్రభువు యొక్క పరివారం. ఎప్పుడైనా స్వప్నంలో అయినా ఇటువంటి భాగ్యం గురించి ఆలోచించారా? సాకారరూపంతో స్వయం ప్రభుపరివారంలో వారసులుగా అయ్యి వారసత్వానికి అధికారిగా అవుతామని. వారసులుగా అవ్వటం అన్నింటికంటే శ్రేష్టాతి శ్రేష్టమైన భాగ్యం. ఎప్పుడైనా ఆలోచించారా స్వయం భగవంతుడు పిల్లల కోసం మన సమానంగా సాకార రూపధారిగా అయ్యి తండ్రి మరియు పిల్లల యొక్క సర్వసంబంధాల యొక్క అనుభవం చేయిస్తారు. సాకార రూపంలో ప్రభు పాలన తీసుకుంటాం అని ఎప్పుడూ సంకల్పంలో కూడా లేదు కదా. కానీ ఇప్పుడు అనుభవం చేసుకుంటున్నారు. ఎప్పుడైతే ప్రభుపరివారంలోని వారిగా అవుతారో అప్పుడు ఈ అన్ని అనుభవాలు చేసుకునే భాగ్యం లభిస్తుంది. అయితే ఎంత పవిత్రమైన పాలనలో పాలింపబడుతున్నారు. ఎటువంటి అలౌకిక ప్రాప్తుల యొక్క ఊయలలో ఊగుతున్నారు. ఇవన్నీ అనుభవం చేసుకుంటున్నారు కదా. పరివారం మారిపోయింది, యుగం మారిపోయింది. ధర్మం, కర్మ అన్నీ మారిపోయినవి. యుగపరివర్తన అవ్వటంతో దు:ఖ ప్రపంచం నుండి సుఖ ప్రపంచంలోనికి వచ్చేశారు. సాధారణ ఆత్మ నుండి పురుషోత్తములుగా అయిపోయారు. 63 జన్మలు చెత్తలో ఉన్నారు. ఇప్పుడు చెత్తలో కమలపుష్ప సమానంగా ఉన్నారు. ప్రభువు యొక్క పరివారంలోకి రావటం అంటే జన్మజన్మాంతరాలకి అదృష్టరేఖను శ్రేష్టంగా చేసుకోవటం ప్రభుపరివారం అంటే యుద్ధానికి అతీతమైనవారు (వార్ సే పరే) ఎప్పుడూ ప్రభు పిల్లలకి యుద్ధం జరుగదు. ప్రభు పరివారంగా అయ్యారు అంటే సదాకాలికంగా సర్వప్రాప్తుల భండారాతో నిండుగా అయ్యారు ఇటువంటి మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యారా ప్రకృతి కూడా ప్రభు పిల్లలు అయిన మీకు దాసీయై సేవ చేస్తుంది. ప్రకృతి ప్రభు పరివారం అయిన మిమ్మల్ని శ్రేష్టంగా భావించి మీకు జన్మజన్మాంతరాలు విసనకర్రతో విసురుతూ ఉంటుంది. శ్రేష్ట ఆత్మలకి స్వాగతంగా, గౌరవంగా విసురుతూ ఉంటుంది. ప్రకృతి సదాకాలికంగా గౌరవం ఇస్తూ ఉంటుంది. ప్రభు పరివారం అంటే ఇప్పటికి కూడా సర్వాత్మలకి స్నేహం ఉంటుంది. ఆ స్నేహం ఆధారంగానే ఇప్పటివరకూ మహిమ మరియు పూజ


Created by Universal Document Converter

నుండి ముక్తి చేసి మనస్సుని సంతోషంగా చేసేవారికి, సదా సర్వ శక్తులని ప్రత్యక్షంగా ఉపయోగించే వారికి, శ్రేష్ట స్వ అభ్యాసిలకు, స్వరాజ్యాధికారి శ్రేష్ట ఆత్మలకు, మహావీరులకు, క్రొత్త క్రొత్త పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ప్రభువు యొక్క పరివారం సర్వశ్రేష్ఠ పరివారం ...... 14-12-83

ప్రభువు యొక్క రత్నాలతో భోళానాధుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన శ్రేష్ట బ్రాహ్మణ పరివారాన్ని చూస్తున్నారు. బ్రాహ్మణ పరివారం ఉన్నతోన్నత పరివారం. అది అందరికీ బాగా తెలుసు కదా. బాప్‌దాదా అన్నింటికంటే ముందు పరివారం యొక్క ప్రేమ సంబంధంలోకి తీసుకువచ్చారు. కేవలం శ్రేష్ట ఆత్మలు అనే జ్ఞానం ఇవ్వలేదు. కానీ శ్రేష్ట ఆత్మలు నా సంతానం అన్నారు. అంటే తండ్రి మరియు పిల్లల యొక్క సంబంధంలోకి తీసుకువచ్చారు. ఈ సంబంధంలోకి రావటం ద్వారా పరస్పరంలో కూడా సోదరీసోదరుల సంబంధం జోడించారు. అంటే ఏమి అయ్యింది? ప్రభువు యొక్క పరివారం. ఎప్పుడైనా స్వప్నంలో అయినా ఇటువంటి భాగ్యం గురించి ఆలోచించారా? సాకారరూపంతో స్వయం ప్రభుపరివారంలో వారసులుగా అయ్యి వారసత్వానికి అధికారిగా అవుతామని. వారసులుగా అవ్వటం అన్నింటికంటే శ్రేష్ఠాతి శ్రేష్టమైన భాగ్యం. ఎప్పుడైనా ఆలోచించారా స్వయం భగవంతుడు పిల్లల కోసం మన సమానంగా సాకార రూపధారిగా అయ్యి తండ్రి మరియు పిల్లల యొక్క, సర్వసంబంధాల యొక్క అనుభవం చేయిస్తారు. సాకార రూపంలో ప్రభు పాలన తీసుకుంటాం అని ఎప్పుడూ సంకల్పంలో కూడా లేదు కదా. కానీ ఇప్పుడు అనుభవం చేసుకుంటున్నారు. ఎప్పుడైతే ప్రభుపరివారంలోని వారిగా అవుతారో అప్పుడు ఈ అన్ని అనుభవాలు చేసుకునే భాగ్యం లభిస్తుంది. అయితే ఎంత పవిత్రమైన పాలనలో పాలింపబడుతున్నారు. ఎటువంటి అలౌకిక ప్రాప్తుల యొక్క ఊయలలో ఊగుతున్నారు. ఇవన్నీ అనుభవం చేసుకుంటున్నారు కదా. పరివారం మారిపోయింది, యుగం మారిపోయింది. ధర్మం, కర్మ అన్నీ మారిపోయినవి. యుగపరివర్తన అవ్వటంతో దు:ఖ ప్రపంచం నుండి సుఖ ప్రపంచంలోనికి వచ్చేశారు. సాధారణ ఆత్మ నుండి పురుషోత్తములుగా అయిపోయారు. 63 జన్మలు చెత్తలో ఉన్నారు. ఇప్పుడు చెత్తలో కమలపుష్ప సమానంగా ఉన్నారు. ప్రభువు యొక్క పరివారంలోకి రావటం అంటే జన్మజన్మాంతరాలకి అదృష్టరేఖను శ్రేష్టంగా చేసుకోవటం ప్రభుపరివారం అంటే యుద్ధానికి అతీతమైనవారు (వార్ సే పరే) ఎప్పుడూ ప్రభు పిల్లలకి యుద్ధం జరుగదు. ప్రభు పరివారంగా అయ్యారు అంటే సదాకాలికంగా సర్వప్రాప్తుల భండారాతో నిండుగా అయ్యారు ఇటువంటి మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యారా ప్రకృతి కూడా ప్రభు పిల్లలు అయిన మీకు దాసీయై సేవ చేస్తుంది. ప్రకృతి ప్రభు పరివారం అయిన మిమ్మల్ని శ్రేష్టంగా భావించి మీకు జన్మజన్మాంతరాలు వినసకర్రతో విసురుతూ ఉంటుంది. శ్రేష్ట ఆత్మలకి స్వాగతంగా, గౌరవంగా విసురుతూ ఉంటుంది. ప్రకృతి సదాకాలికంగా గౌరవం ఇస్తూ ఉంటుంది. ప్రభు పరివారం అంటే ఇప్పటికి కూడా సర్వాత్మలకి స్నేహం ఉంటుంది. ఆ స్నేహం ఆధారంగానే ఇప్పటివరకూ మహిమ మరియు పూజ

Created by Universal Document Converter

చేస్తూ ఉన్నారు. ప్రభు పరివారం యొక్క చరిత్రకి ఇప్పటికీ ఎంత పెద్ద స్మృతిచిహ్నాలుగా శాస్త్రాలు, భాగవతం ఎంత ప్రేమగా వింటారు మరియు వినిపిస్తారు. ప్రభుపరివారం యొక్క శిక్షకులకి ఈశ్వరీయ విద్యార్థి జీవితానికి, చదువుకి స్మృతిచిహ్నంగా గీతాశాస్త్రాన్ని ఎంత పవిత్రంగా విధిపూర్వకంగా వింటారు మరియు వినిపిస్తారు. ప్రభు పరివారానికి స్మృతిచిహ్నంగా ఆకాశంలో కూడా సూర్యుడు చంద్రుడు మరియు అదృష్టసితార రూపంలో భావిస్తారు. మరియు పూజిస్తారు. ప్రభుపరివారం బాబా యొక్క హృదయసింహాసనాధికారులుగా అవుతారు. ఇటువంటి సింహాసనం ప్రభు పరివారానికి తప్ప ఇక ఎవరికి లభించదు. ఇదే ప్రభు పరివారం యొక్క విశేషత. ఎంతమంది పిల్లలు ఉన్నా కానీ అందరూ హృదయ సింహాసనాధికారులే ఇక ఏ రాజ్య పరివారంలో కూడా పిల్లలందరూ సింహాసనాధికారులుగా కాలేరు. కానీ ప్రభువు యొక్క పిల్లలు అందరూ అధికారులే. ఇంత శ్రేష్టమైన మరియు పెద్ద సింహాసనం మొత్తం కల్పంలో ఎప్పుడయినా చూసారా! దీనిలోనే అంతా నిండి ఉంటాయి. ప్రభువు పరివారం అందరూ స్వరాజ్యాధికారి పరివారం అందరినీ రాజులుగా తయారుచేస్తుంది. జన్మతోనే స్వరాజ్యం యొక్క తిలకం బాప్‌దాదా పిల్లలందరికీ ఇస్తారు. ప్రజా తిలకం ఇవ్వరు. స్వరాజ్యతిలకం ఇస్తారు. మహిమ కూడా రాజ్యతిలకానికే ఉంటుంది కదా! రాజ్య తిలకం ధరించిన రోజుని విశేషంగా జరుపుకుంటారు. మీరందరూ రాజ్యాతిలకం యొక్క రోజు జరుపుకున్నారా! లేక ఇప్పుడు జరుపుకోవాలా! జరుపుకున్నారు కదా! సంతోషానికి గుర్తుగా భాగ్యానికి గుర్తుగా, దు:ఖం దూరం అయినదానికి గుర్తుగా, తిలకం ధరిస్తారు. ఎప్పుడైనా ఎవరైనా ఏ కార్యం కోసం అయినా వెళితే అది సఫలమవ్వాలని కుటుంబం వారు తిలకం పెట్టి పంపిస్తారు. తిలకధారిగా సింహాసనాధికారిగా విశ్వకళ్యాణం యొక్క కిరీటధారులుగా అయ్యారు కదా. భవిష్య సింహాసనం మరియు తిలకం ఈ జన్మ యొక్క ప్రాప్తి ద్వారానే ప్రాలబ్దం ఉంటుంది. విశేషప్రాప్తి యొక్క సమయం ఇదే, ప్రాప్తుల ఖజానా లభించే సమయం ఇదే. ఇప్పుడు లేకపోతే భవిష్య ప్రాలబ్ధం కూడా లేదు. ఈ జీవితానికే మహిమ ఉంది – దాత యొక్క పిల్లలకి వరదాత యొక్క పిల్లలకి అప్రాప్తి వస్తువు ఏదీ లేదని భవిష్యత్తులో అయితే ఒక అప్రాప్తి ఉంటుంది – బాబాతో కలయిక ఉండదు కదా! సర్వప్రాప్తుల యొక్క జీవితమే ఈశ్వరీయ పరివారం ఇటువంటి పరివారంలోకి చేరుకున్నారు కదా! అంత ఉన్నత పరివారంలోని వాళ్ళమని భావిస్తున్నా దానిని మహిమ చేస్తే అనేక రాత్రులు పగలు గడచిపోతాయి. భక్తులు కీర్తనలు పాడుతూ పాడుతూ ఎన్ని పగలు మరియు రాత్రులు గడచిపోతాయి. ఇప్పటికీ కూడా పాడుతున్నారు కదా. ఇటువంటి నషా మరియు సంతోషం సదా ఉంటుందా. “నేను ఎవరు” అనే మొదటి పాఠం సదా స్మృతిలో ఉంటుంది కదా సదా విస్మృతి – స్మృతి యొక్క చక్రంలోకి రావటంలేదు. చక్రం నుండి విడిపోయారు స్వదర్శన చక్రధారి అవ్వటం అంటే అనేక హద్దు యొక్క చక్రాల నుండి విడిపోవటం. అలా అయ్యారు కదా! అందరూ స్వదర్శనచక్రధారులే కదా! మాస్టర్ కదా! మాస్టర్‌కి అన్నీ తెలుసు. రోజు అమృతవేళ నేను ఎవరు అనేది స్మృతిలో ఉంచుకుంటే సదా సమర్థంగా ఉంటారు. బాప్‌దాదా బేహద్ పరివారాన్ని చూస్తున్నారు. బేహద్ తండ్రి బేహద్ పరివారానికి బేహద్ ప్రియస్మృతులు ఇస్తున్నారు. సదా శ్రేష్టపరివారం యొక్క నషాలో ఉండేవారికి, ప్రభువు పరివారం యొక్క మహత్వాన్ని తెలుసుకుని మహాన్‌గా అయ్యేవారికి సర్వ ప్రాప్తుల యొక్క భండారా శ్రేష్టరాజ్య భాగ్యం పొందేవారికి ప్రభువు రత్నాలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# పరమాత్మ ప్రేమ నిస్వార్ధ ప్రేమ.......19-12-83

ప్రేమ సాగరుడైన శివబాబా తన యొక్క స్నేహి పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు స్నేహసాగరుడైన శివబాబా తన యొక్క స్నేహి పిల్లలను చూస్తున్నారు. అందరికీ ఒకే స్నేహం ఉంది. కానీ నెంబర్‌వారీ 1. స్నేహం చేసేవారు 2. స్నేహం నిలుపుకునే వారు 3. సదా స్నేహస్వరూపంగా అయ్యి స్నేహ సాగరంలో లీనం అయ్యేవారు, వారిని లవలీన పిల్లలు అంటారు. లవ్లీ మరియు లవలీనం రెండింటిలో తేడా ఉంది. బాబా వారిగా అవ్వటం అంటే స్నేహిగా లవలీనంగా అవ్వటం. మొత్తం కల్పంలో ఎప్పుడూ ఎవరి ద్వారా కూడా ఈ ఈశ్వరీయ స్నేహం మరియు పరమాత్మ ప్రేమ లభించదు. పరమాత్మ ప్రేమ అంటే నిస్వార్ధ ప్రేమ, పరమాత్మ ప్రేమ ఈ శ్రేష్ట జన్మకి ఆధారం. పరమాత్మ ప్రేమ జన్మ జన్మల పిలుపుకి ప్రత్యక్షఫలం. పరమాత్మ ప్రేమ కొత్త జీవితాన్ని దానం చేస్తుంది. పరమాత్మ ప్రేమ లేకపోతే జీవితం నీరసంగా రసంలేని చెఱుకుగా ఉంటుంది. పరమాత్మ ప్రేమ తండ్రికి సమీపంగా తీసుకువచ్చే సాధనం. పరమాత్మ ప్రేమ బాప్‌దాదా యొక్క తోడుని అనుభవం చేయిస్తుంది. పరమాత్మ ప్రేమ శ్రమ నుండి విడిపించి సహజ మరియు సదా యోగిగా యోగయుక్త స్థితి యొక్క అనుభవం చేయిస్తుంది. పరమాత్మ ప్రేమ సహజంగానే మూడు గమ్యాలను దాటింపచేస్తుంది.

1. దేహాభిమానం యొక్క విస్మృతి 2. దేహం యొక్క సర్వ సంబంధాల విస్మృతి 3. దేహం యొక్క దైహిక ప్రపంచం యొక్క అల్పకాలిక ప్రాప్తి యొక్క ఆకర్షణమయ పదార్ధాల ఆకర్షణ సహజంగా సమాప్తి అయిపోతుంది. త్యాగం చేయవలసిన పని లేదు. కానీ శ్రేష్ట సర్వ ప్రాప్తి యొక్క భాగ్యం స్వతహాగానే త్యాగం చేయిస్తుంది. ప్రభువు ప్రేమికులు అయిన పిల్లలు త్యాగం చేసారా లేక భాగ్యం పొందారా? ఏమి త్యాగం చేసారు? అనేక చిరుగులు ఉన్న వస్త్రాన్ని జడీభూతమైపోయిన పాత అంతిమ జన్మ యొక్క దేహాన్ని త్యాగం చేసారు. అది త్యాగమా! దానిని స్వయం నడిపించుకోవటంలోనే కష్టపడవలసి వస్తుంది. దానికి బదులుగా ఫరిస్తా రూపం ప్రకాశ ఆకారం లభిస్తుంది. దానిలో ఏ వ్యాధి ఉండదు. ఏ పాత స్వభావ సంస్కారం యొక్క అంశమూ ఉండదు. దేహం యొక్క బంధన ఏదీ ఉండదు. మనస్సు యొక్క చంచలత ఏదీ ఉండదు. బుద్ధి భ్రమించే అలవాటు ఉండదు. అటువంటి ఫరిస్తా స్వరూపం ప్రకాశమయ శరీరం లభిస్తున్నప్పుడు పాత శరీరం వదలటం వదిలినట్లు అయ్యిందా! తీసుకున్నది ఏమిటి మరియు ఇచ్చింది ఏమిటి? త్యాగమా లేక భాగ్యమా! అలాగే దేహం యొక్క స్వార్ధ సంబంధీకులు సుఖశాంతిని దొంగిలించే వినాశి సంబంధీకులు, ఇప్పుడు సోదరులుగా ఉంటున్నారు. ఇప్పుడే స్వార్ధానికి వశమయిపోయి శత్రువులుగా అయిపోతున్నారు. దు:ఖం మరియు మోసం చేసేవారిగా అయిపోతున్నారు. మోహం అనే తాళ్ళలో బంధించేవారు. ఇలా అనేక సంబంధాలను వదలి ఒకరితోనే సర్వ సుఖ సంబంధాలను పొందుతున్నారు. అంటే ఏమి త్యాగం చేసారు? తీసుకునేవారి సంబంధాన్ని వదిలేసారు. ఎందుకంటే ఆత్మలందరూ తీసుకుంటారు కానీ ఇవ్వరు. బాబా ఒక్కరే దాత యొక్క ప్రేమ ఇచ్చేవారు, తీసుకోవాలనే కోరిక ఉండదు. ఎంత ధర్మాత్మలైనా మహాత్మలైనా పుణ్యాత్మలైనా, గుప్తదానులు అయినా తీసుకుంటారు కానీ దాతగా ఉండరు. స్నేహం కూడా తీసుకోవాలనే కోరిక ఉంటుంది. బాబా అయితే సంపన్న సాగరుడు అందువలన ఆయన దాత.


Created by Universal Document Converter

పరమాత్మ ప్రేమే దాత యొక్క ప్రేమ. అందువలన వారికి ఇవ్వటం కాదు మనం తీసుకోవటమే అలాగే వినాశీ పదార్థాల యొక్క విషయభోగం అంటే విషం నిండిన భోగం. నాది నాది అనే భావనలో చిక్కింపచేసే వినాశీ పదార్థాలను భోగించి, భోగించి ఏమి అయిపోయారు? పంజరంలో పక్షిగా అయిపోయారు కదా. ఈ పదార్థాలు బికారీగా చేసేసాయి. వాటికి బదులు సర్వశ్రేష్ఠపదార్థాలను ఇస్తున్నారు అవి పదమాపతిగా తయారుచేస్తాయి. కోట్లు పొంది గుడ్డిగవ్వ వదలటం త్యాగం అయ్యిందా? పరమాత్మ ప్రేమ భాగ్యం ఇచ్చేది. త్యాగం స్వతహాగానే అవుతుంది. ఈవిధంగా సహజ సదా త్యాగులే శ్రేష్ఠ భాగ్యవంతులుగా అవుతారు.

ఒక్కొక్కసారి బాబా ముందు గారాభమైన పిల్లలు గారం చూపిస్తున్నారు. మేము ఇంత త్యాగం చేశాం. ఇంత వదిలాం అయినా కానీ ఇలా ఎందుకు జరుగుతుంది అని. బాప్‌దాదా నవ్వుతూ పిల్లలని అడుగుతున్నారు. వదిలినది ఏమిటి మరియు పొందినది ఏమిటి? దీని జాబితా తీయండి. ఎటువైపు బరువుగా ఉంటుంది. వదిలిన దాని వైపా లేక పొందిన దాని వైపా? ఈరోజు కాకపోతే రేపు వదలవలసిందే, కష్టంగా అయినా వదలవలసిందే. కానీ మీరు ముందే తెలివైనవారిగా అయ్యి ప్రాప్తి పొంది తర్వాత వదిలారు అంటే అది వదలటం అయ్యిందా? భాగ్యం యొక్క వర్ణన ముందు త్యాగం గుడ్డిగవ్వ లాంటిది భాగ్యం వజ్రం లాంటిది. అలా భావిస్తున్నారు కదా లేక చాలా త్యాగం చేశారా? చాలా వదిలారా? వదలేవారా లేక తీసుకునేవారా? ఎప్పుడైనా స్వప్నంలో అయినా కానీ ఇటువంటి సంకల్పం చేస్తే ఏమి అవుతుంది? నేను చేశాను, నేను వదిలాను అంటే మీ భాగ్యరేఖ చెరపటానికి నిమిత్తం అవుతారు. అందువలన స్వప్నంలో కూడా ఇటువంటి సంకల్పం చేయకూడదు.

ప్రభువు యొక్క ప్రేమ సదా సమర్పణ భావాన్ని స్వతహాగానే అనుభవం చేయిస్తుంది. సమర్పణ భావం బాబా సమానంగా తయారుచేస్తుంది. పరమాత్మ ప్రేమ సర్వ ఖజానాలకి తాళంచెవి. ఎందుకంటే ప్రేమ లేదా స్నేహానికి అధికారిగా తయారు చేస్తుంది. వినాశీ స్నేహం, దేహం యొక్క స్నేహం, రాజ్యభాగ్యాన్ని పోగొడుతుంది. వినాశీ స్నేహాన్ని కూడా రాజ్యభాగ్యం కంటే శ్రేష్ఠంగా భావిస్తారు. పరమాత్మ ప్రేమ పోగొట్టుకున్న రాజ్యభాగ్యాన్ని సదాకాలికంగా ప్రాప్తింపచేస్తుంది. డబల్ రాజ్యాధికారిగా తయారుచేస్తుంది. స్వరాజ్యం మరియు విశ్వరాజ్యం పొందుతారు. ఇటువంటి పరమాత్మ ప్రేమ పొందే విశేష ఆత్మలు ప్రేమించేవారిగా కాదు కానీ ప్రేమలో సదా లీనం అయ్యే లవలీన ఆత్మలుగా అవ్వండి. లీనం అయ్యేవారు సమానమైనవారు అలా అనుభవం చేసుకుంటున్నారు కదా!

క్రొత్త క్రొత్తవారు వచ్చారు అందువలన క్రొత్తవారు ముందుకి వెళ్ళటానికి కేవలం ఒకే విషయం ధ్యాస ఉంచుకోవాలి. సదా ప్రభు ప్రేమకి దాహంతో కాదు. ప్రభు ప్రేమకి పాత్రులుగా అవ్వండి. పాత్రులుగా అవ్వటమే సుపుత్రులుగా అవ్వటం. సహజమే కదా. ఇలా ముందుకి వెళ్ళండి. మంచిది.

ఈవిధంగా పాత్రుల నుండి సుపుత్రులుగా అయ్యే పిల్లలకి ప్రభు ప్రేమ యొక్క అధికారి ఆత్మలకి, ప్రభు ప్రేమ ద్వారా సర్వశ్రేష్ఠ భాగ్యం పొందే భాగ్యవాన్ ఆత్మలకు, సదా స్నేహ సాగరంలో లీనం అయిపోయే బాబా సమాన పిల్లలకు, సర్వప్రాప్తుల భండారాతో సంపన్న ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# డబల్‌లైట్ స్థితి ద్వారా శ్రమ సమాప్తి అయిపోతుంది ........ 23-12-83

దేశ, విదేశాల నుండి వచ్చిన లవలీన పిల్లలతో బాప్‌దాదా మట్లాడుతున్నారు:-

ఈరోజు దూరదేశంలో ఉండే బాప్‌దాదా దూరదేశీ పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు. మీరందరూ కూడా దూరదేశం నుండి వచ్చారు బాప్‌దాదా కూడా దూరదేశం నుండి వచ్చారు. అందరికంటే దూరాతి దూరమైనది మరియు అతి సమీపమైనది బాప్‌దాదా యొక్క దేశం. ఎంత దూరం అంటే ఈ సాకార లోకం యొక్క పరిధికంటే చాలా దూరం, లోకమే ఇంకొకటి. మీరందరూ సాకార లోకం నుండి వచ్చారు మరియు బాప్‌దాదా సాకారలోకం కంటే అతీతంగా పరలోకం నుండి వయా సూక్ష్మవతనంలో బ్రహ్మాబాబాని కూడా తీసుకుని వచ్చారు. మరియు ఎంత దగ్గర అంటే ఒక్క సెకనులో చేరుకోవచ్చు. మీరు రావటానికి ఎన్ని గంటలు పడుతుంది. మరియు ఎంతో శ్రమతో సంపాదించిన ధనం ఇవ్వవలసి ఉంటుంది. దానిని సంపాదించటంలో ఎంత సమయం పడుతుంది. కానీ బాబాకి వతనం నుండి రావటానికి, వెళ్ళటానికి ఏ ఖర్చు అవ్వదు. స్నేహం అనే పెట్టుబడితో సెకనులో చేరుకోవచ్చు ఏమీ శ్రమ అనిపించదు. బాప్‌దాదాకి తెలుసు రాజ్యభాగ్యం పోగొట్టుకున్న తర్వాత పిల్లలు అనేక జన్మలు రకరకాల తనువు, మనస్సు, ధనం యొక్క శ్రమ చేస్తున్నారు. ఎక్కడ విశ్వయజమాన్యం యొక్క కిరీటం, సింహాసనాధికారులు. సర్వప్రాప్తుల యొక్క యజమానులు, ప్రకృతి కూడా దాసీ అటువంటి రాజ్యాధికారి, రాజ్య భాగ్యం గలవారు ఇప్పుడు అధీనం అయిపోవటం వలన ఏమి చేస్తున్నారు. ఉదోగ్యం చేస్తున్నారు అంటే శ్రమయే కదా. అప్పుడు రాజులుగా ఉండేవారు కానీ ఇప్పుడు సంపాదించుకుని తినే ప్రభుత్వ ఉద్యోగులు అయిపోయారు. ఎన్ని జన్మలు శరీరాన్ని నడిపించుకోవటానికి శరీర నిర్వహణార్థం కర్మ చేశారు మరియు మనస్సుని బాబాతో జోడించడానికి రకరకాల సాధనాలు అనేక రకాలుగా భక్తి చేశారు మరియు ధనం సంపాదించ డానికి ఎన్ని రకాలుగా ఎన్ని జన్మలలో ఎన్ని రకరకాలు పనులు చేశారు. ఇటువంటి కిరీటం మరియు సింహాసనాధికారులు సుఖం, శాంతిలో పాలింపబడేవారు ఏమేమి చేయవలసివస్తుంది. పిల్లల యొక్క శ్రమను చూసి బాప్‌దాదా శ్రమ నుండి విడిపించి సహజయోగిగా చేశారు. సెకనులో స్వరాజ్యాధికారిగా చేశారు. శ్రమ నుండి విడిపించారు కదా అందరూ అనుకుంటున్నారు. ఉదోగ్యం నుండి విడిపించలేదని. కానీ ఇప్పుడు చేసేది అంతా మీ కోసం చేసుకోవటం లేదు ఈశ్వరీయ సేవ కోసం చేస్తున్నారు. ఇప్పుడు "నా పని" అని భావించి చేయటంలేదు నిమిత్తంగా అయ్యి చేస్తున్నారు. అందువలన శ్రమ అనేది ప్రేమలోకి మారిపోయింది. బాబా యొక్క ప్రేమలో సేవ యొక్క ప్రేమలో కలుసుకోవాలి అనే ప్రేమలో కష్టం అనిపించటంలేదు.

రెండవ విషయం చేసిచేయించేవారు శివబాబా, నిమిత్తంగా చేసేవారు మీరు. సర్వశక్తివంతుని బాబా యొక్క శక్తితో అంటే స్మృతి యొక్క సంబంధంతో కేవలం నిమిత్తమాత్రంగా కర్మ చేస్తున్నారు. ఎలాగైతే కరెంట్ ఆధారంగా పెద్ద పెద్ద యంత్రాలు నడుస్తాయి. వాటికి ఆధారం కరెంట్. అలాగే మీరందరూ కూడా ప్రతీ కర్మ చేస్తూ స్మృతి యొక్క సంబంధంతో స్వయం డబల్‌లైట్ అయ్యి నడుస్తున్నారు కదా! ఎక్కడ డబల్‌లైట్ స్థితి ఉంటుందో అక్కడ శ్రమ మరియు కష్టం అనే మాటలు సమాప్తి అయిపోతాయి. ఉద్యోగం నుండి విడిపించలేదు కానీ శ్రమ నుండి విడిపించాను


Created by Universal Document Converter

కదా. భావన మరియు భావం మారిపోయింది కదా. నిమిత్త భావం మరియు ఈశ్వరీయ సేవాభావనగా మారిపోయినవి కదా. ఇప్పుడు కూడా నాది అనే భావన ఉందా? మూడు అడుగుల స్థలాన్ని కూడా బాబా ఇల్లు అంటారు కదా! నా ఇల్లు అని అనరు కదా మీ ఇంటిలో ఉండటంలేదు. బాబా ఇంటిలో ఉంటున్నారు. బాబా యొక్క ఆజ్ఞతో కార్యం చేస్తున్నారు మీ ఇష్టంగా, మీ అవసరాల కారణంగా చేయటం లేదు. ఆజ్ఞ బాబాది దానితో మీరు నిశ్చింతగా మరియు అతీతంగా అయ్యి చేస్తున్నారు. లభించినదంతా బాబాది లేదా సేవ కోసం. శరీరం కోసం అయితే ఉపయోగిస్తున్నారు కానీ శరీరం కూడా మీది కాదు. తనువు, మనస్సు, ధనం అన్నీ బాబాకి ఇచ్చేశారు కదా! కొంచెం వేరుగా పెట్టుకుని ఉంచుకున్నారా. అలా లేరు కదా బాప్‌దాదా పిల్లల యొక్క జన్మజన్మల శ్రమను చూసి ఇప్పటి నుండి అనేక జన్మల వరకూ శ్రమ నుండి విడిపించారు. ఇదే తండ్రి మరియు పిల్లల ప్రేమకు గుర్తు.

ఎలాగైతే మీరందరూ స్పెషల్‌గా కలుసుకోవటానికి వచ్చారో అలాగే బాప్‌దాదా కూడా స్పెషల్‌గా కలుసుకోవటానికి వచ్చారు. బ్రహ్మాబాబాకి ఎక్కువ స్నేహం ఉంది. శివబాబాకి అయితే ఉంది కానీ బ్రహ్మాబాబాకి ఎక్కువ స్నేహం ఉంది. డబల్ విదేశీయులతో విశేష స్నేహం ఎందుకు ఉంటుంది? బ్రహ్మ అన్నారు - విదేశీ పిల్లలను ఎక్కువ సమయం నుండి ఆహ్వానం చేశారు. ఎన్ని సంవత్సరాల ముందు పిల్లలని ఆహ్వానం చేశారు. ఆ ఆహ్వానంతోనే మీ దేశం నుండి బాబా దగ్గరకు చేరుకున్నారు. చాలా సమయం ఆహ్వానించిన తర్వాత చాలా సమయం తర్వాత వచ్చిన పిల్లలంటే విశేష ప్రేమ ఉంటుంది కదా. బ్రహ్మాబాబా చాలా స్నేహంతో సాకార రూపంలో వారసులుగా అయ్యేటందుకు మీ అందరినీ ఆహ్వానం చేశారు. అర్థమైందా వింటున్నారు కదా ఎన్ని సంవత్సరాల ముందు మీకు జన్మనిచ్చారో. గర్భంలోకి అయితే వచ్చారు కానీ సాకార రూపంలోకి తర్వాత వచ్చారు. అందువలన బ్రహ్మాబాబాకి విశేష స్నేహం మరియు భవిష్య అదృష్టం తెలుసుకున్నారు కనుక స్నేహం ఉంటుంది.

దేశవిదేశాల యొక్క చాత్రకులైన పిల్లలు అందరికీ కల్పకల్పం యొక్క గారాభ పిల్లలకు, సదా బాబా యొక్క స్నేహంలో లవలీనం అయిపోయే లవలీన ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం యొక్క రోజులు పండుగ రోజులు మరియు మజా జరుపుకునే రోజులు ...... 25-12-83

క్రిస్‌మస్ సందర్భంగా వృక్షపతి శివబాబా తన అదృష్ట సితారలు అయిన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు ఉన్నతోన్నతమైన తండ్రి ఉన్నతోన్నతమైన పిల్లలకి క్రిస్‌మస్ శుభాకాంక్షలు ఇస్తున్నారు. కిస్‌మిస్ కంటే మధురమైన పిల్లలకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు ఇస్తున్నారు. సంగమయుగం యొక్క రోజులు ఉన్నతోన్నతమైన రోజులు, చెడు రోజులు సమాప్తి అయిపోయి సంతోషం, ఉత్సాహంలో ఉండే ఉత్సవం యొక్క రోజులు సంగమయుగం. ఈ క్రిస్‌మస్ సందర్భంగా

Created by Universal Document Converter

కదా. భావన మరియు భావం మారిపోయింది కదా. నిమిత్త భావం మరియు ఈశ్వరీయ సేవాభావనగా మారిపోయినవి కదా. ఇప్పుడు కూడా నాది అనే భావన ఉందా? మూడు అడుగుల స్థలాన్ని కూడా బాబా ఇల్లు అంటారు కదా! నా ఇల్లు అని అనరు కదా మీ ఇంటిలో ఉండటంలేదు. బాబా ఇంటిలో ఉంటున్నారు. బాబా యొక్క ఆజ్ఞతో కార్యం చేస్తున్నారు మీ ఇష్టంగా, మీ అవసరాల కారణంగా చేయటం లేదు. ఆజ్ఞ బాబాది దానితో మీరు నిశ్చింతగా మరియు అతీతంగా అయ్యి చేస్తున్నారు. లభించినదంతా బాబాది లేదా సేవ కోసం. శరీరం కోసం అయితే ఉపయోగిస్తున్నారు కానీ శరీరం కూడా మీది కాదు. తనువు, మనస్సు, ధనం అన్నీ బాబాకి ఇచ్చేశారు కదా! కొంచెం వేరుగా పెట్టుకుని ఉంచుకున్నారా. అలా లేరు కదా బాప్‌దాదా పిల్లల యొక్క జన్మజన్మల శ్రమను చూసి ఇప్పటి నుండి అనేక జన్మల వరకూ శ్రమ నుండి విడిపించారు. ఇదే తండ్రి మరియు పిల్లల ప్రేమకు గుర్తు.

ఎలాగైతే మీరందరూ స్పెషల్‌గా కలుసుకోవటానికి వచ్చారో అలాగే బాప్‌దాదా కూడా స్పెషల్‌గా కలుసుకోవటానికి వచ్చారు. బ్రహ్మాబాబాకి ఎక్కువ స్నేహం ఉంది. శివబాబాకి అయితే ఉంది కానీ బ్రహ్మాబాబాకి ఎక్కువ స్నేహం ఉంది. డబల్ విదేశీయులతో విశేష స్నేహం ఎందుకు ఉంటుంది? బ్రహ్మా అన్నారు - విదేశీ పిల్లలను ఎక్కువ సమయం నుండి ఆహ్వానం చేశారు. ఎన్ని సంవత్సరాల ముందు పిల్లలని ఆహ్వానం చేశారు. ఆ ఆహ్వానంతోనే మీ దేశం నుండి బాబా దగ్గరకు చేరుకున్నారు. చాలా సమయం ఆహ్వానించిన తర్వాత చాలా సమయం తర్వాత వచ్చిన పిల్లలంటే విశేష ప్రేమ ఉంటుంది కదా. బ్రహ్మాబాబా చాలా స్నేహంతో సాకార రూపంలో వారసులుగా అయ్యేటందుకు మీ అందరినీ ఆహ్వానం చేశారు. అర్ధమైందా వింటున్నారు కదా ఎన్ని సంవత్సరాల ముందు మీకు జన్మనిచ్చారో. గర్భంలోకి అయితే వచ్చారు కానీ సాకార రూపంలోకి తర్వాత వచ్చారు. అందువలన బ్రహ్మాబాబాకి విశేష స్నేహం మరియు భవిష్య అదృష్టం తెలుసుకున్నారు కనుక స్నేహం ఉంటుంది.

దేశవిదేశాల యొక్క చాత్రకులైన పిల్లలు అందరికీ కల్పకల్పం యొక్క గారాభ పిల్లలకు, సదా బాబా యొక్క స్నేహంలో లవలీనం అయిపోయే లవలీన ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం యొక్క రోజులు పండుగ రోజులు మరియు మజా జరుపుకునే రోజులు ...... 25-12-83

క్రిస్‌మస్ సందర్భంగా వృక్షపతి శివబాబా తన అదృష్ట సితారలు అయిన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు ఉన్నతోన్నతమైన తండ్రి ఉన్నతోన్నతమైన పిల్లలకి క్రిస్‌మస్ శుభాకాంక్షలు ఇస్తున్నారు. కిస్‌మిస్ కంటే మధురమైన పిల్లలకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు ఇస్తున్నారు. సంగమయుగం యొక్క రోజులు ఉన్నతోన్నతమైన రోజులు, చెడు రోజులు సమాప్తి అయిపోయి సంతోషం, ఉత్సాహంలో ఉండే ఉత్సవం యొక్క రోజులు సంగమయుగం. ఈ క్రిస్‌మస్ సందర్భంగా


Created by Universal Document Converter

వృక్షపతి కల్పవృక్షం యొక్క కథను వినిపిస్తున్నారు. ఈ సంగమయుగం యొక్క క్రిస్‌మస్ రోజున కల్ప వృక్షం యొక్క పునాదిలో శ్రేష్ఠ బ్రాహ్మణాత్మలు మెరుస్తూ మొత్తం వృక్షాన్ని మెరిపింప చేస్తున్నారు. అదృష్ట సితారలు, ప్రియమైన సితారలు వృక్షాన్ని అతి సుందరంగా తయారు చేస్తున్నారు. వృక్షానికి అలంకరణ చైతన్యంగా మెరుస్తున్న సితారలు వృక్షంలో తెల్లగా ప్రకాశవంతమయిన ఫరిస్తాలు మెరుస్తూ వృక్షాన్ని మెరిపింపచేస్తున్నాయి. దీనికి స్మృతిచిహ్నంగానే ఈరోజు క్రిస్‌మస్ చెట్టుని అలంకరిస్తారు. సంగమయుగం యొక్క పండుగరోజులో ఉత్సాహం యొక్క ఉత్సవం యొక్క రోజులో రాత్రిని కూడా పగలుగా చేసుకుంటారు. అంధకారాన్ని వెలుగులోకి మార్చుకుంటున్నారు. బ్రాహ్మణ పరివారాన్ని సంగమయుగం యొక్క ఉన్నతమైన రోజుల్లో కలుసుకుని ఆత్మిక భోజనం బ్రహ్మా భోజనం ప్రేమతో తింటారు. అందువలన స్మృతిచిహ్నంగా కూడా పరివారం అందరూ కలిపి తింటూ తాగుతూ మజా జరుపుకుంటారు. మొత్తం కల్పంలో మజా జరుపుకునే రోజులు లేదా మజాల యుగము సంగమయుగం ఈ సంగమయుగంలో ఎంత కావాలంటే అంత మనస్ఫూర్వకంగా మజా జరుపుకోవచ్చు. జ్ఞానామృతం యొక్క నషా లవలీనంగా తయారుచేస్తుంది. ఈ ఆత్మిక నషా యొక్క అనుభవం విశేషంగా పండుగ రోజులలో చేసుకుంటారు. సంగమయుగం యొక్క బ్రహ్మముహూర్తంలో అమృతవేళలో శ్రేష్ఠ జన్మ యొక్క నేత్రం తెరుచుకుంది మరియు ఇంకా ఏమి లభించాయి? ఎన్ని కానుకలు లభించాయి. కళ్ళు తెరవగానే వృద్ధ బాబాని చూసారు. తెల్లతెల్లని బాబాని చూసారు. తెలుపులో ఎరుపుని చూసారు, కదా! ఎవరు చూసారు. శాంతికర్త బాబాని చూసారు. ఎన్ని కానుకలు ఇచ్చారు. ఎన్ని కానుకలు ఇచ్చారు అంటే జన్మ జన్మలూ ఆ కానుకలతో పాలింపబడవచ్చు ఏదీ కొనవలసిన పని లేదు. అన్నింటికంటే పెద్ద కానుక వజ్రం, దానికంటే విలువైన స్నేహం యొక్క కంకణం, ఈశ్వరీయ గారడీ యొక్క కంకణం ఇచ్చారు. దీని ద్వారా ఏది కావాలంటే అది ఎప్పుడు కావాలంటే అప్పుడు సంకల్పంతో ఆహ్వానం చేయగానే లభిస్తుంది. బ్రాహ్మణ ఖజానాలో అప్రాప్తి వస్తువు ఏదీ లేదు. ఇటువంటి కానుక కళ్ళు తెరవగానే పిల్లలందరికి లభించింది. అందరికీ లభించింది కదా! ఎవరూ మిగిలిపోలేదు కదా! ఇదే క్రిస్‌మస్ రోజు యొక్క గొప్పతనం. ఇది బ్రాహ్మణులు యొక్క స్మృతి చిహ్నం అంతిమ ధర్మం వరకు కూడా, ఇప్పటికీ నడుస్తుంది. ఎందుకంటే శ్రేష్ఠ బ్రాహ్మణాత్మలైన మీరు మొత్తం వృక్షానికి పునాది. సర్వాత్మలకి తాత ముత్తాత మీరే ఇవన్నీ మీ శాఖలు వృక్షానికి పునాది ఉన్నతోన్నత బ్రాహ్మణులైన మీరే అందువలన ప్రతీ ధర్మం యొక్క ఆత్మలు ఏదో ఒక రూపంలో మీ యొక్క సంగమయుగి ఆచార వ్యవహారాలను ఇప్పటికీ జరుపుకుంటున్నారు. అంటువంటి పారంపర్య పూజ్య ఆత్మలు కదా! పరమాత్మ కంటే డబల్ పూజ్యులు మీరే. ఇలా స్వయాన్ని ఉన్నతోన్నతంగా శ్రేష్ఠాతి శ్రేష్ఠంగా భావిస్తూ మజాల రోజుని జరుపుకుంటున్నారు కదా. జరుపుకునే రోజులు ఎంతో కొన్ని రోజులు కల్పం యొక్క లెక్కలో ఒకే గొప్ప రోజు బాగా జరుపుకోండి సంతోషంలో నాట్యం చేయండి. బ్రహ్మా భోజనం తినండి మరియు సంతోషం యొక్క పాటలు పాడండి. ఇంకా ఏమైనా చింత ఉందా. నిశ్చింతా చక్రవర్తులు రోజంతా ఏమి చేస్తారు. మజాగా ఉంటారు కదా! అలాగే మనస్సు యొక్క మజా జరుపుకోండి. హద్దులోని రోజులో మజా జరుపుకోకూడదు. బేహద్ రోజు యొక్క బేహద్ నిశ్చింత యొక్క మజా జరుపుకోండి. అర్థమైందా? బ్రాహ్మణ సంసారంలోకి వచ్చారు ఎందుకోసం? మజా జరుపుకోవటానికి మంచిది. ఈరోజు విశేషంగా నలువైపులా ఉన్న డబల్ విదేశీ పిల్లలకు


Created by Universal Document Converter

మజాల రోజు ఉన్నతోన్నత రోజు జరుపుకోవటానికి విశేష శుభాకాంక్షలు బాప్‌దాదా విశేషంగా కలయిక యొక్క బహుమతి ఇవ్వటానికి వచ్చారు. ఇప్పుడు చాలా కొంచెంమంది ఉన్నారు అయినా ఎంత దూరంగా కూర్చోవలసి వస్తుంది. బుద్ధికి ప్రాప్తి లభించింది కానీ మరలా దర్శన మాత్రంగానే ఉండిపోతుంది. కలుసుకునే అవకాశం ఉండదు. కేవలం దర్శనం చేసుకుంటారు. దృష్టి దర్శనంలోకి మారిపోతుంది. అంతిమంలో కేవలం దృష్టియే లభిస్తుంది. అది భక్తిలో దర్శనం అనే మాటలలోకి మారిపోతుంది. డబల్ విదేశీయులకి ఏ విశేషమైన నషా ఉంటుంది! ఒక పాట పాడతారు కదా - ఉన్నతోన్నతమైన గోడలు, ఉన్నతోన్నతమైన సముద్రం. ప్రపంచ దేశాలకి గోడలు ఉన్నాయి. ఉన్నతోన్నతమైన దేశం యొక్క గోడలు, ధర్మం యొక్క, జ్ఞానం యొక్క, నమ్మకాల యొక్క, ఆచార వ్యవహారాల యొక్క గోడలు అన్నింటినీ దాటుకుని వచ్చారు కదా. భారతవాసీయులు కూడా కలుసుకుంటున్నారు. భారత వాసీయులకి కూడా వారసత్వం లభించింది కానీ దేశంలోనే కలుసుకున్నారు. ఇంత ఉన్నతమైన గోడలు దాటవలసిన పని లేదు. కేవలం భక్తి యొక్క గోడను దాటారు. కానీ డబల్ విదేశీ పిల్లలు అనేక రకాలైన ఎత్తు గోడలను దాటారు. అందువలన డబల్ నషా ఉంటుంది. అనేక రకాలైన పరదాల యొక్క ప్రపంచాన్ని దాటారు. అందువలన అలా దాటిన పిల్లలకు డబల్ ప్రియస్మృతులు. శ్రమ అయితే చేశారు కదా. కానీ బాబా యొక్క ప్రేమ శ్రమను మరిపింపచేసింది. మంచిది.

సర్వ శ్రేష్ట పూజ్యాత్మలకు, సర్వులకి లైట్, మైట్ ఇచ్చే ఉన్నతోన్నతమైన పిల్లలకు, మజాల యొక్క సంసారంలో సదా ఆత్మిక మజా జరుపుకునేవారికి, ప్రతీ రోజూ ఉత్సవంగా భావించి ఉత్సాహంలో ఉండేవారికి, బేహద్ ఈశ్వరీయ కానుకను పొందే వారికి, కల్పవృక్షంలో మెరుస్తూ ఉండే శ్రేష్ట సితారలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బికారిగా కాదు సదా అధికారిగా అవ్వండి ...... 27-12-83

అమరనాథుడైన శివబాబా స్వదర్శన చక్రధారి పిల్లలతో మట్లాడుతున్నారు:-

ఈరోజు విశ్వరచయిత బాబా విశ్వ పరిక్రమణ చేస్తూ కలుసుకునే స్థానంలోకి పిల్లల యొక్క ఆత్మిక సభలోకి చేరుకున్నారు. విశ్వ పరిక్రమణలో ఏమి చూశారు? దాత యొక్క పిల్లలు సర్వాత్మలూ బికారిగా అయ్యి బిక్షం అడుగుతున్నారు. కొంతమంది రాయల్ బికారీలు, కొంతమంది సాధారణ బికారీలు అందరి నోటిలో లేదా మనస్సులో ఇది ఇవ్వండి, ఇది ఇవ్వండి అనే మాట వినిపిస్తుంది. కొంతమంది ధనానికి బికారీలు, కొంతమంది సహయోగానికి బికారీలు, కొంతమంది సంబంధాలకు బికారీలు, కొంతమంది విశ్రాంతి లేదా నిద్రకు బికారీలు, కొంతమంది యుక్తికి బికారీలు, కొంతమంది దర్శనానికి బికారీలు, కొంతమంది మృత్యువుకు బికారీలు, కొంతమంది శిష్యులకి బికారీలు. ఇలా అనేక రకాలుగా బాబాతో, మహాన్ ఆత్మలతో, దేవాత్మలతో మరియు సాకార సంబంధీకులతో ఇది ఇవ్వండి, ఇది ఇవ్వండి అని బిక్షం అడుగుతున్నారు. ఈ బికారీల ప్రపంచాన్ని చూసి స్వరాజ్యాధికారుల సభలోకి చేరుకున్నారు. అధికారి మరియు ఆధీనం. బికారీ ఆత్మలలో ఎంత తేడా ఉంది. బికారీల నుండి దాత పిల్లలుగా అయిపోయారు. అధికారులైన

Created by Universal Document Converter

మజాల రోజు ఉన్నతోన్నత రోజు జరుపుకోవటానికి విశేష శుభాకాంక్షలు బాప్‌దాదా విశేషంగా కలయిక యొక్క బహుమతి ఇవ్వటానికి వచ్చారు. ఇప్పుడు చాలా కొంచెంమంది ఉన్నారు అయినా ఎంత దూరంగా కూర్చోవలసి వస్తుంది. బుద్ధికి ప్రాప్తి లభించింది కానీ మరలా దర్శన మాత్రంగానే ఉండిపోతుంది. కలుసుకునే అవకాశం ఉండదు. కేవలం దర్శనం చేసుకుంటారు. దృష్టి దర్శనంలోకి మారిపోతుంది. అంతిమంలో కేవలం దృష్టియే లభిస్తుంది. అది భక్తిలో దర్శనం అనే మాటలలోకి మారిపోతుంది. డబల్ విదేశీయులకి ఏ విశేషమైన నషా ఉంటుంది! ఒక పాట పాడతారు కదా - ఉన్నతోన్నతమైన గోడలు, ఉన్నతోన్నతమైన సముద్రం. ప్రపంచ దేశాలకి గోడలు ఉన్నాయి. ఉన్నతోన్నతమైన దేశం యొక్క గోడలు, ధర్మం యొక్క, జ్ఞానం యొక్క, నమ్మకాల యొక్క, ఆచార వ్యవహారాల యొక్క గోడలు అన్నింటినీ దాటుకుని వచ్చారు కదా. భారతవాసీయులు కూడా కలుసుకుంటున్నారు. భారత వాసీయులకి కూడా వారసత్వం లభించింది కానీ దేశంలోనే కలుసుకున్నారు. ఇంత ఉన్నతమైన గోడలు దాటవలసిన పని లేదు. కేవలం భక్తి యొక్క గోడను దాటారు. కానీ డబల్ విదేశీ పిల్లలు అనేక రకాలైన ఎత్తు గోడలను దాటారు. అందువలన డబల్ నషా ఉంటుంది. అనేక రకాలైన పరదాల యొక్క ప్రపంచాన్ని దాటారు. అందువలన అలా దాటిన పిల్లలకు డబల్ ప్రియస్మృతులు. శ్రమ అయితే చేశారు కదా. కానీ బాబా యొక్క ప్రేమ శ్రమను మరిపింపచేసింది. మంచిది.

సర్వ శ్రేష్ఠ పూజ్యాత్మలకు, సర్వులకి లైట్, మైట్ ఇచ్చే ఉన్నతోన్నతమైన పిల్లలకు, మజాల యొక్క సంసారంలో సదా ఆత్మిక మజా జరుపుకునేవారికి, ప్రతీ రోజూ ఉత్సవంగా భావించి ఉత్సాహంలో ఉండేవారికి, బేహద్ ఈశ్వరీయ కానుకను పొందే వారికి, కల్పవృక్షంలో మెరుస్తూ ఉండే శ్రేష్ఠ సితారలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బికారిగా కాదు సదా అధికారిగా అవ్వండి ...... 27-12-83

అమరనాథుడైన శివబాబా స్వదర్శన చక్రధారి పిల్లలతో మట్లాడుతున్నారు:-

ఈరోజు విశ్వరచయిత బాబా విశ్వ పరిక్రమణ చేస్తూ కలుసుకునే స్థానంలోకి పిల్లల యొక్క ఆత్మిక సభలోకి చేరుకున్నారు. విశ్వ పరిక్రమణలో ఏమి చూశారు? దాత యొక్క పిల్లలు సర్వాత్మలూ బికారిగా అయ్యి బిక్షం అడుగుతున్నారు. కొంతమంది రాయల్ బికారీలు, కొంతమంది సాధారణ బికారీలు అందరి నోటిలో లేదా మనస్సులో ఇది ఇవ్వండి, ఇది ఇవ్వండి అనే మాట వినిపిస్తుంది. కొంతమంది ధనానికి బికారీలు, కొంతమంది సహయోగానికి బికారీలు, కొంతమంది సంబంధాలకు బికారీలు, కొంతమంది విశ్రాంతి లేదా నిద్రకు బికారీలు, కొంతమంది యుక్తికి బికారీలు, కొంతమంది దర్శనానికి బికారీలు, కొంతమంది మృత్యువుకు బికారీలు, కొంతమంది శిష్యులకి బికారీలు. ఇలా అనేక రకాలుగా బాబాతో, మహాన్ ఆత్మలతో, దేవాత్మలతో మరియు సాకార సంబంధీకులతో ఇది ఇవ్వండి, ఇది ఇవ్వండి అని బిక్షం అడుగుతున్నారు. ఈ బికారీల ప్రపంచాన్ని చూసి స్వరాజ్యాధికారుల సభలోకి చేరుకున్నారు. అధికారి మరియు ఆధీనం. బికారీ ఆత్మలలో ఎంత తేడా ఉంది. బికారీల నుండి దాత పిల్లలుగా అయిపోయారు. అధికారులైన

Created by Universal Document Converter

వారు ఇది ఇవ్వండి, అది ఇవ్వండి అంటూ సంకల్పంలో కూడా అడుక్కోరు. బికారీల మాట - "ఇవ్వండి". అధికారులు మాట ఇవన్నీ అధికారం ఇలా అధికారి ఆత్మగా అయిపోయారా. దాత అయిన శివబాబా అడగకుండానే అవినాశి ప్రాప్తి యొక్క అధికారం స్వతహాగానే ఇచ్చేశారు. మీరందరూ ఒకే మాటలో అన్నారు సర్వఖజానాల సంసారం నీదే అని. ఒకే సంకల్పం లేదా మాట అధికారిగా చేయటానికి నిమిత్తం అయ్యింది. నాది మరియు నీది, ఈ రెండు మాటలే చక్రంలో చిక్కింప చేస్తాయి మరియు ఈ రెండు మాటలే వినాశీ దు:ఖమయ చక్రాల నుండి విడిపించి సర్వప్రాప్తులకి అధికారిగా చేస్తాయి. అనేక చక్రాలను వదిలి ఒకే స్వదర్శన చక్రం తీసుకున్నారు అంటే స్వదర్శనచక్రధారిగా అయిపోయారు. ఎప్పుడైనా ఏ రకమైన తనువు, మనస్సు, ధనం, జనం, సంబంధ సంప్రదింపుల చక్రంలో చిక్కుకుపోతున్నారంటే స్వదర్శన చక్రాన్ని వదిలేస్తున్నారు. స్వదర్శనచక్రాన్ని సదా ఒకే వ్రేలు పై చూపిస్తారు. అయిదు వ్రేళ్ళు లేదా రెండు వ్రేళ్ళు చూపించరు. ఒకే వ్రేలు అంటే ఒకే సంకల్పం - " నేను బాబా వాడిని బాబా నా వాడు " అని ఈ ఒకే సంకల్పం అనే ఒకే వ్రేలు పైనే స్వదర్శన చక్రం తిరుగుతుంది. ఒకటిని వదిలి అనేక సంకల్పాలలోకి వెళ్ళిపోతున్నారు. అనేక చక్రాలలో చిక్కుకునిపోతున్నారు. స్వదర్శన చక్రధారి అంటే స్వయం యొక్క దర్శనం చేసుకోవటం మరియు సదాకాలికంగా ప్రసన్నచిత్తంగా ఉండటం. ప్రసన్నచిత్తులు అంటే ఏ ప్రశ్న ఉండదు. సదా స్వదర్శనం ద్వారా ప్రసన్నచిత్తంగా అంటే సర్వప్రాప్తులకి అధికారిగా ఉంటారు. స్వప్నంలో కూడా బాబా ముందు బికారీ రూపం ఉండదు. ఈ పని చేయి లేదా చేయించు, ఈ అనుభవం చేయించు, ఈ విఘ్నం తొలగించు అని. మాస్టర్ దాతల సభలో ఏ అప్రాప్తి అయినా ఉంటుందా? అవినాశి స్వరాజ్యం ఈ రాజ్యంలో సర్వఖజానాల భండారా నిండుగా ఉంటుంది. నిండు భండారంలో ఏదైనా తక్కువగా ఉంటుందా? స్వతహాగానే అడగకుండానే అవినాశి మరియు ఇచ్చేటటువంటి దాత. వారికి చెప్పవలసిన పని లేదు. మీరు సంకల్పంలో ఆలోచించగానే కోటిరెట్లు ఎక్కువ బాబా స్వతహాగానే ఇస్తారు. సంకల్పంలో కూడా ఈ బికారీ స్థితి ఉండకూడదు. అటువంటి వారిని అధికారి అంటారు. ఇటువంటి అధికారిగా అయ్యారా? అన్నీ పొందాము అనే పాట పాడుతున్నారు కదా. లేక ఇప్పుడు ఇది పొందాలి, పొందాలి అనే ఫిర్యాదుల పాట పాడుతున్నారా ఎక్కడ స్మృతి ఉంటుందో అక్కడ ఫిర్యాదులు ఉండవు. ఎక్కడ ఫిర్యాదులు ఉంటాయో అక్కడ స్మృతి ఉండదు. అర్ధమైందా.

ఒకొక్కసారి రాజ్యఅధికారి స్థితి అనే దుస్తులు తీసేసి అడుక్కునే బికారీస్థితి అనే పాత దుస్తులు ధరిస్తున్నారా. సంస్కారాల రూపి పెట్టెలో దాచి ఉంచటం లేదు కదా? పెట్టెతో పాటూ స్థితి అనే దుస్తులను కూడా కాల్చేశారా లేక జేబుఖర్చు కోసం దాచి ఉంచుకోవటం లేదు కదా! సంస్కారంలో కూడా అంశమాత్రంగా కూడా ఉండకూడదు. లేకపోతే రెండు రంగులు కలవారిగా అయిపోతారు. ఒక్కొక్కసారి బికారి, ఒక్కొక్కసారి అధికారి అందువలన సదా ఒకే శ్రేష్ట రంగులో ఉండండి. పంజాబ్ వారు రంగు వేసుకోవటంలో తెలివైనవారు కదా. పచ్చిరంగు గల వారు కాదు కదా. రాజస్థాన్ వారు రాజ్యాధికారులు కదా! ఆధీనత సంస్కారం గలవారు కాదు. సదా రాజ్యాధికారులు. మూడవవారు ఇండోర్ అంటే సదా మాయ ప్రభావంతో అతీతంగా ఇన్‌డోర్. అంటే లోపల సదా బాబా యొక్క ఛత్రచ్ఛాయలో ఉండేవారు వారు కూడా మాయాజీత్‌గా అయిపోయారు కదా. నాల్గవ గ్రూపు మహారాష్ట్ర అంటే మహాన్ ఆత్మ అన్నింటిలో మహాన్. సంకల్పం,


Created by Universal Document Converter

మాట, కర్మ మూడింటిలో మహాన్. మహాన్ ఆత్మలు అంటే సంపన్న ఆత్మలు. నలువైపుల నాలుగు నదులూ కలిసినవి. కానీ అందరూ సర్వప్రాప్తి స్వరూపానికి అధికారులే కదా. నలుగురి మధ్యలో అయిదవ వారు డబల్ విదేశీయులు అయిదు నదుల యొక్క కలయిక. ఎక్కడ? మధువనం యొక్క ఒడ్డున. నదులు మరియు సాగరం యొక్క కలయిక మంచిది.సదా స్వరాజ్యాధికారులకి, స్వదర్శన చక్రధారులకి సదా ప్రసన్న చిత్తంగా ఉండేవారికి, సర్వఖజానాలతో నిండుగా ఉండే మహాన్ ఆత్మలకు, బికారీ స్థితి స్వప్నంలో కూడా సమాప్తి చేసేవారికి, దాత యొక్క సంపన్న పిల్లలకు అవినాశి బాప్‌దాదా యొక్క అమరభవ యొక్క సదా సంపన్న స్వరూపాలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం - సహజ ప్రాప్తి యొక్క యుగం ....... 29-12-83

సర్వ వరదానాల దాత మనోభిరాముడైన బాబా తన వరదాని పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు దయాహృదయుడు, మనోభిరాముడు బాబా తన విశాల హృదయం ఉంచుకునే వారు. ఎలాగైతే బాబా సదా విశాలహృదయులు. బేహద్ హృదయం గలవారు. అందువలనే సర్వుల మనస్సులను తీసుకునే మనోభిరాముడుగా అయ్యారు అలాగే పిల్లలు కూడా బేహద్ హృదయం, విశాల హృదయం, దాత హృదయం ఉంచుకుని సదా మానసిక సంతోషంతో పాటూ ప్రపంచాన్ని సంతోష పరుస్తున్నారు. అటువంటి అదృష్టవంతులైన ఆత్మలు. శ్రేష్టాత్మలు అయిన మీరే ప్రపంచానికి ఆధారం. మీరు మేల్కొని జాగృతిజ్యోతిగా అయినప్పుడు ప్రపంచంలోని వారు కూడా మేల్కొంటారు. మీరు నిద్రపోతే ప్రపంచం కూడా నిద్రపోతుంది. మీ యొక్క వృద్ధికళ ద్వారా సర్వాత్మలకి కళ్యాణం జరుగుతుంది. అందరికీ శక్తిననుసరించి సమయ ప్రమాణంగా ముక్తి మరియు జీవన్ముక్తి లభిస్తుంది. మీరు విశ్వంపై రాజ్యం చేస్తున్నప్పుడు సర్వాత్మలూ ముక్తి స్థితిలో ఉంటాయి. మూడు లోకాలలో మీరు రాజ్యం చేసే సమయంలో దు:ఖం, అశాంతి యొక్క నామరూపాలు ఉండవు. ఇలా సర్వాత్మలకి బాబా ద్వారా సుఖ, శాంతులను దానం ఇస్తున్నారు దాని ద్వారా చాలా సమయం ముక్తి యొక్క ఆశను పూర్తి చేసుకుంటారు. ఇలా సర్వాత్మలకి, విశ్వానికి శక్తిననుసరించి ప్రాప్తి చేయించే వారు సర్వప్రాప్తి స్వరూపులు కదా. ఎందుకంటే స్వయంగా సర్వప్రాప్తుల యొక్క దాత సర్వశక్తుల యొక్క విధాత, అవినాశి తండ్రికి పిల్లలుగా అయ్యారు. ఇటువంటి అధికారి ఆత్మలు సదా అధికారాన్ని జ్ఞాపకం ఉంచుకుంటూ శ్రేష్ట నషా మరియు సదా సంతోషం ఉంటుంది? బేహద్ హృదయం గలవారికి ఏ హద్దు యొక్క ప్రాప్తివైపు మనస్సు ఆకర్షితం అవ్వదు. సదా సహజప్రాప్తి యొక్క అనుభవీమూర్తిగా అయ్యారు లేక ఎక్కువ శ్రమ చేసిన తర్వాత కొంచెం ఫలం పొందుతున్నారు. వర్తమాన సమయం ప్రత్యక్షఫలం తినే సీజన్. ఒక శక్తిశాలి సంకల్పం లేదా కర్మ చేశారు అంటే ఆ ఒక్క బీజం ద్వారా కోట్లరెట్లు ఫలం పొందినట్లు. సీజన్ ఫలం అంటే సహజ ఫలాన్ని పొందుతున్నారా? ఫలం అనుభవం అవుతుందా లేక ఫలం వచ్చే ముందు మాయా పక్షి ఫలాన్ని సమాప్తి చేయటంలేదు కదా! ఇంత ధ్యాస ఉంటుందా! లేక శ్రమచేసి యోగంచేసి చదువుకుని శక్తిననుసరించి సేవ కూడా చేస్తూ ఎంత పొందాలి అనుకుంటున్నారో అంత పొందలేకపోతున్నారా!


Created by Universal Document Converter

మాట, కర్మ మూడింటిలో మహాన్. మహాన్ ఆత్మలు అంటే సంపన్న ఆత్మలు. నలువైపుల నాలుగు నదులూ కలిసినవి. కానీ అందరూ సర్వప్రాప్తి స్వరూపానికి అధికారులే కదా. నలుగురి మధ్యలో అయిదవ వారు డబల్ విదేశీయులు అయిదు నదుల యొక్క కలయిక. ఎక్కడ? మధువనం యొక్క ఒడ్డున. నదులు మరియు సాగరం యొక్క కలయిక మంచిది.సదా స్వరాజ్యాధికారులకి, స్వదర్శన చక్రధారులకి సదా ప్రసన్న చిత్తంగా ఉండేవారికి, సర్వఖజానాలతో నిండుగా ఉండే మహాన్ ఆత్మలకు, బికారీ స్థితి స్వప్నంలో కూడా సమాప్తి చేసేవారికి, దాత యొక్క సంపన్న పిల్లలకు అవినాశి బాప్‌దాదా యొక్క అమరభవ యొక్క సదా సంపన్న స్వరూపాలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగం - సహజ ప్రాప్తి యొక్క యుగం ....... 29-12-83

సర్వ వరదానాల దాత మనోభిరాముడైన బాబా తన వరదాని పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు దయాహృదయుడు, మనోభిరాముడు బాబా తన విశాల హృదయం ఉంచుకునే వారు. ఎలాగైతే బాబా సదా విశాలహృదయులు. బేహద్ హృదయం గలవారు. అందువలనే సర్వుల మనస్సులను తీసుకునే మనోభిరాముడుగా అయ్యారు అలాగే పిల్లలు కూడా బేహద్ హృదయం, విశాల హృదయం, దాత హృదయం ఉంచుకుని సదా మానసిక సంతోషంతో పాటూ ప్రపంచాన్ని సంతోష పరుస్తున్నారు. అటువంటి అదృష్టవంతులైన ఆత్మలు. శ్రేష్టాత్మలు అయిన మీరే ప్రపంచానికి ఆధారం. మీరు మేల్కొని జాగృతిజ్యోతిగా అయినప్పుడు ప్రపంచంలోని వారు కూడా మేల్కొంటారు. మీరు నిద్రపోతే ప్రపంచం కూడా నిద్రపోతుంది. మీ యొక్క వృద్ధికళ ద్వారా సర్వాత్మలకి కళ్యాణం జరుగుతుంది. అందరికీ శక్తిననుసరించి సమయ ప్రమాణంగా ముక్తి మరియు జీవన్ముక్తి లభిస్తుంది. మీరు విశ్వంపై రాజ్యం చేస్తున్నప్పుడు సర్వాత్మలూ ముక్తి స్థితిలో ఉంటాయి. మూడు లోకాలలో మీరు రాజ్యం చేసే సమయంలో దు:ఖం, అశాంతి యొక్క నామరూపాలు ఉండవు. ఇలా సర్వాత్మలకి బాబా ద్వారా సుఖ, శాంతులను దానం ఇస్తున్నారు దాని ద్వారా చాలా సమయం ముక్తి యొక్క ఆశను పూర్తి చేసుకుంటారు. ఇలా సర్వాత్మలకి, విశ్వానికి శక్తిననుసరించి ప్రాప్తి చేయించే వారు సర్వప్రాప్తి స్వరూపులు కదా. ఎందుకంటే స్వయంగా సర్వప్రాప్తుల యొక్క దాత సర్వశక్తుల యొక్క విధాత, అవినాశి తండ్రికి పిల్లలుగా అయ్యారు. ఇటువంటి అధికారి ఆత్మలు సదా అధికారాన్ని జ్ఞాపకం ఉంచుకుంటూ శ్రేష్ట నషా మరియు సదా సంతోషం ఉంటుంది? బేహద్ హృదయం గలవారికి ఏ హద్దు యొక్క ప్రాప్తివైపు మనస్సు ఆకర్షితం అవ్వదు. సదా సహజప్రాప్తి యొక్క అనుభవీమూర్తిగా అయ్యారు లేక ఎక్కువ శ్రమ చేసిన తర్వాత కొంచెం ఫలం పొందుతున్నారు. వర్తమాన సమయం ప్రత్యక్షఫలం తినే సీజన్. ఒక శక్తిశాలి సంకల్పం లేదా కర్మ చేశారు అంటే ఆ ఒక్క బీజం ద్వారా కోట్లరెట్లు ఫలం పొందినట్లు. సీజన్ ఫలం అంటే సహజ ఫలాన్ని పొందుతున్నారా? ఫలం అనుభవం అవుతుందా లేక ఫలం వచ్చే ముందు మాయా పక్షి ఫలాన్ని సమాప్తి చేయటంలేదు కదా! ఇంత ధ్యాస ఉంటుందా! లేక శ్రమచేసి యోగంచేసి చదువుకుని శక్తిననుసరించి సేవ కూడా చేస్తూ ఎంత పొందాలి అనుకుంటున్నారో అంత పొందలేకపోతున్నారా!


Created by Universal Document Converter

సదా అవ్వాలిసిందే ఎందుకంటే ఒకటికి కోట్ల రెట్లు లభిస్తుంది. అంటే లెక్కలేనంత ఫలం లభించింది కదా! అయినా కానీ సదా ఉండటంలేదు. ఎంత కావాలో అంత ఉండటం లేదు. దానికి కారణం ఏమిటి? సంకల్పం, కర్మరూపి బీజం శక్తిశాలిగా ఉండటంలేదు. వాతావరణం భూమి శక్తిశాలిగా ఉండటంలేదు. భూమి మరియు బీజం సర్గిగా ఉంటే ఫలం కూడా వస్తుంది. కానీ నేను చేసాను అనే హద్దు యొక్క సంకల్పం వచ్చిందంటే కాయను తినేస్తున్నారు. మాయ యొక్క చిన్న చిన్న సమస్యలు, వాతావరణం, సాంగత్య దోషం. పరమతం లేదా మన్మతం వ్యర్థ సంకల్పాల రూపీ పక్షి ఫలాన్ని తినేస్తుందా? అందువలనే ఫలం నుండి అంటే ప్రాప్తుల నుండి అనుభూతుల యొక్క ఖజానా నుండి వంచితం అయిపోతున్నారు. అటువంటి వంచిత ఆత్మలు ఎందుకు జరిగిందో తెలియదు అని అంటారు. అటువంటి వ్యర్థశ్రమ చేసేవారు కాదు కదా! సహజయోగులు కదా! సహజప్రాప్తి యొక్క సీజన్‌లో శ్రమ ఎందుకు చేస్తున్నారు. వారసత్వం ఉంది, వరదానం ఉంది, సీజన్ ఉంది, విశాల హృదయంగల దాత ఉన్నారు, విశాల మనస్సు ఉన్న భాగ్యవిధాత ఉన్నారు అయినా శ్రమ ఎందుకు చేస్తున్నారు? సదా హృదయ సింహాసనాధికారి పిల్లలకి శ్రమ ఉండదు. సంకల్పం చేయగానే సఫలత లభిస్తుంది. అటువంటి సిద్ధి స్వరూపులేనా! లేక శ్రమ చేసి చేసి అలసిపోతున్నారా శ్రమ చేయడానికి కారణం సోమరితనం మరియు నిర్లక్ష్యం. స్మృతి స్వరూపం యొక్క కోటలో ఉండటం లేదు లేక కోటలో ఉంటూ ఏదో ఒక శక్తి యొక్క బలహీనత అనే తలుపుని లేదా కిటికీని తెరుస్తున్నారు అందువలన మాయకి అవకాశం ఇస్తున్నారు. పరిశీలించుకోండి ఏ శక్తి లోపంగా ఉంది అంటే ఏ మార్గం తెరిచి ఉంది అని. సంకల్పంలో కూడా ధృఢత లేకపోతే కొద్దిగా మార్గం తెరిచి ఉన్నట్లే. అందువలన అంటున్నారు - నడుస్తున్నాము, నియమాల పాలన చేస్తున్నాము, శ్రీమతం పైనే నడుస్తున్నాము అని కానీ నెంబర్‌వన్ సంతోషం మరియు ధృడతలేదు. నియమాల పైన అయితే నడవలసిందే బ్రాహ్మణ పరివారం యొక్క మర్యాదలకి వశమయిపోయి ఏమనుకుంటారో అనే శ్రమతో లేదా భయంతో నియమాలు పాలన చేయటం లేదు కదా! ధృఢతకి గుర్తు - సఫలత; ఎక్కడ ధృఢత ఉంటుందో అక్కడ సఫలత రాకపోవటం అనేది జరగదు. సంకల్పంలో కూడా లేనిది ప్రాప్తించింది. అంటే సంకల్పంతో ప్రాప్తి ఎక్కువగా ఉంటుంది. వర్తమాన సమయం సహజ సర్వప్రాప్తుల యొక్క యుగం ద్వాపర కలియుగాలు శ్రమ చేసే యుగం. సంగమయుగం సహజ ప్రాప్తుల యొక్క యుగం. అందువలన సదా సహజయోగి భవ! అనే అధికారిగా మరియు వరదానిగా అవ్వండి. అర్థమైందా! మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యి ఇంకా శ్రమ చేస్తే మాస్టర్‌గా అయ్యి ఏమి చేసినట్లు? శ్రమ నుండి విడిపించేవారు, కష్టాన్ని సహజంగా చేసే బాబా లభించారు. అయినా శ్రమ ఎందుకు? భారం మోస్తున్నారు అందువలన శ్రమ చేస్తున్నారు. భారాన్ని వదలండి, తేలికగా అవ్వండి, ఫరిస్తాగా అయ్యి ఎగురుతూ ఉండండి.

ఈవిధంగా సదా మనస్సులో సంతోషంగా ఉండేవారికి సదా సహజ ఫలం యొక్క ప్రాప్తి స్వరూపులకి సదా వరదాత ద్వారా సఫలతని పొందే వరదానీలకు, వారసులు అయిన పిల్లలకు మనోభిరాముడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter

# క్రొత్త సంవత్సరం సందర్భంగా అవ్యక్త బాప్‌దాదా యొక్క మహావాక్యాలు...... 31-12-83

ఆత్మిక ప్రియుడు అయిన శివబాబా, ప్రేయసీలు అయిన ఆత్మిక పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు సాగరుని ఒడ్డుపై అంటే మధువనం యొక్క ఒడ్డుపై మధుర కలయిక జరుపుకోవటానికి వచ్చారు. ఎంతో దూరదూరాల నుండి కలయిక జరుపుకోవడానికి వచ్చారు. ఎందుకు? ఇటువంటి అద్భుతమైన ప్రియుడు మొత్తం కల్పంలో ఎప్పుడూ లభించరు. ఒకే ప్రియుడు కానీ ప్రేయసీలు ఎంతమంది? ఒకే ప్రియుడికి అనేక ప్రేయసీలు. ఈరోజు విశేషంగా ప్రేయసీల సభలోకి వచ్చారు. కలుసుకుంటారు కానీ చెప్పటం ఉండదు. ఈరోజు చెప్పడానికి రాలేదు. కలుసుకోవటానికి మరియు జరుపుకోవటానికి వచ్చారు. విశేషంగా డబల్ విదేశీ పిల్లలు ఈ రోజు జరుపుకోవటానికి వచ్చారు. క్రొత్త సంవత్సరం జరుపుకోవాలనే సంకల్పంతో వచ్చారు. బాప్‌దాదా కూడా క్రొత్త సంవత్సరంలో స్నేహం మరియు సహయోగ సంపన్న శుభాకాంక్షలు ఇస్తున్నారు. సంగమయుగం అంటే క్రొత్తయుగం. భవిష్య సత్యయుగం ఈ వర్తమాన సమయంలో క్రొత్త యుగం యొక్క క్రొత్త జీవితం యొక్క ప్రాలబ్ధం. బ్రాహ్మణులకి క్రొత్తయుగం లేదా శ్రేష్టయుగం ఇదే. ఎప్పటి నుండి బ్రాహ్మణులుగా అయ్యారో అప్పటి నుండి క్రొత్తయుగం, క్రొత్త సంసారం, క్రొత్త పగలు, క్రొత్త రాత్రులు ప్రారంభమయ్యాయి. ఈ క్రొత్త యుగం యొక్క క్రొత్త జీవితం యొక్క ప్రతీ ఘడియ కోట్లతో సమానం, వజ్రంతో సమానం. క్రొత్త పగలు వచ్చింది, క్రొత్త రాత్రి వచ్చింది అని సత్యయుగంలో పాడరు. అది ఇప్పటి విషయమే. బాప్‌దాదా ఆది నుండి ఏ పాటతో పిల్లలని మేల్కొల్పారు. ఆ పాట జ్ఞాపకం ఉందా? మేల్కోండి ప్రేయసులు మేల్కోండి ఎందుకు మేల్కోవటం? నవయుగం వచ్చింది. ఇది చిన్ననాటి పాట కదా! ఇప్పుడు అయితే క్రొత్త క్రొత్త పాటలు తయారు చేసేశారు. ఆదిలో బాబా ఇదే పాట విన్పించారు కదా! నవయుగం ఎప్పుడు వస్తుంది? ఇప్పుడే పాతది, ముందు క్రొత్తదిగానే అనిపిస్తుంది కదా! పాత ప్రపంచం, పాత జీవితం మారిపోయింది. క్రొత్త జీవితంలోకి వచ్చారు కదా! తెలివి తప్పిపోయారు ఇప్పుడు నేనెవరు? అనే తెలివి వచ్చింది కదా అంటే తెలివి తక్కువవారిగా అయిపోయినట్లే కదా. తెలివి తక్కువ నుండి తెలివిలోకి వచ్చారు. క్రొత్త జీవితం అనుభవం చేసుకున్నారు కదా! కళ్ళు తెరవగానే క్రొత్త సంబంధం, క్రొత్త సంసారం చూశారు కదా! అందువలన క్రొత్త యుగం యొక్క క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలు.

లౌకిక ప్రపంచంలో కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్తారు కదా. సదా సంతోషంగా ఉండరు కానీ హ్యాపీ న్యూ ఇయర్ అని చెప్తారు. కానీ మీరు రాయల్‌గా చెప్తారు హేపీ న్యూ ఇయరే కాదు హేపీ న్యూ యుగం కూడా. మొత్తం యుగం అంతా సంతోషయుగం, నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేటప్పుడు మొదట ఏమి చేస్తారు? ఫారిన్ వారి పద్ధతి అయితే చేతిలో చేయి వేసి చెప్తారు. బాప్‌దాదా చేతిలో చేయి ఎలా వేస్తున్నారు? స్థూలమైన చేతిని అయితే ఒక్కసెకను కలుపుతారు కానీ బాప్‌దాదా మొత్తం యుగం అంతా చేతిని కలుపుతారు అంటే ఒకే శ్రేష్ట మతం అనే చేతిని ఇచ్చి చేతిలో చేయి కలిపి అంతిమం వరకూ తోడుగానే


Created by Universal Document Converter

తీసుకువెళ్తారు. శ్రీమతం అనే చేయి సదా మీ అందరికీ తోడుగా ఉంది. అందువలన యుగం అంతా చేతిలో చేయి వేసి నడుస్తున్నారు. చేయి వదిలేస్తే ఏమి అవుతుంది? వేరు అయిపోతారు. అందువలన సత్యమైన ప్రేయసీలు సదా ప్రతీ అడుగూ చేతిలో చేయి వేసి నడుస్తారు. చేతిలో చేయి వేసి నడవటం స్నేహానికి మరియు సహయోగానికి కూడా గుర్తు. ఎప్పుడైనా ఎవరైనా నడిచినడిచి అలసిపోతారు అప్పుడు ఇంకొకరు వారి చేతిని పట్టుకుంటారు. కానీ ఆత్మిక ప్రియుడు ప్రేయసీల చేతిని ఎప్పుడూ వదలరు. అంతిమం వరకు ప్రతిజ్ఞ చేశారు. చేయి మరియు తోడు సదా ఉంటుంది. ప్రేయసీలు అందరూ చేతిని గట్టిగా పట్టుకున్నారు కదా. డీలాగా లేరు కదా! వదిలేసేవారు కాదు కదా.

వదిలేస్తూ మరలా తీసుకుంటూ ఉన్నవారు చేతులెత్తండి. ఒకొక్కసారి పట్టుకుంటూ, ఒకొక్కసారి వదిలేస్తూ అలా ఎవరైనా ఉన్నారా? వీరి విశేషత ఏమిటంటే దాచేవారు కాదు సత్యంగా చెప్పేస్తారు. అలా చెప్పటం ద్వారా సగం విఘ్నం సమాప్తి అయిపోతుంది. కానీ పచ్చి వ్యాపారం ఎంత వరకూ చేస్తారు? పాత సంవత్సరంలో పాత ఆచార వ్యవహారాలు సమాప్తి చేసేయాలి కదా లేక క్రొత్త సంవత్సరంలో కూడా అదే పద్ధతి నడుస్తుందా. ఇప్పటి వరకూ జరిగిన దానికి బిందువు పెట్టేయండి సదా తోడు మరియు చేతిని పట్టుకునే స్మృతి తిలకం ఇప్పటి నుండి పెట్టుకోండి. పండుగ రోజులలో లేదా సంతోషకరమైన రోజులలో విశేషంగా సౌభాగ్యానికి మరియు శుభాకాంక్షల యొక్క బిందువు అంటే తిలకం ధరిస్తారు కదా! మీరు కూడా విశేష యోగభట్టీ రోజున స్మృతి తిలకం పెట్టుకుంటారు కదా ఎందుకు పెట్టుకుంటారు? భట్టీ రోజున విశేషంగా తిలకం ఎందుకు పెట్టుకుంటారు? ఈరోజు అంతా సహజయోగిగా శ్రేష్టయోగీ స్వరూపంలో ఉంటాను అనే ధృఢ సంకల్పానికి గుర్తుగా తిలకం పెట్టుకుంటారు. ఈరోజు కూడా కొంచెం పచ్చిగా ఉంటే ధృఢ సంకల్పాల ద్వారా బిందువు పెట్టండి. మరియు సమర్ధ స్వరూపం యొక్క తిలకం పెట్టుకోండి. బిందువు పెట్టుకోవటం వస్తుందా! పాండవులకి బిందువు పెట్టుకోవటం వస్తుందా! శక్తులకి బిందువు పెట్టుకోవటం వస్తుందా! అవినాశి బిందువు పెట్టుకోవాలి. ఈరోజు ఉదయం అందరూ ఏమి ప్రతిజ్ఞ చేశారు. సమారోహం జరుపుకోవాలి అని కదా! (వివాహ సమారోహం) ఇప్పటికి ఇంకా వివాహం చేసుకోలేదా! పిల్లలు పుట్టలేదా? వివాహం అయితే అయిపోయింది. కానీ వివాహం యొక్క రోజు జరుపుకోవడానికి వచ్చారు. వివాహం అవ్వని వారు చేతులు ఎత్తండి. ఎన్ని వయ్యారాలు చేసినా ప్రియుడు వదిలేవారు కారు. ఎందుకంటే తెలుసు వదిలేసి ఎక్కడికి వెళ్ళిపోతారు అని. ఈరోజులలో విదేశాలలో అలవాటు ఉంది కదా! ఒకరుని వదిలేసి హిప్పీలుగా అయిపోతున్నారు. హిప్పీలుగా అవ్వాలా. సదా సంతోష వంతంగా అవ్వాలా లేక హిప్పీలుగా అవ్వాలా. ఎలాంటి పరిస్థితి ఉంటుందంటే అది చూడలేకపోతున్నాము కదా! మీరందరూ రాజ్యాధికారులు అందువలన బాప్‌దాదాకి తెలుసు అప్పుడప్పుడు తుంటరిగా అయిపోతున్నారు. కానీ బాప్‌దాదా ప్రతిజ్ఞ చేసారు - వెంట తీసుకువెళతాను అని ఆ ప్రతిజ్ఞను బాబా వదలరు. అందువలన వెంట నడవాల్సిందే మంచిది.

క్రొత్త సంవత్సరంలో ఏమి నవీనత చేస్తారు. కొత్త విషయం చేస్తారు కదా! ఏదైనా ప్లాన్ తయారు చేసారా! నిమిత్తమైన టీచర్స్ ఏమైనా కొత్త ప్లాన్స్ తయారు చేసారా! గీతా భగవంతుడిని భారతదేశంలో ప్రత్యక్షం చేస్తారు విదేశాలలో ఏమి చేస్తారు. మిగిలిపోయిన విషయాలను


Created by Universal Document Converter

ప్రత్యక్షంలోకి తీసుకురావటం చాలా మంచి విషయం సమయ ప్రమాణంగా అన్ని విషయాలు ప్రత్యక్షం అవుతున్నాయి. ఈ విషయంలో అయితే భారతదేశంలో అయితే నగాధా మ్రోగిస్తారు. ధర్మనేతలను మేల్కొలుపుతారు. అలజడి కూడా సృష్టిస్తారు. వారు కొద్దిగా మేల్కొని చాలా మంచిది అని మరలా నిద్రపోతున్నారు. ఎవరయినా నిద్రలోంచి లేవకపోతే వారిపైన చల్లని నీరు జల్లుతారు కదా! అలాగే భారతదేశం వారు కూడా చల్లని నీరు జల్లితే మేల్కొంటారు. మంచిది. ఈ సంవత్సరం ఏమి క్రొత్తదనం చేస్తారు.

లౌకిక ప్రపంచంలో ఏ స్థానంలో ఎక్కువ అలజడి ఉంటుందో ఆ స్థానంలో సదా సంతోషం యొక్క అచంచల స్థితి యొక్క జెండా ఎగురవేయాలి. గవర్నమెంట్ వారు అలజడిలో ఉన్నారు. కానీ ప్రభువు రత్నాలు సదా సంపన్నంగా సదా అచంచలంగా ఉండే విశేషమైన జెండా ఎగురవేయాలి గవర్నమెంట్ వారికి కూడా ధ్యాస రావాలి - ఈ దేశంలో గుప్త వేషధారులు విచిత్ర ఆత్మలు ఎవరు? వారు ఈ దేశంలో అతీతం మరియు అతి ప్రియమైనవారు. ఎవరైతే ధనంతో బలహీనులో వారిని అవినాశి ధనంతో సంపన్నం చేసి మేము అందరికంటే నిండుగా ఉన్నాం, మేము సదా పదమాపతులము అనే అనుభవం చేయించండి, ధనం యొక్క పేదరికం యొక్క దు:ఖం వారు మరిచిపోవాలి. అటువంటి అల వ్యాపింపచేయండి ఎవరు వచ్చినా కానీ అనుకోవాలి తరగని ఖజానాలలో నిండుగా అయ్యాం ఇంత ధనం ఉంది అని అనుభవం చేసుకోవాలి. ఈ ధనం ద్వారా స్థూలధనం కూడా స్వతహాగానే సమీపంగా వస్తుంది. దు:ఖం ఉండదు. మంచిది - విదేశంలో క్రొత్త సంవత్సరంలో ఏమి నవీనత చేస్తారు. సెంటర్స్ అయితే తెరుస్తున్నారు మరియు తెరుస్తారు. ఇప్పుడు ఈ సంవత్సరం విదేశాలలో కూడా విశేష క్వాలిటీ సేవ విశేష రూపంలో జరగాలి. మీ అందరికీ విశేష క్వాలిటీ ఉంటుంది. మరియు విశేష క్వాలిటీ గల ఆత్మలు. స్థాపనాకార్యంలో సహయోగిగా అయ్యే వారిని విదేశాలలో నలువైపులా అటువంటి గ్రూపు తయారుచేయండి. ఆ గ్రూపు అంతా కలిసి భారతవాసీయుల సేవకి నిమిత్తం అవ్వాలి. పేరున్న వారికి ధ్వనిని వ్యాపింప చేసేవారు వేరే గ్రూపు కానీ ఇది సంబంధంలోని వారిది అది ప్రదింపులో వారిది. సమీప సంబంధాలలో ఉన్న క్వాలిటీ ఆత్మల విశేష గ్రూపు కావాలి. విశేష జీవిత పరివర్తనని అనుభవం చేసుకోవాలి. వారి అనుభవాల ద్వారా ఇంకా విశేష క్వాలిటీ ఆత్మలు, వారసులు వస్తారు. వారు సేవకి నిమిత్తం అయిన గ్రూపు వీరు వారసుల లక్షణాలు గల సేవాధారి గ్రూపు గొప్పవారు మరియు వారసులు కూడా. ఇటువంటి గ్రూపు విదేశాలలో తయారవ్వటం ద్వారా దేశంలో సేవ యొక్క చక్రం తిరగాలి. రాజనేతలు, ధర్మనేతలు అన్ని రకాలైన ఆత్మలు తమ అనుభవం యొక్క శక్తితో అనుభవం చేసుకోవాలి అనే కోరిక ఉత్పన్నం అవ్వాలి. ఇలా చక్రం తిరిగే వారస సేవాధారి క్వాలిటీ గ్రూపుని తయారు చేయండి. అర్థమైందా.

విదేశాలలో నలువైపులా ధ్వనిని వ్యాపింపచేసే సాధనాలు సహజంగా ఉంటాయి అందువలన విదేశాలలో ధ్వని వ్యాపిస్తుంది మరియు వ్యాపిస్తూనే ఉంటుంది. కానీ భారత దేశంలో ధ్వనిని వ్యాపింపచేసే సాధనాలు అంత సహజంగా లేవు భారతవాసీయులను మేల్కొల్పటానికి వ్యక్తిగతమైన సేవ కావాలి. మరియు అది కూడా చాలా సింపుల్ అనుభవం యొక్క సేవ చేయాలి. భారతవాసీయులు విశేష పరివర్తన యొక్క అనుభవంతో పరివర్తన అవుతారు. అటువంటి విశేష అనుభవీ ఆత్మలు ఉండాలి. వారి అనుభవంతో శక్తిశాలి పరివర్తన యొక్క విషయాలు ఉండాలి.


Created by Universal Document Converter

ఇటువంటి కథలు విని భారతవాసీయులు ఎక్కువ ఆకర్షితం అవుతారు. భారతదేశంలో కథలు వినే ఆచారం ఉంటుంది. అర్థమైందా. విదేశీయులకి ఏమి చేయాలో! ఇంతమంది టీచర్స్ వచ్చారు. ఇటువంటి గ్రూపుని తయారు చేసి తీసుకురావాలి. మంచిది.

క్రొత్త సంవత్సరం యొక్క విశేష కానుకగా బాప్‌దాదా వరదానాల మాలను ఇస్తున్నారు. కార్యక్రమం జరుపుతున్నారు మరియు వరమాలను వేస్తున్నారు. బాప్‌దాదా తన ప్రేయసీల అందరికీ వరదానాల మాలను కానుకగా ఇస్తున్నారు. సదా సంతుష్టత ద్వారా సంతుష్టంగా ఉండండి మరియు సంతుష్టం చేయండి. ప్రతీ సంకల్పంలో విశేషత ఉండాలి. ప్రతీ మాట మరియు కర్మలో విశేషత ఉండాలి. ఇటువంటి విశేషతతో సదా సంపన్నంగా ఉండండి. సదా సరళ స్వభావం, సరళమైన వాక్కు, సరళతా సంపన్న కర్మ ఉండాలి. సరళ స్వరూపులుగా ఉండాలి. సదా ఒకే మతంపై ఒకరితోనే సర్వ సంబంధాలు ఒకరితోనే సర్వప్రాప్తులు, ఒకరి ద్వారానే సదా ఏకీరసంగా ఉండే సహజ అభ్యాసిగా ఉండండి. సదా సంతోషంగా ఉండండి. సంతోషం యొక్క ఖజానాను పంచిపెట్టండి. సంతోషం అనే అలను అందరిలో వ్యాపింప చేయండి. సదా సంతోషం యొక్క చిరునవ్వులు ముఖంపై మెరుస్తూ ఉండాలి. ఇలా హర్షితముఖంగా ఉండండి. సదా స్మృతిలో ఉండండి. వృద్ధిని పొందండి. ఈ వరదానాల మాలను సదా వెంట ఉంచుకోండి. అర్థమైందా. ఇదే క్రొత్త సంవత్సరం యొక్క బహుమతి మంచిది.

ఈవిధంగా సదా వరదాని. సదా తోడు మరియు నీడను అమరంగా ఉంచుకునే శ్రేష్టాత్మలకు, ప్రతీ సంకల్పంలో నవీనత యొక్క విశేషతను జీవితంలోకి తీసుకువచ్చేవారికి విశేష ఆత్మలకు, క్రొత్తయుగం యొక్క క్రొత్త సంవత్సరం యొక్క అమర ప్రియస్మృతులు ఎగిరేకళ యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter